


మనసులో
# మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 207: గురువారం 26 మార్చి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు32:- వెలరూ/ 9-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

## పర్యాటకులు పెరిగేలా
# ప్రణాళికలు

### బారువ నుంచి నెల్లూరు వరకూ బీచ్‌ల అభివృద్ధి



### పర్యాటకుల కోసం హోటళ్లు, హోంస్టేలు పెంచేలా కార్యాచరణ

**కారావాన్ పార్కులు... టెంట్ సిటీల ఏర్పాటుకు చర్యలు**

**పర్యాటక ప్రోత్సాహకానికి సీఎస్ అధ్యక్షతన కమిటీ**

**పర్యాటక శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**అమరావతి, మార్చి 25:** రాష్ట్రంలో పెరుగుతోన్న పర్యాటకుల ఫుట్ ఫాల్‌కు అనుగుణంగా ఏపీలో హోటల్ గదులు, హోం స్టేలను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యాటక శాఖకు దిశానిర్దేశం చేశారు. 2029 నాటికి రాష్ట్రంలో 50 వేల హోటల్ గదుల నిర్మాణం లక్ష్యాన్ని చేరుకోవాలని సీఎం సూచనలు జారీ చేశారు. అలాగే వివిధ పర్యాటక ప్రాంతాల్లో 10 వేలకు పైగా హోం స్టేలు కూడా అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. హోంస్టేలను అందుబాటులోకి

మిగతా 2 లో



ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్‌తో
### పర్యాటకశాఖ ఎంఓయూ

ఆంధ్రప్రదేశ్‌ను కలినరీ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏపీ పర్యాటక శాఖ తిరుపతిలోని ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్‌తో అవగాహనా ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ కీలకమైన ఎంఓయూ కుదిరింది.



## రామతీర్థానికి 'గిరి' ప్రదక్షిణ సుమమాల

ఆలయాల అభివృద్ధికి, హిందూ ధర్మ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆలయాల పవిత్రతను కాపాడటంతోపాటు దేశ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తామని హామీ ఇచ్చారు.

2

నవమికి ముందే భక్తులకు పవన్ కల్యాణ్ కానుక!

రూ. 3.40 కోట్ల ఉపాధి హామీ నిధులతో సుందరంగా తీర్చిదిద్దిన 3.70 కి.మీ. రహదారి

నాటి విగ్రహం శిరచ్ఛేదం తీరని వేదన.. నేడు అభివృద్ధి జాడతో తీరిన బాధ: డిప్యూటీ సీఎం



కువైట్ విమానాశ్రయంపై
## ఇరాన్ దాడి

పశ్చిమాసియాలో తగ్గని ఉద్రిక్తతలు

4

## యుద్ధం గెలిచాం



- ఇరాన్‌ను సైనికంగా అంతమొందించాం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన

4




4

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం
## ఖాళీ చేయండి

అక్బర్ రోడ్డు కార్యాలయం ఖాళీకి నోటీసు

4

## ఢిల్లీ అసెంబ్లీకి బాంబు బెదిరింపు

24 గంటల్లో ఇది రెండోసారి

## బాబుది 'క్రెడిట్ దోపిడీ'

### కూటమి పాలనలో అంతా వంచనే: 2022లోనే మిట్టల్‌తో చర్చలు జరిపాం..

**'జగన్ 2.0'లో కార్యకర్తలకే అగ్రతాంబూలం**

**అద్దంకి నియోజకవర్గ సమీక్షలో వైయస్ జగన్ నిప్పులు**

**కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై ధ్వజమెత్తిన జననేత**



**తాడేపల్లి, మార్చి 25 (మనసులో మాట):** చంద్రబాబు నాయుడుది 'క్రెడిట్ చోరీ' మాత్రమే కాదు, ఏకంగా 'క్రెడిట్ దోపిడీ' అని వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు, వైయస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అద్దంకి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

మిగతా 2 లో



2

## సింగపూర్ పోలీస్‌తో కీలక చర్చలు

**స్మార్ట్ పోలీసింగ్‌పై హోం మంత్రి అనిత సమీక్ష**

**ఆధునిక సాంకేతికతతో భద్రతా వ్యవస్థ బలోపేతం లక్ష్యం**

రాష్ట్ర సచివాలయంలో హోం మంత్రి అనిత సింగపూర్ పోలీస్ ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగపూర్ పోలీస్ ఫోర్స్ అమలు చేస్తున్న 'స్మార్ట్ పోలీసింగ్' విధానాలు, ఆధునిక సాంకేతిక భద్రతా వ్యవస్థలపై సుదీర్ఘంగా చర్చించారు.

## పోలవరం వేగవంతం

కేంద్ర సహకారం కోరిన మంత్రి నిమ్మల

కేంద్ర జలశక్తి కార్యదర్శితో కీలక భేటీ..

పెండింగ్ డిజైన్లకు అనుమతులు కోరింపు



జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వ సహకారం కోరారు. పోలవరం పనుల పరిశీలనకు వచ్చిన కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతారావును రాజమహేంద్రవరంలోని మంజీరా హోటల్లో మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.

2

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# చంద్రబాబుది 'క్రెడిట్ దోపిడీ'

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో పెట్టుబడుల నుంచి సంక్షేమ పథకాల వరకు కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఎండగట్టారు. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ తామే తెచ్చినట్లు చంద్రబాబు ఆర్భాటం చేసుకుంటున్నారని, కానీ నిజానికి 2022 దావోస్ పర్యటనలోనే తాను ఆదిత్య మిట్టల్‌తో చర్చలు జరిపానని జగన్ గుర్తు చేశారు. అప్పట్లోనే గ్రీన్‌కో ప్రాజెక్టులో మిట్టల్ కంపెనీ రూ. 4800 కోట్ల పెట్టుబడి పెట్టిందని, ఎస్సార్ స్టీల్ కొనుగోలు, విస్తరణ పనులు కూడా మన హయాంలోనే జరిగాయని వివరించారు. స్టీల్ ప్లాంట్ కోసం అధికారులు మూడు ప్రాంతాలు చూపగా, ఎన్నికలకు ముందే మిట్టల్ సంస్థ నక్కపల్లిని ఎంపిక చేసుకుందని, ఇప్పుడు కేవలం జూమ్ కాల్‌తో ప్రాజెక్ట్ వచ్చినట్లు బిల్డప్ ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. అదే నక్కపల్లిలో మనం తెచ్చిన బల్క్ డ్రగ్ పార్క్ ప్రాజెక్టును చంద్రబాబు ప్రభుత్వం కావాలనే భూవివాదాలతో అడ్డుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాలు 175 నుండి 263కి, పార్లమెంట్ స్థానాలు 25 నుండి 38కి పెరగనుండటంపై జగన్ హర్షం వ్యక్తం చేశారు. సీట్ల పెంపు వల్ల ఎస్సీ, ఎస్టీ, మహిళలకు పెద్దపీట వేసే అవకాశం దక్కుతుందని, చురుకైన కార్యకర్తలు నాయకులుగా ఎదిగేందుకు ఇది గొప్ప వేదిక అని చెప్పారు. వచ్చే ఎన్నికల తర్వాత ఏర్పడే 'జగన్ 2.0' ప్రభుత్వంలో కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తానని, ప్రజలకు మేలు చేసే ప్రతి కార్యక్రమం కార్యకర్తల ద్వారానే జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు పక్కన పెట్టి చంద్రబాబు ప్రజలను వంచించారని జగన్ మండిపడ్డారు. రెండేళ్లు కాకముందే కూటమి ప్రభుత్వం రూ. 3.37 లక్షల కోట్ల అప్పు చేసిందని, కానీ ఆ డబ్బంతా ఎటు పోతోందో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. మా హయాంలో అప్పు చేసినా నేరుగా పేదల ఖాతాల్లోకి వేశామని గుర్తు చేశారు. దోపిడీ పర్వం: మద్యం, ఇసుక, మట్టి, ల్యాటరైట్.. ఇలా దేన్నీ వదలకుండా దోచుకుంటున్నారని, విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో భారీ అవినీతి జరుగుతోందని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో పేదలకు విద్య, వైద్యం దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "చంద్రబాబు చేసే రెడ్ బుక్ పాలనకు, అన్యాయాలకు కాలం దగ్గర పడింది. వచ్చే ఏడాదిన్నర పాటు నేను ప్రజల మధ్య పాదయాత్రలో ఉంటాను. 2029లో చంద్రబాబుకు సినిమా చూపిస్తాం" అని జగన్ హెచ్చరించారు. ఈ సమావేశంలో బాపట్ల జిల్లా పార్టీ అధ్యక్షుడు మేరుగు నాగార్జున, అద్దంకి ఇన్చార్జ్ డాక్టర్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం పనులు వేగవంతం

## కేంద్ర సహకారం కోరిన మంత్రి నిమ్మల



**రాజమండ్రి, మార్చి 25(మనసులో మాట):** జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వ సహకారం కోరారు. పోలవరం పనుల పరిశీలనకు వచ్చిన కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతారావును రాజమహేంద్రవరంలోని మంజీరా హోటల్లో మర్యాదపూర్వకంగా కలసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కేంద్ర సహకారంతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం శరవేగంగా సాగుతోందన్నారు. ప్రాజెక్టు నిర్మాణంతో పాటు నిర్వాసితుల పునరావాస పనులను కూడా సమాంతరంగా చేపడుతున్నామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డిజైన్లకు వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరారు. పోలవరం కుడి, ఎడమ ప్రధాన కాలువల సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కులకు పెంచినందుకు రీయింబర్స్‌మెంట్ అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గోదావరి వరద జలాలు సముద్రంలో వృథా కాకుండా వినియోగించేందుకు పోలవరం--నల్లమలసాగర్ ప్రాజెక్టుకు సాంకేతిక, ఆర్థిక అనుమతులు త్వరితగతిన ఇవ్వాలని కోరారు. ఏటా సగటున సుమారు 3,000 టీఎంసీల నీరు బంగాళాఖాతంలో కలుస్తోందని మంత్రి వివరించారు. తుఫానులు, సముద్రపు కోత, నదీ గట్ల దెబ్బతినే ప్రాంతాల రక్షణకు కేంద్ర సహాయం అవసరమని పేర్కొన్నారు. గోదావరి, కృష్ణ, పెన్నా, వంశధార, నాగావళి నదుల గట్ల బలోపేతానికి నిధులు ఇవ్వాలని కోరారు. డెల్టా డ్రైన్స్ అభివృద్ధి, ముఖద్వారాల వద్ద పూడిక తొలగింపు, వెడల్పు పనులకు కూడా కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆల్మట్టి డ్యామ్ ఎత్తు విషయంలో సుప్రీంకోర్టు పరిధి దృష్ట్యా కర్ణాటక భూసేకరణ ముందుకు సాగకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర జలశక్తి కార్యదర్శి కాంతారావు స్పందిస్తూ, ఆర్‌ఆర్‌ఆర్, పీఎంకేఎస్‌వై, వరద నిర్వహణ పనులకు కేంద్రం నుంచి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# చంద్రబాబు చీరాల పర్యటన రద్దు

**బాపట్ల, మార్చి 25:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం చీరాల మండలం పర్యటన రద్దు అయిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28 న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లా, చీరాల మండలంలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనవలసియున్నది. అమరావతిలో మార్చి 28 న ఎపి ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఉండటంతో చీరాల పర్యటన రద్దు అయిందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# అరకులో యువకుడి దారుణ హత్య

**అరకు, మార్చి 25:** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం దొరగుడాలోని ప్రైవేట్ రిసార్ట్స్ సమీపంలో యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. విజయనగరం జిల్లా బొబ్బిలి సమీపంలోని జన్నీ వలస గ్రామానికి చెందిన నాగల సురేష్ (25) స్థానికంగా ఉంటున్న ఓ మహిళతో కలిసి దొరవలస సమీపంలోని రిసార్ట్స్‌లో అద్దెకు దిగాడు. మంగళవారం రాత్రి 10 గంటల సమయం సమయంలో రిసార్ట్స్ పక్కనే ఉన్న రోడ్డుపై యువకుడు మృతదేహం పడి ఉంది రిసార్ట్‌లో పనిచేసే యువకులే హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. హత్యకు కారణంపై పాడేరు పోలీసులు విచారణ చేస్తున్నారు.

# పర్యాటకులు పెరిగేలా ప్రణాళికలు

మొదటి పేజీ తరువాయి



తీసుకువచ్చే అంశంపై ఎలాంటి పరిమితీ లేదని వివరించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షకు మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ సహా పర్యాటక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదం తెలియజేసిన టూరిజం ప్రాజెక్టులు వేగంగా ఏర్పాటు అయ్యేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రాంతాలు, నగరాల్లో జాతీయ, అంతర్జాతీయ హోటల్ బ్రాండ్లు వచ్చేలా చూడాలని సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి కూడా రాజమహేంద్రవరం సహా వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హోం స్టేల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. హోం స్టేల నిర్వహణకు సంబంధించి రేటింగ్ కూడా పెట్టాలని దిశానిర్దేశం చేశారు. అరకు, చింతపల్లి, ముంచింగిపుట్టు, గాంధీవనం, మారేడుమిల్లి తదితర ప్రాంతాలతో పాటు కనీసం 10-15 ప్రాంతాల్లో కారావాన్ పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు. కారావాన్లను పార్కింగ్ చేసుకుని కుటుంబంతో సురక్షితంగా ప్రకృతిని ఆస్వాదించేలా ఆయా పార్కుల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఎక్స్ పీరియన్స్ కేంద్రాల వద్ద కూడా ఈ తరహా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. తిరుపతి, విశాఖలలో అమ్యూజ్ మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం సూచనలు జారీ చేశారు. అటవీ, దేవాదాయ శాఖల సమన్వయంతో ఎకో, టెంపుల్ టూరిజానికి ప్రోత్సాహం ఇచ్చేలా ప్రాజెక్టులు చేపట్టాలని సీఎం పేర్కొన్నారు. ప్రసాద్, స్వదేశ్ దర్శన్ పథకాల కింద వివిధ దేవాలయాలు, దర్శనీయ స్థలాల అభివృద్ధికి చేపట్టిన ప్రాజెక్టులను 2026 మే నాటికి సిద్ధం చేయాలని అన్నారు. దీనికి సంబంధించి మరో రూ.663 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్టు పర్యాటక శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గండికోట, సూర్యలంక, అరకు బొర్రా గుహలు తదితర ప్రాంతాలను ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలన్నారు. గోదావరి పుష్కరఘాట్‌ను ఆగస్టు నాటికి, హేవ్ లాక్ బ్రిడ్జిపైకి పర్యాటకులను అనుమతించేలా ఈ ఏడాది డిసెంబరు నాటికి పనులు పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.

### పర్యాటక ప్రోత్సాహానికి సీఎస్ అధ్యక్షతన కమిటీ

రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ఓ బోర్డు లేదా కమిటీ ఏర్పాటు చేసి ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలని సీఎం దిశానిర్దేశం చేశారు. పర్యాటకశాఖ, అటవీ, దేవాదాయ, పోలీసు, మెరైన్ ఇలా వేర్వేరు శాఖల సమన్వయం కోసం సీఎస్ అధ్యక్షతన దీనిని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హౌస్ బోట్లు, హెలీ టూరిజంతో పాటు ఉడాన్ పథకం కింద సీ ప్లేన్లను కూడా ప్రోత్సహించాలని అన్నారు. విశాఖ, విజయవాడ, శ్రీశైలం, గండికోట, కంభం చెరువు లాంటి చోట్ల వాటర్ ఏరో డ్రోమ్స్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించాలని సూచించారు. సముద్ర విహారాన్ని ప్రోత్సహించేలా విశాఖ, నెల్లూరులోని కృష్ణపట్నం పోర్టుల నుంచి క్రూజ్ నౌకలను కూడా నిర్వహించేలా చూడాలన్నారు. తెలంగాణా లాంటి ల్యాండ్ లాక్డ్ రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు దీనికి పెద్ద ఎత్తున ఆకర్షితులు అవుతారన్నారు. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసే టెంట్ సిటీలను కేటగిరీలుగా విభజించి ప్రోత్సహిస్తే అందరికీ అందుబాటులోకి వస్తాయన్నారు. కనీసం వెయ్యి టెంట్ సిటీలను గోదావరి పుష్కరాల నాటికి అందుబాటులోకి తేవాలని సీఎం సూచనలు జారీ చేశారు. క్రియేటివ్ ఎకనామీని ప్రోత్సహించేందుకు కంటెంట్ క్రియేషన్ పెద్ద ఎత్తున జరగాలన్నారు. క్రియేటివ్ ఎకానమీని సృష్టించేలా అమరావతి క్రియేటివ్ సిటీగా ఎదగాలన్నారు. బాలివుడ్ స్టార్ సంజయ్ దత్ కూడా క్రియేటివ్ ఎకనామీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపించారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఐకానిక్ డెస్టినేషన్ స్కీమ్ కింద విశాఖ, తిరుపతి నగరాలను అభివృద్ధి చేయాలని.. ప్రతీ ఐకానిక్ డెస్టినేషన్ కు రూ.500 కోట్ల వరకూ వెచ్చించేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గత ఏడాదిలో పర్యాటక ప్రాంతాలకు 30.92 కోట్ల మంది పర్యాటకుల ఫుట్ ఫాల్ నమోదైందని ఈ ఏడాదిలో 9 నెలల కాలానికి గానూ 21 శాతం మేర వృద్ధి కనిపించిందని.. ఇది మరింత పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాన ఆలయాలను అనుసంధానించి టెంపుల్ టూరిజం కూడా ఇంటిగ్రేట్ చేయాలని సీఎం సూచించారు. సూర్యలంక బీచ్‌ను ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు యాక్షన్ ప్లాన్ చేపట్టాలన్నారు. వీటితో పాటు తిరుపతిలో ఉన్న చెరువులు, అమరావతి ప్రాంతంలోని కాలువలు, విశాఖ సహా వేర్వేరు ప్రాంతాలను సుందరీకరణ చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు.

# సింగపూర్ పోలీస్‌తో కీలక చర్చలు

## స్మార్ట్ పోలీసింగ్‌పై హోం మంత్రి అనిత సమీక్ష

## ఆధునిక సాంకేతికతతో భద్రతా వ్యవస్థ బలోపేతం లక్ష్యం



**అమరావతి, మార్చి 25(మనసులో మాట):** రాష్ట్ర సచివాలయంలో హోం మంత్రి అనిత సింగపూర్ పోలీస్ ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగపూర్ పోలీస్ ఫోర్స్ అమలు చేస్తున్న 'స్మార్ట్ పోలీసింగ్' విధానాలు, ఆధునిక సాంకేతిక భద్రతా వ్యవస్థలపై సుదీర్ఘంగా చర్చించారు. సింగపూర్ పోలీసింగ్‌లో వినియోగిస్తున్న టెక్నాలజీ ఆధారిత పరిపాలనా సంస్కరణలు, ప్రజా భద్రతను మరింత బలోపేతం చేసే చర్యలను రాష్ట్ర పరిస్థితులకు అనుగుణంగా అమలు చేసే అవకాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఆధునిక సాంకేతికతను రాష్ట్ర పోలీసింగ్ వ్యవస్థలో భాగం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. దీని ద్వారా ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించగలమని ఆమె స్పష్టం చేశారు.



# ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్‌తో పర్యాటకశాఖ ఎంఓయూ

## చంద్రబాబు సమక్షంలో కుదిరిన చారిత్రాత్మక ఒప్పందం

**అమరావతి, మార్చి 25:** ఆంధ్రప్రదేశ్‌ను కలినరీ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏపీ పర్యాటక శాఖ తిరుపతిలోని ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్‌తో అవగాహనా ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ కీలకమైన ఎంఓయూ కుదిరింది. ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు- ఏపీ పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ లు సీఎం సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. తెలుగు రుచులను, వంటకాలను ప్రపంచానికి పరిచయం చేయటంతో పాటు ప్రాంతీయ ఆహార సంస్కృతిని చాటి చెప్పేలా ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్ సహకారం అందించనుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ను కలినరీ టూరిజానికి ఓ కీలకమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు వీలుగా ఈ ఎంఓయూ తోడ్పడనుంది. ప్రత్యేకించి కలినరీ విభాగంలో నైపుణ్యాభివృద్ధి కల్పన, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, ఏపీ టూరిజం అథారిటీ నిర్వహించే ఫుడ్ ఫెస్టివల్స్, టూరిజం ఈవెంట్లను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా తెలుగు వంటకాల రుచులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలియచేసేలా కార్యాచరణ చేపట్టనున్నారు. ఈ అవగాహనా ఒప్పందం కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఏపీ హోటల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు

# రామతీర్థానికి 'గిరి' ప్రదక్షిణ సుమమాల

**అమరావతి, మార్చి 25(మనసులో మాట):** శ్రీరామ నవమి వేడుకలకు మరికొద్ది గంటలే సమయం ఉంది.. భక్తులంతా రాములోరి కళ్యాణోత్సవానికి సిద్ధమవుతున్నారు. సరిగ్గా ఇదే తరుణంలో, ఉత్తరాంధ్ర అయోధ్యగా పేరొందిన రామతీర్థంలో దశాబ్దాల నాటి భక్తుల కల సాకారమైంది. రాళ్లు, రప్పలు, ముళ్ల కంపలతో నిండిన ఆ మార్గం ఇప్పుడు భక్తుల పాదాలకు హాయినిచ్చే సుందర రహదారిగా మారింది. గత ప్రభుత్వ హయాంలో రాములవారి విగ్రహం శిరచ్ఛేదం జరిగిన అదే పవిత్ర క్షేత్రంలో, నేడు భక్తి పరిమళాలు వెదజల్లేలా అభివృద్ధి అడుగులు పడ్డాయి. విజయనగరం జిల్లా నెలిమర్ల నియోజకవర్గంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం గిరి ప్రదక్షిణ మార్గాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం వర్చువల్‌గా ప్రారంభించి, భక్తులకు అంకితం చేశారు. సీతారాముని పేట కూడలి నుంచి నీలాచలం (బోదికొండ) వరకు సుమారు 3.70 కిలోమీటర్ల మేర ఈ రహదారిని రూ. 3.40 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించారు. గతంలో భక్తులు గిరి ప్రదక్షిణ చేసే సమయంలో పడుతున్న ఇబ్బందులను స్థానిక ఎమ్మెల్యే లోకం మాధవి డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకురాగా, యుద్ధ ప్రాతిపదికన స్పందించిన పవన్ కళ్యాణ్ శ్రీరామ నవమికి ముందే ఈ పనులను పూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, రామతీర్థం ఘటన తనను ఎంతగానో కలిచివేసిందని గుర్తు చేసుకున్నారు. "గత ప్రభుత్వ హయాంలో రాములవారి విగ్రహం శిరచ్ఛేదం జరిగినప్పుడు కోట్లాది మంది హిందువులతో పాటు నేనూ తీవ్ర వేదనకు గురయ్యాను. ఈ రోజున అదే క్షేత్రంలో గిరి ప్రదక్షిణ మార్గాన్ని సుందరంగా నిర్మించి స్వామిని సేవించుకునే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు, ఆలయాల పవిత్రతను కాపాడటానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. గడచిన 20 నెలల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 22 ప్రధాన ఆలయాలకు రూ. 40 కోట్లకు పైగా వెచ్చించి రోడ్ల సౌకర్యం కల్పించామని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఇప్పటికే శ్రీకాళహస్తి గిరి ప్రదక్షిణ మార్గాన్ని అందుబాటులోకి తెచ్చామని, కోటప్పకొండ మార్గానికి కూడా నిధులు మంజూరు చేశామని తెలిపారు. రామాయణ, మహాభారత కాలం నాటి ఆనవాళ్లు ఉన్న రామతీర్థం వంటి పుణ్యక్షేత్రాలను అభివృద్ధి చేయడం ద్వారా భావి తరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలను అందిస్తామని ఆయన పునరుద్ఘాటించారు.





# ఉగ్ర లింకుల కేసులో మరొకరి అరెస్ట్

## హైదరాబాద్ పాతబస్తీ మహిళ విజయవాడకు తరలింపు

**హైదరాబాద్, మార్చి 25:** తెలుగు రాష్ట్రాల్లో ఉగ్ర లింకులు కలకలం రేపుతున్నాయి. ఇప్పటికే విజయవాడలో ముగ్గురు యువకులను అరెస్టు చేయగా.. తాజాగా వారిని ఉగ్రవాదం వైపు ప్రోత్సహించిన హైదరాబాద్‌కు చెందిన యువతిని కూడా అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ చంచల్‌గూడకు చెందిన సయిదా బేగంను కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం విచారణ నిమిత్తం ఆమెను విజయవాడకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విదేశీ హ్యాండ్లర్ అల్ హకీమ్ షకూర్ సూచనలతో సయిదా బేగం పనిచేస్తుంది. ఈ క్రమంలోనే విజయవాడకు చెందని సోహైల్ బెగ్, షరీఫ్, డానిష్ యువకులను తీవ్రవాద సంస్థల వైపు మళ్లించడంలో ఆమె కీలక పాత్ర పోషించిందని పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా, ఈ కేసుకు సంబంధించి హైదరాబాద్ మల్లేపల్లి ప్రాంతానికి చెందిన మరో వ్యక్తిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

# విద్యుత్ ఛార్జీల పెంపు లేదు

## విద్యుత్ నియంత్రణ మండలి ప్రకటన

**అమరావతి, మార్చి 25:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు గుడ్‌న్యూస్ చెప్పింది. 2026 - 2027 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ ఛార్జీలు పెంచకూడదని నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి కీలక ప్రకటన చేసింది. 2026 - 2027 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ ఛార్జీల పెంపు లేదని తెలిపింది. 2026 - 2027 డిస్కమ్‌ల లోడ్ 15,790 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తానని ముందుకు రావడంతో వినియోగదారులకు బిగ్ రిలీఫ్ దక్కింది. 2024 - 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ట్రూ అప్ ఛార్జీల విధింపు కూడా నిలిపివేసినట్లు ఏపీఈఆర్‌సీ తెలిపింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని కోటి 13 లక్షల మంది గృహ వినియోగదారులకు టారిఫ్ పెంపు నుంచి మినహాయింపు దక్కనుంది. ప్రభుత్వం వాణిజ్య వినియోగదారులకు ఊరట నిచ్చేలా యూనిట్ ధరను 12.25 రూపాయల నుంచి 9. 95 రూపాయలకు తగ్గించింది. ఈ నిర్ణయం ద్వారా 2 లక్షల మంది వాణిజ్య వినియోగదారులకు లబ్ది చేకూరనుంది. అంతేకాదు.. కుటీర పరిశ్రమలకు లోడ్ పరిమితిని 10 హెచ్‌పీ నుంచి 20 హెచ్‌పీకి పెంచింది. రాష్ట్రంలోని 18 వేల మంది కుటీర పరిశ్రమల వినియోగదారులకు లబ్ది చేకూరనుంది.

# అరటి రైతులను ఆదుకోండి

## ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి డిమాండ్

### గిట్టుబాటు ధరలు, కోల్డ్ స్టోరేజీలపై ప్రభుత్వానికి విజ్ఞప్తి




**కడప, మార్చి 25(మనసులో మాట):** రాష్ట్రంలో అరటి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. బుధవారం కడపలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి అరటి గెలలు మోసుకుంటూ రైతులతో కలిసి ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్న షర్మిల, జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ, అకాల వర్షాలు, వడగండ్ల వానల వల్ల అరటి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. రాష్ట్రంలో పండే అరటి పంటలో 58 శాతం రాయలసీమలోనే ఉత్పత్తి అవుతుందని పేర్కొంటూ, ప్రస్తుతం ధరలు పడిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు టన్నుకు రూ.26 వేల వరకు పలికిన అరటి ధర, ప్రస్తుతం రూ.6 వేలకంటే తక్కువకు పడిపోయిందని తెలిపారు. రైతులు పండించిన పంటను నిల్వ చేసుకునేందుకు సరైన కోల్డ్ స్టోరేజీలు లేకపోవడం, ప్రాసెసింగ్ యూనిట్లు అందుబాటులో లేకపోవడం వల్ల భారీ నష్టాలు వాటిల్లుతున్నాయని ఆమె విమర్శించారు. కనీసం టన్నుకు రూ.12 వేల గిట్టుబాటు ధర కల్పించాలని, ధరల స్థిరీకరణ నిధులను రైతుల మేలు కోసం వినియోగించాలని సూచించారు. పులివెందులలో అరటి ప్రాసెసింగ్ యూనిట్ పూర్తిగా సిద్ధం కాకముందే ప్రారంభించారని ఆరోపిస్తూ, ప్రభుత్వం రైతుల సమస్యలపై చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# స్థిరంగానే భారత్ ఇంధన భద్రత

- మరిన్ని నౌకలు భారత్‌కు చేరుకునే అవకాశం
- పశ్చిమాసియా పరిస్థితులపై అఖిలపక్షంలో ప్రభుత్వం వివరణ
- సమస్య ఎదుర్కొనేందుకు ఉమ్మడిగా సాగాలని నిర్ణయం



**న్యూఢిల్లీ, మార్చి 25:** భారతదేశ ఇంధన భద్రత స్థిరంగా ఉందని, అదనపు సరకుతో నౌకలు వస్తున్నాయని కేంద్ర అన్ని రాజకీయ పార్టీలకు భరోసా ఇచ్చింది. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన బుధవారం సాయంత్రం పార్లమెంటు భవనంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఒక గంటా 45 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి, కాంగ్రెస్ నేతలు ముకుల్ వాస్నిక్, తారిఖ్ అన్వర్, సమాజ్‌వాదీ పార్టీ నేతలు ధర్మేంద్ర యాదవ్,జావెద్ అలీ, సీపీఎం నేత జాన్ బ్రిట్టాస్, ఎల్‌జేపీ నేత అరుణ్ భారతి, డీఎంకే నేత పి.విల్సన్, ఆప్ ఎం సంజయ్ సింగ్, జేడీయూ నేత రాజీవ్ సింగ్, సంజయ్ ఝా తదితరులు పాల్గొన్నారు. టీఎంసీ నుంచి ఎవరూ హాజరుకాలేదు. అఖిలపక్ష సమావేశానంతరం కిరణ్ రిజిజు మాట్లాడుతూ, సమావేశంలో అన్ని పార్టీలు చురుకుగా పాల్గొన్నాయని, ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య జరుగుతున్న యుద్ధం, భారత్‌పై దాని ప్రభావంపై సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశాయని తెలిపారు. ప్రభుత్వం సమగ్రంగా, సంపూర్ణంగా స్పందించిందని, విపక్షాలందరి ప్రశ్నలన్నింటికీ సంతృప్తికరంగా సమాధానాలి చ్చిందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితిని సమర్ధవంతగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వానికి మద్దతుగా నిలబడతామని విపక్ష పార్టీలు హామీనిచ్చాయని చెప్పారు. 'ప్రస్తుత సంక్షోభ సమయంలో పరిస్థితికి అనుగుణంగా ప్రభుత్వం తీసుకునే చర్యలకు సమష్టిగా మద్దతు ఇస్తామని విపక్షాలు తెలిపాయి' అని రిజిజు వివరించారు. కాగా, దేశంలో ఇంధన భద్రత స్థిరంగా, దేశ ఇంధన అవసరాలకు సరిపడా ఉందని అఖిలపక్ష సమావేశంలో ప్రభుత్వం పేర్కొన్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. సరకు కోసం అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవడంతో పాటు వివిధ దేశాలతో సంప్రదింపులు సాగిస్తున్నామని, నిరంతరాయ ఇంధన సరఫరాకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు పేర్కొన్నాయి. ఎల్‌జీపీ లభ్యత, హోర్ముజ్ జలసంధి మీదుగా షిప్‌మెంట్‌పై సమావేశంలో విపక్షాల ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే పరిస్థితి అదుపులోనే ఉందని, మరో నాలుగైదు రోజుల్లో నాలుగు నౌకలు పోర్టుకు చేరుకుంటాయని ప్రభుత్వం తెలిపింది. ఎలాంటి ఇంధన కొరత లేదని, తగినన్ని నిల్వలు ఉన్నాయని వివరించింది. అఖిలపక్షానికి హాజరైన అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని, విపక్షాలతో ఏ సమయంలోనైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపింది. దేశ ప్రజల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, విపక్షాలతో చర్చలకు తలుపులు తెరిచే ఉంటాయని రాజ్‌నాథ్ అఖిలపక్ష సమావేశంలో పేర్కొన్నారు. యుద్ధంతో తలెత్తిన పరిణామాలు, ఇంధన భద్రతపై ఆందోళనలు, ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్లను విదేశాంగ కార్యదర్శి మిస్రీ అఖిల పక్ష నేతలకు వివరించారు. మొత్తం మీద.. పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, దేశీయంగా ప్రజల ఆందోళనలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందనే సందేశాన్ని అఖిలపక్ష సమావేశం ఇచ్చింది.

# విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలి

- భవిష్యత్‌పై స్పష్టత ఉండాల్సిందే
- యువత స్వశక్తితో ఎదగడానికి ప్రయత్నించాలి
- కుప్పం జాబ్ మేళాలో నారా భువనేశ్వరి



**చిత్తూరు, మార్చి 25:** విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలని, భవిష్యత్తుపై స్పష్టత ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి సూచించారు. యువత స్వశక్తితో ఎదగాలన్న ఆమె.. కష్టాన్ని నమ్ముకోవాలని, తద్వారా ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని చెప్పారు. కుప్పం నియోజకవర్గంలోని ఓ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన జాబ్‌మేళాలో సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పాల్గొన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు జాబ్‌మేళా నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆమె అన్నారు. 'నాడు విజన్ 2020.. నేడు విజన్ 2047. ఈ లక్ష్యంతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. ఒక నాయకుడిని నమ్మి ఓటేస్తే ఏం జరిగిందో గత ఐదేళ్లలో మనం చూశాం. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట తప్పరు. ఓట్ల కోసం హామీలు ఇవ్వరు. ప్రజల కోసం నిలబడతారు. నేను ఏమి చేయగలనో అదే హామీ ఇస్తానని చంద్రబాబు నాతో ఎల్లప్పుడూ చెబుతూ ఉంటారు. ప్రజలకు ఇచ్చినమాట ప్రకారం రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు' అని భువనేశ్వరి పేర్కొన్నారు. ఇక తాను గృహిణిగా ఉంటూనే హెరిటేజ్ బాధ్యతలను సవాల్‌గా స్వీకరించానని భువనేశ్వరి చెప్పుకొచ్చారు. 'జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి. ప్రతిదానికీ అసంతృప్తికి లోనుకాకూడదు. కష్టపడి పనిచేస్తే ఎన్నో అవకాశాలు వస్తాయి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారు. మంచి ప్రయోజకులు కావాలని, భవిష్యత్తు బావుండాలని తాపత్రయపడతారు. పిల్లలు జీవితంలో ఉన్నతంగా స్థిరపడితే ముందుగా సంతోషించేది తల్లిదండ్రులే. చంద్రబాబు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో నా కుమారుడు లోకేశ్ పెంపకం, చదువు బాధ్యతలు నేనే చూసుకున్నాను. ఏది మంచి, ఏది చెడు అనేది చెప్పి పెంచాను' అని సీఎం సతీమణి తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.

# ఒంటిమిట్టలో హరిద్ర ఘటనం

## పసుపు దంచే కార్యక్రమం ప్రారంభం



**కడప, మార్చి 25:** కడప జిల్లా ఒంటిమిట్టలోని ప్రసిద్ధ ప్రాచీన ఆలయం శ్రీ కోదండరామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం పవిత్రమైన హరిద్ర ఘటనం కార్యక్రమంతో ప్రారంభమయ్యాయి. పసుపు దంచే కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1న శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించాలని తితిదే అధికారులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో రాములోరి కల్యాణానికి మంగళవారం హరిద్రా ఘటనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం బ్రహ్మోత్సవాలు మరియు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలకు శ్రీకారం చుట్టే తొలి ఆచారంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు, శ్రీవారి సేవకులు, టీటీడీ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పసుపు కొమ్ములను దంచే పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. హరిద్ర ఘటనంలో సిద్ధం చేసిన తాజా పసుపును స్వామివారికి నిర్వహించే స్నపన తిరుమంజనం కార్యక్రమంలో ఉపయోగిస్తారు. అలాగే శ్రీ సీతారాముల కల్యాణోత్సవానికి అవసరమైన తలంబ్రాలు సిద్ధం చేయడానికి కూడా దీనిని వినియోగిస్తారు. ముందుగా పసుపు కొమ్ములు ఇతర పరికరాలను గర్భాలయంలో ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. అనంతరం మహాలక్ష్మి ఆరాధన చేశారు. శ్రీ సూక్తం పఠనానంతరం హరిద్ర ఘటనం నిర్వహించారు. పసుపు నూరిన తరువాత సమర్పణ చేసి తాంబూలం అందజేయడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఎ. ప్రశాంతి, డీఈ (ఎలక్ట్రికల్) సరస్వతి, పీఆర్ఓ ఎఫ్ఏసీ కుమారి నీలిమ, సూపరింటెండెంట్ హనుమంతయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా ధూళిపాళ్ల నరేంద్ర కూతురి వివాహం

## హాజరై ఆశీర్వదించిన సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి



**గుంటూరు, మార్చి 25:** గుంటూరు జిల్లా పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర చిన్న కుమార్తె వివాహానికి తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. గుంటూరులోని శ్రీకన్వెన్షన్‌లో నాగసాయి వైదీప్తి-కెవిన్ రామ్ వివాహం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎంలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అనిత, సంధ్యారాణి, సవిత, పలువురు ఎమ్మెల్యేలు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక




సంపాదకీయం

# ఆయిల్ సంక్షోభంలో భారత్!

మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం నేపథ్యంలో భారత్‌లో కరోనాలాంటి దుర్భర పరిస్తితులు రాబోతు న్నాయని ప్రధాని మోడీ చేసిన హెచ్చరిక మనం అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితిని సూచిస్తోంది. ఎందుకంటే గల్ఫ్ ఆయిల్ దక్కితే తప్ప ఇక్కడ బండి నడవని పరిస్థితులు ఉన్నాయి. దేశీయంగా మనం గ్యాస్ ఉత్పత్తి చేస్తున్నా... సోలార్ విద్యుత్ పొందుతున్నా మనమింకా స్వయం సమృద్ధి సాధించలేక పోయాం. ఇప్పుడిప్పుడే సోలార్ రంగంలో గణనీయమైన ప్రగతి సాధిస్తున్నాం. అయితే ఆయిల్‌కు ప్రత్నమ్నాయంగా మనం ఎదగడం లేదు. నేచరల్ గ్యాస్ లభ్యత అంతంత మాత్రంగానే ఉంది. చమురు వినియోగంలో రవాణా రంగానిది ప్రథమ స్థానం. రవాణా కార్యకలాపాలలో సహజవాయువు వినియోగం ఆశించిన విధంగా పెరగలేదు. రైల్వేస్‌లో సైతం డీజిల్ వినియోగం ఎక్కువే అయినా 90శాతానికి పైగా రైల్వే లైన్లు విద్యుదీకరణ కావడంతో ఆ చమురు వినియోగం 62శాతానికి తగ్గింది. విద్యుదుత్పాదనలో సహజవాయువుకు ప్రాధాన్యం అంతకంతకూ పెరిగిపోతోంది. వ్యవసాయ రంగంలో సన్నకారు రైతుల సాగు బావులకు విద్యుత్ పంపు సెట్లు అందించడం ద్వారా గ్రామీణ విద్యుత్ సరఫరాకు ఊతమివ్వడం డీజిల్ వినియోగాన్ని తగ్గించడంలో భాగమే. అనేక రాష్ట్రాల్లో వ్యవసాయ పంపుసెట్లు ఇప్పటికీ డీజిల్‌పై ఆధారపడి ఉండగా ఎరువుల కర్మాగారాలు గ్యాస్ ఆధారితంగా ఉన్నాయి. ఎరువుల ఉత్పత్తికి అవసరమైన రసాయనాలు సైతం గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి అవుతున్నాయన్న విషయం విస్మరించలేనిది. ఇరాన్‌తో యుద్దం ఇప్పట్లో ముగుస్తుందా అన్నది కూడా సందేహంగానే ఉంది. ట్రంప్ మూర్ఖత్వంపైనే యుద్దం ముగింపు ఆధారపడి ఉంది. వెనిజులాను చెరపట్టినట్లుగా ఇరాన్‌ను చెరపట్టవచ్చన్న ట్రంప్ ఎత్తుగడలు ఫలించలేదు. ట్రంప్ అంచనాలు తలికిందులు అయ్యాయి. ఇరాన్ ధీటుగా స్పందిస్తోంది. వెంటనే ముగిసినా దాని తాలూకు నష్టాలు భరించి ముందుకు వెళ్లడానికి కనీసం ఓ ఐదారు నెలలు పడుతుంది. ఈ దశలో ఆయిల్ వాడకాలు తగ్గించుకోవడం మంచిది. దేశీయ ఉత్పత్తులను మాత్రమే వాడాలన్న నిబంధన రావాలి. దేశీయ వస్తువులను వాడేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవాలి. రైతులు పండించే పంటలకు తోడు,దేశానికి అవసరమైన పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించాలి. దిగుమతులను తగ్గించుకోవడం లేదా నిలిపి వేయడం అసవరం. మధ్యప్రాచ్య దేశాలలో తరచూ యుద్ధ ఉద్రిక్తతలు నెలకొనడం పరిపాటి. ఈ దేశాల చమురు ఉత్పత్తులపై ఆధారపడ్డ దేశాలు, మరీ ముఖ్యంగా భారత్ యుద్ధ పరిస్థితులు తలెత్తిన ప్రతిసారీ తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటుంది. ఇప్పుడూ అదే జరుగుతోంది. అరబ్ దేశాలు, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ఉత్పన్నమైన ప్రతిసారీ చమురు ధరలు పెరుగుతాయి. వెనువెంటనే ద్రవ్యోల్బణం ముమ్మరమవుతుంది. భారత ఆర్థిక వ్యవస్థ పురోగతికి విఘాతం వాటిల్లుతుంది. రాజకీయ అంశాలకు తోడుగా సైనిక సమీకరణలు, దౌత్య వ్యవహారాల విభిన్న సవాళ్ళ మధ్య భారత్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటి వరకు దౌత్యపరంగా భారత్ తడబాటు లేకుండా నెగ్గుకు వస్తోంది. ఎక్కడ తప్పటడుగు వేసినా భారత ఆర్థిక వ్యవస్థ భారీ మూల్యం చెల్లించు కోవల్సివస్తుంది. గోరుచుట్టుపై రోకటిపోటులా తాజా యుద్ధం కారణంగా చమురు ధరల పెరుగుదల, అలభ్యత వంటి ప్రతికూల పరిస్థితులలో భారత్ దెబ్బతింటోంది.. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఇప్పటికే దాడి చేస్తున్నాయి. ప్రస్తుతం ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా–ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధ పరిణామాలను గమనిస్తుంటే ఇదంతా ప్రపంచ వినాశనానికి దారితీసేలా ఉంది. మధ్యప్రాచ్యంలో యుద్ద భయాలు చెలరేగిన ప్రతిసారీ చమురు ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రపంచంలో వస్తున్న ఒడిదుడుకుల దృష్ట్యా భారత ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలపై భారత ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా బొగ్గు ఉత్పత్తిని పెంచింది. 1990వ దశకంలో సరళీకృత ఆర్థిక విధానాలతో పారిశ్రామికాభివృద్ధి ఇతోధికమయిన కారణంగా చమురు, సహజ వాయువు అవసరాలు మున్నెన్నడు లేని విధంగా పెరిగిపోయాయి. వాటి దిగుమతులపై ఆధారపడడమూ అనూహ్యంగా పెరిగిపోయింది. కీలకమైన విద్యుత్ ఉత్పత్తి రంగంలో కాలుష్యకారక వాయు ఉద్గారాలను నియంత్రించేందుకు బొగ్గు వినియోగాన్ని తగ్గిస్తూ క్రమేణా సహజవాయువు వినియోగాన్ని అధికం చేశారు. అయితే విద్యుదుత్పాదనకు వినియోగిస్తున్న సహజవాయువు విదేశాల నుంచి దిగుమతి చేసుకునేదే కావడం గమనార్హం. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి అనేది దిగుమతి చేసుకుంటున్న చమురు ధరలపై ఆధారపడి ఉన్నది. రష్యా నుంచి దిగుమతి చేసుకున్న చమురును స్థానిక విపణిలో విక్రయించకుండా విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అరేబియా సముద్ర తీరస్థ ఎనిమిది దేశాలు భారత్‌కు చమురు సరఫరా చేస్తున్నాయి. అదే అమెరికా నుంచి దిగుమతి చేసుకోవడానికి ప్రాధాన్యమిస్తే మార్కెట్ ఆధిపత్య ధోరణితో వ్యవహరించే ఆ ఒక్క దేశంపై మాత్రమే ఆధారపడవల్సి ఉంటుంది. అయితే ఇప్పట్లో ఈ యుద్దం ముగిసినా ముప్పు తప్పేలా లేదు. రేపు మరెలాంటి ముప్పు వస్తుందో చెప్పలేం. అందువల్ల భారత్ స్వయం సమృద్ధి దిశగా అడుగుల వేయాలి. ప్రజలను అందుకు సన్నద్ధం చేయాలి.



డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

# ట్రంప్ మరో కీలక నిర్ణయం

- ఇరాన్ భూభాగానికి సమీపంలో దళాల మొహరింపు
- అందబాటులో 2000 మంది ఎలైట్ బలగాలు

**వాషింగ్టన్, మార్చి 25:** ఇరాన్‌తో శాంతి చర్చలు జరుగుతున్నట్లు చెప్పిన ట్రంప్.. మరో కీలక ఆదేశం ఇచ్చారు. ఇరాన్ భూభాగానికి సమీపంలో రెండు వేల మంది పారాట్రూపర్లను మోహరించారు. ఏ క్షణమైన వాళ్లు దాడికి పాల్పడే అవకాశాలు ఉన్నాయి. భూతల దాడులు చేస్తే తిప్పికొడుతామని ఇరాన్ చెబుతున్న నేపథ్యంలో.. పెంటగాన్ అధికారులు కొత్త ఆదేశాలు జారీ చేశారు. అమెరికన్ ఆర్మీలోని 82వ ఎయిర్‌బార్న్ డివిజన్‌కు చెందిన సుమారు 2000 మంది ఎలైట్ బలగాలు అందబాటులో ఉండనున్నాయి. ఇరాన్ భూభాగానికి అతిసమీపంగా ఆ దళాలు మోహరించి ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్టు, న్యూయార్క్ టైమ్స్ కథనాలు రాశాయి. ఆదేశాలు ఇచ్చిన 18 గంటల లోపే విమానాశ్రయాలను, ఎంబసీలను సీజ్ చేసే సత్తా ఈ దళానికి ఉంటుంది. వీలైనంత మందిని తరలించగలరు కూడా. ఈ వారం చివరలో మరో 2500 మెరైన్లు కూడా గ్రౌండ్ ఆపరేషన్ కోసం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఖర్గ్ దీవిలో ఉన్న ప్రధాన ఆయిల్ ఎగుమతి కేంద్రాన్ని సీజ్ చేయాలన్న ఉద్దేశంతో అమెరికా ఉన్నట్లు భావిస్తున్నారు. దీని కోసమే పారాట్రూపర్లు రెఢీ అవుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇరాన్‌కు సమీపంగా వస్తే అమెరికా సైనికులను ఎలా ఎదుర్కోవాలో తమ దళాలకు తెలుసు అని ఇటీవల ఇరాన్ సీనియర్ మిలిటరీ అడ్వైజర్ అలీ అక్బర్ అహ్మదిన్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఎయిర్‌బార్న్ డివిజన్ బేస్ నార్త్ కరోలినాలో ఉన్నది. ఆదేశాలు ఇచ్చిన 18 గంటల్లోనే ఈ ప్రాంతం నుంచి టా÷–గ్గ÷ట్‌కు ఈ దళం వెళ్లగలదు. ఇమ్మిడియేట్ రెస్పాన్స్ ఫోర్స్(ఐఆర్‌ఎఫ్) అని కూడా ఈ దళాన్ని పిలుస్తారు. 2021లో ఈ దళం ఆఫ్ఘనిస్తాన్ ఆపరేషన్‌లో పాల్గొన్నది. ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా ప్రభుత్వం తమ ఆపరేషన్స్ నిలిపివేసిన సమయంలో.. హమిద్ ఖర్జాయ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈ దళం వెళ్లింది. ఎయిర్‌బార్న్ డివిజన్‌లో మొత్తం మూడు కంబాట్ బృందాలు ఉంటాయి. ఒక్కొక్క బృందంలో సుమారు 4 వేల మంది సైనికులు ఉంటారు. ఏవియేషన్ బ్రిగేడ్‌లో అటాక్, ట్రాన్స్‌పోర్ట్, కార్గో హెలికాప్టర్లు ఉంటాయి. ఓ ఆర్టిల్లరీ యూనిట్, లాజిస్టిక్స్ బ్రిగేడ్ కూడా ఉంటాయి. 82వ ఇన్‌ఫాంట్రీ డివిజన్‌ను మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో ఏర్పాటు చేశారు. కానీ యుద్ధం ముగిసిన తర్వాత డిమొబిలైజ్ చేశారు. అయితే మళ్లీ రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఈ సైనిక బృందాన్ని తీసుకొచ్చారు. 1942లో అమెరికన్ ఆర్మీకి చెందిన ఫస్ట్ ఎయిర్‌బార్న్ డివిజన్‌గా రూపాంతరం చెందింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత 82వ ఎయిర్‌బార్న్ దళం పలు యుద్దాల్లో పాల్గొన్నది. వియత్నం, గ్రెనడా, పనామా, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, పశ్చిమాసియాలో ఐసిస్ ఆపరేషన్స్‌లో ఈ దళం విధులు నిర్వర్తించింది.



# ఇరాన్‌పై యుద్ధం గెలిచాం

- ఇరాన్‌ను సైనికంగా అంతమొందించాం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన

**వాషింగ్టన్, మార్చి 25:** ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో తాము గెలిచామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రటించుకున్నారు. ఈ పోరులో ఇరాన్‌ను సైనికపరంగా అంతమొందించామని ఆయన అన్నారు. ఆ దేశం ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయకూడదనేదే తమ మొదటి షరతు అని.. దానికి ఇరాన్ అంగీకరించిందని కూడా ట్రంప్ పేర్కొన్నారు. 'ఇరాన్‌తో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయి. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ఆ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇప్పటికే వారి నౌకాదళం, వైమానిక దళం పూర్తిగా ధ్వంసమవడం సహా రాడార్ వ్యవస్థలు కూడా దెబ్బతిన్నాయి. అమెరికా విమానాలు టెహ్రాన్ మీదుగా చక్కర్లు కొడుతున్నాయి. ఒకవేళ చర్చలు విఫలమైతే.. అమెరికా ఏదైనా చేయగలదు' అని ట్రంప్ చెప్పారు. మరోవైపు ఇరాన్.. అమెరికాకు హోర్ముజ్ జలసంధికి సంబంధించి ఓ పెద్ద గిఫ్ట్ ఇచ్చిందని ట్రంప్ తెలిపారు. అయితే.. ఆ బహుమతి ఏంటనే వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. అది చాలా విలువైన గిఫ్ట్ అని చెప్పుకొచ్చారు. అయితే.. ట్రంప్ వ్యాఖ్యాలను పూర్తిగా తోసిపుచ్చింది ఇరాన్. అమెరికాతో ఇప్పటివరకు ఎలాంటి ప్రత్యక్ష చర్చలు జరగలేదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్, ఈజిప్ట్, టర్కీ వంటి దేశాలతో కలిసి ఇరాన్.. అమెరికాతో మధ్య మధ్యవర్తిత్వం వహించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు పాక్ సైన్యాధిపతి అసిమ్ మునీర్ ఇటీవల అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడినట్టు పాక్ మీడియా సంస్థలు వెల్లడించినట్టు సమాచారం. మరోవైపు.. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్.. ఇరాన్‌పై దాడులను కొనసాగించాలని ట్రంప్‌ను కోరినట్టు న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో రాసుకొచ్చింది. యుద్దానికి ట్రంప్ 5 రోజుల విరామం ప్రకటించినప్పటికీ.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగుతున్నాయి. సౌదీ అరేబియా బాలిస్టిక్ క్షిపణి ఇరాన్‌కు చెందిన 6 డ్రోన్‌లను కూల్చివేసింది. తూర్పు ప్రావిన్సులో తమ వాయు రక్షణ వ్యవస్థ ఒక బాలిస్టిక్ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసిందని సౌదీ రక్షణ శాఖ తెలిపింది. ఆ వివరాల ప్రకారం.. అదే ప్రాంతంలో కనీసం 6 డ్రోన్‌లను కూల్చివేసినట్టు సమాచారం. ఇజ్రాయెల్, కువైట్ దేశాలపైనా ఇరాన్ డ్రోన్ల దాడి కొనసాగిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది.



# ఢిల్లీ అసెంబ్లీకి బాంబు బెదిరింపు..

## 24 గంటల్లో ఇది రెండోసారి

**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీకి బుధవారం బాంబు బెదిరింపు రావడం కలకలం రేపింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల వేళ బాంబు బెదిరింపులు రావడం గత 24 గంటల్లో ఇది రెండోసారి. ముఖ్యమంత్రి రేఖాగుప్తా మంగళవారంనాడు బడ్జెట్ సమర్పణకు కొన్ని గంటలకు ముందు బాంబు బెదిరింపు వచ్చింది. తొలుత అసెంబ్లీకి, ఆ తర్వాత స్పీకర్ విజేందర్ గుప్తాకు బెదిరింపు ఈమెయిల్స్ వచ్చాయి. వెంటనే చేపట్టిన తనిఖీల్లో ఆ బెదిరింపులు ఉత్తవేనని తేలాయి. దీంతో సీఎం బడ్జెట్ సమర్పణ ఆలస్యంగా జరిగింది. తాజాగా అసెంబ్లీ ఆవరణలో బాంబులు పెట్టామంటూ స్పీకర్ అధికారిక ఈమెయిల్ ఐడీకి సమాచారం వచ్చినట్టు అధికారులు బుధవారంనాడు తెలిపారు. దీంతో సెక్యూరిటీ ఏజెన్సీలు అసెంబ్లీ ఆవరణలో తనిఖీలు నిర్వహించాయి. బాంబు డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, స్థానిక పోలీసు బృందాలు క్షుణ్ణంగా పరిశీలించి బాంబులు కానీ, ఎలాంటి పేలుడు పదార్థాలు కానీ లేవని నిర్ధారించాయి. బెదిరింపు కాల్స్‌ను తాము సీరియస్‌గా తీసుకుంటున్నామని, తనిఖీలు, నిఘా పెంపు వంటి చర్యలు తీసుకుంటున్నామని పోలీసు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఈమెయిల్స్ ఎక్కడి నుంచి వచ్చాయని తెలుసుకునేందుకు సైబర్ నిపుణులు, సెక్యూరిటీ ఏజెన్సీలు విచారణ చేపట్టాయి. ఐపీ ట్రాకింగ్, ఈమెయిల్ హెడర్ అనాలసిస్ నిర్వహిస్తున్నాయి

# పశ్చిమాసియాలో తగ్గని ఉద్రిక్తతలు

## కువైట్ విమానాశ్రయంపై ఇరాన్ దాడి

**టెహ్రాన్, మార్చి 25:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు రోజు రోజుకీ భీకర స్థాయికి చేరుకుంటున్నాయి. యుద్ధం మొదలైనప్పటికి నుంచి గల్ఫ్ దేశాలపై ఇరాన్ డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. తాజాగా కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయం లక్ష్యంగా డ్రోన్ దాడికి పాల్పడింది. డ్రోన్ ఓ ఆయిల్ ట్యాంకర్‌ను ఢీ కొట్టడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. బుధవారం తెల్లవారుజామున ఇరాన్‌కు చెందిన ఒక డ్రోన్లు కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని లక్ష్యంగా దాడులకు దిగాయి. అందులో ఒక డ్రోన్ విమానాశ్రయ పరిసరాల్లోకి దూసుకువచ్చి అక్కడే ఉన్న ఆయిల్ ట్యాంకర్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదం దాటికి ట్యాంకర్ పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. విమానాశ్రమం పరిసర ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్మేయడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్ డ్రోన్లతో గల్ఫ్ దేశాలపై విరుచుకుపడుతోంది. తాజా దాడి కువైట్ భద్రతా వ్యవస్థలను అప్రమత్తం చేసింది. ఈ ఘటనపై కువైట్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. మంటలు అదుపు చేసేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఇరాన్ నుంచి వచ్చిన పలు డ్రోన్లు, క్షిపణులను తమ రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయని కువైట్ దళాలు పేర్కొన్నాయి. ఈ ఘటనలో ప్రాణ నష్టం జరగలేదని, కేవలం ఆస్తి నష్టం జరిగిందని కువైట్ సివిల్ ఏవియేషన్ అథారిటీ ధ్రువీకరించింది.




# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఖాళీ చేయండి

- అక్బర్ రోడ్డు కార్యాలయం ఖాళీకి నోటీసు




**న్యూఢిల్లీ, మార్చి 25:** దేశ రాజధానిలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయానికి అధికారులు నోటీసు అందించారు. ల్యుటియన్స్ జోన్ ఖాళీ చేయాలని అక్బర్ రోడ్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయానికి ఎగ్జిట్ నోటీసు ఇచ్చారు. అలాగే 5వ నెంబర్ రైసినా రోడ్‌లోని యూత్ కాంగ్రెస్ ఆఫీస్‌ని కూడా ఖాళీ చేయాలని ఆదేశించారు. మార్చి 28లోపు రెండు ప్రాంగణాలను ఖాళీ చేయాలని డెడ్‌లైన్ విధించారు అధికారులు. 1978 నుంచి అంటే దాదాపు 48 ఏళ్ల నుంచి అక్బర్ రోడ్‌లోని ప్రధాన కార్యాలయం కేంద్రంగా పార్టీ కార్యకలాపాలను కాంగ్రెస్ నిర్వహిస్తోంది. అయితే, బలవంతపు తొలగింపును అడ్డుకునేందుకు న్యాయపరమైన మార్గాలను పరిశీంచి కోర్టును ఆశ్రయించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. మరోవైపు, గతేడాది కోట్లా మార్గ్‌లో తమ కొత్త ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. అయినప్పటికీ అక్బర్ రోడ్ ప్రాంగణాన్ని ఇంకా ఖాళీ చేయలేదు. పార్టీ కార్యకలాపాలు అక్కడే కొనసాగుతున్నాయి. అక్బర్ రోడ్ కార్యాలయంతో తమకు ఎంతో భావోద్వేగ బంధం ఉందని పలువురు పార్టీ సీనియర్లు చెబుతున్నారు. ఈ భవనానికి చరిత్రలో అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఒకప్పుడు బ్రిటిష్ పాలనలో వైస్రాయ్ లార్డ్ లిన్లిత్‌గో కార్యనిర్వాహక మండలి సభ్యుడైన సర్ రెజినాల్డ్ మాక్స్‌వెల్ ఇక్కడే నివసించారు. 1960ల ప్రారంభంలో భారతదేశంలో మయన్మార్ రాయబారి అయిన డా.ఖిన్ కీ నివాసంగా ఉండేది. ఆ తర్వాత నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్న డా.ఖిన్ కీ కుమార్తె ఆంగ్ సాన్ సూకీ చాలా సంవత్సరాలు అక్కడే నివాసం ఉన్నారు. 1977 ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం చెందింది. దీంతో పార్టీ చీలిపోయే పలిస్థితులు వచ్చాయి. ఇందిరాగాంధీ వర్గానికి పార్టీ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఓ భవనం కావాల్సి వచ్చింది. ఇందిరా గాంధీకి విధేయుడైన అప్పటి రాజ్యసభ ఎంపీ జి.వెంకటస్వామి అక్బర్ రోడ్‌లోని తన బంగ్లాను ఇచ్చారు. ఇక, అప్పటి నుంచి కాంగ్రెస్ తరఫున ప్రధానమంత్రులైన రాజీవ్ గాంధీ, పి.వి.నరసింహారావు, మన్మోహన్ సింగ్ సహా అందరూ దీన్ని ప్రధాన కార్యాలయంగా కొనసాగించారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
అమరావతి
ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు
పల్నాడు | బాపట్ల | ప్రకాశం
గురువారం 26 మార్చి 2026

# మహిళా మేలుకో..



# రాజకీయాలలో.. కొత్త శకానికి నాంది

- పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు
- మూడు దశాబ్దాల మహిళా స్వప్నం సాకారం
- 2010లో రాజ్యసభలో ఆమోదించినా ఫలితం శూన్యం
- బిల్లు ఆమోదిస్తే జిల్లాకు 5 సీట్లు తప్పనిసరి
- రిజర్వేషన్ల సీట్లు కూడా మారే అవకాశం
- ఇప్పటికే స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్
- భౌవిష్యత్తు రాజకీయం మహిళదే నంటోన్న నేతలు

రాజకీయం సరికొత్త శకానికి నాంది పలుకుతోంది..మూడు దశాబ్దాల చిరకాల స్వప్నం నేడు సాకారం కాబోతోంది.భిన్న వాదనలు..భిన్న వ్యాఖ్యానాలతో నిత్యం ఎన్నికల వాగ్దానంగానే మిగిలిపోయింది. చట్టసభలలో 33 శాతం మహిళలకు ప్రాతినిధ్యం కల్పించే 'మహిళా రిజర్వేషన్ బిల్లు' కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టేయోచన చేస్తోంది.. దీంతో దేశ వ్యాప్యంగా మహిళల్లో హర్షం వ్యక్తమవుతోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు పార్ల మెంటులో ప్రవేశ పెట్టాలని అన్నీ రాజకీయ పార్టీలకు చెందిన మహిళలు ఏక పక్షంగా నినదించినప్పటికీ కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు మాటలు చెప్పాయేకాని బిల్లును ప్రవేశపెట్టలేదు. ఇదిలావుండగా,2010 మార్చి 9న అప్పటి కాంగ్రెస్ ఆధ్వర్యంలో యుపియే ప్రభుత్వం రాజ్యసభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందినప్పటికీ సాకారం కాలేదు. దీంతో మళ్ళీ నేడు బిజేపి ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెడుతోన్న నేపథ్యంలో మహిళాబిల్లు ఆమోదం పొందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారుమహోళా బిల్లు పార్లమెంటులో పాసయితే రాష్ట్రాలలో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరిగే అవకాశం ఉంది. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు ఎక్కువగా ఉన్న నియోజవకవర్గాలు మహిళలుకు దక్కే అవకావం ఉన్నట్లు తెలుస్తోంది.

**అమరావతి, పొలిటికల్ బ్యూరో,**
**(మనసులో మాట)**

చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతోంది. అవకాశం ఉక్కువగా ఉంది. కేంద్రం పాత గణాంకాల ద్వారా రాజకీయాలలో తమకంటూ అవకాశం కల్పించాలని గొంతెత్తుతోన్న మహిళల పోరాటానిక ప్రతిఫలం లభిస్తోంది.75 ఏళ్ళ స్వాతంత్ర రాజకీయ ప్రస్థానంలో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ ముందుకు సాగుతున్నారు. విద్య, వైద్య, పారిశ్రామిక రంగాలలో పురుషులతో సమానంగా అవకాశాలను అందిపుచ్చుకుంటోన్న మహిళలు నేడు రాజకీయాలలో కూడా అవకాశాలను దక్కించుకుంటున్నారు. పంచాయితీ మెంబరు నుంచి దేశప్రధాని వరకు అచంచల విశ్వాసంతో తన ప్రతిభను చాటుకున్న మహిళామణులు ఇక నుంచి చట్టసభలలో కూడ తమ హవాను కొనసాగించనున్నారు. చట్టసభలలో తమకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని పోరుడుతోన్న మహిళలకు నేడు స్వాంతన లభించనుందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.కేంద్రప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిట్లును పార్లీమెంట్ లో ప్రవేశ పెట్టినున్న నేపథ్యంలో మహిళలనుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. 2010 మార్జి 9 అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున అప్పటి కాంగ్రెస్ నేతృత్వంలోని యుపియే ప్రభుత్వం రాజ్యసభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టింది. అయితే అప్పుడు అనేక కారణాలతో ఆ బిల్లు అమలు కాలేదు. మళ్ళీ 2023 సెప్టెంబర్ 19న కేంద్రంలో బిజేపి ప్రేశపెట్టిన నేపథ్యంలో బిల్లు ఆమోదం పొందేలా ఉన్నా పార్టీలు మద్దతు తెలపాలని మహిళా నేతలు అభ్యర్థిస్తున్నారు. ఇదిలావుండగా, ఒక వేళ మహిళా బిల్లు ఆమోదం పొందినప్పటికీ జనణగణన అయిన తర్వాతనే అమలు చేయవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తున్నా నేపథ్యంలో ఇప్పటికే స్థానిక రిజర్వేషనన్ల కారణంగా 50 జిల్లాలో పరిషత్ ఛైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మండల పరిషత్తు అధ్యక్షులు, జెడ్‌పీటీసీలు, మార్కెట్‌యార్డు ఛైర్మన్లు తదిరత పదవులలో పురుషుల కంటే మహిళా ప్రాతినిధ్యమే ఎక్కువగా కన్పిస్తుంది. దీనికి తోడు సామాజిక రిజర్వేషన్లు తో అనేక పదవులకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీనికి తోడు చట్ట సభలలో కూడా అదే విధానాన్ని కొనసాగిస్తున్న తరుణంలో మహిళా రిజర్వేషన్‌తో రాజకీయాలలో మహిళ ప్రాధాన్యత మరింత పెరగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 3.99 కోట్ల జనాభాలో 2.02 కోట్ల ఓట్లు మహిళలవి కాగా, 1.97 ఓట్లు మాత్రమే పురుషులవి. పునర్వ్యజన జరొఇగి, మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా ఆమోదం పొందితే దేశంలో ఎలా ఉన్నా రాష్ట్రం వారి ప్రాతినిధ్యం పెరుగుతోంది. ముఖ్యంగా రాజకీయ పరంగా ఛైతన్యం ఉన్న నియోజక వర్గాలు జనాభా ప్రాతిపధికను బట్టి మహిళకు వచ్చే అవకాశం ఉంది.ఈ విషయంలో కొందరు రాజకీయ నాయకులు నియోజకవర్గాలను వెతుక్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడు తున్నాయి.

రిజర్వేషన్లు మారే అవకాశం:

ఒక మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం లభిస్తే సీట్ల రిజర్వేషన్లు కూడా మారే అవకాశం ఉంది. ఇప్పుడున్న ఎస్సీ ఎస్టీ రిజర్వేష్లు మారే అవకాశం ఉంది.సీట్లు కూడా చేంజ్ కావచ్చు. రాష్ట్రం యూనిట్‌గా తీసుకుంటే న్ిఒయోజకవర్గఆల పునర్విభన జరిగితే 263 అసెంబ్లీ సీట్లు, 38 పార్టీమెంట్ సీట్లు పెరిగే అవకాం ఉంది. దీంతో 33 శాతం రిజర్వేషన్ల ప్రకారం చూస్తే 87 అసెంబ్లీ, 13 పార్లమెంట్ సీట్లు వచ్చే అవకావం ఉంది. . అదే విధంగా జిల్లాఓను పరిగణలోకి తీసుకుంటే 26 జిల్లాలో జిల్లాకు ఐదు 4 నుంచి 6 చొప్పున వచ్చే అవకాశం ఉంది. జనాభా, కులగణన తేలేంత వరకు మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందినా అమలు కాకపోవచ్చన్న భావన వ్యక్తమవుతోంది. 2010లో కాంగ్రెస్ రాజ్యసభలో ఆమోదం పొందినా కొన్న బేదాభి ప్రాయాల కారణంగా మహిళా బిల్లు కార్యచరణకు నోచుకోలేదు. అదే విధంగా ఇప్పుడు కూడా అదే విధానం ఉంటుందేమోనన్న భావన మహిళలో వ్యక్తమవుతోంది.

**ఏపీ ఏపీ అసెంబ్లీలో మహిళలకు దక్కే నియోజక వర్గాలివే...**

1,65,570 మంది మహిళలతో భీమిలి నియోజకవర్గం మొదటిస్థానంలో నిలిచింది...

పాణ్యం (1,54,460), గాజువాక (1,53,505), చంద్రగిరి (1,47,522), తిరుపతి (1,44,295), మంగళగిరి (1,41,514), పెనమలూరు (1,40,953), రంపచోడవరం (ఎస్టీ) (1,40,090), పెందుర్తి (1,39,430), గురజాల (1,38,055), విశాఖపట్నం నార్త్ (1,37,949), కోవూరు (1,37,063) , కర్నూలు (1,36,672), విజయవాడ ఈస్ట్ (1,35,996), విజయవాడ సెంట్రల్ (1,35,763), గుంటూరు వెస్ట్ (1,35,311)...

గన్నవరం (1,34,847), మైలవరం (1,34,785), నెల్లూరు రూరల్ (1,34,323), తెనాలి (1,33,452), నంద్యాల (1,32,924), అనంతపురం అర్బన్ (1,32,802), ఇచ్ఛాపురం (1,32,642), కడప (1,32,431), శ్రీకాకుళం (1,32,230), చింతలపూడి (ఎస్సీ) (1,32,182), రాజమహేంద్రవరం సిటీ (1,31,734), ప్రత్తిపాడు (ఎస్సీ) (1,31,487), రాజమహేంద్రవరం రూరల్ (1,31,483), గుంతకల్లు (1,31,306), కాకినాడ సిటీ (1,30,741), పలమనేరు (1,30,413), విశాఖపట్నం ఈస్ట్ (1,29,946) మాచర్ల (1,28,886), వినుకొండ (1,28,401), కాకినాడ రూరల్ (1,27,787), భీమవరం (1,27,590), రాయదుర్గం (1,27,358), మదనపల్లె (1,26,729), పోలవరం (ఎస్టీ) (1,25,235), కావలి (1,25,184), జమ్మలమడుగు (1,25,158), కొత్తపేట (1,24,901), పాయకరావుపేట (ఎస్సీ) (1,24,703), శ్రీకాళహస్తి (1,23,723), ప్రొద్దుటూరు (1,23,509), ఆదోని (1,23,311), విజయనగరం (1,22,966), రాయచోటి (1,22,679), కదిరి (1,22,542), రాప్తాడు (1,22, 296), ఆలూరు (1,22,036), గుంటూరు ఈస్ట్ (1,21,756), విజయవాడ వెస్ట్ (1,21,677), గూడూరు (ఎస్సీ) (1,21,523), ఒంగోలు (1,20,838), బనగానపల్లె (1,20,626), తాడిపత్రి నియోజకవర్గంలో 1,19,334 మంది మహిళలున్నారు.

# మొక్కజొన్న పంట దళారీల పాలేనా

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము డిమాండ్

**పల్నాడు, మార్చి 25, (మనసులో మాట):** రైతన్న తన చెమటను చిందించి పండించిన మొక్కజొన్న పంట దళారీల పాలవుతుందని రైతులని ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా శావల్యాపురం మండలంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బృందం పర్యటించి మొక్కజొన్న రైతులతో కలిసి మాట్లాడారు. పొట్లూరు గ్రామంలో రైతులతో కలిసి కల్లాలపై ఆరబోసిన మొక్కజొన్న కల్లాలని వారు పరిశీలించారు. బయట దళారీలు 1700 కొనుగోలు చేస్తున్నారని ప్రభుత్వం ప్రకటించిన ఎం ఎస్ పి కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తే రైతులకు ఆదాయం వస్తుందని, లేకపోతే రైతుల కష్టం దళారీల పాలవుతుందని వారికి ఆవేదన



వెల్లబుచ్చారు. రాము మాట్లాడుతూ కష్టపడి రైతులు పండించిన పంటల కు ప్రభుత్వం ఆదరణ లేకపోవడంతో దళారీలు ఆడిందే ఆటగా పాడిందే పాటగా తయారైందని, దళారీలకు కళ్లెం వేయాలి అంటే రైతులు పండించిన ప్రతి పంట ప్రభుత్వమే రైతు సేవ కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని, పల్నాడు జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో ముఖ్యమైన ప్రాంతాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేసి ఎమ్మెస్ పి ధర 2400 ఒక క్వింటాల్ ఇచ్చి వెంటనే కొనుగోలు చేయాలని లేనిచో రైతుల ఆవేదనకు ప్రభుత్వం గురవుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రైతులు కూడా తొందరపడి తక్కువ ధరకు అమ్ముకోవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు. గడిపూడి అంజయ్య. చింతా వీరాంజి. తూమాటి నాగేశ్వరరావు. కన్నా పున్నయ్య. అబ్బూరి రామారావు. గడిపూడి కోటయ్య. నంబూరి ఏసోబు. అంగలకుర్తి దావీదు. నాదెండ్ల వెంకటేశ్వర్లు. ఎర్రగుంట్ల హనుమంతు. ప్రభాకర్. అంజమ్మ. ఈ బృందంలో పాల్గొన్న నాయకులు. సిపిఐ శావల్యాపురం మండలం కార్యదర్శి రాయబారం వందనం. చీరాల ఆంజనేయులు. నర్రా వెంకటరత్నం. దుర్గారెడ్డి తదితరులు బృందంలో ఉన్నారు.

# బీసీ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి

## - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత





**అమరావతి మార్చి 25( మనసులో మాట)..** బీసీ హాస్టళ్లపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు సచివాలయంలో సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.మరో రెండు నెలల్లో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానుందని, ఈలోగా హాస్టళ్లలో మరుగుదొడ్ల నిర్మాణాలు, ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కాగా, రాష్ట్ర బీసీ, అమరావతిలోని రాష్ట్ర సచివాలయమరో రెండు నెలల తరవాత నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో బీసీ హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు చేరే నాటికి మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. హాస్టళ్లలోకి దోమలు రాకుండా దోమల నెట్ లు కిటికీలు, ద్వారాల వద్ద ఏర్పాటు చేయాలన్నారు. పరిశుద్ధమైన తాగునీరు అందించడంలో భాగంగా గడువులోగా ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలన్నారు. బీసీ హాస్టళ్లలో విద్యనభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన ఆహారంతో పాటు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు కొత్తగా ఏర్పాటు చేయబోయే 10 ఎంజేపీ స్కూళ్లను వచ్చే విద్యా సంవత్సరానికి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో బీసీ హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. ఏ ఒక్క బీసీ బిడ్డ బడి బయట ఉండకూడదన్నారు. ఆదరణ 3.0 పథకం అమలుపై తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ,

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



### గత ప్రభుత్వ వైఫల్యాలే..

# పోలవరం ప్రగతికి ఆటంకాలు

**లోక్ సభలో లావు శ్రీ కృష్ణ దేవరాయలు**

**పల్నాడు, మార్చి 25, (మనసులో మాట):** లక్షలాది ఎకరాలకు సాగునీరు, లక్షలాది కుటుంబాలకు నీరందించే ఆంధ్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ పరంగా నిధులు, అన్ని విధాలుగా సహకరించినా.. 2019 –24లోని గత వైసీపీ ప్రభుత్వం అవలంబించిన విధానాలు, నిర్ణయాలే ప్రాజెక్టు ప్రగతికి ఆటంకాలుగా మారాయని నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు లోక్ సభలో మాట్లాడారు. ప్రాణాధారమైన ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వం ఎలా దెబ్బతీసిందో 2025 కాగ్ నివేదిక ప్రకారం ఈరోజు జరిగిన లోక్ సభలో వివరించారు. "అప్పటి ఏపీ ప్రభుత్వం 2019 - 23 మధ్యలో ప్రాజెక్టుకు కేటాయింపులు దాదాపు 50% వరకు తగ్గించింది. భూసేకరణ, పునరావాసం కోసం కేంద్రం విడుదల చేసిన రూ.2,097 కోట్లు చెల్లింపులు లేకుండా నిలిచిపోయినట్టు, అలాగే, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సూచనలకు విరుద్ధంగా ప్రధాన ఆనకట్ట కాంట్రాక్టును అకస్మాత్తుగా రద్దు చేయటంతో దయాఫ్రాం వాల్ బయటపడిపోయి వరదల కారణంగా దెబ్బతిన్న విషయాన్ని, టెండర్ నిబంధనలను సడలిస్తూ బిడ్డింగ్ గడువును 21 రోజుల నుంచి 16 రోజులకు తగ్గించిన విషయాన్ని కూడా కాగ్ నివేదిక స్పష్టంగా తెలియజేసిందని పేర్కొన్నారు.ఇలా గత వైస్సార్సీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు అమలులో చేసిన లోపాలు, నిర్ణయాలే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు కీలకమైన ప్రాజెక్టుకు తీవ్రమైన వెనుకడుగు తీసుకొచ్చాయని సభ సాక్షిగా వివరించారు.

# పల్నాడు ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన బాలకృష్ణ



**పల్నాడు, మార్చి 25, (మనసులో మాట):** పల్నాడు జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారిగా బాలకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన ఆయనకు రెవెన్యూ సిబ్బంది, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆయన కార్యాలయ సిబ్బందితో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ పల్నాడు డివిజన్ పరిధిలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ఉన్న అర్హులందరికీ పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటానని, ఎక్కడా అవినీతికి తావులేకుండా విధులు నిర్వహిస్తానని తెలిపారు. భూ వివాదాలు, ఇతర భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.




# నియోజకవర్గాల పునర్విభజన సాధ్యమేనా..?

# అసంపూర్తిగా జన గణన

- దక్షిణాది రాష్ట్రాల్లో అధిక సంఖ్య లో సీట్లు పెరిగే అవకాశం
- పునర్విభజనకు ముందు మహిళా బిల్లు
- ఆంధ్రప్రదేశ్లో అసెంబ్లీ 263, లోక్ సభ సీట్లు 38 పెరిగే అవకాశం
- మహిళలకు మరింత ప్రాతినిధ్య పెరిగే అవకాశం



**అమరావతి, పొలిటికల్ బ్యూరో, (మనసులో మాట)**

భారత పార్లమెంట్ లోపల, దక్షిణాది ముఖ్యమంత్రుల కార్యాలయాల్లో, రాజకీయ పార్టీల వ్యూహ సమావేశాల్లో ప్రస్తుతం ఒకే ఒక ప్రశ్న ప్రతిధ్వనిస్తోంది. లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ఇప్పుడు సాధ్యమేనా..? 2021 జనాభా గణన ఇంకా అసంపూర్తిగా ఉండగా 2027 సెన్సస్ ఫలితాలు 2028 నాటికే అందుబాటులోకి వచ్చే స్థితిలో ఈ ప్రశ్న భలంగా తలెత్తుతుంది. ఈ నిర్ణయం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న కొత్త రాజకీయ–చట్టపరమైన మార్గం ఏమిటనే దానిపై కూడా ఆధారపడి ఉంది.

రాజ్యాంగం ఆర్టికల్ 82 (లోక్‌సభ) మరియు 170 (అసెంబ్లీలు) ప్రకారం ప్రతి జనాభా గణన తర్వాత డీలిమిటేషన్‌కు రాజ్యాంగం అవకాశం ఇస్తుంది కానీ అది పార్లమెంట్ చట్టం ద్వారా మాత్రమే అమలవుతుంది. "ఒక్కరు–ఒక్క ఓటు" సూత్రాన్ని నిలబెట్టుకోవడమే దీని ఉద్దేశం. అయితే 1971 జనాభా ఆధారంగా సీట్ల కేటాయింపును 1976లో 42వ సవరణ ద్వారా స్తంభింపజేశారు. కుటుంబ నియంత్రణలో విజయం సాధించిన దక్షిణ రాష్ట్రాలను శాపంగా మారకూడదన్న భావనతో ఈ "ఫ్రీజ్"ను 2001లో 84వ సవరణ ద్వారా 2026 వరకు పొడిగించారు. 2008లో 2001 జనాభా ఆధారంగా సరిహద్దులు మాత్రమే సర్దుబాటు చేశారు, కానీ మొత్తం సీట్ల సంఖ్య (లోక్‌సభకు 543, అసెంబ్లీలకు 4,123) అలాగే ఉండిపోయింది.

ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న కొత్త మార్గం రాజకీయంగా సంచలనాత్మకమైనది. 2011 జనాభా లెక్కలను ఆధారం చేసుకుని మొత్తం సీట్ల సంఖ్యను 50 శాతం పెంచి, మహిళా రిజర్వేషన్‌ను 2029 ఎన్నికలకు ముందే అమలు చేయాలని కేంద్రం భావిస్తోంది. గత రెండు వారాల్లో హోం మినిస్టర్ అమిత్ షా నేతృత్వంలో జరిగిన సమావేశాల్లో ప్రతిపాదనగా చర్చలో ఉన్నది. లోక్‌సభ సీట్లను 543 నుంచి 816కి పెంచడం, అందులో 273 సీట్లను మహిళలకు రిజర్వ్ చేయడం, రాష్ట్ర అసెంబ్లీలను 4,123 నుంచి సుమారు 6,185కి పెంచడం ప్రతిపాదనల సారాంశం.

ఈ ప్రతిపాదనలో అత్యంత ముఖ్యమైన అంశం ఏమిటంటే రాష్ట్రాల మధ్య సీట్ల నిష్పత్తి 2011 జనాభా ఆధారంగా ప్రస్తుతం ఉన్నట్లుగానే కొనసాగించడం. అంటే కొత్త జనాభా లెక్కలు ఉపయోగించకపోవడంతో ఉత్తర రాష్ట్రాలు (యూపీ, బీహార్) అంత ఎక్కువ లాభం పొందవు. దక్షిణ రాష్ట్రాలు (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక) తమకు జనాభా నియంత్రణ వలన నష్టం భయం నుంచి కొంత ఉపశమనం పొందుతాయి. ఇది రాజకీయంగా చాలా సున్నితమైన సమతుల్యతను సాధించే ప్రయత్నం.

తెలుగు రాష్ట్రాల పరిస్థితిని పరిశీలిస్తే 2011 ఆధారంగా సీట్ల నిష్పత్తి కొనసాగితే తెలంగాణ అసెంబ్లీ 119 నుంచి సుమారు 179కి, లోక్‌సభ 17 నుంచి 26కి పెరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ 175 నుంచి సుమారు 263కి, లోక్‌సభ 25 నుంచి 38కి పెరగనున్నాయి. ఇవి కేవలం అంచనాలు మాత్రమే. అధికారిక డీలిమిటేషన్ కమిషన్ ఏర్పడిన తర్వాతే ఖచ్చితమైన సంఖ్యలు వెలువడతాయి. ఈ ప్రతిపాదన అమలుకు రాజ్యాంగ సవరణ అవసరం. డీలిమిటేషన్ బిల్లుతోపాటు మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలి. దీనికి రెండు–మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం. ప్రస్తుతం కాంగ్రెస్, డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్ వంటి పార్టీలతో కేంద్రం చర్చలు జరుపుతోంది. మహిళా రిజర్వేషన్ సీట్ల కేటాయింపులో లాటరీ సిస్టమ్ లేదా రొటేషన్ విధానంపై చర్చ కొనసాగుతోంది.

అయితే ఈ మార్గంలో సవాళ్లు లేకపోలేదు. 2011 జనాభా ఆధారంగా 2026 తర్వాత డీలిమిటేషన్ చేయడం రాజ్యాంగ భావనకు విరుద్ధమంటూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది. దక్షిణ రాష్ట్రాలు ప్రస్తుతానికి ఉపశమనం పొందినా భవిష్యత్తులో జనాభా ఆధారంగా సీట్ల పునర్విభజనపై స్పష్టత కోరుతున్నాయి. ఇది కేవలం సీట్ల లెక్క కాదు, ఫెడరల్ భారతదేశ సమతుల్యత గురించి, ప్రాతినిధ్యం గురించి, రాబోయే దశాబ్దాల రాజకీయ సమీకరణాల గురించిన అంశం. అది సాంప్రదాయిక ప్రక్రియ కంటే భిన్నంగా, రాజ్యాంగ సవరణలు మరియు 2011 డేటాను ప్రాతిపదికగా తీసుకున్న రాజకీయ సమ్మతిపై ఆధారపడుతుంది. కేంద్రం ఈ బిల్లులను ప్రస్తుత బడ్జెట్ సెషన్‌లోనే (ఏప్రిల్ 2 వరకు) ప్రవేశపెట్టవచ్చు. ఇది 2029 ఎన్నికలకు ముందు భారత రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేస్తుంది. దక్షిణం ఏం చేస్తుంది? ఉత్తరం ఎలా స్పందిస్తుంది? అన్నది మాత్రమే ఇక వేచి చూడాలి.

# బాలికల రక్షణ - బాలల హింసా రహిత గ్రామ రూపకల్పనే మా లక్ష్యం




**తాడేపల్లి ,మార్చి 25, (మనసులో మాట):** బాలికల రక్షణ – బాలల హింసా రహిత గ్రామ రూపకల్పనే మా లక్ష్యం అని సిస్టర్ నీరజ అన్నారు. గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ సిస్టర్ నీరజ ఆద్వర్యంలోబుధవారం ఉదయం తాడేపల్లి మండలం ప్రాతూరు గ్రామ సచివాలయం నందు గ్రామ స్థాయి బాలల రక్షణ, పరిరక్షణా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు చేయటం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిస్టర్ నీరజ మాట్లాడుతూ బాలబాలికల రక్షణ,వారి అభివృద్ధి కోసం పని చేయుటలో మా సంస్థ ఎప్పుడు ముందుంటుందని తాడేపల్లి మండలం తో పాటు మంగళగిరి,పెదకాకాని, తుళ్ళూరు ఈ నాలుగు మండలాలలో కూడా బాలల హక్కుల గురించి, కిశోర బాలికలకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి, సమాజం లో ఆడపిల్లల పై జరిగే లైంగిక దాడులు, వేధింపుల నుండి రక్షించ బడటానికి ప్రభుత్వం నుండి అందుతున్న సేవలు , చట్టాల గురించి ముక్యంగా ఈ రోజులలో చిన్నపెద్దా తేడా లేకుండా తెలియకుండా అందరూ మోస గించబడుతూ ఆర్థికంగా నష్ట పోతున్నటువంటి సైబర్ దాడుల గురించి చైతన్యం కల్పిస్తున్నాం అని మన తాడేపల్లి మండలం లోని 11 గ్రామాలలో మా సంస్థ ముక్యంగా పిల్లల కోసం పని చేస్తున్నాం అని, ప్రాతూరు గ్రామంలో బాలల రక్షణ కమిటీ ఏర్పాటు చేయటం ఈ మంచి కార్యక్రమానికి మీరందరూ కలిసి రావటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.తర్వాత గ్రామ సచివాలయం సెక్రటరీ జే.అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజ భవిష్యత్తు తరాల నిర్మాణ, రేపటి తరం పౌరులైన బాలల అభివృద్ధి కోసం ఇలాంటి ఒక కమిటీ ఏర్పాటు చేయటం చాలా మంచి ఉద్దేశం ఇందులో ప్రభుత్వాన్ని కూడా కలుపుకొని పోవటం అనే ఆలోచన చాలా మంచి విషయం అని మన ప్రాతూరు గ్రామంలోని పిల్లల కోసం గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ తో పాటు మనమందరం కలసి ఈ కమిటీలో సభ్యులుగా ఉండి మన గ్రామాన్ని బాలల హింసా రహిత, బాలల స్నేహ గ్రామంగా తయారు చేద్దాం అని ప్రతిజ్ఞ చేయించారు. అత్తోట పోతురాజు సంస్థ సిబ్బంది మాట్లాడుతూ సమాజంలో ఎక్కువగా నిర్లక్ష్యానికి, హింసకు,దోపిడికి గురయ్యేది పిల్లలే అటువంటి పిల్లల ప్రాథమిక హక్కులు పొందుకోలేక పోవటానికి ఉన్న ప్రతీ అడ్డంకి తొలగించాలని సమాజంలో పిల్లల పాత్ర సంక్లిష్టమైనది అయినా సమాజం లో పెద్దల సామూహిక నిర్ణయం ద్వారా ఏ పనిఅయిన జరుగుతుందని అయినప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పిల్లలు మరియు యువత సమాజంలో చురుకైన భాగస్వాములుగా ఉండాలనే తమ గొంతును వినిపించాలనే తమ కోరికను ప్రదర్శిస్తూనే ఉండాలనేదే మా సంస్థ యొక్క ముఖ్య లక్ష్యం అని సమాజ భవిష్యత్తుకైనా పిల్లలే అత్యంత కీలకమైన వనరు, వారి శ్రేయస్సు, అభివృద్ధి విద్య అనేవి సమాజాలు, దేశాల గమనాన్ని నిర్దేశించే ప్రాథమిక ప్రాధాన్యతలు అని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ పెద్దలు అరవపల్లి శ్రీనివాస్ హాజరై చాలా మంచి కార్యక్రమం పిల్లల కోసం మీరు మీ సంస్థ ద్వారా చేస్తున్నదని , మా సహాయ సహకారం ఎప్పుడూ ఉంటుంది అని నూతన గ్రామ బాలల సరక్షణ కమిటిని అభినందించారు ఈ కార్యక్రమంలో సచివాలయం,హెల్త్ డిపార్ట్ మెంట్,గ్రామ పెద్దలు అంగన్వాడీ టీచర్స్ , పెద్దిపాగ అనిల్ కుమార్, సచివాలయం సిబ్బంది స్థానిక ఆషా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



### గోవిందాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి వారి

# నూతన ఆలయ పునః శంకుస్థాపన మహోత్సవం

**పల్నాడు, మార్చి 25,( మనసులో మాట):** విరాట్ విశ్వకర్మ శివలింగ గంటాలమ్మ ఆదిత్యాది నవగ్రహ సహిత గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారల నూతన పునః శంకుస్థాపన మహోత్సవం బుధవారం ఆలయ ప్రధాన అర్చకులు పలకలూరి శివాచార్యులు ఆధ్వర్యంలో విశిష్ట అతిథులు నాగర్ కర్నూల్ జిల్లా బిజినాపల్లి మండలం లట్టుపల్లి గ్రామం బ్రహ్మశ్రీ కాకోజు పాండురంగ స్వామి సారథ్యంలో గుంటుపల్లి వెంకటకృష్ణ మతాచార్యులు,సిద్ధు హరికృష్ణమాచారి,కొండి పర్తి పూర్ణా చార్యులు,కంచి రామబ్రహ్మం చార్యులు పూజాకార్యక్రమాలు నిర్వహించి యంత్ర స్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి గోపూజ, గణపతి పూజ పుణ్యాహవచనం, విశ్వకర్మ వాస్తు సకల దేవత ఆరాధన వాస్తు, మూర్తి దేవతా సకల దేవత హోమములు శంకు దేవతకు అభిషేకాది కార్యక్రమం నిర్వహించి 9 52 నిమిషాలకు యంత్ర స్థాపన కార్యక్రమం నిర్వహించారు. జయాధి పూర్ణాహుతి మంగళహారతి ఇచ్చి తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. దేవాలయ నిర్మాణంలో మీ శక్తి కొలది ధన ధాన్య వస్తు రూపేనా సహాయ సహకారము అందించి గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. సహాయ సహకారాలు అందించేవారు 9880 296834, 8125414724 నెంబర్లను సంప్రదించగలరని విజ్ఞప్తి చేశారు.

మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం

గురువారం 26 - 03 - 2026






# విశాఖలో వైసిపి ని నడిపించే యోధుడు..?

- ఫ్యాన్ కు కరెంటు పోయిందా...?
- విశాఖ నాలుగు దిక్కుల అయోమయ పరిస్థితి..
- గాజువాక, భీమిలి, పెందుర్తి, ఇదే పరిస్థితి..
- అయోమయ పరిస్థితిలో కింద స్థాయి కేడర్..
- కేవలం అధిష్టానం పిలుపుమేరకే సమీక్ష సమావేశాలు..
- గతంలో విశాఖను రెడ్డిల చేతుల్లో పెట్టారంటూ అపవాదు..
- అయోమయ పరిస్థితిలో నియోజకవర్గ సమన్వయకర్తలు..

**మల్కాపురం , మార్చి 25 (మనసులో మాట) :** 2024 సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విశాఖతో పాటు ఉత్తరాంధ్రలో వైసిపి ఘోర పరాజయం చవిచూడడంతో అప్పటివరకు చక్రం తిప్పిన విశాఖ ఉత్తరాంధ్రలో నాయకులు ప్రస్తుతం పార్టీ కార్యకలాపాలలో కనుమరుగు కావడం పార్టీలో గందరగోళ పరిస్థితి ఏర్పడుతుందని కింద స్థాయి నాయకులు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా విశాఖపట్నంలో నాలుగు దిక్కుల తో పాటు భీమిలి, పెందుర్తి, గాజువాక నియోజకవర్గాలలో వైసీపీ పరిస్థితి మరింత దీనస్థితిలో ఉందని చెప్పక తప్పదు. రానున్న స్థానిక ఎన్నికల్లో వైసీపీకి ఘోర పరాజయం చవిచూడక తప్పదని, ఇదే కాకుండా రానున్న 2029 ఎన్నికల్లో కూడా ఇప్పుడు వైసీపీలో ఉన్న అభ్యర్థులను బరిలో దించిన గెలుస్తారు అన్న నమ్మకం లేకపోవడంతో అధిష్టానం నిర్ణయం మేరకు మార్పులు చేర్పులు చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**విశాఖ దక్షిణం.......** ఈ నియోజకవర్గం కొంతమేరకు మెరుగు అనిపించుకున్న ఈ నియోజకవర్గ ఇన్చార్జ్ వాసు పల్లి గణేష్ కుమార్ ప్రజల మధ్య ఉంటూ నిత్యం కార్యకర్తలతో సంప్రదింపులు చేస్తూ కొంత నయం అనిపించుకుంటున్నారు. గతంలో వాసుపల్లి గణేష్ కుమార్ తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చినా కూడా ప్రస్తుతం వైసీపీ మీద ఎక్కువ దృష్టి సారిస్తూ ముందుకు సాగుతున్నారు. కానీ అధిష్టానం ఏ మేరకు ఎవరెవరికి ఏ సీట్లు ఖరారు చేస్తారో వేచి చూడాల్సిందే.

**విశాఖ పశ్చిమ.......** ఈ నియోజకవర్గానికి వచ్చేసరికి మాజీ శాసనసభ్యులు మల్ల విజయప్రసాద్ కేవలం తన రాజకీయ మనుగడ సాగించేందుకు కేవలం విశాఖపట్నంనికి శని, ఆదివారాలు హాజరవుతూ మిగతా రోజుల్లో తన వ్యాపార లావాదేవీ నిమిత్తం హైదరాబాదులో ఉంటూ, వివిధ రాష్ట్రాలలో తనపై ఆర్థిక లావా దేవి ల విషయంలో కోర్టు కేసులతో సతమతమవుతూ, చుట్టపు చూపు లా నియోజకవర్గంలోకి వచ్చి వెళ్ళిపోతున్నారు అన్న అపవాదులు లేకపోలేదు. దీంతోపాటు ఈ నియోజకవర్గంలో ప్రతి వార్డులో వర్గ పోరు మరింత ముదిరిపోవడంతో ఉన్న మాజీ కార్పొరేటర్లు కూడా ఇన్చార్జి పై అసహనం వ్యక్తం చేయడం తో పాటు, తెర వెనుక రాజకీయాలు చేయడం తో ప్రథమ శ్రేణి ద్వితీయ శ్రేణి నాయకులతోపాటు కార్యకర్తలు కూడా కనుమరుగు కావడంతో ఈ నియోజకవర్గంలో వైసిపి పూర్తిగా పట్టు తప్పిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**విశాఖ తూర్పు........** విశాఖ తూర్పు విషయానికి వచ్చేసరికి గత ఎన్నికల్లో మాజీ పార్లమెంటరీ సభ్యులు ఎంవి వి సత్యనారాయణ ను శాసనసభకు పోటీ చేయడం జరిగింది. ఆయన చిత్తుగా ఓడిపోవడంతో చేసేది లేక అప్పటికే ఎన్నో రియల్ ఎస్టేట్ రంగంలో అక్రమంగా దోచుకున్న స్థల వివాదాల్లో చిక్కుకొని కేసులు ఎదుర్కొంటూ విశాఖపట్నం నుంచి హైదరాబాద్ కు తన మకాన్ని మార్చేసి పూర్తిగా విశాఖను మర్చిపోవడం జరిగింది. కేవలం తన రియల్ ఎస్టేట్ రంగానికి పరిమితమై వివిధ కేసులు ఎదుర్కొంటూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేకపోవడం పూర్తిగా పార్టీకి పట్టు తప్పిందని చెప్పవచ్చు.

**విశాఖ ఉత్తరం......** విశాఖ ఉత్తరంలో కేకే రాజు సమన్వయకర్తగా అప్పుడప్పుడు నియోజకవర్గ ప్రజల వద్దకు వెళుతూ తూతూ మంత్రంగానే వార్డులో పర్యటనలు చేస్తూ నేనున్నాను అని చెప్పడం కోసమే పార్టీలో కార్యకలాపాలు సాగిస్తూ ఉండడంతో ప్రజల్లో అంతంతమాత్రంగానే ఆదరణ ఉందని ముఖ్యంగా కార్యకర్తల్లో ఎటువంటి చురుకుతనం లేకపోవడంతో పార్టీని ముందుకు తీసుకువెళ్లే కార్యకర్తలే లేకపోవడంతో ప్రజల్లో విశ్వాసం క్షీణించిపోతుందని చెప్పవచ్చు

**గాజువాక నియోజకవర్గం.....** ఇక్కడ కూడా ఇదే పరిస్థితి వైసీపీ హయాంలో శాసనసభ్యులుగా వయసు మళ్ళిన నాగిరెడ్డి తన కుమారుడు దేవన్ రెడ్డి తో కలిసి తన హవాను ఆ సమయంలో కొనసాగించిన 2024 ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గం నుంచి నాగిరెడ్డి తప్పించి అతన్ని ఇంటికి పరిమితం చేసింది అధిష్టానం. అప్పటికే కీలకమైన మంత్రి పదవి కొనసాగిన గుడివాడ అమర్నాథ్ కు గాజువాక నుంచి పోటీ చేసే విధంగా అవకాశం ఇవ్వడం జరిగింది. నాగిరెడ్డి పెద్ద కుమారుడైన దేవన్ రెడ్డిహూ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్తగా ఉన్నప్పటికీ, ప్రజల్లోకి వెళ్లకపోవడం, ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు దీంతో ప్రజల్లో వైసీపీకి పట్టు తప్పిందని స్పష్టమవుతుంది. దీంతోపాటు నాగిరెడ్డి తన చిన్న కుమారుడు వంశీ రెడ్డి జనసేన పార్టీలోకి వెళ్లిపోవడంతో ఇంకాస్త వైసిపి దీనస్థితిలోకి వెళ్లిపొందని చెప్పవచ్చు. ప్రస్తుతానికి నాగిరెడ్డి కి రాష్ట్ర పొలిటికల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ గా అధిష్టానం నియమించడంతో, గాజువాక వైసీపీ నాయకుల్లో విభిన్న స్వరాలు వినబడుతున్నాయి. వైసీపీ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎవరి మాట వినరు అటువంటిది ఈరోజు అడ్వైజరీ కమిటీ మెంబర్ చెప్పిన మాటలు అధిష్టానం వింటుందా అన్న అనుమానాలు కలుగుతున్నాయని కొందరు నాయకులు చర్చించుకుంటున్నారు.

**భీమిలి నియోజకవర్గం....** ఈ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో స్థానికులకు కాకుండా విజయనగరం నుంచి తీసుకువచ్చిన చిన్న శ్రీను ను ఎన్నికల బరిలోకి దించడం జరిగింది. ఇక్కడ కూడా వైసిపి ఘోర పరాజయం చెందడం తో స్థానికేతరుల ను బరిలోకి దించడం వైసిపి చేసిన పెద్ద తప్పిదం అని చెప్పవచ్చు. ఈ నియోజకవర్గంలో వైసీపీని పూర్తిగా ప్రజలు విస్మరించారని చెప్పవచ్చు ఎందుకంటే ఈ నియోజకవర్గంహూ చిన్న శ్రీను పూర్తిగా ముఖం చాటేయడంతో ఈ నియోజకవర్గంలో క్యాడర్ మరింత దిగజారిపోయింది.

**అనకాపల్లి నియోజకవర్గం.....** అధిష్టానం పిలుపుమేరకు ప్రస్తుతం అనకాపల్లి జిల్లా నియోజకవర్గ ఇన్చార్జిగా గాజువాక కు చెందిన గుడివాడ అమర్నాథ్ ను నియమించడం జరిగింది. గత ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గం నుంచి అమర్నాథ్ పోటీ చేసి పల్ల శ్రీనివాస్ చేతిలో చిత్తుగా చిత్తుగా ఓడిపోవడం జరిగింది. అంతకుమునుపు వైసీపీ ప్రభుత్వంలో కీలకమైన మంత్రి పదవి చేపట్టిన కూడా గాజువాకలో ఆయన ఓడిపోవడం మాయని మచ్చగా మిగిలిపోయింది. ప్రస్తుతం అనకాపల్లి ఇన్చార్జిగా ఉన్న గుడివాడ అమర్నాథ్ జిల్లా నియోజకవర్గాన్ని నాయకులను సమన్వయపరచుకొని ఏ విధంగా ముందుకు వెళ్తారో వేచి చూడాలి.

**పెందుర్తి నియోజకవర్గం.......** ఈ నియోజకవర్గంలో అదీప్ రెడ్డి తన ఓటమిని జీర్ణించుకోలేకపోవడంతో పూర్తిగా నియోజకవర్గంలో ప్రజలను కలవకపోవడం తో పాటు కనీసం కార్యకర్తలను కూడా దూరం పెట్టడం ఇక్కడ పరిస్థితికి అద్దం పడుతుంది. కేవలం అధిష్టానం ఆదేశాల మేరకే అప్పుడప్పుడు తెరపైకి వస్తూ ప్రజలకు దూరమవుతున్నారన్న వాదనలు లేకపోలేదు. ఇదే పరిస్థితి ఈ నియోజకవర్గాలలో ఇలా కొనసాగితే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరల రెండవసారి రాష్ట్రంలో వైసీపీ పార్టీకి బంగపాటు తప్పదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# విశాఖ తీరంలో సరికొత్త కాఫీ రుచులు

## "సన్ కేఫ్"ను ప్రారంభించిన సీపీ శంఖబ్రత బాగ్చీ



**విశాఖపట్నం , మార్చి 25 (మనసులో మాట) :** నగరంలోని సాగర తీరంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో, అత్యాధునిక హంగులతో సరికొత్త కాఫీ రుచులను పరిచయం చేస్తూ "సన్ కేఫ్" (ాబఆ ఋటవ) తన కార్యకలాపాలను ప్రారంభించింది. బీచ్ రోడ్ సమీపంలోని పాండురంగాపురంలో ఏర్పాటు చేసిన ఈ రెస్టారెంట్‌ను నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అంతకుముందు కేఫ్ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

**అరకు కాఫీ రైతులకు అండగా ఉండటమే మా లక్ష్యం: డాక్టర్ శృతి**

ఈ సందర్భంగా కేఫ్ అధినేత డాక్టర్ శృతి మాట్లాడుతూ, కోస్టల్ బెల్ట్ ప్రాంతంలో కాఫీ సంస్కృతిని మరింత అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఈ కేఫ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా విశాఖ గిరిజన ప్రాంతమైన అరకు కాఫీ రైతులను ప్రోత్సహించడమే తమ ప్రధాన ఉద్దేశ్యమని ఆమె స్పష్టం చేశారు. స్థానిక రైతులకు మద్దతుగా నిలుస్తూనే, నాణ్యమైన కాఫీని వినియోగదారులకు అందిస్తామన్నారు. రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా "సన్ కేఫ్" ఫ్రాంచైజీలను విస్తరించే ప్రణాళికలో ఉన్నామని ఆమె వెల్లడించారు.



**ఆహ్లాదకరమైన వేదిక: సీపీ ప్రశంసలు**

నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ.. నగర వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో కాఫీ తాగుతూ సేద తీరడానికి సన్ కేఫ్ ఒక కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుందని ఆకాంక్షించారు. కొత్త రుచులను పరిచయం చేయడంతో పాటు, స్థానిక రైతాంగానికి అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కందుల నాగరాజు, జనసేన పార్టీ నాయకులు డాక్టర్ బొడ్డేపల్లి రఘు, ఇతర ప్రముఖులు మరియు కేఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్‌గంజాయి వినియోగంపై ఉక్కుపాదం

## బాల్య వివాహాల పట్ల కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ డా:ఎన్. ప్రభాకర రెడ్డి

**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 25 :** జిల్లాలో మాదక ద్రవ్యాలు,మత్తు పదార్థాల వినియోగంపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, జరిపించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే పౌరులు బాధ్యతగా వ్యవహరించేలా జాగృతులను చేయాలని, ఇందుకు ప్రత్యేక అవగాహన ( డ్రైవ్ ) సదస్సులను నిర్వహించాలని కలెక్టర్ ఉద్బోధించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మాదక



ద్రవ్యాల నియంత్రణ కమిటి, జిల్లా రహదారి భద్రతా సమన్వయ కమిటీ, బాల్య వివాహాల నిర్మూలన చట్టం అమలుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశాలు జరిగాయి. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రవాణా నివారణకు పోలీసు, రవాణా, అటవీ, ఎక్సైజ్ శాఖలు జాయింట్ ఆపరేషను నిర్వహించాలని తెలిపారు. బస్సులు, రైల్వే స్టేషన్లలో డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు చేయాలని సూచించారు. 8వ పేజీలో



# సమన్వయంతో పనిచేసి డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా మార్చాలి

- డ్రగ్స్, గంజాయి సమాచారం టోల్ ఫ్రీ నంబర్ 1972 కి అందజేయండి : కలెక్టర్ విజయ కృష్ణన్
- కఠిన చర్యలతో గంజాయి, డ్రగ్స్ నియంత్రణ : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి ప్రతినితి , మార్చి 25 (మనసులో మాట) :** డ్రగ్స్, గంజాయి సమస్యను అరికట్టడంలో అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేసి అనకాపల్లి జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాదక ద్రవ్యాలు, గంజాయి నియంత్రణ చర్యలు మరియు నార్కో కో- ఆర్డినేషన్ సెంటర్ (ఎన్ సి ఓ ఆర్ డి ) అవగాహన కార్యక్రమాలకు సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ల తో కలిసి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా కేంద్ర ఎన్టీఆర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో డీ-అడిక్షన్ సెంటర్ పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అక్రమంగా టొబాకో ఉత్పత్తులు సరఫరా చేస్తున్న వారిపై టాక్స్, ఫుడ్ సేఫ్టీ, పోలీస్, ఈగల్ మరియు ఇతర శాఖలు కలిసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో గంజాయి లేదా డ్రగ్స్ కి సంబంధించిన ఏవైనా సమాచారం తెలిసినట్లయితే టోల్ ఫ్రీ నంబర్ 1972 కు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కమిటీ లోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గంజాయి రవాణాను పూర్తిగా అరికట్టాలని సూచించారు. విద్యా సంస్థ ల్లో ఈగల్ క్లబ్ లను ఏర్పాటు చేసి, విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని, గంజాయి వినియోగం లేదా విక్రయాలపై వెంటనే సమాచారం అందించాలని చెప్పారు. జిల్లాలో అన్ని విద్యా సంస్థల్లో కేవలం ప్రసంగాలు మాత్రమే కాకుండా డ్రాయింగ్, ఎస్సే రైటింగ్ వంటి కార్యక్రమాలను కూడా నిరంతరం 9వ పేజీలో

# ఆలయాల పవిత్రతను సంరక్షిస్తాం : ఉపముఖ్యమంత్రి పవన్

## రామతీర్థం గిరివలయాన్ని ప్రారంభించిన డిప్యూటీ సిఎం



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 25 :** రాష్ట్రంలో ఆలయాల పవిత్రతను సంరక్షించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ శాఖామంత్రి కొణిదల పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రామతీర్థం నీలాచలం (బోడికొండ) చుట్టూ గిరి ప్రదర్శన కోసం రూ.3.40కోట్ల గ్రామీణ ఉపాధిహామీ నిధులతో 3.7 కిలోమీటర్ల మేర కొత్తగా నిర్మించిన గిరివలయం బిటి రహదారిని పవన్ కల్యాణ్ బుధవారం అమరావతినుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో చాలా ఆలయాల పునర్జీవనానికి కృషి చేస్తున్నామని అన్నారు. పంచాయితిరాజ్, సాస్కి నిధులు సుమారు రూ.40కోట్లతో 22 ప్రధాన ఆలయాల వద్ద అభివృద్ధి పనులను మంజూరు చేశామన్నారు. రామతీర్థం గిరి ప్రదర్శనకు వచ్చే భక్తుల ఇబ్బందులు తొలగించడానికి రూ. 3.40 కోట్లతో ఈ రహదారిని మంజూరు చేశామని తెలిపారు. ఈ రూపంలో రామునికి సేవ చేసుకొనే భాగ్యం కలిగిందని పేర్కొన్నారు. మన సంస్కృతిని పరిరక్షించేందుకు, సంప్రదాయాలను కాపాడేందుకు, ఆలయాల పవిత్రతను రక్షించేందుకు కృషి చేయడం జరుగుతోందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఇదొక గొప్ప కార్యక్రమని కొనియాడారు. ఇటీవల కాలంలో గుడికి వెళ్లే భక్తుల సంఖ్య పెరుగుతోందని, దానికి తగ్గట్టుగా సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ధర్మాన్ని రక్షిస్తే, అదే తమను రక్షిస్తుందని తాము నమ్ముతున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రాంనారాయణరెడ్డి మాట్లాడుతూ, సంక్షేమం, అభివృద్ధితోపాటు,ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ గా



8వ పేజీలో

## డ్రగ్స్,గంజాయి వినియోగంపై ఉక్కుపాదం

6వ పేజీ తరువాయి మాదక ద్రవ్యాలు రవాణా, విక్రయం, సరఫరా చేసేవారికి కఠిన శిక్షలు పడేలా బలమైన ఆధారాలు సేకరించాలన్నారు. గంజాయి విక్రయించినా, వినియోగించినా బెయిల్ రాకుండా బైండోవర్ కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, గంజాయి, ఇతర మత్తు పదార్థాల చెడు ప్రభావాలను వివరించాలని ఆయన ఆదేశించారు. అన్ని విద్యా సంస్థల వద్ద ఉన్న దుకాణాలను తనిఖీ చేసి మత్తు పదార్థాలు ఉంటే వెంటనే దుకాణాలను సీజ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. శాఖల వారీగా మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమాలను రీల్స్ రూపంలో చేసి, వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలన్నారు. ప్రతీ గ్రామంలో మహిళా పోలీస్, అంగన్వాడీ కార్యకర్తలతో డ్రగ్స్ వినియోగంపై ర్యాలీ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. విద్యా సంస్థలలో ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల ప్రభావం పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. విద్యా సంస్థలకు దగ్గరలో ఉన్న మద్యం దుకాణాలను తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరిపే షాపులను మూసివేయించాలని అధికారులు కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ పంచాయతీ వద్ద గల మైక్ సెట్ల ద్వారా గ్రామ గ్రామాన మత్తు పదార్థాలు, బాల్య వివాహాలు, మహిళల అపహరణ, బాల కార్మికుల నిర్మూలనలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాలను నివారించడంలో సంబంధిత శాఖలు చేపట్టిన చర్యలపై కలెక్టర్ ఆరా తీసారు. మత్తు పదార్థాల నివారణపై జిల్లాలోని అన్ని విద్యా సంస్థలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఎస్.సి. ఎస్టీ, బిసి వసతి గృహాల పర్యవేక్షకులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి కూడా మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పీజీ, డిగ్రీ, నర్సింగ్, పాలిటెక్నిక్, జూనియర్ కళాశాల, ఐటిఐ విద్యార్థులతో పాటు 10, 9వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రజలకు తెలిసిన సమాచారాన్ని అందించేందుకు వీలుగా స్టిక్కర్లను ముద్రించి, బస్సులలో, ప్రముఖ కూడళ్ళల్లో అతికించాలని సూచించారు.

ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా సేకరించే ప్రజాభిప్రాయ సేకరణలో శతశాతం సంతృప్తిగా ఉన్నట్లు స్పందన తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని పౌరులందరూ బాధ్యతగా వ్యవహరించేలా ఒక కార్యక్రమాన్ని రూపొందించి ప్రత్యేక అవగాహన సదస్సులను నిర్వహించాలని అన్నారు. రహదారి భద్రత నియమాలను కచ్చితంగా అందరూ పాటించేలా అవగాహన కల్పించాలని, పదే పదే తప్పులు చేసిన వారికి అపరాధ రుసుము విధించాలని అన్నారు. హెల్మెట్ ధరించడం వలన కలిగే ఉపయోగాలను వివరించి, వాటిని వినియోగించేలా చైతన్యపరచాలని అన్నారు. బ్లాక్ స్పాట్స్ గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేయాలని అన్నారు. జిల్లాలో బాల్యవివాహాలు జరగరాదని, వివాహ వయసుకు ముందే వివాహం జరిపించిన వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో జరిగే వివాహాల వివరాలు తెలుసుకొని, వివాహ వయసుకు ముందే జరిపించే బాల్య వివాహాలపై కేసులు నమోదు చేయాలని అన్నారు. శుభలేఖలు ప్రింట్ చేసే ప్రింటర్లు, కళ్యాణ మండపాల యాజమాన్యాలు వధూవరుల వయసు నిర్ధారించుకొని వివాహాలు జరిపించాలని తేల్చిచెప్పారు. అలా కాకుండా వివాహాలు జరిపిస్తే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటిపై నిఘా ఉంచి చర్యలు చేపట్టాలని తెలిపారు.

ప్రతీ ప్రభుత్వ శాఖ మత్తు పదార్థాల నివారణ, బాల్య వివాహాలు అరికట్టడం, బాల కార్మికులు నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం పీఎం భారత్ స్కీం 2026 పోస్టర్లు, బ్రోచర్లు, స్టిక్కర్లను ఇతర అధికారులతో కలిసి విడుదల చేశారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవ్ రెడ్డి పాల్గొని జిల్లాలో మాదక ద్రవ్యాల రవాణా నివారణకు పోలీస్, సమన్వయ శాఖల సహకారంతో చేపట్టిన చర్యలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వి.మనీషా రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా రవాణా అధికారి టి.దుర్గా ప్రసాద్, జిల్లా ప్రజా రవాణ అధికారి శ్రీనివాసరావు, బిసి వెల్ఫేర్ అధికారి ఇ.అప్పన్న, కార్మిక శాఖ సహాయ కమిషనర్ పి.సువర్ణ, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయకర్త డా. జి.నాగభూషణరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కర రావు, జిల్లా డీ-అడిక్షన్ సెంటర్ రవి కుమార్, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల పవిత్రతను సంరక్షిస్తాం : ఉపముఖ్యమంత్రి పవన్



6వ పేజీ తరువాయి రూపొందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారంతో, ఇప్పటికే శ్రీకాళహస్తి ఆలయం వద్ద గిరిప్రదర్శన కోసం రహదారిని నిర్మించడం జరిగిందని, ఇప్పుడు రామతీర్థం వద్ద ప్రారంభించామని, కోటప్పకొండ వద్ద రహదారి నిర్మాణం త్వరలో పూర్తి కానుందని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రతిపాదనలు వచ్చాయని, దీనిపై త్వరలో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించి, నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ధూపదీప నైవేద్య పథకం, కామన్ గుడ్ ఫండ్, శ్రీవాణి ట్రస్టు నిధులతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఆలయాల అభివృద్ధికి, నిర్మాణానికి కృషి చేస్తున్నామని మంత్రి వివరించారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారతా సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతీ దేవాలయాన్ని అభివృద్ధి చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5వేల ఆలయాల్లో భజన మండళ్ల నిర్మాణానికి దేవాదాయశాఖ ద్వారా నిధులు మంజూరయ్యాయని చెప్పారు. రాష్ట్రంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని, దైవ భక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే కాకుండా, యువతకు మంచి భవితను కల్పించడం, ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని వర్చువల్‌గా మాట్లాడుతూ మంత్రి చెప్పారు. ఎంపి కలిశెట్టి అప్పల నాయుడు మాట్లాడుతూ, జిల్లాలో అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులంతా సమన్వయంతో కృషి చేస్తున్నామని, అందులో భాగంగానే ఈ రహదారిని నిర్మించడం జరిగిందని తెలిపారు. రామతీర్థం అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తామని చెప్పారు.రామతీర్థంలో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, రామతీర్థం గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లుతుందని చెప్పారు. ఇక్కడ కేవలం హిందూ దేవాల యమే కాకుండా, భౌద్ధ, జైన సంస్కృతుల ఆనవాళ్లు కూడా ఎన్నో ఉన్నాయని తెలి పారు. భక్తుల సౌకర్యార్థం సుమారు 3.40 కోట్ల రూపాయలను వెచ్చించి, 3.7 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించడం జరిగిందని చెప్పారు. ఈ రహదారి అభివృద్ధి వల్ల గిరి ప్రదర్శనకు వచ్చే భక్తుల సంఖ్య భవిష్యత్తులో మరింత పెరుగు తుందని అన్నారు. నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగమాధవి మాట్లాడుతూ, సనాతన ధర్మాన్ని పరిరక్షిందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు. రామతీర్థం అభివృద్ధికి మొదటి దశలో రూ.3.7 కోట్లతో చేపట్టిన ప్రతిపాదనలకు ఆమోదం లభించింద తెలిపారు. కోనాడ వేణుగోపాలస్వామి ఆలయ పునరుద్దరణకు రూ.కోటి,25లక్షలతో ప్రతిపాదించామన్నారు. ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రులకు, ఇందుకు సహకరించిన జిల్లా కలెక్టర్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో రామతీర్థంలో జరిగిన దుర్ఘటనలను గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధికి విశేషంగా కృషి చేయడం జరుగుతోందని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్‌వర్మతో పా టు పలువురు కూటమి పార్టీల నాయకులు, భక్తులు మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో జెడ్‌పి సిఈఓ బివి సత్యనారాయణ, డ్వామా పిడి శారదాదేవి, ఆర్‌డిఓ వెంటేశ్వరరావు, మండల అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం పనికిరాదు

**- మురుగునీరు నిలిచిపోకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**



**పార్వతీపురం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 25 :** జిల్లాలోని మునిసిపాలిటీల పరిధిలోని పారిశుద్ధ్య పనుల నిర్వహణలో నిర్లక్ష్యం పనికిరాదని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. మురుగునీరు ఎక్కడా నిలిచిపోకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, తద్వారా దోమలు వ్యాప్తి చెందకుండా ఉంటాయని అన్నారు. ప్రజలు, వ్యాపారస్తులు కాలువల్లో ప్లాస్టిక్ బాటిల్స్, వ్యర్థాలు వేయకుండా కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. బుధవారం స్థానిక గౌడ వీధి సమీపంలో గల మురుగునీటి కాలువలోని సిల్ట్ (మట్టి) తొలగింపు పనులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. కాలువల్లో ఎప్పటికప్పుడు మట్టిని తొలగించడం ద్వారా మురుగునీరు నిల్వ ఉండకపోవడంతో పాటు దుర్వాసన ఉండదని అన్నారు. ఇదేవిధంగా మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి, పారిశుధ్య కార్మికులతో ఎప్పటికప్పుడు సిల్ట్ ను తొలగించాలని కమిషనర్ ను ఆదేశించారు. డ్రైనేజీలలో సిల్ట్ తొలగింపు ప్రక్రియ శాస్త్రీయంగా జరగాలని, ఒక వ్యక్తి గంటకు ఎంత క్వాంటిటీ తీయగలరో నిర్ణయిం చి, ఆ మేరకు పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులన్నీ ఉదయం పూట నిర్దేశించిన సమయానికే పూర్తి కావాలని, మధ్యాహ్నం వరకు పనులను సాగదీయకూడదని స్పష్టం చేశారు. మేజర్, మైనర్ కాలువలకు ఇరువైపులా మొక్కలను నాటించాలని, తద్వారా ఆ ప్రాంతం అందంగా ఉంటుందని హితవు పలికారు. ఈ పర్యటనలో మునిసిపల్ కమిషనర్ జి.శ్రీనివాసరాజు, పారిశుద్ధ్య విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు అనకాపల్లి జోన్ లో బహిరంగ వేలం పాట

**- వేలం పాటకు ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**



**అనకావల్లి రూరల్ , మార్చి 25 (మనసులో మాట) :** ఈనెల 26 గురువారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న పది జోన్ లలో బహిరంగ వేలంపాట నిర్వహించడానికి గెజిట్ నోటిఫికేషన్ ప్రధాన కమిషనర్ కేతన్ గార్గ్ విడుదల చేశారు. ఆయా జోన్ పరిధిలో ఉన్న మార్కెట్ యార్డ్ లు, ఖాళీ స్థలాలు, వాణిజ్య షాపులు, కళ్యాణ మండపాలు, భవనాలు, చేపల చెరువులు, చెట్ల పలసయాలు, ఖాళీ స్థలాలు, పార్కులు సంబంధిత అంశాలపై బహిరంగ వేలం పాట నిర్వహించనున్నారు. అనకాపల్లి జోన్ రెవెన్యూ అధికారి కె రమణ మాట్లాడుతూ ఈనెల 26 నుంచి 31 వరకు వేలంపాటలు నిర్వహిస్తామన్నారు. 26 న హోల్ సేల్ కూరగాయలు మార్కెట్ సంబంధించి బహిరంగ వేలంపాట ఉంటుందన్నారు. గెజిట్ ప్రకారం సామాగ్రి వివరాలు, ఇతర అంశాలకు సంస్థ ప్రధాన కార్యాలయం, అనకాపల్లి జోన్ కార్యాలయం లోను అలాగే సంస్థ వెబ్‌సైట్ gvmc.gov.in-notifications లో అందుబాటులో ఉన్నాయి. జోనల్ కార్యాలయంలో 300 రూపాయలు చెల్లించి వేలంపాటకు సంబంధించిన పూర్తి వివరాలు పొందాలని సూచించారు.

## సీతంపేట టిటిడి ఆలయంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్లి బొజ్జిరెడ్డి ప్రత్యేక పూజలు



**పార్వతీపురం / సీతంపేట , మార్చి 25 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి బుధవారం సీతంపేటలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఎస్టీ కమిషన్ సభ్యులతో కలిసి ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన చైర్మన్ మరియు కమిటీ సభ్యులకు ఆలయ అధికారులు, అర్చకులు వేదమంత్రాలు, పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆలయ ప్రధాన అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధి, గిరిజనుల సంక్షేమం కోసం కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని, స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ, ముఖ్యంగా గిరిజన బిడ్డలకు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.సీతంపేట లాంటి ఏజెన్సీ ప్రాంతంలో టిటిడి ఆలయం ఉండటం ఇక్కడి భక్తులకు ఎంతో సంతోషదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యులు,స్థానికనాయకులు మరియు ఆలయసిబ్బంది పాల్గొన్నారు.

## ముత్యాల వెంకటేశ్వరరావు చేరికతో జిల్లాలో బిజెపి మరింత బలోపేతం

**వెంకటేశ్వరరావును కలిసి బిజెపి నాయకుల అభినందన వెల్లువ**



**అనకావల్లి రూరల్ , మార్చి 25 (మనసులో మాట) :** భారతీయ జనతా పార్టీలో ప్రముఖ సంఘ సేవకులు, పారిశ్రామికవేత్త, ఆధ్యాత్మికవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు చేరికతో అనకాపల్లి జిల్లాలో బిజెపి పార్టీ మరింత బలోపేతం అవుతుందని బిజెపి నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎం వి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కార్యా లయంలో వెంకటేశ్వరరావును బిజెపి శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లా డుతూ చాలాకాలంగా ఉత్తరాంధ్రలో ఎవరు చేయని విధంగా తన సొంత నిధులు కోట్లాది రూపాయలతో అనేక సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్య క్రమాలతో మంచి పేరు తెచ్చుకున్న వెంకటేశ్వరరావు బిజెపి పార్టీని ఎంచుకోవడం మంచి నిర్ణయంగా అభివర్ణించారు. ఆయనకున్న మంచి పేరు అలాగే బిజెపికి ఉన్న మంచి పేరు కలిసి నూతన వరవడికి నాంది పలకడం ఖాయమన్నారు. ముందుగా బిజెపి నాయకులు ఎం.వి.ఆర్ ను పూలమాల, దుస్సాలువ వేసి ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఎం.వి.ఆర్ మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి నావంతు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తానన్నారు. మోడీజీ చేపట్టిన సాహసోపేత నిర్ణయాలు, పథకాలు గురించి ప్రజలలో విస్తృత అవగాహన, చైతన్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో నెంబర్ వన్ పార్టీగా తీర్చిదిద్దుటకు అందరూ కృషి చేయాలని వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఉడా రమేష్, మండల అధ్యక్షుడు వాయిబోయిన నర్సింగ్ యాదవ్, జిల్లా కార్యదర్శి జి.భానుమతి, దళిత మోర్చ జిల్లా అధ్యక్షులు జి.సామ్రాట్ కుమార్, కశింకోట మండల అధ్యక్షుడు ఎ.అప్పారావు, సేనాపతి అప్పారావు, వి. సంతోష్, మంత్రి జగదీష్, వి. కనకమహాలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎస్టీ కమిషన్ చైర్మన్..వైద్య సేవలపై ఆరా

**ఆసుపత్రి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన చైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి**



**పార్వతీపురం / సీతంపేట , మార్చి 25 (మనసులో మాట) ప్రతినిధి :** రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఈ పర్యటనలో కమిషన్ సభ్యులు గుర్ల సునీత, కద్రక మల్లేశ్వరరావు, మరియు ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ పవర్ స్వప్న జగన్నాథ్ తో కలసి పాల్గొన్నారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను తనిఖీ చేసిన చైర్మన్, రోగులకు అందుతున్న వైద్య సేవలపై డాక్టర్లతో చర్చించారు. ఆసు పత్రి లోని విభాగాలు సమర్థవం తంగా పనిచేస్తున్నాయని, రోగుల తాకిడి పెరిగినప్పటికీ వైద్యులు మెరుగైన సేవలు అందిస్తున్నారని చైర్మన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో నివసించే గిరిజనులతో పాటు గిరిజనేతరు లకు కూడా నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని డాక్టర్లను ఆదేశించారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరతతో పాటు మరికొన్ని మౌలిక వసతుల అవసరం ఉందని డాక్టర్లు కమిషన్ దృష్టికి తీసుకు వచ్చారు. కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర ఎస్ టి కమిషన్ చైర్మన్ పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయ ఆవరణలో అడవి తల్లి విగ్రహానికి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నల్ జగన్నాథ్, ఎస్టీ కమిటీ సభ్యులుతో కలిసి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఎన్ టి ఆర్ అడ్వెంచర్ పార్క్ ని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నల్ జగన్నాథ్, ఎస్టీ కమిటీ సభ్యులుతో తిలకించారు. పార్కులో 5డి మినీ థియేటర్లో చిత్ర ప్రదర్శన తిలకించి, బోటు షికారులో పాల్గొని పార్కు మొత్తం తిలకించి హర్షం వ్యక్తం చేశారు. గిరిజన గిరిజనేతరులకు ఈ పార్కు మంచి ఆహ్లాదాన్ని ఆనందాన్ని ఇస్తుందన్నారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఆసుపత్రి సిబ్బంది మరియు డాక్టర్లు వివరించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాము. ముఖ్యంగా ఐటీడీఏ ద్వారా అవసరమైన వసతులను కల్పించి, సిబ్బంది కొరతను తీర్చి, గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారులు, ఆసుపత్రి సిబ్బంది మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ఎన్నికల రోల్స్ మ్యాపింగ్, ఫారమ్‌ల పరిశీలన పక్కాగా జరుగుతోంది


**- పెరిగిన ఓటర్ల నమోదు**

**- జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత**

**- రాజకీయ పార్టీలతో సమగ్ర సమీక్ష సమావేశం**



**పార్వతీపురం , మార్చి 25 (మనసులో మాట) ప్రతినిధి :** జిల్లాలో ఎన్నికల రోల్స్ మ్యాపింగ్, ఫారమ్‌ల పరిశీలన పక్కాగా జరుగుతోందని జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత అన్నారు. బుధవారం ఆమె ఛాంబర్ లో జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా కొనసాగేందుకు రాజకీయ పార్టీలతో సమన్వయం అత్యంత కీలకమని డిఆర్ఓ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 2002 ఎన్నికల రోల్ డేటాను 2025 డేటాతో బూత్ లెవల్ అధికారి యాప్‌లో మ్యాపింగ్ చేసే ప్రక్రియ వేగవంతంగ జరుగుతోందని వివరించారు. జిల్లాలో 68 శాతం మ్యాపింగ్ పూర్తి చేసి రాష్ట్రంలో మూడవ స్థానంలో ఉన్నామని పేర్కొన్నారు. అలాగే గతేడాది జనవరి నుండి ఈ సంవత్సరం మార్చి 25 నాటికి సుమారు 4వేల మంది ఓటర్లగా నమోదు చేసుకున్నారని అన్నారు. అందిన ఫారమ్‌లు, తిరస్కరించినవి, ఆమోదించినవి, ఎన్‌రోల్‌మెంట్ ఇన్‌క్లూజన్‌కు పంపినవి, పెండింగ్‌లో ఉన్నవి వంటి అంశాలను నియోజకవర్గాల వారీగా పార్టీల ప్రతినిధులకు వివరించారు. పెండింగ్ ఫారమ్‌లను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్యుమరేషన్ ఫామ్ ను ప్రతీ ఇంటికీ ఇవ్వడం జరుగుతోందని డి ఆర్ఓ చెప్పారు. ఓటు ఉన్న ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా స్థానికతను నిర్ధారిస్తూ డిక్లరేషన్ ఇవ్వాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియను ఇక్కడ కూడా అమలు చేస్తే అసలు ఓటర్ల సంఖ్యను గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల రోల్స్ సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుకుగా పాల్గొని, లోపాలు ఉన్నట్లయితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకు రావాలని డిఆర్ఓ సూచించారు. ఓటర్ల జాబితాల ఖచ్చితత్వం కోసం పార్టీల సహకారం అవసరమని పేర్కొన్నారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని, ఎన్నికల రోల్స్ మ్యాపింగ్, ఫారమ్‌ల పరిశీలన, పెండింగ్ అంశాలపై తమ సూచనలు, అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఉండే ఓటర్లలో సగానికి పైగా గ్రామాల్లో ఉండడం లేదని, వివిధ ప్రాంతాల్లో ఉంటున్నారని, ఎన్నికల సమయంలో మాత్రమే ఓట్లు వేయడానికి వస్తున్నారని అలాంటి వారిని గుర్తించాలని పార్టీ ప్రతినిధులు డిఆర్ఓను కోరారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ప్రతినిధి పైల. శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి గొట్టాపు. వెంకట నాయుడు, బీజేపీ పార్టీ ప్రతినిధి సి. బాలాజిరావు, వైసీపీ పార్టీ ప్రతినిధి యం. ప్రకాశరావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి వంగల. దాలి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## గూడెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాడేరు ప్రయాణం



**గూడెం / సీలేరు , మార్చి 25 (మనసులో మాట) :** పాడేరులో వైసీపీ నియోజకవర్గ స్థాయి సమావేశానికి మొదటి సారిగా విచ్చేసిన అరకు పార్లమెంట్ పరిశీలికులు చింతల పూడి వెంకట రామయ్య కి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జీకే వీధి వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ మరియు జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి,వైస్ ఎంపీపీ లోత దేముడు,అల్లూరి జిల్లా క్రిస్టియన్ వింగ్ జిల్లా అధ్యక్షులు వసుపరి తిమోతి,నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు వనపల రాజేష్,నియోజకవర్గ యువజన అధ్యక్షులు లమ్మసింగి రమేష్,జీకే వీధి నా సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ, దామనపల్లి పంచాయితీ పార్టీ అధ్యక్షులు సాగిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మే 1 నుండి 31, వరకు జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 25 :** జిల్లాలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను మే 1 నుండి 31, వరకు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎస్. వెంకటేశ్వరరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ, విజయవాడ ఆదేశాల మేరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, విజయనగరం ఆధ్వర్యంలో వివిధ క్రీడా విభాగాలలో ఈ శిబిరాలు నిర్వహించబడనున్నాయని ఆయన పేర్కొన్నారు. 08 నుండి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలను క్రీడల వైపు ఆకర్షించడం, వారి వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా చేయడం, చిన్న వయస్సులోనే ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఈ శిబిరాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ శిబిరాల ద్వారా పిల్లలు పాఠశాల, జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీలకు సిద్ధమవ్వడమే కాకుండా, వేసవి అనంతరం కూడా క్రీడా కార్యకలాపాలను కొనసాగించేలా ప్రోత్సహించడం జరుగుతుందని వివరించారు. ఆసక్తి కలిగిన గుర్తింపుపొందిన క్రీడా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతినిధులు, ఫిజికల్ డైరెక్టర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, కోచ్‌లు మరియు సీనియర్ క్రీడాకారులు ఈ నెల 28వ తేదీలోపు తమ ప్రతిపాదనలు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, విజయనగరం కార్యాలయానికి సమర్పించాలని కోరారు. ఇతర వివరాల కోసం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయం, రాజీవ్ స్టేడియం, పాత బస్ స్టాండ్ వద్ద ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు సంప్రదించవచ్చని తెలిపారు. వివరాలకు ఏ. శ్రీనివాసరావు (ఫోన్: 8074116276), బి. రూప్ కుమార్ (ఫోన్: 9491767327) ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## సమన్వయంతో పనిచేసి డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా మార్చాలి

6వ పేజీ తరువాయి నిర్వహించాలని డిఈఓ మరియు విద్యాసంస్థల యాజమాన్యాలను ఆదేశాలు జారీ చేశారు. రైల్వే స్టేషన్, రైళ్లలో మరియు బస్టాండ్ లలో నిరంతరం గస్తీ నిర్వహించాలని పోలీస్, ఎక్సయిజ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో క్రమం తప్పకుండ నశా ముక్త్ భారత్ కార్యక్రమాలను చేపట్టాలని, ప్రతి హాస్టల్ లలో డ్రగ్స్ మరియు గంజాయిపై అవగహన కల్పించాలని, పోస్టర్ లను ఏర్పాటు చేయాలన్నారు. కళాశాలల్లో నోడల్ అధికారిని నియమించాలని, ప్రతి పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు వద్ద ఏదైనా డ్రగ్స్ సంబంధిత సమాచారం ఉన్నచో పోలీస్ శాఖకు లేదా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. డ్రగ్ డిపార్ట్మెంట్‌కు సంబంధించి, ఎన్ ఆర్ ఎక్స్ డ్రగ్స్ అక్రమ విక్రయాలను పూర్తిగా నియంత్రించేందుకు, ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆన్‌లైన్ ద్వారా అక్రమంగా ఎన్ ఆర్ ఎక్స్ మెడిసిన్స్ ఆర్డర్ చేసి విక్రయిస్తున్న మెడికల్ షాపులపై ప్రత్యేక దృష్టి పెట్టి, తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ జిల్లాలో గంజాయి రవాణా నిరోధానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి నట్లు తెలిపారు. పోలీస్, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో తనిఖీలు చేపట్టి రోజువారీగా కేసులు నమోదు చేస్తున్నాయని తెలిపారు. జిల్లాలో ప్రధానంగా నర్సీపట్నం మండలం డౌనూరు, వి మాడుగుల మండలం తాడిపర్తి, చీడికాడ మండలం కోనాం, డౌనూరు, కేడిపేట మండలం భీమవరం, దేవరాపల్లి మండలం శ్రీరాంపురం ప్రాంతాల్లో శాశ్వత చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, జిల్లా వ్యాప్తంగా 38 వాహన తనిఖీ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైల్వే మార్గాల ద్వారా గంజాయి రవాణా అధికంగా జరుగుతున్నందున, రైల్వేస్టేషన్, రైళ్ల పై ప్రత్యేక నిఘా ఉంచి అనుమానితులను తనిఖీ చేయాలని సూచించారు. ఈ 2025-26 సంవత్సరానికి సంబంధించి ఇప్పటివరకు 158 కేసులు నమోదై, 492 మందిని అరెస్ట్ చేసి, 9,726 కేజీల గంజాయి, 145 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎక్సయిజ్ అధికారి వి.సుధీర్, డి.అర్యో. వై.సత్యన్నారాయణ రావు, జిల్లా రవాణా, ప్రజా రవాణా, వ్యవసాయ, విద్యా, అటవీ, వెనుకబడిన, గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖల జిల్లా స్థాయి అధికారులు, అనకాపల్లి ఆర్డీఓ, డిఎస్పీ లు షేక్ అయిషా, ఎం.శ్రావణి, రైల్వే, జి ఆర్ పి, ఈగల్ శాఖల పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాముకు మాతృవియోగం



**మునగపాక , మార్చి 25 (మనసులో మాట) :** మునగపాక మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం తల్లి టెక్కలి సూర్యనారాయణమ్మ 83 మంగళవారం పరమ పదించారు. బుధవారం ఆమెకు అంత్యక్రియలు నిర్వహించారు. ఆమెను కడసారి చూడడానికి మండల వ్యాప్తంగా కూటమి నేతలు తరలివచ్చి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె అంతిమయాత్రలో వందలాది మంది ప్రజలు పాల్గొని అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



## యుద్ధప్రాతిపదికన సి.ఎస్.సి పనులను పూర్తి చేయాలి : కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 25 :** జిల్లాలోని కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆర్.డబ్ల్యూ.ఎస్ ఇంజనీరింగ్, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన ప్రతి సి.ఎస్.సి పని పూర్తి కావడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రతి ఇంజనీరు తాము సాధించిన రోజువారీ ప్రగతిని వివరించాలని, దీనిని ఒక సవాలుగా తీసుకోవాలని సూచించారు.ఏ ఒక్క పని కూడా పెండింగ్‌లో ఉండరాదని, జరిగిన పనులపై ఫోటోలు పంపాలని ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తిచేసిన పనులకు సంబంధించిన బిల్లులను ఆన్లైన్ నందు నమోదు చేయాలని అన్నారు. బిల్లులు అప్లోడ్ చేయని పక్షంలో అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఐసీడీఎస్ పీడీ టి.కనకదుర్గ, గిరిజన సంక్షేమ శాఖ డీడీ ఏ.విజయ శాంతి, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 27న సీతారామ కళ్యాణం



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 25 :** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణం శ్రీమద్రామాయణ ప్రాంగణంలో శ్రీరామనవమి పర్వది నాన్ని పురస్కరించుకొని ఈ నెల 27వ తేదీన సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని భక్తులందరూ పాల్గొన వలసిందిగా ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారా యణం శ్రీనివాస్ కోరారు. ఈరోజు ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీరామ నవమి వేడుకల ఉత్సవ ప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ 27వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు సీతారామ కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నామని ఈ ఉత్సవంలో భక్తులందరూ పాల్గొని తరించాలని పిలుపు నిచ్చారు. విలేకరుల సమావేశంలో దేవాలయం అర్చకులు దేవాలయం అర్చకులు చాణక్య, మేనేజర్ శ్రీనివాసరాజు, పిఆర్ఓ రమణ తదితరులు పాల్గొన్నారు

## అనకాపల్లి లో ఘనంగా సీతారాముల కళ్యాణ రాట మహోత్సవం

- ముఖ్య అతిథిలు గా హజరైన మాజీ

మంత్రి దాడి వీరభద్రరావు, పద్మావతి దంపతులు, టిడిపి రాష్ట్ర కార్యానిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్



**అనకావల్లి ప్రతినిధి , మార్చి 25 (మనసులో మాట) :** అనకావల్లి గవరపాలెం శ్రీ పెదరామ స్వామి దేవస్థాన ప్రాంగణంలో బుధవారం శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా స్వామివారి కళ్యాణరాట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిలుగా మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, పద్మావతి దంపతులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడిరత్నాకర్ హజరయ్యారు. ముందుగా మేళతాళాలతో శాస్త్రోక్తంగా రాట మహోత్సవాన్ని జరిపారు. ఈనెల 27 న శ్రీ రామ నవమి పర్వదినాన శ్రీ రామచంద్ర మూర్తి సీతా మహా లక్ష్మి వార్ల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగు తున్నాయి. అదే రోజు మధ్యాహ్నం స్వామివారి భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రత్నాకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మళ్ల రాజా , బొడ్డేడ శంకరరావు, కర్రీ శివన్నారాయణ, కొణతాల గోపికృష్ణ, కొణతాల రత్నాజీ, కర్రి చిన్న అప్పల నాయుడు, కర్రీ అప్పాజీ, కోరుబిల్లి ఆరుద్ర, పెతకంశెట్టి శ్రీను, మొల్లేటి నాగేశ్వరరావు, పెంటకోట చిన్న, నోముల లక్ష్మణ్, అధికసంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

### చిన్న బజార్ లో స్వామి వార్ల కళ్యాణ రాట మహోత్సవం

అనకాపల్లి మెయిన్ రోడ్ లోని చిన్న బజార్ లోగల శ్రీ సీతారామ ఆలయ ప్రాంగణంలో బుధవారం శ్రీరామనవమి లో భాగంగా కళ్యాణ రాట మహోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా స్వామి వార్ల కళ్యాణ రాట కు ప్రత్యేక పూజలు చేసారు. ఈ నెల 27 న సీతారామ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు, మున్సిపల్ మాజీ ఛైర్మెన్ కొణతాల జగన్నాధరావునాయుడు (జగన్ ), ఆలయ కమిటీ అధ్యక్షులు. కె నారాయణరావు మాస్టారు, కార్యదర్శి సిరసపల్లి సూరిబాబు, కోశాధికారి దాసిరెడ్డి వెంకటేశ్వరరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు తిమ్మాపాత్రుని వెంకటేష్, కార్యదర్శి సిరసపల్లి రాజు, కోశాధికారి పాముల ప్రసాద్, కన్వీనర్ కుంచా చిన్న, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థినులతో ఎస్టీ కమిషన్ చైర్మన్ సహబంతి భోజనం

కె.డి.కాలనీ బాలికల పాఠశాలలో ఆర్.ఓ.ప్లాంట్ ప్రారంభం..విద్యార్థినుల సృజనాత్మకతను అభినందించిన చైర్మన్



**పార్వతీపురం / గుమ్మలక్ష్మీపురం , మార్చి 25 (మనసులో మాట) :** పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం, కె.డి. కాలనీలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు)ను రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

### నదుపాయాల పరిశీలన - ఆర్.ఓ ప్లాంట్ ప్రారంభం

పాఠశాల పర్యటనలో భాగంగా విద్యార్థినులకు సురక్షితమైన మంచినీరు అందించే లక్ష్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్.ఓ. వాటర్ ప్లాంట్‌ను చైర్మన్ ప్రారంభించారు. అనంతరం తరగతి గదులను సందర్శించి, విద్యార్థినులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, విద్యాబోధన తీరు మరియు భోజన పథకం అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు.

### సృజనాత్మకతకు ప్రశంసలు

పాఠశాల హౌస్ యాక్టివిటీస్‌లో భాగంగా విద్యార్థినులు అత్యంత ప్రతిభతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించారు. విద్యార్థినులు ప్రదర్శించిన నమూనాలు, వారి సృజనాత్మకతను చూసి ఆయన ప్రత్యేకంగా అభినందించారు. గిరిజన విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

### విద్యార్థినులతో కలిసి భోజనం

మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థినులతో కలిసి చైర్మన్, సభ్యులు సహబంతి భోజనం చేశారు. వంటల నాణ్యతను పరీక్షించి, విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయశాంతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, మండల పరిషత్ మరియు సచివాలయ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దళితుల భూములను ఆక్రమిస్తే సహించేది లేదు

రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారామ్



**జియ్యమ్మవలస , మార్చి 25 (మనసులో మాట) :** పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలం, చింతలబెలగాం గ్రామంలో దళితుల భూముల ఆక్రమణ మరియు స్మశాన వాటిక వివాదంపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ సీరియస్ అయ్యింది. గత మూడు నెలలుగా విజయవాడలోని ఎస్సీ కమిషన్ ప్రధాన కార్యాలయానికి అందుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో, కమిషన్ ప్రతినిధులు బుధవారం గ్రామంలో క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. చింతలబెలగాం గ్రామానికి చెందిన 9 మంది ఎస్సీ సామాజిక వర్గ బాధితులకు చెందిన సుమారు 12 ఎకరాల భూమిని ఇతర సామాజిక వర్గాల వారు అక్రమంగా ఆక్రమించుకున్నారని బాధితులు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. తమ భూములను ఎవరికీ అమ్మలేదని, లీజుకు కూడా ఇవ్వలేదని, కానీ రికార్డుల్లో పేర్లు ఎలా మారాయో అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదే గ్రామానికి చెందిన బెలగాం సాయమ్మ అనే మహిళ ఇటీవల మృతి చెందగా, దళితులకు కేటాయించిన స్మశాన వాటికలో ఆమె మృతదేహాన్ని ఖననం చేశారు. అయితే ఆ స్థలం తమదంటూ ఇతర సామాజిక వర్గాల వారు రాత్రికి రాత్రే శవాన్ని బయటకు తీసి వేరే చోట పడేయడంపై ఎస్సీ కమిషన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఇది అత్యంత దారుణమైన మరియు అమానవీయమైన చర్య అని కమిషన్ ప్రతినిధి పేర్కొన్నారు. గౌరవ ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.హెచ్. విక్టర్ ప్రసాద్ గారి ఆదేశాల మేరకు అధికారులు ?ఎం.ఆర్.ఓ, సాంఘిక సంక్షేమ శాఖ మరియు పోలీస్ యంత్రాంగంతో కలిసి వివాదాస్పద భూములను పరిశీలించారు. ఈ అక్రమ భూ బదలాయింపులు మరియు స్మశాన వాటిక ఘటనపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నారు. ఆర్.డి.ఓ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి, బాధితులకు తిరిగి వారి భూములు దక్కేలా చూస్తామని కమిషన్ భరోసా ఇచ్చింది. దళితుల భూములు వేరే వారికి మారడం చట్ట విరుద్ధం. బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు ఎస్సీ కమిషన్ అండగా ఉంటుంది," అని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## పదవీకాలం ముగింపు సందర్భంగా 31 గ్రామ సర్పంచులకు ఘన సన్మానం..సేవలను గుర్తు చేసుకున్న సర్పంచులు



**మాకవరపాలెం , మార్చి 25 (మనసులో మాట) :** మాకవరపాలెం మండలంలో పదవీకాలం పూర్తి చేసుకున్న 31 గ్రామ పంచాయతీ సర్పంచులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వేదికగా జరిగిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. ఎంపీపీ, ఎంపీడీవో ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాట్లాడిన సర్పంచులు గత ఐదేళ్లలో గ్రామాల అభివృద్ధి కోసం ఎన్నో సేవలు అందించామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాల రూపురేఖలు మార్చామని పేర్కొన్నారు. తాగునీటి సదుపాయాల మెరుగుదల, అంతర్గత రహదారుల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యా మరియు ఆరోగ్య రంగాల్లో అనేక మంచి పనులు చేపట్టామని సర్పంచులు వివరించారు. అలాగే ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేసేందుకు కృషి చేశామని తెలిపారు. గ్రామాల్లో ప్రజలతో సన్నిహితంగా మెలిగి వారి సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుండామని చెప్పారు. అధికారులు మాట్లాడుతూ సర్పంచులు ఐదేళ్ల పాటు ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి విశేషంగా తోడ్పడినట్లు ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమం సర్పంచుల సేవలకు గౌరవం చాటడంతో పాటు, వారు చేసిన అభివృద్ధి పనులను గుర్తుచేసుకునే వేదికగా నిలిచింది. కార్యక్రమం ముగింపులో పరస్పర అభినందనలు తెలియజేసుకుంటూ స్నేహపూర్వక వాతావరణంలో సమావేశం ముగిసింది.

## నర్సీపట్నంలో అట్టహాసంగా శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి తొలి జాగారం




**నర్సీపట్నం , మార్చి 25 (మనసులో మాట) :** నర్సీపట్నంలో శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి గరగల జాతర మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా ప్రారంభమైంది. పట్టణంలో ఆధ్యాత్మిక సందడి నెలకొనగా, మొదటి రోజు నిర్వహించిన 'తొలి జాగారం' ఉత్సవం కనులపండువగా సాగింది. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పాత నివాసం వద్ద ఆయన సతీమణి చింతకాయల పద్మావతి వారి కుటుంబ సభ్యులు గరగలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం పద్మావతి , వారి కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో గరగలను తలపై ధరించి ఊరేగింపుగా బయలుదేరారు. డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య నర్సీపట్నం పురవీధులన్నీ భక్తి పారవశ్యంతో పులకించాయి. అయ్యన్నపాత్రుడు పాత నివాసం నుంచి ప్రారంభమైన ఈ గరగల ఊరేగింపు 5 రోడ్ల జంక్షన్, తుని రోడ్డు, మెదర వీధి, వేంకటేశ్వర స్వామి గుడి, పాలగట్ సెంటర్, శారదానగర్, మెయిన్ రోడ్డు, రామారావు పేట, కుమ్మరి వీధి, కాపు వీధి మరియు నూకాలమ్మ మాన్యం రోడ్డు



మీదుగా ప్రధాన కూడళ్ల గుండా సాగింది. బుధవారం తెల్లవారేసరికి తిరిగి గరగలు అయ్యన్నపాత్రుడు నివాసం వద్ద ఉన్న రామాలయానికి చేరుకుంటాయి. భక్తులు అడుగడుగునా అమ్మవారికి నీరాజనాలు అర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. మరిడి మహాలక్ష్మి అమ్మవారు తమ ఇంటి ఇలవేల్పు అని, రెండేళ్లకోసారి వచ్చే ఈ వేడుకను తమ కుటుంబం ఎంతో భక్తితో నిర్వహిస్తోందని తెలిపారు. ఈ నెల 26న రెండో జాగారం, 28న మూడో జాగారం, 31న పెద్ద జాగారం నిర్వహిస్తామని, ఏప్రిల్ 1వ తేదీన మరిడమ్మ పండుగ అంగరంగ వైభవంగా జరుగుతుందని వివరించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, చింతకాయల రాజేష్, పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నాగులపల్లి లో రామాలయం దగ్గర సీతారాముల పెళ్లిరాట ఉత్సవం



**మునగపాక , మార్చి 25 (మనసులో మాట) :** మండలంలో గల నాగులపల్లి గ్రామంలో ఈ నెల 27న అత్యంత వేభంగా నిర్వహించే సీతారాముల కల్యాణానికి ముందస్తుగా సీతారాములు ఆలయ దగ్గర పెళ్లి రాట ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు మల్ల కాళేశ్వరరావు, మల్ల ఉమా కాశి, పి నూకలయ్య, కే సరోజినీ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## జిల్లా కలెక్టర్ దృష్టిలో మండల సమస్యలను వివరిస్తున్న శంకర్ నాయుడు



**పాడేరు రూరల్ , మార్చి 25 (మనసులో మాట) :** జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌ను టీ.ఎన్.ఎస్.ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు పట్టిబోయిన శంకర్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి హుకుంపేట మండలంలోని మారుమూల గ్రామాల రోడ్డు సమస్యలను వివరించారు. మండల పరిధిలోని అనేక గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షాకాలంలో రోడ్లు పూర్తిగా దెబ్బతిని రాకపోకలు నిలిచిపోతున్నాయని, అత్యవసర సమయంలో వైద్య సేవలు అందుకోవడం కష్టమవుతోందని వివరించారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు, రైతులు తమ పంటలను మార్కెట్‌కు తరలించేందుకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సమస్యలను పరిగణలోకి తీసుకొని తక్షణమే రోడ్డు పనులకు శాంక్షన్ మంజూరు చేయాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.


## ఈనెల 29న జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశం

- జాతీయ బిసి సంక్షేమ సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మొల్లి సన్నిబాబు



**కె.కోటపాడు , మార్చి 25 (మనసులో మాట) :** ఈనెల 29న జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మొల్లి సన్నిబాబు తెలియజేశారు. అనకాపల్లి విశాఖపట్నం శ్రీకాకుళం విజయనగరం నాలుగు జిల్లాల బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గంతో ఈ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో ముఖ్య అజెండాగా బీసీ రక్షణ చట్టం బీసీలకు 44% రిజర్వేషన్ కొరకు అదేవిధంగా బీసీ కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలని స్థానిక ఉద్యోగాల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని, సమగ్ర కుల గణన జరపాలని, ఎజెండాగా ఈ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు సన్నిబాబు తెలిపారు. ఈ సమావేశంలో బీసీ కార్యవర్గ విస్తరణ మరియు నియామక పత్రాలు జారీ చేయబడతాయని ఆయన అన్నారు. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షులు లాకా వెంగళరావు రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సాంబశివరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిలాడ అప్పలరాజు,విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ యాదవ్, అనకాపల్లి జిల్లా కార్యదర్శి, మరియు బీసీ నాయకులు పాల్గొంటారని మొల్లి సన్ని బాబు తెలిపారు .

## గ్రంథాలయ అధికారిణిగా చంద్రకళ



**కోటవురట్ల , మార్చి 25 (మనసులో మాట) :** కోటవురట్ల శాఖ గ్రంథాలయ అధికారిణిగా వి. చంద్రకళ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మాకవరపాలెం గ్రంథాలయ అధికారిణిగా పనిచేస్తున్న చంద్రకళ కోటవురట్ల గ్రంథాలయ అధికారిణిగా ఇంచార్జ్ బాధ్యతలు నిర్వహిస్తారు. ఇప్పటివరకు ఇక్కడ ఇన్చార్జిగా పనిచేసిన గ్రంథాలయ అధికారి అప్పల నాయుడు తిరిగి కోటవురట్ల మండలం పాములవాక గ్రామీణ గ్రంథాలయ అధికారిగా వెళ్లారు. కొత్త గ్రంథాలయ అధికారిణి వారానికి రెండు రోజులు ఇక్కడ పనిచేస్తారు.కాగా స్థానిక గ్రంథాలయానికి పూర్తిస్థాయి అధికారిని నియమించాలని నిరుద్యోగులు, విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. వారానికి రెండు రోజులు మాత్రమే గ్రంథాలయ అధికారి అందుబాటులో ఉండడం వల్ల బుక్స్ సెక్షన్ మూసి ఉంటుందన్నారు. దీనివల్ల కాంపిటేటివ్ పరీక్షలకు వెళ్లే నిరుద్యోగులు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. గత ఐదేళ్లుగా ఇంచార్జ్ తోనే స్థానిక గ్రంథాలయం నడుస్తున్నట్లు వారు పేర్కొన్నారు. వెంటనే అధికారులు దృష్టి సారించి పూర్తిస్థాయి అధికారులు నియమించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు : కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



**పాడేరు, (టౌన్ ) , మార్చి 25 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఉన్న జర్నలిస్టులు , వారి కుటుంబం సభ్యుల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వారి కోసం పాడేరు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో అల్లూరి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన్న ఈ మెడికల్ క్యాంపు నందు ఉచితంగా నిర్వహించే ఈ ఆరోగ్య పరీక్షలు, వైద్య పరీక్షలు సద్వినియోగం చేసుకోవడం మంచి శుభ తరుణమని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ తెలిపారు. బుధవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పాడేరు నందు జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ పాల్గొని జ్యోతి ప్రజ్వల గావించి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు రక్తపోటు (BP), షుగర్ (Diabetes), ఈసీజీ (ECG), మరియు ఈ.ఎన్.టి (ENT) వంటి ప్రత్యేక పరీక్షలు నిర్వహించడం, ప్రతి జర్నలిస్ట్ పాల్గొని పరీక్షలు చేయించుకోవడం, జర్నలిస్ట్ ల ఆరోగ్య స్పృహను తెలియజేస్తుందన్నారు. జిల్లాలోని పని చేస్తున్న జర్నలిస్టులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.?నిరంతరం ప్రజా క్షేత్రంలో ఉంటూ వార్తా సేకరణలో నిమగ్నమయ్యే జర్నలిస్టులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులు నిర్ణీత సమయానికి ఆసుపత్రికి చేరుకుని ఈ సేవలను పొందాలని సూచించారు.అలాగే జర్నలిస్టుకు హెల్త్ కార్డు ద్వారా నిర్వహించే వైద్యం కోసం ఆరోగ్య మిత్ర కోఆర్డినేటర్ ని అడిగి తెలుసుకున్నారు.ఇలాంటి వైద్య పరీక్షలు అక్రిడేటెడ్ జర్నలిస్టులతో పాటు నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులు కూడా నిర్వహించాలని జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ వారికి కోరగా ఆయన జిల్లాలో అలాంటివారు ఎంతమంది ఉంటారని, వారి వివరాలను అక్రిడేషన్ కమిటీ సభ్యులు, జిల్లా కమిటీకి సూచించాలని, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ నిర్ణయం అనంతరం వైద్య పరీక్షలు నిర్వహిస్తామని అలాంటి వారిని అక్రిడేషన్ కమిటీ ద్వారా వారి పేర్లను నమోదు చేసి జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారి ద్వారా జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ లో పెట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ వైద్య పరీక్షలు నిర్వహించుటకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పాడేరు నుండి సూపరిండెండెంట్ డాక్టర్ కె శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణమూర్తి నాయక్, అసిస్టెంట్ ప్రొఫెసర్, జనరల్ మెడిసిన్ డాక్టర్ ఐశ్వర్య, ఆప్తమాలజిస్ట్ డాక్టర్ అమూల్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ ,పెడియాట్రిక్స్ డాక్టర్ అశోక్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆర్థోపెడిక్స్ డాక్టర్ విజయ కుమారి, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఈఎన్టి డాక్టర్ నాగేంద్ర, అసిస్టెంట్ ప్రొఫెసర్ గైనకాలజిస్ట్ డాక్టర్ సృజన, డాక్టర్ ఎల్లయ్య, డాక్టర్ టి ఎస్ ఎన్ రాజు, లేప్ టెక్నీషియన్ శంకర్రావు, ఫార్మటిస్ట్ ప్రసాద్, మహేష్ బాబు,రక్త పరీక్ష నిర్వహించే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శృంగవరపు కోట లో గ్రామ నీటి భద్రతపై అవగాహన సదస్సు



**శృంగవరపుకోట , మార్చి 25 (మనసులో మాట) :** శృంగవరపుకోట: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం నాడు సర్పంచులు, ఎంపిటిసిలు మరియు వార్డు సభ్యులకు "గ్రామ నీటి భద్రత మరియు సామాజిక భాగస్వామ్యం" (Village Water Security and Community Engagement) అనే అంశంపై ఒక రోజు మండల స్థాయి శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గౌరవనీయులు శ్రీ ఇందుకూరి రఘురాజు గారు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడంలో వహించాల్సిన బాధ్యతలను ఆయన గుర్తుచేశారు. చాలా గ్రామాల్లో కొళాయిలకు ట్యాప్ లు లేకుండా ఉండడం వలన ప్రజలకు ఉపయోగపడవలసిన మంచినీరు వృధాగా డ్రైనేజీ కాలువ లోనికి పోతుందని ఆ పరిస్థితి లేకుండా ప్రతి కొళాయి కి తప్పనిసరిగా టాప్ లుఉండాలని నీటిని సద్వినియోగం చేయాల్సిన బాధ్యత గ్రామ వార్డు సభ్యులు మరియు సర్పంచులపై ఉందని తెలిపారు అనంతరం గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సర్పంచులను వారి విలువైన సేవలకు గుర్తింపుగా ఘనంగా సన్మానించారు.వారి ప్రజా జీవితం మరియు అంకిత భావం అభినందనీయమని ఈ సందర్భంగా కొనియాడారు. గ్రామ పంచాయతీ స్థాయిలోసురక్షితమైన మంచినీటి సరఫరాను నిర్ధారించడం మరియు నీటి నాణ్యత పరిరక్షణలో సమాజాన్ని భాగ స్వామ్యం చేయడం ఈ శిక్షణ ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమంలో మం డల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు మరియు శిక్షకులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలన్న విషయాన్ని పునః పరిశీలించాలి : సిపిఎం



**పాడేరు ( టౌన్ ) , మార్చి 25 (మనసులో మాట) :** దళిత క్రిస్టియన్లను ఎస్సీ జాబితాలో చేర్చాలన్న దానిపై దళిత క్రిస్టియన్లను ఎస్సీలుగా పరిగణించరాదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాలని సిపిఐ(యం)జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై సుప్రీం కోర్టులో అప్పీలు చేయాలని కోరుతున్నది. సుప్రీం కోర్టు నిన్న వెలువరించిన తీర్పులో క్రైస్తవ మతంలో కులాలు ఉండవని, అందువల్ల దళిత క్రిస్టియన్లను ఎస్సీలుగా పరిగణించరాదని పేర్కొనడం దురదృష్టకరమని అన్నారు.ఏ మతంలో ఉన్నా దళితులు అస్పృశ్యతకు, అంటరానితనానికి, వివక్షతకుగురవుతూనే ఉన్నారు. క్రైస్తవ మతంలోకి మారిన వారిని సైతం అగ్రకులాల వారు దళితులుగానే పరిగణించి చిన్న చూపు చూస్తున్నారు. వివిధ రూపాల్లో వివక్షతను ప్రదర్శిస్తున్నారు. కులవివక్షతో దాడులు జరుగుతున్నాయని తెలిపారు . క్రైస్తవంలో సైతం వేర్వేరుకులాల వారు తమ ఉనికిని చాటుకుంటున్నారు. ఎస్సీ జాబితాలో ఉన్న వారందరూ కుల వివక్షతకు, అంటరానితనానికి గురవుతున్నవారే, తప్ప ఏ మతంలో ఉన్నా ఇది మాసిపోవడం లేదని పేర్కొన్నారు. అందువల్ల దళిత క్రిస్టియన్లను కూడా ఎస్సీలుగా పరిగణిస్తూరాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయాలని సిపిఐ(యం) జిల్లా కమిటీ కోరుతున్నదని అన్నారు.

### గరికపాటి వాఖ్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై ప్రవచనకారుడు గరికపాటి నరసింహారావు చేసిన అభ్యంతరకర వాఖ్యలపై రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి స్పష్టం చేయాలని సిపిఐ(యం) జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నదని అన్నారు. రాష్ట్రంలోప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 38.5 లక్షల మంది పిల్లలకు ఎంతో కొంత తోడ్పడుతున్న ఈ పథకంపై గరికపాటి చేసినవిమర్శలపై ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించకపోవడం సరైందికాదని అన్నారు.అక్షరాస్యత పెంచడంతో పాటు, పిల్లల్లో పౌష్టికాహారం అందిచడంలో భాగంగా మధ్యాహ్న భోజనం పథకాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. దీనివల్ల దళిత, గిరిజన, బలహీనవర్గాల, పేద పిల్లలకు ఒక పూట అయినా కనీసఆహారం అందుతుందని తెలిపారు. ఈ పథకాన్ని మరింత మెరుగుచేయాలని, అధ్యాపకుల మీద పని భారం పెరగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని విద్యారంగ నిపుణులు చాలా కాలంగా అనేక సూచనలు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రవచనకారుడు గరికపాటి మధ్యాహ్న భోజన పథకాన్ని గురించి, దాని ద్వారా లబ్ధిపొందుతున్న పేద పిల్లల గురించి చాలా అవమానకరంగా మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై వచ్చిన విమర్శలకు ఆయన స్పందించిన తీరును బట్టి ఈ మాటలు యధాలాపంగా మాట్లాడినట్లు అనిపించడం లేదని అన్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్న ఇస్కాన్ సంస్థకు చెందిన అక్షయ పాత్రమత కోణంతో కోడిగుడ్లు పంపిణీ చేయకుండా అరటిపండుతో సరిపుచ్చుతున్నదని అన్నారు. ఇప్పుడు గరికపాటి వాఖ్యలు శాశ్వతంగా ఈపథకం ఉనికికే ప్రమాదంగా వున్నాయని అన్నారు. ఇది కేవలం మధ్యాహ్న భోజనం పథకం మీద దాడి మాత్రమే కాదు మొత్తం సంక్షేమపథకాలు, వివిధ తరగతుల ప్రజలకిచ్చే సబ్సిడీల మీద దాడి గా భావిస్తున్నాను అన్నారు . మరోవైపు ప్రభుత్వాల నుండి వేలాది కోట్ల రూపాయలు ప్రోత్సాహాలు,సబ్సిడీలు పొందుతున్న కార్పొరేట్ కంపెనీల గురించి గరికపాటి వీసమెత్తు మాటైనా అనలేదని అన్నారు . దీనిని బట్టే ఆయన ఏ పక్షంలోఉన్నారో అర్థమవుతుందని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి తన వైఖరి స్పష్టం చేయాలని సిపిఐ(యం) జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస డిమాండ్ చేశారు .

## నిరుపయోగంగా మారిన డంపింగ్ యార్డ్ షెడ్డు

- ప్రజాధన వృథాపై ఆవేదన.
- గ్రామ పంచాయతీ మండల అధికారులు సరైన అవగాహన కల్పించకపోవడం ప్రజాధనం వృథా.
- చెత్త సేదరాలు బ్రిడ్జి పక్కన పారేసిన దృశ్యం.
- ఐరన్ పుచ్చిపోయి ప్రమాదంలో ఉన్న డంపింగ్ యార్డ్ షెడ్



**హుకుంపేట , మార్చి 25 (మనసులో మాట) :** మండలంలోని రాళ్లగడ్డ సమీపంలో 2018-19 సంవత్సరాల్లో నిర్మించిన డంపింగ్ యార్డ్ షెడ్డు ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. సుమారు ఎనిమిది ఏళ్లు గడిచినా, చెత్త నిర్వహణ కోసం వినియోగించాల్సిన ఈ షెడ్డు పూర్తిగా నిర్లక్ష్యానికి గురై శిథిలావస్థకు చేరుకుంది. గ్రామంలో చెత్తను శాస్త్రీయంగా వర్గీకరించి నిల్వ చేయడానికి, పరిశుభ్రతను పెంపొందించేందుకు లక్ష్యంగా ఈ డంపింగ్ యార్డ్ నిర్మించారు. అయితే, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ సదుపాయం అసలు ఉద్దేశాన్ని కోల్పోయింది. ప్రస్తుతం ఈ ప్రాంతం మందుబాబుల అడ్డాగా మారి, బీర్ సీసాలు, మద్యం బాటిళ్లతో నిండి ఉంది. చెత్త నిల్వకు బదులు అనారోగ్యకర పరిస్థితులు నెలకొన్నాయి. డంపింగ్ యార్డ్ లో తడి పొడి చెత్త ఉపయోగించాల్సిన ఉపయోగము లేక ఆరుబయట చెత్త సేదరాలను పారిస్తున్నారు. దీంతో దురుగంతం ఏర్పడి ఆ ప్రాంతమంతా కలుషితం అవుతుంది.ఇంకా, షెడ్డు నిర్మాణంలో ఉపయోగించిన ఇనుప సామగ్రి కాలక్రమేణా పుచ్చిపోయి, నిర్మాణం బలహీనపడింది. ఎప్పుడైనా కూలిపోతుందేమో అన్న భయం స్థానికుల్లో నెలకొంది. ఇది ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌పై ప్రభుత్వం ఖర్చు చేసిన ప్రజాధనం వృథా అవుతోందని ప్రజలు మండిపడుతున్నారు. డంపింగ్ యార్డ్ వినియోగం గురించి గ్రామ పంచాయతీ లేదా మండల అధికారులు సరైన అవగాహన కల్పించకపోవడం కూడా సమస్యగా మారింది. సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, షెడ్డు పునరుద్ధరణకు చర్యలు తీసుకుని, చెత్త నిర్వహణను పద్ధతిగా అమలు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేదంటే ఇది పూర్తిగా శిథిలమై ప్రమాదకర స్థితికి చేరుకునే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు



## అభా యాప్ ద్వారా ఓపెన్ నమోదు చేసుకొనే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలి

- పాడేరు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి

ఓపిని పరిశీలించి, పేషంట్లతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



**పాడేరు రూరల్ , మార్చి 25 (మనసులో మాట) :** పాడేరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఓపిని తనిఖీ చేసి పేషంట్లతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్. బుధవారం ఉదయం పాడేరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రి లోని ఓపీ ఓపి విభాగంతో పాటు వివిధ వార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై నేరుగా ఆరా తీశారు. ఆసుపత్రి లోని పలు వార్డుల్లో పరిశీలించారు. వార్డులోని బెడ్ నెంబర్ 24 లో చికిత్స పొందుతున్న వంటల మామిడి పంచాయతీ ఒంటిపాక గ్రామం నుండి వచ్చి మలేరియా జ్వరంతో బాధ పడుతూ చికిత్స పొందుతున్న బాలిక కిల్లో తలస ను, పెద్దలోచలి గ్రామం నుండి వచ్చిన కిడారి ప్రణీత్ తీవ్ర మానసిక రుగ్మతతో బాధపడుతు చికిత్స పొందుతున్నవారిని, కాలు పేర్చరైన అల్లంగి రాంబాబులతో కలెక్టర్ మాట్లాడి,వారికి అందుతున్న వైద్య చికిత్స, మందుల పంపిణీ పై మరియు వైద్యులు అందిస్తున్న వైద్యచికిత్స,డాక్టర్స్ అందుబాటుపై అడిగి తెలుసుకున్నారు. అభా అబా యాప్ వినియోగం, ఆసుపత్రికి వచ్చే రోగులు ఓపీ నమోదు కోసం గంటల తరబడి వేచి ఉండకుండా, 'అభా యాప్' ద్వారా డిజిటల్‌గా నమోదు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. దీనివల్ల సమయం ఆదా అవుతుందని, రోగుల ఆరోగ్య రికార్డులు భద్రంగా ఉంటాయని పేర్కొన్నారు. ఆస్పత్రిలో వైద్యులకు, సిబ్బందికిపలు సూచనలు ఇచ్చారు. ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి ప్రాంగణంలో మంచినీరు, మరుగుదొడ్లు వినియోగం , ఆస్పత్రి పరిసర ప్రాంతలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీనివాసరావు, డాక్టర్ ఎర్రయ్య, ఇతర వైద్య అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీకి మేధావుల మద్దతు చాలా అవసరం



**విశాఖ / ఎంవిపి కాలని , మార్చి 25 (మనసులో మాట) :** తమ పార్టీకి మేధావుల మద్దతు చాలా అవసరమని వైసీపీ జిల్లా మేధావుల ఫోరం అధ్యక్షుడు దేవర కొండ మార్కండేయులు కోరారు. బుధవారం వైసీపీ విశాఖ జిల్లా మేధావుల ఫోరం ఆత్మీయ సమావేశం గాజువాకలో వైసీపీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం రామ కృష్ణా రెడ్డి నివాసంలో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో పార్టీ కి మేధావుల మద్దతు చాలా అవసరమని, గత ఎన్నికల్లో సమాజం లోని మేధావులు, తటస్థ వర్గాలు, విద్యావంతులు వైసీపీకి వ్యతిరేకముగా పనిచేసారని, ప్రస్తుతం ఈ వర్గాలన్నింటిని ఏకత్రాటి పైకి తీసుకురావలిసిన భాధ్యతను మేధావులే తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీని ఉత్తేజపరచి, 2029లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నని ముఖ్యమంత్రి గా చూడాలంటే, ఇటువంటి సమావేశాలు మరిన్ని ఏర్పాటు చేసి, ఇప్పటినుండే వచ్చే ఎన్నికలకు ప్రణాళికలు రచించా లన్నారు.ఈ సమావేశంలో మేధావుల ఫోరం జిల్లా కార్యదర్శులు గిన్ని రాధాకృష్ణ రెడ్డి, మానేపల్లి సుగుణ కుమార్, ప్రధాన కార్యదర్శి చిర్ల సత్యనారాయణరెడ్డి, గాజువాక నియోజకవర్గ మేధావుల ఫోరం అధ్యక్షులు తలారి నాగేశ్వరరావు, తూర్పు నియోజకవర్గ మేధావుల ఫోరం అధ్యక్షులు చెంబూరి వెంకటరావు, విశాఖ ఉత్తర నియోజకవర్గ మేధావుల ఫోరం అధ్యక్షులు జి.హరి పట్నాయక్ 66వ వార్డ్ కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ గౌస్, పార్టీ నాయకులు యు.వి.రమణారెడ్డి, ఏకో నారాయణ, జి.శ్రీనివాసరావు, కె .సత్యనారాయణ, టి.హరి, రామ్మోహన్, ఎన్.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## మూలపేటలో సీతారాముల పెళ్లి రాట ఉత్సవం



**మునగపాక , మార్చి 25 (మనసులో మాట) :** మండలంలో గల మూలపేట పంచాయతీలోసీత శ్రీరామచంద్రమూర్తిస్వామి వివాహ మహోత్సవానికి, పెళ్లి రాట ఉడుపు మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా భక్తులంతా జైశ్రీరామ్, జై జై శ్రీరామ్ అంటూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఆవ కాలువ చైర్మన్, ఆడారి ఆనంద సన్యాసి నాయుడు (జెకె ), కమిటీ అధ్యక్షుడు ఆడారి చినకాశి లు, కేసర్ మొల్లేటి సంజీవరావు సెక్రెటరీ,కాండ్రేగుల శివ, శరగడం నాగప్పారం బొడ్డేడ అది గోవిందా, ఆడారి గోవిందా అధిక సంఖ్యలో మహిళలు గ్రామ ప్రజలు, భక్తులు ,పాల్గొన్నారు .

## స్టీల్ ప్లాంట్ స్థాపన ఉత్తరాంధ్ర అభివృద్ధికి నాంది

**- లక్షకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు**



**నెల్లిమర్ల , మార్చి 25 (మనసులో మాట) :** భోగాపురం మండలం పోలిపల్లి తన నివాసం లో ఆర్సెల్లార్ మిట్టల్ ఉ నిస్పాన్ స్టీల్ సంయుక్తం గా ఏర్పాటు చేస్తున్న బారీ స్టీల్ ప్లాంటుకు శంకుస్థాపన పై ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ & నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు పత్రికా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త యు గం అని, ఇంతటి భారీ స్టీల్ ప్లాంటుకు శంకుస్థాపన జరగడం రాష్ట్రానికి గర్వకారణం. దేశం లోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్టులలో ఒక్కటైన ఈ ప్రాజెక్ట్ సుమారు రూ.1,35,964 కోట్లకు పైగా పెట్టుబడితో అతిపెద్ద ఉక్కు కర్మాగారాన్ని నిర్మించబోతుంది.లక్షకు పైగా ప్రత్యక్ష,పరోక్ష ఉద్యోగ అవకాశాలు. సృష్టించబడతాయి.స్థానిక యువతకు భారీ స్థాయిలో ఉపాథి లభిస్తుంది. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్,పారదర్శక పాలసీలు,వేగవంతమైన అనుమతులు పెట్టుబడులను ఆకర్షించటంలో కీలక పాత్ర పోషిస్తాయి. మంత్రి నారాలోకేశ్ కృషి,పెట్టుబడి దారులతో నిరంతర చర్చలతో,కేవలం ఒక్క జూమ్ మీటింగ్ తోనే దేశం లోనే అతిపెద్ద ఉక్కు కర్మగారాన్ని ఉత్తరాంధ్రకు తీసు కొచ్చి పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ను స్వర్గ ధానుగా నిలిపారు. ఈ ప్రాజెక్ట్ రాకతో ఉత్తరాంధ్ర ఇండస్ట్రియల్ హబ్ గా అభివృద్ధి చెందుతుంది రహదారి రైల్వే సదుపాయాలు మెరుగుపడి లాజిస్టిక్స్ రంగం బలోపేతం అవుతుంది.మీూవీజు లు,చిన్న పరిశ్రమలు ఈ ప్రాజెక్టు వల్ల అభివృద్ధి చెందుతాయి. ఈ పరిశ్రమ రాకపై దేశ ప్రధాని నరేంద్ర మోడీ సైతం హర్షం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు అని తెలిపారు

## తోటాడ హై స్కూల్ మరియు స్మశాన వాటిక ప్రహరీ నిర్మాణ పనుల పరిశీలన

**- పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు**



**మునగపాక , మార్చి 25 (మనసులో మాట) :** మండలంలోని తోటాడ జెడ్పి హైస్కూలు ఆట స్థలం చుట్టూ సుమారు 26 లక్షల రూపాయల ఎంజిఎన్ఆర్జిఎస్ నిధులతో నిర్మిస్తున్న ప్రహరీ నిర్మాణ పనులను సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు పరిశీలించారు.పనులు పూర్తి స్థాయిలో చేయాలని, నాణ్యతలో ఎక్కడా లోపం కనిపించకూడదని గుత్తే దారునికి సూచించారు.స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పంచాయతీ గ్రామాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటు అందిస్తున్నారని ఆయనకు రెండు గ్రామాల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామని అన్నారు.అదే విధంగా స్మశాన వాటిక వద్ద జరుగుతున్న ప్రహరీ నిర్మాణ పనులను పరిశీలిం చామని తెలిపారు.ఈ ఐదేళ్ల కాలంలో పంచాయతీ గ్రామాల్లో పూర్తి స్థాయి రోడ్లు, కాలువలు,ఇంటింటి కుళాయిలు,వీధి దీపాల ఏర్పాటు జరిగిందని పాలకవర్గం ఈ విషయంలో పూర్తిగా సహకరిం చింది అని తెలిపారు.కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ శ్వేత, కూటమి నాయకులు దొడ్డి రమేష్, గొన్నాబత్తుల కుమార్,నానాజీ,గుత్తేదారు దాడి గంగాజీ తదితరులు పాల్గొన్నారు.

### జలగలగడ్డ గ్రామంలో రహదారి నిర్మించాలన్న గిరిజనులపై గిరిజనేతరుల దాడి అమానుషం

**- కొయ్యూరు మండల జేపీసీ సభ్యులు బూరుగు వెంకట్రావు**



**చింతపల్లి , మార్చి 25 (మనసులో మాట) :** అల్లూరి జిల్లా చింతపల్లి మండలం జలగలగడ్డ గ్రామానికి గిరిజనులు రోడ్లు నిర్మించాలని ప్రభు త్వాన్ని వేడుకోవడం స్థాని క ఆదివాసీల హక్కు అని రోడ్డు వేయమని అడిగినం దుకుగాను ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఏ హక్కు లేని గిరిజనేతరులు గిరిజనులపై దాడికి తెగబడడం అమానుషమైన చర్య అంటూ కొయ్యూరు మండల జేపీసీ సభ్యులు బూరుగు వెంకటరావు ఆగ్రహం వ్యక్తం చేశారు ఏజెన్సీ ప్రాంతంలో అనేక గ్రామాలకు రహదారుల నిర్మాణం చేపడుతున్న విషయాన్ని గుర్తు చేశారు గిరిజనేతర్లు గిరిజనులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఉన్నతాధికారులు ఈ విధమైన దాడులు జరగకుండా చర్యలు తీసుకోవలసిన అవసరాన్ని గుర్తు చేశారు మరలా ఇలాంటివి పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యతను నొక్కి వక్కాణించారు లేనిపక్షంలో ఆదివాసి సభ్య సంఘాలు సంఘటిత మై ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు

### జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో

# 100కు పైగా సభ్యత్వాలు నమోదు చేయించిన సీ.హెచ్.అనిల్ కుమార్



**గూడెం / సీలేరు , మార్చి 25 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా,పాడేరు నియోజకవర్గం, వివరాల్లోకి వెళితే సీ.హెచ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి సాధక్ బాధ్యతగా ఉద్యమి సభ్యత్వ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు...ఈ సందర్భంగా ముందుగా నాకు ఇటువంటి అవకాశం కల్పించిన జనసేన పార్టీ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళలు,సృజనాత్మకత అకాడమీ చైర్మన్,జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు గంగులయ్య కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నా మన్నారు... జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వెయ్యాలని ,పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, సభ్యత్వ విధానాన్ని పవన్ కళ్యాణ్ భావజాలాన్ని వివరించాలన్నారు...జనసేన ఉద్యమి సభ్యత్వం తీసుకోవడం అంటే కేవలం ఒక రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వడం మాత్రమే కాదు.. సమాజంలో గౌరవం,జనసేన కార్యకర్తలు ప్రజలకు సేవ చేయాలనే తపనతో ముందుకు వస్తారని ఒక నమ్మకం ఉందని,సమస్యల పై స్పందించి అవసరమైనప్పుడు సహాయం చేయడం వల్ల ఉద్యమి సభ్యులకు ప్రత్యేక గౌరవం లభిస్తుందని తెలి పారు..అంతే కాకుండా పార్టీ చేపట్టిన కార్యక్రమాల్లో భాగ స్వామ్యం పబ్లిక్ మీటింగ్స్,సేవా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాల్లో ఉద్యమి సభ్యత్వం తీసుకున్న వారికి ముఖ్యమైన బాధ్యతలు ఇస్తారు...మన నాయకత్వానికి పార్టీ కమిటీల్లో స్థానం పొందాలంటే సభ్యత్వం తప్పనిసరి అవసరం అని, క్రమంగా పనిచేసే వారికి నాయకత్వ అవకాశాలు కూడా వస్తాయని, వివరణ ఇచ్చారు... జనసేన ఉద్యమి సభ్యత్వంలో అత్యంత ముఖ్యమైన అంశం భీమా రక్షణ..కార్యకర్తలకు అనుకోని ప్రమాదాలు జరిగితే వారి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుంది... ప్రమాదవశాత్తూ మరణం సంభవిస్తే 5 లక్షల బీమా, రెండు కళ్ళు లేదా రెండు చేతులు లేదా,రెండు కాళ్ళు కోల్పోతే 5 లక్షలు బీమా వర్తిస్తుంది...ఒక కన్ను లేదా ఒక చేయి లేదా ఒక కాలు కోల్పోతే 2 లక్షల 50 వేలు బీమా, ప్రమాదవ శాత్తూ పూర్తి వైకల్యం కలిగితే 5 లక్షల బీమా,ప్రమాదం లో గాయపడిన కార్యకర్తలకు 50,000 వరకు వైద్య చికిత్స బీమా కూడా అందిస్తారనీ తెలిపారు... సమాజంలో మార్పు కొరకు ప్రతి ఒక్కరూ ఉద్యమి సభ్యత్వంలో భాగస్వామ్యం అవ్వాలని కోరారు... రాష్ట్రంలో పలు ప్రాంతాల నుండి వచ్చిన సూచనల మేరకు మరి కొద్ది రోజులు సభ్యత్వం జరుగుతు ందని,ఈ అవకాశాన్ని పార్టీ నేతలు,వీర మహిళలు, జనసైనికులు, సాధక్ లు,సద్వినియాగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామ న్నారు...సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని నాకు అందించిన ఉద్యమి సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు... అలాగే ఉద్యమి నూతన సభ్యత్వం కొరకు ఆధార్ కార్డు,నామిని ఆధార్ కార్డు, మీ ఫోటో,మీ ఫోన్ నెంబర్ సభ్యత్వ రుసుము 400... ఉద్యమి సభ్యత్వ రెన్యువల్ కొరకు మీ ఆధార్ కార్డు రుసుము 400 ఫోన్ 9704990680 కు పంపి ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరుతు న్నామన్నారు.

## మాడుగులలో వర్చువల్ శిక్షణా కార్యక్రమం



**వి మాడుగుల , మార్చి 25 (మనసులో మాట) :** మండల కేంద్రమైన మాడుగుల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కె అప్పారావు అధ్యక్షతన వర్చువల్ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సభ్యులకు ఆర్ జి ఎస్ ఏ అంటే రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభి యాన్ గురించి భారత ప్రభుత్వ పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో నడుస్తున్న పథకం గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సర్పంచులు పంచాయతీ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో దిగ్విజయంగా పశువైద్య శిభిరం నిర్వహణ



**విశాఖ / ఎంవిపి కాలని , మార్చి 25 (మనసులో మాట) :** విశాఖపట్నం జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం చినగదిలి మండలం విజిని గిరి గ్రామంలో నిర్వహిం చిన పశు వైద్య శిబిరం విజయ వంతమై ంది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలమంచిలి అపర్ణ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమములో సుమారు 100 పశువులకు బెలామిల్, డిక్రిస్టిసిన్, మెలోనెక్స్, రుమేరిక్, ఎవిల్, ఎన్రో ఫ్లోక్సాసిన్, యూటరిన్ ఎక్బోలిక్స్, లివర్ సప్లిమెంట్స్, డివార్మింగ్ టానిక్స్, డయేరియా టాబ్లెట్స్ తదితర ముఖ్యమైన, అత్యవసరమైన పశు ఔషధాలను పశు పెంపకం దారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొల్లి శోభ, సభ్యులు పి.జీవ, ఎస్.రాంబాయి, వై.లలిత కుమారి, ఎన్.శోభ, సిబ్బంది బి.రవి కుమార్, కార్యదర్శులు ఎ.చంద్రశేఖర్, ఎం.ధనలక్ష్మి, వెటర్నరీ డిపార్ట్మెంట్ జాయింట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్స్ ఎం.చంద్ర శేఖర్, ఎస్. శ్రీనివాసరావు, ఎ.రవికుమార్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ ఎ.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సహకారంతో గ్రామీణ రహదారులకు మహర్దశ

**- భూమి పూజ నిర్వహిస్తున్న కూటమి నేతలు**



**మునగపాక , మార్చి 25 (మనసులో మాట) :** ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సహకారంతో గ్రామీణ రహదారులన్నీ సీసీ రోడ్లు గా రూపాంతరం చెంది గ్రామాల్లో కొత్త శోభ సంతరించుకుంటుందని మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం, ఎలమంచిలి తెలుగు దేశం పార్టీ లీడర్ దొడ్డి శ్రీనివాసరావు కొనియాడారు. మండలంలోని ఉమ్మలాడ గ్రామంలో ఎనిమిది లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం చేయడానికి వారు భూమి పూజ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం హయాంలోకోట్లాది రూపాయలు వెచ్చించి మునగపాక మండల వ్యాప్తంగా అనేక సీసీ రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలంతా అభివృద్ధిని చూసి కూటమి ప్రభుత్వా నికి జేజేలు పలుకుతున్నారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మొల్లేటి నారాయణరావు, పల్లి నర సింగరావు,పవన్, ఏంఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిచెన్స్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఎంఈఓ కార్యాలయం కి వినతి



**నర్సీపట్నం , మార్చి 25 (మనసులో మాట) :** స్మార్ట్ కిచెన్స్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఎం ఈ ఓ కార్యాలయ సిబ్బంది సతీష్ కి మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సుమారు పాతికేళ్లుగా మధ్యాహ్నం భోజనం పథకంలో వేలాదిమంది మహిళలు పనిచేస్తున్నారు. వీరు అనేక ఏళ్ల పాటు పారితోషకాలు ఇవ్వకపోయినా పనిచేసారని, అలాగే ముందస్తు పెట్టుబడి పెట్టి పిల్లలకు న్యాయమైన ఆహారాన్ని వండి పెడుతున్నారన్నారు. డొక్కా సీతమ్మ వంటి వారి పేరు పెట్టి నేడు పథకాన్ని ప్రైవేటు కావడం ప్రభుత్వానికి ఎంతవరకు సమంజసమన్నారు. పేద పిల్లలకు పెట్టే ఆహారంపై, పథకాలపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడనాడాలన్నారు. కావున కార్మికులందరూ మిడ్ డే మిల్ పథకం స్మార్ట్ కిచెన్లకు ఇవ్వడాన్ని ఐక్యంగా ఎదుర్కో వాలన్నారు. కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మిడ్ డే మిల్ కార్మిక సంఘం నాయకులు కె.ప్రసన్న, సత్యవతి,చిన్న తల్లి, ఓ .నూకరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు,ఈ .చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

### కొత్త తూటిపాల పంచాయతీలో

## నాణ్యతలేని పనులు..సంవత్సరం కాలం ల్లోనే కల్వర్టు ధ్వంసం



**మాకవరపాలెం , మార్చి 25 (మనసులో మాట) :** మాకవరపాలెం మండలంలోని కొత్త తూటిపాల పంచాయతీలో అభివృద్ధి పనుల నాణ్యతపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2025 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గ్రామాభివృద్ధి కోసం సుమారు రూ.10 లక్షల నిధులను మంజూరు చేసి సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణానికి అనుమతి ఇచ్చారు. ఈ నిధులతో ఆర్ & బి రోడ్డు నుండి గ్రామం లోకి వెళ్లే మార్గంలో డ్రైనేజ్ కాలువపై కల్వర్టు నిర్మించారు. అయితే నిర్మాణం పూర్తై సంవత్సరం కాలంలోనే కూడా గడవకము ందే ఆ కల్వర్టు పూర్తిగా దెబ్బతినడం గ్రామస్థుల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది. ప్రజల అభిప్రాయం ప్రకారం, స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఎంతో కష్టపడి గ్రామాల అభివృద్ధి కోసం నిధులు తీసుకువస్తుంటే, స్థానిక కాంట్రాక్టర్లు మాత్రం కాసులకు కక్కుర్తి పడి నాణ్యతలేని పనులు చేపడుతున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా కాంట్రాక్టర్ వేణు నిర్లక్ష్యమే ఈ పరిస్థితికి కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ, "మాకు దీర్ఘకాల ప్రయోజనం కలిగేలా పనులు చేయాల్సింది పోయి, కొద్ది నెలల్లోనే పాడైపోయేలా నిర్మాణం చేయడం దురదృష్టకరం. స్పీకర్ గారి మంచి ఉద్దేశాలను కొందరు దుర్వినియోగం చేస్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, నాణ్యతలేని పనులపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అదే సమయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు అభివృద్ధి దృక్పథాన్ని ప్రజలు ప్రశంసిస్తూ, ఆయన తీసుకొస్తున్న నిధులు నిజంగా గ్రామాభివృద్ధికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సృష్టి క్షేత్రం నిర్మాణానికి అడ్డంకులు తొలగాలని ప్రత్యేక పూజలు

**పెద్ద చెరువులో బ్రహ్మలింగేశ్వర స్వామి అభిషేక జలాల సంప్రోక్షణ**



**నర్సీపట్నం , మార్చి 25 (మనసులో మాట) :** నర్సీపట్నం పెద్ద చెరువులో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న సృష్టి క్షేత్రం పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా విఘ్నాలు తొలగిపోవాలని బలిఘట్టం శ్రీ బ్రహ్మలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. బుధవారం బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుళ్ళ శ్రీను, బి.జె.వై.యమ్ రాష్ట్ర నాయకులు అడిగర్ల సతీష్ ,పెద్ద చెరువు నీటి సంఘం ప్రెసిడెంట్ శెట్టి మాణిక్యం, రావణాపల్లి రిజర్వాయర్ డైరక్టర్ లాలం రమణ, ఆలయధర్మకర్తలు బాబీ మాస్టర్,గొల్లబాబు,త్రిమూర్తులు, మరియు ఇతర సభ్యులు ఈ అభిషేక జలాలను పెద్ద చెరువులోని విగ్రహ నిర్మాణ ప్రదేశంలో సంప్రోక్షణ చేశారు. శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు నర్సీపట్నాన్ని ప్రపంచ పటంలో నిలపాలనే గొప్ప సంకల్పంతో, ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా సొంత ఖర్చులతో పెద్ద చెరువులో 108 అడుగుల భారీ శివపార్వతుల విగ్రహాన్ని నిర్మిస్తున్నారు. కేరళకు చెందిన ప్రముఖ శిల్పి దేవదత్ గారి ఆధ్వర్యంలో రూపొందుతున్న ఈ సృష్టి క్షేత్రం పూర్తయితే, ఈ ప్రాంతం ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందడమే కాకుండా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని చూసి ఓర్వలేక కొందరు దుష్ట శక్తులు, ప్రతిపక్ష నాయకులు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నిస్తూ చెరువు కబ్జాకు గురవుతోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రోడ్డు పైనుం చి విగ్రహ నిర్మాణ సామాగ్రిని సులభంగా తరలించేందుకు మాత్రమే తాత్కాలికంగా ఒక ర్యాంప్ వేశారని, విగ్రహ నిర్మాణం పూర్తయిన వెంటనే ఆ ర్యాంప్ తొలగించి చెరువును మరింత సుందరంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.



చెరువును ఏ ఒక్క గజం కూడా ఆక్రమించే ఉద్దేశం లేదని, రైతులు ఈ అసత్య ప్రచారాలను నమ్మవద్దని వారు కోరారు.

గత ఐదేళ్ల పాలనలో కాలువలను నాశనం చేయడంతో పాటు, బ్రహ్మలింగేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన సుమారు 30 ఎకరాల భూములను తమ అనుచరులకు కట్టబెట్టి, కోట్లాది రూపాయల మట్టిని తవ్వుకుపోయిన అక్రమార్కులే ఇప్పుడు చెరువు కబ్జా గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. రైతులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, భవిష్యత్తులో చెరువులో ఎప్పుడూ నీరు నిల్వ సామర్థ్య పెరిగే విధంగా ఎక్కువ నీరును ఆయకట్టు రైతులకు అందుబాటులోకి ఉండేలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ హిందూ సనాతన ధర్మాన్ని నిలబెట్టే ఈ సృష్టి క్షేత్రం నిర్మాణానికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే న్యాయస్థానం లక్ష్యం

**- వినియోగదారులు ఉండి విజ్ఞప్తులు స్వీకరిస్తున్న న్యాయస్థానం సభ్యులు**



**మునగపాక , మార్చి 25 (మనసులో మాట) :** మండల వ్యాప్తంగా విద్యుత్తు వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార వేదికగా పరిష్కారం న్యాయస్థానం ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటుందని సిజిఆర్ఎఫ్ సభ్యులు ఎస్ సుబ్బారావు అన్నారు. మునగపాక ఏపీ ఈపీడీసీఎల్ సెక్షన్ కార్యాలయం దగ్గర సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో విద్యుత్తు వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను సావధానంగా విని వాటి పరిష్కారానికి అక్కడకు అక్కడే విద్యుత్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. వివిధ గ్రామాల నుండి తరలివచ్చి వినియోగదారులు తమ సమస్యలను న్యాయస్థానం సభ్యులకు వివరించారు. మునగపాక సెక్షన్ ఆఫీస్ ధగ్గరా జరిగిన వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక వద్ద తిమ్మరాజుపేట గ్రామంలో మణికంఠ నగర్, మద్యపేట, యాతపేట, ఏరియాలలో లో వోల్టేజీ సమస్యకోసం మరియు రాజుగారి ఇష్టాలో ఉన్న వ్యవసాయం ట్రాన్స్‌ఫార్మర్ పక్కకి ఒరిగిపోయిందని ప్రమాదముగ ఉన్న సమస్య మరియు గ్రామంలో కొన్ని ప్రాంతలలో విద్యుత్ స్తంభాలు (మణికంఠ నగర్, ఊరక్రింద ఇస్తావా, మరిడిమాంబ గుడి ధగ్గరలో )వేయాలని అధికారులకు వినతిపత్రం తిమ్మరాజుపేట ఉపసర్పంచ్ కాండ్రేగుల జగన్ అందజేశారు. ఇందిరమ్మ కాలనీలో వైర్లు వేలాడుతున్నాయని అవి ప్రమాదంగా ఉన్నావని వాటిని సరిచేయాలని ఆళ్ల పూర్ణ విజ్ఞప్తి చేశారు. తిమ్మరాజుపేట మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము పంట పొలాల్లో ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్లు నుండి వోల్టేజి సమస్య తలెత్తుతుందని తక్షణమే అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. స్థానిక విద్యుత్ అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి సక్రమంగా స్పందించట్లేదని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన స్పందించుటలేదని పలువురు న్యాయస్థానం సభ్యులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సి జి ఆర్ ఎఫ్ ఆర్థిక సభ్యులు ఎస్ సుబ్బారావు మాట్లాడుతూ 11 జిల్లాల్లో ఇప్పటివరకు 16 లక్షల 88 వేల 700 రూపాయలు నష్టపరిహారంగా విధించడం జరిగిందని ఈ మేరకు ఏపీపీడీసీఎల్కు నివేదిక పంపించడం జరిగిందని అన్నారు. 2004, 2005 నుంచి 26 వరకు 9 750 ఫిర్యాదులు రాగా 9636 పరిష్కరించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో 114 కేసులు మాత్రమే ఉన్నాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయసాముండి టెక్నికల్ సభ్యులు, ఎన్ మురళీకృష్ణ ఇండిపెండెంట్ సిజిఆర్ఎఫ్, ఎం జైనులు ఈ ఈటెక్నికల్ అనకాపల్లి సర్కిల్, పి మురళీకృష్ణ ఈ ఈ కసింకోట, కాండ్రేగుల వెంకటరమణ ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి రాష్ట్ర సలహా కమిటీ సభ్యులు, మునగపాక సెక్షన్ ఏఈ జగదీష్, జేఈ శ్రీనివాసరావు పలువురు విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

## ఎన్డిఆర్ఎఫ్ బృందం వారితో విపత్తుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన



**ముంచింగిపుట్టు , మార్చి 25 (మనసులో మాట) :** మండలంలోని సుజనకోట గ్రామ పంచాయతీ పరిధిలోగల మత్స్య గడ్డలో గురువారం ఉదయం 10. గంటలకు ఎన్డిఆర్ఎఫ్ బృందం వారితో విపత్తుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని విన్యాసాల రూపంలో సుజనకోట మత్స్యగడ్డ వద్ద నిర్వాసిస్తున్నట్లు మండల తహశీల్దార్ భాస్కర అప్పారావు పత్రిక ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేర పదవ వ్యాసు ఎన్డీఆర్ఎఫ్ బృందం విజయవాడ కమాండర్ వి.వి.ఎన్ ప్రసన్న ఆధ్వర్యం లో మండలంలోని సుజనకోట గ్రామ సమీపంలో గల మత్స్య గడ్డ వద్ద ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మన్నారు. మత్స్య గడ్డ ప్రవాహిక ప్రాంతమైన సుజన కోట, పనసపుట్టు, జోలాపుట్టు, పెదగూడ, మాకవరం గ్రామపంచాయతీ పరిధిలలో నివాసం ఉంటున్న గిరిజన ఆదివాసి ప్రజలు నాటు పడవ ప్రయాణాలు చేస్తూ దురదృష్ట వసతు ప్రమా దాలు జరుగుతున్న సందర్భంలో అనేక ప్రాణాలు కోల్పోతున్నాయని ప్రభుత్వం గుర్తించి ఎన్ డిఏ ఆర్ ఎఫ్ బృందంతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి అవగాహన రహిత ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. మత్స్య గడ్డ ప్రవాహిక ప్రాంత ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సర్పంచి ఎంపీటీసీలు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని తహశీ ల్దార్ కోరారు.

## అక్రమ కట్టడాలను అరికట్టాలి




**డుంబ్రిగుడ , మార్చి 25 (మనసులో మాట) :** మండలంలోని అరకు సంత బయలు గ్రామం వద్ద గిరిజన నేతరులు విచ్చలవిడిగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను వెంటనే అరికట్టాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి సూర్యనారాయణ , మండల అధ్యక్షుడు పి సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అరకు పంచాయతీ కేంద్రంలో ప్రస్తుతం గిరిజనేతరుల అక్రమ కట్టడాలు జోరుగా జరుగుతుయన్నారు. గ్రామకంఠం భూములను, ప్రభుత్వ స్థలాలను కొంతమంది కబ్జా చేస్తున్నారని చెప్పారు. గిరిజన చట్టాలను కాపాడవలసిన పంచాయితీ అధికారులే వాటిని చూసన్తా చూడనట్లుగా వ్యవహరించడం విచారకరమని చెప్పారు. జాతీయ రహదారికు ఆనుకొని పంచాయతీ కార్యాలయ సమీపం నుండి నేరేడువలస వరకు ఉన్న గ్రామ కంఠ భూములు ప్రభుత్వ స్థలాలు రోజురోజుకీ కబ్జకి గురవుతున్నాయని చెప్పారు. గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా కొంతమంది గిరిజన నేతరులు దర్జాగా నిర్మాణ పనులు చేస్తున్న పంచాయతీ అధికారులు మౌనంగా వ్యవహరించడం లోపల అంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. తక్షణమే ఉన్నత అధికారులు స్పందించి అరకు సంత బయలు గ్రామంలో నిర్మితమవుతున్న గిరిజన నేతరుల అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు.

## అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధికారికంగా ఏర్పాటు

**కంచరపాలెం , మార్చి 25 (మనసులో మాట) :** అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ అద్యర్యాం లో విశాఖ పట్నం జిల్లాకు సంబందించిన జిల్లా కమిటీ అధికారికంగా ఏర్పాటు చెయ్యడం ఎంతో ఆనందదాయకమని జిల్లా కమిటి అద్యక్షు లు కోరంగి విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమాజానికి ఉపయోగపడే ప్రజా సంక్మేమ, సేవ కార్యక్రమాలు చేపట్టడమే అసోసియేషన్ ముఖ్య ఉద్దేశ్యమని అందుకు ప్రతి అభిమాని కట్టుబడి పనిచేయాలని అయన కోరారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రేరణతో మరియు ఆయన సూచించిన" ప్రతి సవంత్సరం ఒక మంచి పని"అనే నినాదాన్ని ఆదర్శ ముగా తీసుకొని సామాజిక సేవ కార్యక్రమాలు మరియు అభిమానుల ఐక్యతను మరింత బలోపేతం చెయ్యడమే అసోసియేషన్ ముఖ్య ఉద్దేశ్యమని అందుకు ప్రతి అభిమాని ఆదిశగా కృషి చెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో అభిమానులు,సంఘసభ్యులు పాల్గొన్నారు.

# నెల్లిమర్ల కూటమిలో 'రామతీర్థం' చిచ్చు

### - ఉప ముఖ్యమంత్రి కార్యక్రమానికి టీడీపీ నేతల డుమ్మా!



**నెల్లిమర్ల , మార్చి 25 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ బుధవారం వర్చువల్ విధానంలో ప్రారంభించిన రామతీర్థం గిరిప్రదక్షిణ రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమం రాజకీయంగా పెను దుమారం రేపింది. ప్రభుత్వ పరంగా ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ కార్యక్రమానికి స్థానిక టీడీపీ ముఖ్య నేతలు మూకుమ్మడిగా గైర్హాజరు కావడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.

**ప్రోటోకాల్ వివాదమా? వ్యూహాత్మక దూరమా?**

ఉప ముఖ్యమంత్రి పాల్గొన్న అధికారిక కార్యక్రమం కావడంతో కూటమిలోని అన్ని పార్టీల నేతలు హాజరవుతారని భావించారు. అయితే, నెల్లిమర్ల నియోజకవర్గంలోని కీలక తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ కార్యక్రమానికి దూరంగా ఉండటం గమనార్హం. కర్రోతు బంగార్రాజు (ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్) పతివాడ అప్పలనారాయణ, పతివాడ తమ్మినాయుడు, సువ్వాడ రవిశేఖర్, సువ్వాడ వనజాక్షి, కడగల ఆనంద్ కుమార్ గేదెల గాయిత్రి, గేదెల రాజారావు హాజరు కాలేదు. కేవలం డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్ మాత్రమే ఈ కార్యక్రమానికి హాజరుకావడం విశేషం.

**అసలు కారణం ఏమిటి?**

విశ్వసనీయ సమాచారం ప్రకారం, ఈ కార్యక్రమానికి టీడీపీ నేతలు దూరంగా ఉండటానికి ప్రధానంగా ఆహ్వాన పత్రికల వివాదం మరియు అవమానం కారణమని తెలుస్తోంది. డెంకాడకు చెందిన ఒక సీనియర్ టీడీపీ నేతకు ఈ అధికారిక కార్యక్రమానికి సంబంధించి సరైన ఆహ్వానం అందలేదని సమాచారం. తమ పార్టీ సీనియర్లకు గౌరవం దక్కని చోట ఉండటం అనవసరమని భావించిన మిగతా నాయకులు కూడా స్వచ్ఛందంగా డుమ్మా కొట్టినట్లు తెలుస్తోంది.

**ఎమ్మెల్యేతో గ్యాప్:**

గత కొంతకాలంగా ఎమ్మెల్యే పాల్గొనే ప్రభుత్వ కార్యక్రమాలకు టీడీపీ నాయకులు దూరంగా ఉంటున్న దాఖలాలు ఉన్నాయి. తాజా ఘటనతో స్థానిక జనసేన మరియు టీడీపీ నేతల మధ్య సమన్వయ లోపం మరోసారి బహిర్గతమైంది.

**కూటమిలో కలకలం**

రాష్ట్రస్థాయిలో కూటమి బలంగా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ముఖ్యంగా నెల్లిమర్ల నియోజకవర్గంలో నాయకుల మధ్య అంతర్గత విభేదాలు పొడసూపుతున్నాయి. ఉప ముఖ్యమంత్రి వంటి కీలక వ్యక్తి వర్చువల్ గా పాల్గొన్న కార్యక్రమానికి కూడా సొంత కూటమి నేతలు రాకపోవడం పార్టీ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఈ విబేధాలు భవిష్యత్తులో అభివృద్ధి పనులపై ప్రభావం చూపుతాయేమోనని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా ముగిసిన నాలుగవ జాతీయ సెమినార్



**చింతపల్లి , మార్చి 25 (మనసులో మాట) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లి గత రెండు రోజులుగా క్రీడలలో పోషకాహారం మానసిక ఆరోగ్యం మరియు వ్యక్తిత్వ వికాసం పాత్ర, అనే అంశంపై ప్రధాన వక్తలు ప్రొఫెసర్ రాజేష్ కుమార్ ఎల్బీ లక్ష్మీకాంత్ రాథోడ్ మరియు సునీల్ ముగింపు ఉత్సవంలో భాగంగా దేశ నిర్మాణానికి యువత చాలా కీలక పాత్ర పోషిస్తుందని తెలియపరిచారు. కార్యక్రమ అధ్యక్షులు గా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ భారతి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అలవర్చుకోవాలని మరియు వ్యక్తిత్వాన్ని అభివృద్ధి పరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమ ప్రత్యేక ఆహ్వానితులుగా పీఎం ఉష ప్రోగ్రాం నిర్వహణ కర్తలు ప్రసాద్ మరియు జగదీష్ పాల్గొన్నారు. కళాశాల ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ నాలుగవ జాతీయ సెమినార్ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మినుముల శ్రీనివాస పాత్రుడు, పీఎం ఉష కోఆర్డినేటర్ డాక్టర్ వరు రమణ, సెమినార్ కన్వీనర్ గా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె శివరాం కుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు ఇతర కళాశాల నుండి వచ్చిన పరిశోధకులు పత్రికా విలేకరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు

### - సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్




**పాడేరు రూరల్ , మార్చి 25 (మనసులో మాట) :** జిల్లాలోని జర్నలిస్టులు మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పాడేరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ తెలిపారు. బుధ వారం ఉదయం ఈ శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఆయన, జర్నలిస్టులు ఈ అవకాశాన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు రక్తపోటు, షుగర్, ఈసీజీ, ఈఎన్‌టి వంటి ప్రత్యేక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నిరంతరం ప్రజల మధ్య పని చేసే జర్నలిస్టులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు.

అక్రిడేటెడ్‌తో పాటు నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులకు కూడా ఈ సేవలు విస్తరించే అంశంపై సానుకూలంగా స్పందించి, వారి వివరాలను కమిటీ ద్వారా సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణమూర్తి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బారులు తీరిన వంటగ్యాస్ వినియోగదారుడు

### మాడుగులలో పుష్కల ఏజెన్సీ లో గ్యాస్ కొరత..ఆఫ్ కిలోమీటర్ దూరం సిలిండర్ల వరస



**వి మాడుగుల , మార్చి 25 (మనసులో మాట) :** యుద్ధం కారణంగా వంట గ్యాస్ కు భారీ కొరత ఏర్పడి వినియోగదారులు ఆందోళన నెలకొంది మాడుగుల హైస్కూల్ కాలనీలో గల పుష్కలు ఏజెన్సీ భారతీ గ్యాస్ భారీ ఎత్తున గ్యాస్ కొరత బుధవారం 600 పైగా లబ్ధిదారులు వంటగ్యాసులు బుక్ చేసుకోగా వారికి 350 మందికి గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగిందని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు, మిగిలిన లబ్ధిదారులకు రెండు మూడు రోజుల్లో గ్యాస్ కొరత లేకుండా చేస్తామని గ్యాస్ నిర్వాహకులు తెలిపారు, గ్యాస్ సిలిండర్లను వినియోగదారులకు ఆయిల్ కంపెనీలు కొత్త బుకింగ్ నియమాలను అమలు చేస్తున్నాయని గ్యాస్ వినియోగాన్ని సమతుల్యం చేయడం సబ్సిడీ దుర్వినియోగాన్ని తగ్గించడం లక్ష్యంగా ఈ మార్పులు తీసుకొచ్చినట్టు తెలుస్తుంది. గ్యాస్ సరఫరా నిర్వహిస్తున్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం ,సంస్థలో ఈ నియమాలను అమలు చేస్తున్నట్లు చెబుతున్నాయి కొత్త నియమాలు ప్రకారం డబల్ సిలిండర్ ఉన్న వినియోగదారులు ఒక సిలిండర్ డెలివరీ అయిన తర్వాత కనీసం 35 రోజులు గడువు పూర్తి అయిన తర్వాత రిలీవ్ బుకింగ్ చేయాలి అదే విధంగా ప్రధానమంత్రి ఉజ్వలయు యోజన పథకం కింద గ్యాస్ కనెక్షన్ పొందిన వారికి 45 రోజులు తర్వాత మాత్రమే బుకింగ్ అవకాశం ఉంటుంది. అయితే ఒక సిలిండర్ ఉన్న వినియోగదారులకు కొంత సడలింపు ఇస్తూ 25 రోజుల తర్వాత రిలీవ్ బుకింగ్ చేసుకున్న అవకాశం కల్పించారు. గడువు తేదీకి ముందు సిలిండర్ బుక్ చేయడానికి ప్రయత్నిస్తే ఆ బుకింగ్ ఆటోమేటిక్గా రద్దవుతుందని ఆయిల్ కంపెనీలు స్పష్టం చేస్తున్నాయి. పట్టణ. గ్రామీణ ప్రాంతాలకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుందన్నారు. ఇవి అన్ని ప్రాంతాల్లోనూ ఒకే విధంగా ఉంటాయని చెబుతున్నారు ఈ మార్పుల్లో గ్యాస్ సర్ఫరాలో పారదర్శకంగా పెరగడం అవసరమైన వారికి సమయానికి సిలిండర్ అందేలాగా చేయడం ప్రధాన ఉద్దేశం అని కనిపిస్తుంది. దీనిని ప్రతి ఒక్కరూ గమనించ వలసంగా కోరుచున్నాము

### జర్నలిస్ట్ లను ఆపదలో ఆదుకునే

# నిజమైన ఆపద్భాంధవుడు కంచర్ల

### - జర్నలిస్టుల ఆశాకిరణం కంచర్ల అచ్యుతరావు కు పలువురి ప్రశంస



**విశాఖపట్నం , మార్చి 25 (మనసులో మాట) :** జర్నలిస్టుల పట్ల అపారమైన అనురాగం, సేవా తత్వంతో ముందుండే సినీ నిర్మాత, కంచర్ల మీడియా గ్రూప్ అధినేత కంచర్ల అచ్యుతరావు మరోసారి దాతృత్వాన్ని చాటుకున్నారు. కష్టకాలంలో జర్నలిస్టులకు అండగా నిలుస్తూ "ఆపద్బాంధవుడు"గా పేరు తెచ్చుకున్న కంచర్ల , తాజాగా మానవత్వాన్ని ప్రతిబింబించే విధంగా స్పందించారు. అనారోగ్యం తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిఘానేత్రం ఎడిటర్ పక్కి రమేష్ పరిస్థితి గురించి సోషల్ మీడియా ద్వారా సమాచారం తెలుసుకున్న వెంటనే కంచర్ల అచ్చుతరావు స్పందించారు. ఆలస్యం చేయకుండా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన కంచర్ల సహృదయాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఇదిలావుంటే ఇటీవల ప్రమాదానికి గురైన ప్రజా సంక్షేమ దినపత్రిక రిపోర్టర్ పి. సతీష్ బాబు కు కూడా ఆర్థిక సహాయం అందించి కంచర్ల మానవతా దృక్పథాన్ని చూపించారు. ఇప్పటికే ఎంతోమంది అపదలో ఉన్న జర్నలిస్టులకు ఆర్థిక సహాయం చేస్తున్న కంచర్ల అచ్యుతరావు పండుగల పర్వదినాలు దసరా, ఉగాది, సంక్రాంతి వంటి సందర్భాల్లో కూడా జర్నలిస్ట్ యూనియన్ల తో సంబంధం లేకుండా పలు జర్నలిస్టు వర్గాలకు కిట్లు అందజేసి విశేషంగా ప్రశంసలు అందుకోవడం జరిగింది. జర్నలిస్టులు ఎదుర్కొనే ఇబ్బందులను అర్థం చేసుకుని, ఎప్పుడూ వారికి అండగా నిలవడం కంచర్ల ప్రత్యేకత గా నిలుస్తుంది. ఏదేమైనా జర్నలిస్ట్ లు సహాయం కోసం ఎదురు చూడకముందే స్పందించే కంచర్ల వైఖరి పట్ల జర్నలిస్టు వర్గాలు ప్రశంసలు కురిపిస్తున్నాయి. అంతేకాకుండా అత్యవసర సమయాలలో వెంటనే స్పందించే కంచర్ల అచ్చుతరావు వంటి వారుండటం ఎంతో అదృష్టమనే భావనలు జర్నలిస్ట్ లలో వ్యక్తమవుతున్నాయి. కాగా కష్టాల్లో ఉన్న వారికి చేయూత నిచ్చే మనసున్నప్పుడే సమాజం ముందుకు సాగుతుందన దానికి కంచర్ల అచ్యుతరావు సేవలే అదర్శంగా నిలుస్తాయి.

# వెంకటాపురం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సర్పంచ్ సుందరపు తాతాజీ కే దక్కుతుంది

### - సర్పంచ్ తాతాజీ దంపతులను సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, బొడ్డేడ ప్రసాద్



**మునగపాక , మార్చి 25 (మనసులో మాట):** మండలంలో గల వెంకటా పురం గ్రామాన్ని అన్ని రంగాలలోనూ మౌలిక సదుపాయాలు కల్పిస్తూ గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఘనత గ్రామ సర్పంచ్ సుందరపు నీలకంఠ స్వామి తాతాజీ కే దక్కుతుందని అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, ఎలమంచిలి నియోజవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కరణం ధర్మశ్రీ కొనియాడారు. అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం వెంకటాపురం గ్రామ పంచాయతీ పాలకవర్గం అభినందన సభకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వైఎస్ఆర్సిపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ సర్పంచ్ పదవీకాలంలో గ్రామం పై ఉన్న మమకారంతో నాయకులు పై ఒత్తిడి తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఘనత తాతాజీ కె దక్కుతుందని ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తాతాజీ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీ ,ఉప సర్పంచ్ బొమ్మిరెడ్డిపల్లి సాయి వజ్రం, ,మరియు సీనియర్ నాయకులు షేక్ ఇస్మాయిల్ ,దాసరి అప్పారావు, మరియు వైఎస్ఆర్సిపీ ముఖ్య నాయకులు,గ్రామ పెద్దలు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు...?



**రంపచోడవరం , మార్చి 25 (మనసులో మాట) :** పోలవరం జిల్లా దేవీపట్నం మండలంలోని కొన్ని ప్రధాన రహదారుల పరిస్థితి దారుణంగా ఉన్నాయి.. ఇందుకూరుపేట నుండి గోపాలపురం వెళ్లే ప్రధాన రోడ్డుమార్గం వాహనదారులకు నరకంలా మారింది. ఏజెన్సీ కి సరిహద్దు సమీపంలో ఉన్న రోడ్డు ఈ పరిస్థితిలో ఉన్నదంటే ప్రజాప్రతినిధుల,అధికారుల నిర్లక్ష్యం ఏ విధంగా ఉందో చూడవచ్చు. సంవత్సరాలు కావస్తున్న ఇ రోడ్డును నాయకులు అధికారులు ఎవ్వరు పట్టించుకున్న పాపాన పోలేదు. అధికారుల నాయకుల నిర్లక్ష్య వైఖరికి గ్రామ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.పాలకులు మారుతున్నా.. తమ తలరాతలు మాత్రం మారడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని ఇందుకూరుపేట నుండి గోపాలపురం వెళ్లే రహదారి పరిస్థితి వర్ణణాతీతంగా మారింది. గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు ఈ రోడ్డు పూర్తిగా చిత్తడిగా మారి ప్రయాణికులకు నరకాన్ని చూపుతోంది. ఏజెన్సీ ప్రాంతాన్ని మైదాన ప్రాంతంతో కలిపే ఈ ప్రధాన రహదారి గుండా ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. కేవలం 2.5 కిలోమీటర్ల మేర ఉన్న ఈ చిన్నపాటి రోడ్డును పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ప్రస్తుతం దాల్వా వరి కోతలు ప్రారంభమైన సమయం. వ్యవసాయ పనులకు, ధాన్యం రవాణాకు రైతులకు ఈ రోడ్డే అత్యంత కీలకం. ఇలాంటి సమయంలో రోడ్డు బురదమయంగా మారడంతో రైతులు, వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత 20 సంవత్సరాలుగా ఈ రహదారికి మోక్షం ఎప్పుడు కలుగుతుందా అని ఈ ప్రాంత ప్రజలు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు.ఎన్నికల ముందు ఓట్ల కోసం వచ్చే నాయకులు.. రోడ్డు వేస్తామని ఎన్నో మాయమాటలు చెప్పి ఆకర్షిస్తున్నారని, గెలిచిన తర్వాత కనీసం ఆ రోడ్డు వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని స్థానికులు మండిపడుతున్నారు.

కాగా, గతంలో ఈ రహదారి మరీ అధ్వానంగా ఉన్న సమయంలో విశ్వ హిందూ ధర్మ రక్షణ రామసేన అధ్యక్షుడు, స్థానిక బిజెపి నాయకులు కంబల శ్రీనివాసరావు తన సొంత నిధులు రూ. 50,000 వెచ్చించి రోడ్డుపై గ్రావెల్ తోలించి చదును చేయించారు. అప్పట్లో ఆయన చేసిన సాయం ప్రజలకు కొంతమేర ఊరటనిచ్చింది. ఇప్పుడు కురిసిన చిన్నపాటి వర్షానికే రోడ్డు ఈ స్థాయిలో పాడైపోతే, రాబోయే వర్షాకాలంలో తమ పరిస్థితి ఏంటని ఏజెన్సీ ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే ఈ 2.5 కి.మీల రహదారి పనులకు నిధులు మంజూరు చేసి తమ కష్టాలు తీర్చాలని ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.



KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

## దాబుగుడ, కమలతోట రోడ్డు తక్షణమే మరమ్మతు చేపట్టి అందుబాటులోకి తేవాలి

- ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు రమేష్,రామన్న డిమాండ్



**అరకులోయ, మార్చి 25 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజుజిల్లా అరకులోయ మండలం మాదల గ్రామ పంచాయతీ పరిధిలో గల మజ్జివలస, తోటవలస,దాబుగుడ,వయా కమలతోట, ఒడి స్సా జాతీయ రహదారి 6,లైన్ లింకు రోడ్డు తక్షణమే మరమ్మత్తు పనులు చేపట్టి ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా రోడ్డునుప్రారంభించాలని పంచాయతీ స్థానిక ఆదివాసి గిరిజన సంఘం నాయకులు రమేష్, రామన్న డిమాండ్ చేశారు.ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు రమేష్ బుధవారం విలేకరులతో మాట్లాడుతూఅనేక పోరాటం ద్వారా సాధించిన ఈ రోడ్డును రోడ్డు మంజూరు అయ్యి నేటికి దాదాపు 12 సంవత్సరం పూర్తి కావస్తున్న 7కిలో మీటర్ రోడ్డు పనులు చేపట్టిన కాంట్రాక్టు ఇప్పటికి పనులు చేయకపోవడం తో కాంట్రాక్టు పై ఉన్నతధికారులు చర్య తీసుకుని ఆంధ్ర - ఒడిస్సా రోడ్డు తక్షణమే పూర్తిచేసి ప్రయాణికులకు రోడ్డు సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలని గిరిజన సంఘం నాయకులు కోరారు. లేని పక్షాన రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి వారు హెచ్చరించారు.

## శ్రీ రామచంద్రమూర్తి కళ్యాణ మహోత్సవానికి పెళ్లిరాట



**అచ్యుతాపురం , మార్చి 25 (మనసులో మాట) :** అచ్యుతాపురం మండలం, ఎర్రవరం గ్రామంలోని శ్రీ రామాలయం వద్ద ఈరోజు అత్యం త వైభవంగా "పెళ్లిరాట" కార్యక్రమం నిర్వహిం చడమైనది. లోక కళ్యాణార్థం జరిగే సీతారాముల వివాహ వేడుకలకు ఈ వేడుకతో అంకురార్పణ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి లక్ష్మిరాము , కమిటీ చైర్మన్ కొల్లాటి బాబురావు,,గ్రామ పెద్దలు , ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అలాగే అచ్యుతాపురం మండలంలో గల పలు గ్రామాలలో పెళ్లిరాట మహోత్సవం ఆయా గ్రామాల ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని కళ్యాణానికి సిద్ధం చేశారు.

## రైతులకు అంచనాలకు మించి ఎరువులను పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది

- అనకాపల్లి ఆవకాలవ చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు



**మునగపాక , మార్చి 25 (మనసులో మాట) :** మూలపేట పంచాయతీలో, రైతుల అవసరాల మేరకు, శాసనసభ్యులు, సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలతో, మూలపేట పంచాయతీ రైతులందరికీ, కూటమి నాయకులు, అనకాపల్లి ఆవకాలవ చైర్మన్, ఆడారి ఆనంద సన్యాసినాయుడు ,(జెకె బ్రదర్స్) చేతుల మీదగా యూరియా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆవకాలవ చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు మాట్లాడుతూ రైతాంగానికి అంచనాలకు మించి సరిపడా ఎరువుల ను పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోమండల తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు ,ఆడారి జనార్ధన రావు , రైతు భరోసా మేడమ్, సింధుజ, కాంగ్రేగుల ఆదినారాయణ (ఎక్స్ పాల సంఘం అధ్యక్షుడు), ఆడారి నూకరాజు, కని శెట్టి శ్రీనివాసరావు, మొల్లేటి సంజీవరావు ఆడారి జగన్నాథరావు, ఆడారి మోహన్రావు, కాంగ్రేగుల అప్పలనాయుడు, తదితర రైతులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

- గిరిజన ప్రాంత సమగ్రాభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేయాలి
- గిరిజన సంక్షేమాధికారులతో సమీక్షా సమావేశం
- అసంపూర్తి నిర్మాణాలపై దృష్టి సారించాలి
- ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి



**రంపచోడవరం , మార్చి 25 (మనసులో మాట) :** గిరిజన సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి, అన్నారు. విజయవాడలో ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ అనుసూచిత జాతుల సంక్షేమ కమిటి హాలు -1 నందు గిరిజన సంక్షేమ శాఖాధి కారుల సమీక్షా సమావేశం గిరిజన సంక్షేమ శాఖ సహాయ కార్యదర్శి నాగ మునియ్య, ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ గిరిజన జాతుల సంక్షేమ, అభివృద్ధికి ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల అమలు తీరుపై అధికారులతో మాట్లాడారు. ఇప్పటివరకు నిర్వహించిన సమావేశాలు ఆయా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు పై ఆరా తీసారు. గిరిజన ప్రాంతంలో విద్యా వైద్యం సేవల్లో పూర్తి పారదర్శకంగా ఉండాలని సూచించారు. ఆశ్రమ, గురుకుల విద్యాలయాల్లో మౌళిక వసతుల కల్పనలో ఎలాంటి రాజీ లేకుండా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. గిరిజన యూనివర్సిటీ, గిరిజన మ్యూజియం ఏర్పాటులో ఇప్పటి వరకు చేపట్టిన పనులు వివరాలు ఇంకా చేయాల్సిన పనులు పై సమీక్ష చేశారు. చాలా మట్టుకు నకిలీ గిరిజన ధ్రువీకరణ పత్రాలతో ఉద్యోగాలు చేస్తున్న వారిపై డీలీస్సీ , ఎస్ ఎల్ సి ఎస్ లలో అపరిష్కృతంగా ఉన్న కేసులను ఎందుకు సంవత్సరాల తరబడి విచారణ జాప్యం పెడుతున్నారో వెంటనే విచారణ ప్రక్రియలు పూర్తి చేయాలని ఆదేశించారు. గిరిజన సహకార సంస్థల అధీనంలో పలు భవనాలు శిథిల స్థితిలో ఉన్నాయని వాటిని కొత్తగా మంజూరు చేయాలని సూచించారు. గిరిజన విద్యాల యాల్లో అందించే



అన్ని రాయితీలు విద్యార్థు లకు అందేలా చూడాలన్నారు. ట్రైకర్ రుణాల విషయమై సమీక్షించారు. గిరిజన సంక్షేమాభివృద్ధికి సంబంధించిన సమగ్ర సమాచారంతో అధికారులు సిద్ధంగా ఉండాలని ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా వ్యవహరించాలని సూచించారు.


త్వరలో సమీక్షా సమావేశం నిర్వహించ నున్నట్లు సమగ్ర నివేదికలతో హాజరు కావాలని ఆయా శాఖాధికారులకు సూచించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎమ్ ఎమ్ నాయక్, జీసీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎస్సి శోభిక, గిరిజన సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి ఎమ్. సరస్వతి, ట్రైకర్ మేనేజింగ్ డైరెక్టర్ సి ఏ మణికుమార్, గిరిజన సంక్షేమ శాఖ చీఫ్ ఇంజనీర్ బి.వసంత , గురుకుల విభాగం సంయుక్త కార్యదర్శి వైవియస్ ప్రసాద్ , గిరిజన సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకులు ఎస్. ప్రతిభ, పి. హేమలత, ఉప సంచాలకులు కె .జ్యోస్న ఎమ్.కమల , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు లో శ్రీ దుర్గాంబికా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

- అమ్మవారు నీ దర్శించుకున్న ఎమ్మెల్యే సోదరుడు వెంకటేశ్వరరావు

**సబ్బవరం , మార్చి 25 (మనసులో మాట) :** సబ్బవరం మండలంలో జీవీఎంసీ 88వ వార్డులో నంగినారపాడు అజనగిరి శివారు కొత్తూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గాంబిక అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరుడు పంచకర్ల వెంకటేశ్వర రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు కొత్తూరు గ్రామ ప్రజలు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు చేసి దర్శించు కున్నారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాన్ని





ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇందల వెంకటరమణ, జనసేన నాయకులు బలిరెడ్డి అప్పారావు, కర్రీ కనకరాజు, బోడ్డపల్లి సూరిబాబు, మామిడి శంక ర్రావు దొడ్డి సూరి ప్రకాష్ రావు, సింగంపల్లి శ్రీనివాస రావు, గొర్లి కుమారస్వామి, నారపిన్ని అప్పలరాజు, శంకర్, మంగరాజు, ఆలయ కమిటీ నిర్వాహకులు, దాసరి రవి,కోరుకొండ మురళి,బలిరెడ్డి అప్పల రాజు,గ్రామ పెద్దలు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

## రైతులందరూ భూసారాన్ని పెంపొందించుకోవాలి : కొండంపూడి శాస్త్రవేత్త రైతులకు సూచనలు

**దేవరాపల్లి,మార్చి 25 (మనసులో మాట) :** రైతులందరూ కూడా ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితులు బట్టి భూసారాన్ని పెంపొందించుకోవాలని కొండంపూడి ప్రధాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ రాజకుమార్, డాక్టర్ సత్తిబాబు అన్నారు. మండలంలోని మారేపల్లి గ్రామంలో ఆత్మ పథకం సౌజన్యంతో నిర్వహించిన వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు అనే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఎల్ వై కాంతమ్మ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రధాన శాస్త్రవేత్తలు మాట్లాడుతూ నువ్వులు పంట ఎక్కువ దిగుబడి రావటానికి, చిన్న బింద దశలో ఉన్నప్పుడు 19:19:19 స్ప్రే లేదా పిచికారి చేసినట్లయితే అధిక దిగుబడి సాధించవచ్చును అన్నారు. ఎక్కడైనా మొక్కలు వేరు కుళ్ళిపోయినట్టు కనిపించి మొక్క చనిపోయినట్లు చూసినట్లయితే కాపర్ ఆక్సిస్ క్లోరైడ్ అనే మందును 600



గ్రాములు మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవడం వల్ల మొక్కలను కాపాడుకోవచ్చునన్నారు. సేంద్రియ వ్యవసాయాన్ని ఎక్కువ మంది రైతులు అవలంభించాలని, రైతులకు ధ్రువ జీవామృతం ఎలా తయారు చేసుకోవాలో, వాటి ఉపయోగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎస్ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## దుప్పితూరు గ్రామంలో సీతారామ కళ్యాణానికి పెళ్లిలాట వేశారు


**అచ్చుతాపురం , మార్చి 25 (మనసులో మాట) :** దుప్పితూరు గ్రామంలో శ్రీ సీతారాములు వారి కళ్యాణం మహోత్సవం సందర్భంగా స్వామివారికి కళ్యాణరాట ఈరోజు ఉదయం గ,,09.30 ని,, లకు వేద పండితులు, గ్రామ పెద్దలు సమక్షంలో రాట వేయడం జరిగింది, మరియు కార్యక్రమానికి గ్రామ పెద్దలు ప్రజలందరూ సమక్షంలో జరిగింది మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు లో ఉత్సవ కమిటీ చైర్మన్ దేశం శెట్టి పైడినాయుడుటతాతీలుఊ గ్రామ సర్పంచ్ దేశం శెట్టి శంకర్రావు, మాజీ సర్పంచ్ దేశంశెట్టి పైడియ్యనాయుడు ఉప సర్పంచ్ దేశంశెట్టి ఈశ్వరావు, మాజీ సర్పంచ్ ప్రగడ రాము తనయుడు ప్రగడ జూనియర్ నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ శివకోటి నారాయణమ్మ ,దేశంశెట్టి జగ్గారావు మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు, నర్మాల సంతోష్,



దేశంశెట్టి నానాజీ,ప్రగడ తాతబాబు, దేశం శెట్టి అప్పల నాయుడు, బద్ది తాతాజీ, ప్రగడ ఈశ్వరరావు,దేశంశెట్ట కాసుబాబు,గవరసాన య్యల్లాజీ, బద్ది చిన్న అప్పారావు, నగిరెడ్డి రాంబాబు, శెట్టి కాసుబాబు,మహిళలు గ్రామ ప్రజలు పాల్గొని ఈ యొక్క కార్యక్రమం జరిగింది.

# భవిష్యత్తులో కూడా ప్రజలకు సేవలు అందించాలి

- సర్పంచులకు ఎంపీపీ, జడ్పీటీసీలు హితవు
- సేవలను గుర్తుచేసుకున్న సర్పంచులు
- పదవీ కాలం ముగింపు సందర్భంగా సర్పంచులకు ఘనసత్కారం
- సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



**దేవరాపల్లి , మార్చి 25 (మనసులో మాట) :** సర్పంచులు ఐదేళ్లపాటు ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి విశేషంగా సేవలు అందించారని ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మీ, జడ్పిటిసి కర్రి సత్యం అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో బుధవారం ఎంపీపీ బుల్లి లక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ శాఖల వారీగా అధికారులు పలు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చింతలపూడి లక్ష్మీ మాట్లాడుతూ సర్పంచుల పదవి కాలం ముగిసినప్పటికీ భవిష్యత్తులో కూడా ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజల అవసరాలను గుర్తించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాల రూపురేఖలు మార్చారని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని 27 గ్రామ సర్పంచులను ఎంపిపి, జడ్పిటిసి ఆధ్వర్యంలో సర్పంచులకు పుష్పగుచ్చం అందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమం ముగింపులో పరస్పర అభినందనలు తెలియజేసుకుంటూ స్నేహపూర్వక వాతావరణం లో సమావేశం ముగిసింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ఉర్రుకుల గంగా భవాని, పంచాద సింహాచలం నాయుడు, ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్, కార్యాలయం పరిపాలన అధికారి డి.వి లక్ష్మీనారాయణ, ఈఓపిఆర్డి మంగవేణి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి జన్మదిన వేడుకలు

**శృంగవరపుకోట , మార్చి 25 (మనసులో మాట) :** శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి జన్మదిన వేడుకలు బుధవారం నియోజకవర్గవ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగాయి. ఎల్.కోటలోని ఆమె నివాసం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల నుంచి భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు మరియు ప్రజలు తరలివచ్చి ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తనపై చూపిస్తున్న ఈ ప్రేమాభిమానాలు ఎంతో సంతృప్తిని ఇస్తున్నాయని, నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం అంకితభావంతో కృషి చేస్తానని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వ హయాంలో ఎక్కడ చూసినా రోడ్లు పెద్ద పెద్ద గుంతలు ఉండేవని





తమ కూటమి ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గం మొత్తం ప్రతి గ్రామంలోనూ కొత్త రోడ్లు వేశామని అంతే కాకుండా స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి రాష్ట్రంలో వారు ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం కల్పించామని చెప్పారు. అనంతరం కొత్తవలసలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని అభిమానులు, నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. కార్యకర్త ల ఉత్సాహాల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ భోజన సౌకర్యం కల్పించారు. నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ స్వయంగా మెసేజ్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం విశేషం. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జిల్లాలో రహదారుల నిర్మాణానికి అటవీ శాఖ, పర్యావరణ అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలి : కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**పాడేరు , మార్చి 25 (మనసులో మాట) :** జిల్లా సమగ్ర అభివృద్ధికి, పర్యాటకానికి మరింత ఊతమిచ్చేందుకు రహదారుల, సెల్ టవర్ల నిర్మాణానికి అటవీ, పర్యావరణ అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని అటవీ, రెవెన్యూ ఇంజనీరింగ్ శాఖ అధికారులను జిల్లా స్థాయి కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి అల్లూరి సీతారామ రాజు, పోలవరం జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనుమతులకై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ లో ఉన్నటువంటి రహదారుల నిర్మాణాలకు అటవీ అధికారులు అనుమతులు మంజూరు చేయాలన్నారు. అనుమతులు మంజూరైన వెంటనే పనులు త్వరగా చేపట్టాలని పంచాయతీరాజ్, పి ఐ యు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేయడం వల్ల పనులు త్వరగా పూర్తవుతాయన్నారు. రహదారుల నిర్మాణాలు చేపట్టేటప్పుడు తక్కువ దూరాలకు అటవీ అనుమతులు రాని ప్రాంతాలలో రెవెన్యూ భూములను అందుబాటులో ఉంచాలన్నారు. పర్యావరణ ప్రాజెక్టులకు రహదారులను అనుసందానించేటప్పుడు అటవీ శాఖ పరిమితులకు లోబడి అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. జాతీయ రహదారుల నిర్మాణాలు , రాష్ట్ర రహదారులు, అంతర్గ రహదారుల నిర్మాణాలు చేపట్టడం వల్ల జిల్లా మరింతగా అభివృద్ధి చెందుతుందని మారుమూల ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలకు రవాణా సదుపాయాలు కల్పించడం తోపాటు, మౌలిక వసతులు, విద్య, ఆరోగ్యం, సంక్షేమం త్వరగా అందించగలుగుతామన్నారు. ముఖ్యంగా



కిటుమల నుండి చెరువుల వేనం వరకు రహదారి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. రేవెల్ల కోట నుండి గుమ్మకోట వరకు, గాలికొండ నుండి పెదలంకల వరకు రహదారుల నిర్మాణానికి అటవీ శాఖ భూములకు ప్రత్యామ్నాయంగా రెవెన్యూ భూములను చూపించాలనీ రెవెన్యూ అధికారులకు సూచించారు. జిల్లాలో సిగ్నలింగ్ వ్యవస్థను మెరుగుపరచుటకు బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ల నిర్మాణానికి అరకు, జి. మాడుగుల మండలాల్లో భూ సేకరణ చేపట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అటవీ, రెవెన్యూ, ప్రైవేట్ భూములు అయితే అయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని బిఎస్ఎన్ఎల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పివో తిరుమాని శ్రీ పూజ, జిల్లా రెవెన్యూ అధికారి నూకరాజు, రంపచోడవరం జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, పాడేరు ఇంచార్జ్ డిఎఫ్ వో ఉమామహేశ్వరీ, చింతపల్లి డిఎఫ్ వో నర్సింగరావు, అటవీ శాఖ అధికారులు, బి ఎస్ ఎన్ ఎల్ , పంచాయతీ రాజ్, పి ఐ యు, ట్రైబల్ వెల్ఫేర్, ఇంజనీరింగ్ అధికారులు, వివిధ మండలాల మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహన పత్రాలు హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలి

- లైసెన్సు, ఇన్సూరెన్స్ లేకపోతే కఠినచర్యలు తప్పవు : జీకే వీధి సీఐ సుధాకర్ హెచ్చరిక

**గూడెం / సీలేరు , మార్చి 25 (మనసులో మాట) :** మండలం లోని ట్రాఫిక్ నిబంధనలు పాటించని ప్రతి వాహన దారులకు సీఐ సుధాకర్ హెచ్చరిక జారీ చేశారు.ఇటీవల కాలం లో తరుచుగా రోడ్డు ప్రమాదాలను గురించి ఆయన మాట్లాడుతూ తరుచుగా వాహన తనిఖీ చేస్తుండగా చాలా మందికి డ్రైవింగ్ లైసెన్స్, ఇన్స్యూరెన్స్, హెల్మెట్ ధరించడం లేదు ఇటువంటి పరిస్థితుల్లో జరగరానిది జరిగితే ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరూ హెల్మెట్, ఇన్స్యూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉంటే వారికి మంచిది కుటుంబానికి మంచిది అని ఆయన అన్నారు.యువత కోసం కౌన్సిలింగ్, ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కోసం (ఎల్ ఎల్ ఆర్) ఇచ్చే విధంగా చూస్తాం అదే తరుణంలో తల్లిదండ్రులు మైనర్



పిల్లలకు బైక్ ఇవ్వకుండా చూడాలని ఆయన అన్నారు.రోడ్డు భద్రత నియమనిబంధనలు అందురు పాటించాలని ఆయన సూచించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# కోలగట్ల తమ్మన్నశెట్టి ఆత్మహత్య



**విజయనగరం , మార్చి 25 (మనసులో మాట) :** మాజీ డిప్యూటీ స్పీకర్ , వైసిపి కీలక నేత కోలగట్ల వీరభద్రస్వామి సోదరుడు, సీనియర్ లాయర్ కోలగట్ల తమ్మన్నశెట్టి ఆత్మహత్య..పార్టీలకు అతీతంగా తమ్మన్నశెట్టి మృతదేహానికి పలువురు నివాళ్లు..ఫ్యాన్ కి ఉరిపోసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు టు టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసిన వైసిపి నేత కోలగట్ల వీరభద్రస్వామి..రేపు ఉదయం మహారాజ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహిస్తాం. ఆత్మహత్య పై కేసు నమోదు. దర్యాప్తు నిర్వహిస్తాం..టు టౌన్ సి.ఐ

## ఆన్-లైన్ బెట్టింగుతో జీవితాలను నాశనం చేసుకోవద్దు : ఎస్పీ ఎ.ఆర్.దామోదర్




**విజయనగరం, మార్చి 25 (మనసులో మాట) :** ఆన్-లైన్ బెట్టింగు యాపులతో మరియు ఆఫ్-లైన్ బెట్టింగుతో జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, పిలుపునిచ్చారు. ఈ నెల 28 నుండి ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ లు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆన్-లైన్, ఆఫ్-లైన్ క్రికెట్ బెట్టింగులకు పాల్పడేవారు, ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని, ఆర్థికంగా జీవితాలను నాశనం చేసే బెట్టింగుల జోలికి పోవద్దని ప్రజలు, యువతను ఎస్పీ హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ - బెట్టింగు యాపుల వినియోగం వలన ఆర్థికంగా ఎక్కువగా నష్టం కలిగిస్తాయని, సాఫీగా సాగిపోతున్న జీవితాలను నాశనం చేస్తాయన్నారు. చిన్న మొత్తాలతో ప్రారంభించిన బెట్టింగులు, ఆశక్తి పెరిగే కొద్ది పెద్ద మొత్తంలో డబ్బులను బెట్టింగుకు పెట్టి, చివరకు ఆర్థికంగా పెద్ద మొత్తంలో నష్టపోతారన్నారు. బెట్టింగుల్లో ఎదురైన ఓటముల వలన నష్టాన్ని అధిగమించేందుకు మరింత ఎక్కువ పెట్టుబడులు పెట్టడం మరియు మరిన్ని అప్పులు చేయాల్సి వస్తుందన్నారు. బెట్టింగు యాపులను ప్రారంభంలో సరదాగా వినియోగించి, చివరకు అదే వ్యసనంగా మారే పరిస్థితులకు చేరుకొంటారన్నారు. ఒకసారి బెట్టింగులకు అలవాటు పడిన వ్యక్తులు తమ ఆలోచనలన్నీ బెట్టింగు మీదనే పెట్టి, ఆర్థిక నష్టాలతో చివరకు కుటుంబ సభ్యులతో గొడవలకు దారితీస్తుందని తెలిపారు. బెట్టింగులకు అలవాటుపడిన వ్యక్తులు కుటుంబ అవసరాలను నిర్లక్ష్యం చేస్తూ, సంపాదనంతా బెట్టింగుల్లోనే పోగొట్టుకొనే ప్రమాదం కూడా ఉందన్నారు. బెట్టింగులతో డబ్బులను పోగొట్టుకొని మానసిక ఒత్తిడికి గురవుతారని, నిరాశ, ఆత్మన్యూనత భావాలతో చివరికి ఆత్మహత్యా ప్రయత్నాలకు దారితీస్తాయన్నారు. బెట్టింగులతో నిత్యం సమయాన్ని గడపడం వలన కుటుంబ సభ్యులు, స్నేహితులకు దూరం కావడమే కాకుండా, విలువైన సమయాన్ని వృధా చేస్తూ, అభివృద్ధికి దూరమవుతారని ప్రజలను హెచ్చరించారు. ఈ తరహా బెట్టింగు యాపులను వినియోగించడం,

ఆఫ్-లైన్ బెట్టింగులకు పాల్పడడం చట్ట విరుద్ధమని, ఎవరైనా బెట్టింగులకు పాల్పడి పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవని, ఈ తరహా కేసుల్లో నిందితులకు జైలు శిక్షలు, పెద్ద మొత్తంలో జరిమానాలు తప్పవన్నారు.

కావున, ప్రజలు, ముఖ్యంగా యువత తమ జీవితాలను నాశనం చేసే బెట్టింగు యాపుల జోలికి పోవద్దన్నారు. బెట్టింగులతో డబ్బులు సంపాదించవచ్చు అనే అత్యాశతో బెట్టింగులకు పాల్పడే కంటే ఆర్థిక భద్రత కోసం కష్టపడి పని చేయడం, న్యాయబద్ధంగా సంపాదించిన నగదును సద్వినియోగం చేసుకోవడం ఉత్తమమైన మార్గమని ప్రజలకు సూచించారు. ఆన్-లైన్ లేదా ఆఫ్-లైన్ బెట్టింగులకు పాల్పడేవారి సమాచారాన్ని డయల్ 112/100 లేదా స్థానిక పోలీస్ స్టేషనుకు సమాచారం అందించాలని ప్రజలను ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కోరారు.

## ఏయూ కాన్వొకేషన్లో డా.పి.జయరంగారావుకు డాక్టరేట్ ప్రధానం పట్ల హర్షం



**విశాఖపట్నం , మార్చి 25 (మనసులో మాట) :** బాబా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, మధురవాడ శాఖలో పనిచేస్తున్న డా.పి.జయరంగారావుకు ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించిన కాన్వొకేషన్లో రసాయన శాస్త్రంలో పీహెచ్ పట్టా ప్రదానం చేయడం పట్ల సంస్థ ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తం చేశారు. మెసో పోరస్ మెటీరియల్స్ సింథసిస్ మరియు క్యారెక్టరైజేషన్ అనే అంశంపై ఆయన చేసిన పరిశోధనలు శాస్త్రీయ రంగానికి విలువైన సేవలను అందించా యని కాన్వొకేషన్లో వక్తలు కొనియాడారు. బాబా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్లో విద్యార్థులకు శాస్త్ర విజ్ఞానం అందిస్తూ అందరి మన్ననలూ అందుకుంటున్న ఆయనకు డాక్టరేట్ రావడం పట్ల సహచర సిబ్బంది, మిత్రులు, శ్రేయో భిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చింతలపూడిలో మెగా వైద్య శిబిరం..120 మందికి వైద్య పరీక్షలు



**దేవరాపల్లి , మార్చి 25 (మనసులో మాట) :** మండలంలోని చింతలపూడి పంచాయతీ సచివాలయం వద్ద పీపుల్స్ హేల్త్ సొసైటి ప్రజా ఆరోగ్య వేదిక (అనకాపల్లి) ఆధ్వర్యంలో బుధవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. విశాఖపట్నం మెడికవర్ హస్పిటల్ డాక్టర్స్ రాజు, డాక్టర్ సాయిచరణ్, పుష్పగిరి, ఐ ఫౌండేషన్ కంటి వైద్య నిపుణులు రాజు, కేర్ ఆసుపత్రికి చెందిన కంటి వైద్య నిపుణులు కిరణ్ కూమార్, ప్రజా ఆరోగ్య వేదిక సంస్థ నాయకులు కె వి పి చంద్రమోళి వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరములో 120 మందికి సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న,గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు బి.టి దొర, పాపారావు, ఎం. ఎర్రు నాయుడు, జె. ఈశ్వరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపాలెం మరిడిమాంబ నూతన ఆలయాన్ని సందర్శించిన రాంకీ



**కశింకోట , మార్చి 25 (మనసులో మాట) :** మండలంలోని తాళ్లపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారి దేవస్థానం ప్రారంభోత్సవ కార్యక్రమానికి అనకాపల్లి జనసేన ఇంచార్జ్ భీమర శెట్టి రామ్ కి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు ,ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళా సురేంద్ర ,సీఎం రమేష్ సోదరులు విజయ్,బీజేపీ రాష్ట్ర నాయకులు పొన్నగంటి అప్పారావు,అనకాపల్లి 82 టీడీపీ ఇంచార్జ్ పోలవరపు త్రినాథ్,గవర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ విల్లూరి హరి వీరిని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాయల మురళి రాగ వారిని ఆలయ కమిటీ శాలువలు తో సత్కరించి ప్రసాదం లు అందజేశారు, అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ సేవలు కల్పించాలని వినతి



**డుంబ్రిగుడ , మార్చి 25 (మనసులో మాట) :** డుంబ్రిగుడ మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో నిర్మించిన బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్లకు సెల్ సంకేతాలు కల్పించాలని కోరుతూ వైకాపా మండల నాయకులు గురునాయుడు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. విశాఖలోని ఆ శాఖ కార్యాయలంలో డీజీఎం ఆర్ ఎస్ పట్నాయక్కు వినతి పత్రాన్ని అందజేశారు. సొవ్వా పరిధిలో కమలబంద, చమడపాడు, కరకవలస, కొట్రగొంది, మొర్రిగుడ తదితర మారుమూల గ్రామాల్లో సెల్ టవర్లు సంకేతాలు లేక అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయని, గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

## రక్తహీనతపై అప్రమత్తం



**డుంబ్రిగుడ , మార్చి 25 (మనసులో మాట) :** పాఠశాల స్థాయిలో బాలికల రక్తహీనతపై ప్రభుత్వం అప్రమత్తత చేస్తోందని అల్లూరి జిల్లా ఆసుపత్రి వైద్య నిపుణులు గ్రేష్ట, కిషోర్కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తుర్బా గాంధీ గురుకుల విద్యాలయంలో బాలికలకు రక్తహీనత పరీక్షలను నిర్వహించారు. రాష్ట్ర బాల్య సురక్ష కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలలతోపాటు, గ్రామాల్లో 15 ఏళ్ల బాలికల ఆరోగ్య సంరక్షణకు రక్తహీనత పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. కేజీబీవీలో 40మంది విద్యార్థినిలకు పరీక్షలు నిర్వహించగా, పాడి గ్రామంలో సందర్శించి అక్కడి బాలికల పోషకాహార స్థితితోపాటు రక్తపరీక్షలను నిర్వహించారు క్షేత్రస్థాయిలో సికిల్సెల్ ఎనిమియా వ్యాధి గుర్తించి ఉన్నత వైద్యం అందించాలనే సంకల్పంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారన్నారు. ఆరోగ్య సహాయకులు స్వామి, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

## అరకులోయ రూప రిసార్ట్స్ వద్ద యువకుడు దారుణ హత్య




**అరకులోయ ,మార్చి 25 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయ మండలం చిన్నలబుడు పంచాయతీ హట్టగూడ సమీపములో గల రూప రిసార్ట్స్ వద్ద యువకుడిని దారుణంగా హత్య చేశారు. విజయ నగరం జిల్లా తెర్లాం మండలం జన్మివలస గ్రామానికి చెందిన నాగేల్ల సురేష్(25) యువతి తో కలిసి కావడంతోనే యువతి కోసం నాకెళ్ళ సురేష్ ను హత్య చేసినట్లు అనుమాన వ్యక్తం అవుతున్నాయి. ముగ్గురు యువకులు గంజాయి మత్తులో గొడవ పడి హత్య చేసినట్లు పోలీసులు ల సమాచారం. సమాచారం తెలుసుకున్న పాడేరు డిఎస్పి అభిషేక్ సంఘటన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడు హైదరాబాద్ లలిత జువెలర్స్ షాప్ లో ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు. గతంలో మృతుడు అరకులోయ ఓ రిసార్ట్లో పనిచేసేవాడని ఇటీవల 8 నెలల క్రితమే మృతునికి వివాహం జరిగిందని ప్రస్తుతం భార్య గర్భవతిగా ఉందన్నారు.

## పిహెచ్సిని తనిఖీ చేసిన ఎంపీపీ, జడ్పీటీసీలు



**దేవరాపల్లి , మార్చి 25 (మనసులో మాట) :** దేవరాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి, జడ్పీటీసీ కర్రి సత్యం బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పీహెచ్సీలో ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నారు, పోస్టులు ఖాళీగా ఉన్నాయా అని వైద్యాధికారి ఈ. పూజ్య మేఘనని అడిగి తెలుసుకున్నారు. పీహెచ్సీలో మందుల కొరత ఏమైనా ఉన్నదాని అడిగారు. సిబ్బంది విధులకు సక్రమంగా నిర్వహిస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని, అత్యవసరమైతేనే రిఫర్ చేయాలని వైద్యాధికారికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉగ్రూకల గంగా భవాని, సి హెచ్ ఓ ఎం. ఆనంద్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్టీల్ ప్లాంట్ కోపరేటివ్ స్టోర్స్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఈ కేవైసీ ప్రారంభించిన గుర్తింపు యూనియన్ నాయకులు బలిరెడ్డి



**గాజువాక , మార్చి 25 (మనసులో మాట) :** ఉక్కు నగరం సెట్ అండ్ నైన్ లో గ్యాస్ కి సంబంధించిన ఈ కైవైసి ని బలిరెడ్డి సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో యుద్ధ వాతావరణం వల్ల గ్యాస్ కి వినియోగదారులు ఇబ్బంది పడకుండా ఈ కేవైసీ పెట్టడం జరిగినది కావున గ్యాస్ కావాల్సిన ఉక్కు అధికారులు కార్మికులు ఉక్కు కోపరేటివ్ స్టోర్స్ పాలకవర్గం చెప్పిన సూచనను పాటించవలసిందిగా కోరారు. ఉక్కు కోపరేటివ్ స్టోర్స్ ఉపాధ్యక్షులు గంట్ల నాగభూషణం మాట్లాడుతూ సభ్యులు గ్యాస్ కి ఎటువంటి ఇబ్బంది పడకుండా ఐఓసీఎల్ నిబంధన ప్రకారం ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి లేకపోతే గ్యాస్ బుకింగ్ రిజెక్ట్ చేస్తుంది. సెక్టర్ 9 , సెక్టర్ 2 కార్యాలయంలో ఉదయం 8 నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి 6 గంటల వరకు కేవైసీ చేయబడును సెక్టర్ 9 ఆదివారం సెక్టర్ 2 శనివారం సెలవు దినాలు కావున సభ్యులు చేసుకోవాలని కోరారు. కార్మిక నాయకులు ఎం నాగేశ్వరరావు స్టోర్స్ సూపర్వైజర్ రాజు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కృష్ణారాయుడుపేట వంతెన ప్రారంభం

**- సకాలంలో పనులు పూర్తి చేసిన అధికారులను, కాంట్రాక్టర్ ను సన్మానించిన ఎమ్మెల్యేలు బండారు, కోళ్ల**

**- వంతెనపై రాకపోకలు సాగడంపై స్థానికులు హర్షం**



**కె. కోటపాడు , మార్చి 25 (మనసులో మాట) :** ఎనిమిది నెలలుగా ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేసిన కృష్ణారాయుడుపేట కల్వర్టు పనులు పూర్తి కావడంతో బుధవారం మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి సంయుక్తంగా ప్రారంభించారు. దీంతో దేవరాపల్లి, విశాఖపట్నం మార్గంలో రాకపోకలు మళ్లీ సాధారణమయ్యాయి. గత ఏడాది జూలై 21న పాత కల్వర్టు దెబ్బతినడంతో ఈ మార్గంలో రవాణా వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. ఆర్టీసీ బస్సులు కృష్ణరాయుడుపేట వరకే పరిమితమవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిత్య ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయించాల్సి రావడంతో అదనపు సమయం, వ్యయం భరించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను గమనించిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రత్యేక చొరవ తీసుకుని జీవీఎంసీ మేయర్, అధికారులతో చర్చలు జరిపి నిధులు మంజూరు చేయించారు. జీవీఎంసీ ద్వారా రూ.91 లక్షలతో నూతన కల్వర్టు నిర్మాణానికి ఆమోదం లభించింది. నవంబర్ 26న శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించి, వేగవంతంగా పూర్తి చేశారు. కల్వర్టు అందుబాటులోకి రావడంతో దేవరాపల్లి -కొత్తవలస మార్గంలో బస్సు రవాణా సహా సాధారణ రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి. ఎనిమిది నెలలుగా ఎదురైన ప్రయాణికుల కష్టాలకు పూర్తిగా చెక్ పడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారం తమ ప్రాధాన్యత అని, అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వంతెన వద్ద ఏర్పాటుచేసిన సభలో ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల టిడిపి, బిజెపి, జనసేన అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, అవుగడ్డ సత్యవేణి (నాయుడమ్మ), గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రునాయుడు, వేపాడ మాజీ ఎంపీపీ వేచలపు చిన రామనాయుడు, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ ను కలిసిన బూడి, అనురాధ



**దేవరాపల్లి , మార్చి 25 (మనసులో మాట) :** వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో మాజీ డిప్యూటీ సిఎం, వైఎస్సార్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ బూడి ముత్యాలనాయుడు, వైఎస్సార్సీపీ మహిళా విభాగం జోన్-1 వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లె అనురాధ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల వైఎస్సార్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ గా నియమించినందుకు మాజీ సిఎం జగన్మోహన్రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసినట్లు ముత్యాలనాయుడు స్పష్టం చేశారు.

## అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం : భీమిలి సిఐ తిరుమలరావు

**భీమినిపట్నం ,మార్చి 25 (మనసులో మాట) :** అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన స్థానిక రిసార్ట్పై పోలీసులు ఉక్కుపాదం మోపారు. భీమిలి సీఐ తిరుమల రావు ఆదేశాల మేరకు రిసార్ట్ వద్ద 'హెచ్చరిక బోర్డు'ను ఏర్పాటు చేశారు. గత కొంతకాలంగా రిసార్ట్ నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు సాగుతుండటం తో పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, రిసార్ట్ యాజమాన్యం నిబంధనలు అతిక్రమిస్తే సీజ్ చేస్తామని బోర్డు ద్వారా స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఐ తిరుమల రావు మాట్లాడుతూ "పర్యాటకం పేరుతో అసాంఘిక పనులకు పాల్పడితే ఉపేక్షించేది లేదు. ప్రతి రిసార్ట్ యాజమాన్యం చట్టానికి లోబడి నడుచుకోవాలి. నిఘా నిరంతరం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. అసాంఘిక కార్యకలాపాలు అడ్డగా మారిన ఈ రిసార్ట్ ను మూసివేయబడింది. చట్టాన్ని వ్యతిరేకిస్తూ నిబంధనలు పాటించకుండా ఉల్లంఘనకు పాల్పడి ఎవరైనా ఈ రీసార్ట్ ను తెరిచిన యెడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# అపర భద్రాద్రి మామిడాడలో...

## కోదండరామ కళ్యాణానికి

# భారీ ఏర్పాట్లు




**పెదపూడి (మనసులో మాట) మార్చ్ 25;** యావత్ భారతదేశం లోనే అపర భద్రాద్రిగా పరిస్థితి చెందిన కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడలో కోదండ రామచంద్రమూర్తి దివ్య కల్యాణ వేడుకలకు భారీ ఏర్పాట్లు చేపట్టారు. మార్చి 26 నుండి ఏప్రిల్ 1 వరకు కోదండ రామచంద్రమూర్తి దివ్య కళ్యాణ వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు ధర్మకర్త ద్వారంపూడి శ్రీ రామ మురళీకృష్ణ శ్రీనివాస్ రెడ్డి. దేశంలోనే అతిపెద్ద గోపురాలతో అలలారుతూ, ఆధ్యాత్మిక క్షేత్రముగా మామిడాడ కోదండ రామాలయం బాసిల్లుతోంది. ప్రతి ఏటా అనపర్తి ఎమ్మెల్యే పట్టు వస్త్రాలను, జిల్లా కలెక్టర్ దంపతులు మంచి ముత్యాల తలంబ్రాలను సమర్పిస్తారు. కర్పూర దివిటెల తో, మంచి ముత్యాలు తలంబ్రాలుగా ప్రతి ఏటా సీతారామ కళ్యాణాన్ని నిర్వహించడం ఇక్కడ ప్రత్యేకత. సుమారు లక్ష మందికి పైగా భక్తులు స్వామి కళ్యాణానికి తరలివస్తారు. ప్రాచీన కాలంలో ద్వారంపూడి రామిరెడ్డి సుబ్బిరెడ్డి అనే ఇద్దరు సోదరులు సొంత నిధులతో ఈ రామాలయాన్ని నిర్మించారు. 1889 లో సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి కోలలు (కర్ర బొమ్మలు)తో ఈ మహా కోదండ రామాలయం నిర్మాణానికి నాంది పలికారు. 1948 లో ఆలయానికి తూర్పున 170 అడుగులతో గోపురాన్ని 1958లో210 అడుగులతో పశ్చిమ గోపురాన్ని 1975 లో అద్దాల మందిరాన్ని నిర్మించారు. మయసభను తెలపించేలా అద్దాల మందిరం ఉంటుంది. ప్రతి ఏటా పెద్ద ఎత్తున వేడుకలను నిర్వహించడం ప్రత్యేకత. మంచి ముత్యాలను, తలంబ్రాలను భక్తులకు పంపిణీ చేస్తారు. వివాహ, సంతాన ప్రాప్తిని కోరుతూ వేలాదిమంది భక్తులు స్వామిని దర్శించడం విశేషం. కొందరు దంపతులు తమ తమ పిల్లలను స్వామికి సమర్పించి, వేలం ద్వారా తిరిగి పొందటం కూడా ఇక్కడ ప్రత్యేకత. ఆలయ భూపురాలపై రామాయణ మహాభారత మహా భాగవతం యొక్క సజీవ శిల్పకలను ఈ ఆలయాలపై రూపకల్పన చేయటం ఆనాటి శిల్పకళా వైభవానికి, ఆధ్యాత్మిక విజ్ఞానానికి నిదర్శనంగా పేర్కొనవచ్చు. ఏడాది జిల్లా కలెక్టర్ ఎస్ ఎస్ మోహన్ దంపతులు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దంపతులు, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రమేష్ బాబు తదితర





ప్రముఖులు స్వామి కళ్యాణ వేడుకల్లో పాల్గొంటారని ధర్మకర్త ద్వారంపూడి శ్రీ రామ మురళీకృష్ణ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అపర భద్రాద్రి గొల్లల మామగాడు కోదండ రామచంద్ర మూర్తిని దర్శించి ధరించాలని కోరుతూ..?



### ఎల్.పీ.జీ రీఫిల్ నిబంధనల్లో

# మార్పులు లేవు

**బుకింగ్‌పై వదంతులు నమ్మొద్దు - పెట్రోలియం శాఖ**

**కాకినాడ (మనసులో మాట) మార్చి 25..** ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ రీఫిల్ బుకింగ్ గడువును మార్చారంటూ వస్తున్న వార్తలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఇవి పూర్తిగా నిరాధారమైన, తప్పుదోవ పట్టించే కథనాలని స్పష్టం చేసింది. ఎల్.పీ.జీ కనెక్షన్లకు సంబంధించి రీఫిల్ బుకింగ్ నిబంధనల్లో ఎలాంటి మార్పులు చేయలేదని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియాలో ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన (పీ ఎం యు వై ) లబ్ధిదారులకు 45 రోజులు, ఇతరులకు 25 నుంచి 35 రోజుల గడువు విధించినట్టు ప్రచారం జరిగింది. ఈ వార్తల్లో ఏమాత్రం నిజం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారమే రీఫిల్ బుకింగ్ ప్రక్రియ కొనసాగుతుందని వివరించింది. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల తర్వాత వినియోగదారులు మరో సిలిండర్‌ను బుక్ చేసుకోవచ్చు. ఇలాంటి తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని, అనవసరంగా ఆందోళనతో సిలిండర్లను బుక్ చేసుకోవద్దని ప్రజలకు ప్రభుత్వం సూచించింది. దేశవ్యాప్తంగా సరిపడా ఎల్‌పీజీ నిల్వలు ఉన్నాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చింది. దేశంలోని అన్ని రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని, పెట్రోల్, డీజిల్ నిల్వలు కూడా పుష్కలంగా ఉన్నాయని పేర్కొంది. ఇదే సమయంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందన్న వదంతులను భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీల్ ) కూడా ఖండించింది. ఇరాన్ యుద్ధం కారణంగా ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు చమురు, గ్యాస్, సరఫరా వ్యవస్థలపై దృష్టి సారించేందుకు కేంద్రం ఏడు ఉన్నతస్థాయి బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపింది.



### వేసవి ఎండల తీవ్రతపై

## అప్రమత్తంగా ఉండాలి

- శాఖల మధ్య సమన్వయంతో ముందస్తు చర్యలు
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం,(మనసులో మాట) మార్చ్ 25;** వేసవి దృష్ట్యా రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ వినియోగం మరియు అత్యవసర సేవల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయ శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. బుధవారం ఇందుకు సంబంధించి వివిధ శాఖలకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందన్నారు. వైద్య మరియు ఆరోగ్య శాఖ వేసవి కాలంలో హీట్ స్ట్రోక్ కేసులు పెరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తగిన ఔషధాలు, ఐవీ ద్రావణాలు, పడకలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు 24 గంటలు అందుబాటులో ఉండాలని, గ్రామ స్థాయిలో ఆరోగ్య సిబ్బంది ప్రజలకు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.

**గ్రామీణ నీటి సరఫరా మరియు మున్సిపల్ శాఖలు** ప్రజలకు తాగునీటి కొరత రాకుండా నిరంతర నీటి సరఫరా చేపట్టాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని సూచించారు. పైపులైన్ లీకేజీలను వెంటనే మరమ్మతు చేయాలని, నీటి నిల్వ ట్యాంకులను శుభ్రపరచాలని ఆదేశించారు.

**విద్యుత్ శాఖ..** వేసవిలో విద్యుత్ వినియోగం అధికమయ్యే నేపథ్యంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్లపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, లోపాలు తలెత్తిన వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు.

**విద్యాశాఖ..** పాఠశాలల పని వేళలను ఉష్ణోగ్రతల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సర్దుబాటు చేయాలని, విద్యార్థులకు తాగునీరు, నీడ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.

**కార్మిక శాఖ..** బయట పనులు చేసే కార్మికులు మధ్యాహ్న వేళల్లో పని చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, యజమానులు తాగునీరు, విశ్రాంతి సమయాలు కల్పించాలని సూచించారు.

**పోలీస్ మరియు విపత్తు నిర్వహణ శాఖలు..** అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన ఉండాలని, ప్రధాన కూడళ్లలో సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలు అవసరం లేకుండా మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకూడదని, తగినంత నీరు తాగాలని, తేలికపాటి దుస్తులు ధరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తిన పక్షంలో స్థానిక అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

### దేశంలో పరిశ్రమలు స్థాపనకు మన ఆంధ్రప్రదేశ్ లోనే

# మంచి సదుపాయాలు ఉన్నాయి

- దేశ ఉక్కు అవసరాలు తీర్చేలా ఏపీ అభివృద్ధి సాధిస్తోంది
- 20 నెలల్లో నూజివీడు నియోజకవర్గంలో రూ 250 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



**ఏలూరు/ ఆగిరిపల్లి, మార్చి 25 (మనసులో మాట)..** ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి గ్రామంలో బుధవారం స్థానిక నాయకులు మాదాల బుజ్జి స్వగృహంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార ఖపౌరసంబంధాలు మంత్రి కొలుసు పార్థసారథి పాత్రికేయులు సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ అనకాపల్లిలో జరిగిన శంకుస్థాపన స్టీల్ ప్లాంట్‌కు మాత్రమే కాదని స్టీల్ సిటీ నిర్మాణం కోసమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారని అన్నారు. రూ 1.35 లక్షల కోట్ల పెట్టుబడిగా జరిగే స్టీల్ ప్లాంటుకు యువతీ, యువకులకు ఒక 1 లక్షకు పైగా ఉద్యోగాలు అవకాశాలు వస్తాయని అన్నారు. రాష్ట్రానికి 9 శాతం ఆదా ద్వారా రూ 12 వేల కోట్లు ఆదాయం వస్తుందని అన్నారు. ఆవీ–చీూ ఇండియా ప్లాంట్ దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏపీకి రావడం చాలా మంచి పరిణామమని, అనకాపల్లి, ఉత్తరాంధ్ర ప్రాంతంతో పాటు రాష్ట్రం ప్రగతి వైపు పరుగులు పెట్టడానికి ఈ స్టీల్ ప్లాంట్ ఉపకరిస్తుందని అన్నారు. ఈ ప్రాజెక్టు రావడానికి కృషి చేసిన ఆదిత్య మిట్టల్, మంత్రి నారా లోకేష్‌ను అభినందిస్తున్నామని అన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం భూమిని ఇచ్చిన రైతులందరికీ ధన్యవాదాలు తెలుపు తున్నామని, రెండు దశల్లో నిర్మితమయ్యే ఈ ఉక్కు పరిశ్రమ ద్వారా 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుందని అన్నారు. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సంస్థకు జాతీయ స్థాయిలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా చాలా మంచి పేరుందని ఇలాంటి సంస్థ ఏపీకి రావడం చాలా మంచి శుభపరిణామం అన్నారు. ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు రూ 11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్టు కూడా నిర్మాణం జరుగుతుందని, 2028 నాటికి ప్లాంట్‌లో మొదటి దశ ఉత్పత్తి చేసేలా కార్యాచరణ రూపొందించారని అన్నారు. రెండవ దశ 2029 నాటికి పూర్తి చెయ్యుటకు అన్ని చర్యలు చేపడుతున్నారని అన్నారు. ఉక్కు ఉత్పత్తి ఒక్కటే కాదు ఆర్థిక లావాదేవీలతో విద్య, వైద్యం, ఉద్యోగాలతో ఈ ప్రాంత రూపు రేఖలు మారతాయని తెలిపారు. నూజివీడు నియోజక వర్గంలో 20 మాసాలు కాలంలో రూ 250 కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలు జరుపు కున్నామని ఇది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. శ్రీ శోభనాచల వ్యాగ్రట లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి రూ 10 నుండి కోట 15 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. గత సంవత్సరంలో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసామని, ఈ ఉగాదికి జాబ్ క్యాలెండరు ద్వారా 10 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. మరలా వచ్చే ఉగాదికి జాబు క్యాలెండరు విడుదల చేస్తామని అన్నారు. రానున్న కాలంలో 20 లక్షల ఉద్యోగాలను కల్పించుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. శ్రీ శోభనాచల వ్యాగ్ర లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి రూ 10 నుండి 15 కోట్లు నిధులు విడుదలకు అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని అన్నారు. పోలవరం నుండి మీర్జాపురం వరకు లిఫ్టు ఇరిగేషన్ ద్వారా నీళ్లు తెచ్చుటకు నిధులు మంజూరుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. అధిక వర్షాలు సమయంలో 57 అంశాలుపై 57 లక్షలు మంది రైతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై సకాలంలో సమాచారాన్ని అందించగలిగామని దీనివలన కొంత నష్టాన్ని తగ్గించుకోగలిగారని తెలిపారు.



# మత్స్య సంపద వృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహకాలు

- మంత్రి సుభాష్

**తాళ్ళరేవు (మనసులో మాట) మార్చి 25:** కూటమి ప్రభుత్వం మత్స్య సంపదను వృద్ధి చేసేందుకు దానిపై ఆధారపడ్డ వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. బుధవారం కోరంగి ఫారెస్ట్ కాంప్లెక్స్ లో ముగ్గురు లబ్ధిదారులు గాడి వీరబాబు నిట్ల నానాజీ, కట్టా దేవి లకు రాయితీపై ఆటో, ఐస్ బాక్సులను అందజేశారు. ఈ సందర్భంగా మత్స్య శాఖ అధికారి లావణ్య మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద పథకం కింద మూడు లక్షల విలువైన ఆటోలను 40 శాతం సబ్సిడీతో అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గుత్తుల సాయి, టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనారాయణ, ఉంగరాల వెంకటేశ్వరరావు, కట్టా త్రిమూర్తులు, పీ.రామలక్ష్మి, వాడ్రేవు వీరబాబు, రోళ్ల చక్రవర్తి, కొప్పిశెట్టి బాబి, చంటి, విష్ణు, అన్వేష్ ఎఫ్డిఓ అనురాధ ఫిషరీస్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలకు పటిష్ఠ పోలీస్ భద్రత

- ఐజి అశోక్ కుమార్





**అమలాపురం (మనసులోమాట) మార్చి,** వచ్చేనెల ఏప్రిల్ 14న నిర్వహించే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనకు తావులేకుండా పటిష్ట పోలీస్ భద్రతను ముందస్తు చర్యలుగా తీసుకోవాలని ఏలూరు ఐజి జీవిజి అశోక్ కుమార్ జూమ్ ద్వారా పోలీసు అధికారులకు తెలిపారు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నెలవారి సమీక్షలో భాగంగా క్రైమ్ సమావేశం జిల్లా ఎస్పీ అధ్యక్ష తన జరిగింది.

ఈ సమావేశంలో ఏలూరు రేంజ్ ఐజి శ్రీ జి.వి.జి. అశోక్ కుమార్ జూమ్ ద్వారా హాజరై జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పాత నేరస్థులు , రౌడీ షీటర్ల పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వారిపై నిరంతరం నిఘా ఉంచాలని, అవసరమైన చోట పీడీ యాక్ట్ ప్రయోగించడంతో పాటు జిల్లా బహిష్కరణ ( వంటి కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

వచ్చే నెల ఏప్రిల్ 14న నిర్వహించనున్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఐజి ఎస్పీ ,పోలీస్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయాలని, సోషల్ మీడియా వదంతులపై నిఘా ఉంచాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న యుఐ కేసులు, ముఖ్యంగా తీవ్రమైన నేరాలు మిస్సింగ్ కేసుల దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.

ఈసమావేశంలో జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల పోలీస్ అధికారులు డిఎస్పీ, సీఐలు ఎస్ఐలు ఎస్హెచ్ఓలు పాల్గొన్నారు.

### వాడపల్లి వేంకటేశ్వర స్వామి హుండీ ఆదాయం

# రూ.1కోటి 82 లక్షలు



**కొత్తపేట మనసులో మాట మార్చి 25..** కొనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు బుధవారం నిర్వహించారు. ఆలయ ప్రధాన హుండీతో పాటు విశ్వేశ్వర స్వామి హుండీల నుండి రూ.1,47,36,474, అన్నప్రసాదం హుండీ రూ.35,57,814, మొత్తం 27 రోజులకు గాను రూ.1,82,94,288 ఆదాయం, భక్తులు సమర్పించిన బంగారం 19 గ్రాములు, వెండి 860 గ్రాములు, అలాగే 12 దేశాలకు చెందిన 51 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చాయని, ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి. సాయి ప్రసాద్, పి. భవాని, సి.హెచ్. సత్యనారాయణ, ఎస్. సూర్య కుటుంబరావు పాల్గొన్నారు. పర్యవేక్షణాధికారులుగా అసిస్టెంట్ కమిషనర్ జిల్లా దేవదాయ శాఖ అధికారి వి. సత్యనారాయణ, తనికీదారు ఎస్.టి.పి.టి. శ్రీనివాస్, ఈఓ గ్రూప్-2 పి.వి.వి.ఎస్. కామేశ్వరరావు, ఈఓ గ్రూప్-3 బి. కిరణ్ హాజరయ్యారు. అర్చకులు, వేదపండితులు, గ్రామస్థులు, పోలీసులు, సేవకులు సిబ్బంది పాల్గొన్నారు. రావులపాలెం కరూర్ వైశ్య బ్యాంక్ కెనరా బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# సర్పంచ్ లకు చెక్ పెట్టేశారు...

**▶▶ చెల్లింపులు నిలుపుదల ▶▶ అత్యవసరమైతే డిడిఓ అనుమతి**

**▶▶ సిద్ధమవుతున్న ప్రత్యేక అధికారుల జాబితా**




**కాకినాడ (మనసులో మాట) మార్చి 25..** మరో వారం రోజుల్లో పదవి కాలం పూర్తి చేసుకుంటున్న సర్పంచులకు ప్రభుత్వం చెక్ పెట్టింది. ఏప్రిల్ 2 తో వీరి పదవి కాలం ముగుస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ లోపుగా కొందరు సర్పంచులు నిధులు దుర్వినియోగం చేస్తారనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. బుధవారం నుంచి సర్పంచులు నేరుగా చెల్లింపులు చేయడానికి అవకాశం లేదు. జీతాలు వంటి అత్యవసర చెల్లింపులు చేయాల్సి వస్తే డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్(డిడిఓ) ఆమోదించాలి.సర్పంచ్ సిఎఫ్ఎంఎస్ ద్వారా బిల్లులకు థంబ్ వేస్తే మంగళవారం వరకూ నేరుగా ట్రజరికీ వెళ్లేది.కాని ఇప్పుడు డిడివో లాగిన్ కు వెళుతుంది. ఆయన ఆ ఖర్చులు పరిశీలించి థంబ్ వేస్తేనే ట్రజరీకి వెళుతుంది. అంతేగాక బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ వీడియో కాన్ఫరెన్స్ లో అందరూ జిల్లా పంచాయతీ అధికారులకు(డిపివో) చెల్లింపులపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎక్కడైనా కార్యదర్శులు సర్పంచ్ లతో కుమ్మకై నిధులు తీసుకునే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో కూడా సర్పంచ్ లకు రెండు మూడు నెలల పదవీకాలం ఉండగానే వారి చెక్ పవర్ రద్దు చేసి చెక్ బుక్ లను అధికారులు స్వాధీనం చేసుకునేవారు. ఇప్పుడు చెక్ లతో పని లేకుండా నేరుగా సిఎఫ్ఎంఎస్ ద్వారా విధులు ఖర్చు చేసుకునే విధానం ఈ ఆంక్షలు విధించారు.

**సిద్ధమవుతున్న ప్రత్యేక అధికారుల జాబితా..**

వచ్చే నెల మూడు నుంచి సర్పంచుల స్థానంలో ప్రత్యేక అధికారులు బాధ్యతలు తీసుకునేందుకు జాబితాలను సిద్ధం చేస్తున్నారు. బుధవారం సాయంత్రానికి మండలాల వారీగా ప్రత్యేక అధికారులను ఎవరు నియమించాలనే దానిపై జాబితాను సిద్ధం చేసి ఆయా జిల్లాల కలక్టర్లకు అందజేయాల్సి ఉంది.అందుకు ముమ్మర కసరత్తులు చేపడుతున్నారు. అసలు ఈ ప్రత్యేకత అధికారులుగా ఎవర్ని నియమిస్తారంటే ... మండల స్థాయిలో తాసిల్దార్, ఎంపీడీవో, ఇద్దరు డిప్యూటీ ఎంపీడీవోలు, ఇద్దరు ఎంఈఓ లు, మండల వ్యవసాయ,ఉద్యానవన, వెటర్నరీ, మండల పరిషత్ పరిపాలనాధికారి వంటి వారిని నియమిస్తారు. మండల స్థాయిలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఉన్నప్పటికీ వారిని ప్రత్యేక అధికారులుగా నియమించడానికి నిబంధనలు వర్తించవు. ఎందుకంటే వారే పనులకు సంబంధించి ఎం బుక్ చెక్ మెజర్మెంట్ చేస్తారు.అందువల్ల వాళ్లకే నిధులు ఖర్చు పెట్టే అవకాశం ఉండదు. కొన్ని మండలాల్లో ఎక్కువ గ్రామపంచాయతీ ఉండటం వల్ల రెండు,మూడు పంచాయతీలకు ఒక ప్రత్యేక అధికారిని నియమించే అవకాశాలు ఉన్నాయి.అయితే తాసిల్దార్, మండల విద్యాశాఖ వంటి అధికారులు బిల్లులు చెల్లింపులో మరింత లోతుగా ఆలోచించి నిర్ణయం తీసుకోవటంతో పాటు గ్రామ పంచాయతీ వ్యవస్థపై తగినంత అవగాహన లేకపోవడం వల్ల వారిని ప్రత్యేక అధికారులుగా నియమించుకోవడానికి చాలా మంది ఉత్సవం చూపడం లేదని సమాచారం.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 1,069 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. జిల్లాల విభజన అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 342 గ్రామ పంచాయతీలు, కాకినాడలో 385,తూర్పుగోదావరి జిల్లా 342 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.



## రాష్ట్రాల్లో బయోమాస్, బయోగ్యాస్ ప్రాజెక్టుల ఏర్పాటుకు కేంద్రం ప్రాధాన్యం

**- ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం**

**కాకినాడ (మనసులో మాట) మార్చి 25..** సాంప్రదాయ విద్యుత్తు వినియోగానికి ప్రత్యామ్నాయంగా కేంద్ర ప్రభుత్వం నేషనల్ బయో ఎనర్జీ ప్రోగ్రాం ద్వారా రాష్ట్రాల్లో బయోమాస్, బయోగ్యాస్ తో పాటు వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ ఎస్సో నాయక్ తెలిపారు. కేంద్రం ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన బయోమాస్, బయోగ్యాస్ ప్రాజెక్టులు వివరాలు, కేటాయించిన నిధుల వివరాలపై బుధవారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి బదులిచ్చారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో 111 బయోమాస్ ప్రాజెక్టులు, 79 వ్యర్థాలనుండి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు మంజూరు చేయగా, ఇందులో ఆంధ్రప్రదేశ్ కు ఒక బయోమాస్ ప్రాజెక్ట్, 4 వ్యర్థాలను విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు, 88 చిన్న తరహా బయోగ్యాస్ ప్లాంట్లు మంజూరు చేయగా, అన్ని ప్రాజెక్టులు పూర్తయ్యి అమల్లోకి వచ్చాయని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ కు కు కేంద్ర ప్రభుత్వం బయోమాస్, వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల ఏర్పాటుకు నిధులు విడుదల చేసినట్లు కేంద్ర మంత్రి బదులిచ్చారని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## పిఠాపురంలో బాలికల అదృశ్యం సుఖాంతం

**- రైల్వే స్టేషన్‌లో గుర్తించిన పోలీసులు**



**పిఠాపురం, (మనసులో మాట) మార్చి 25 :** పట్టణంలో బుధవారం మధ్యాహ్నం అదృశ్యమైన బాలికల ఆచూకీ ఎట్టకేలకు లభ్యమైంది. పిఠాపురం పోలీసులు జరిపిన గాలింపులో స్థానిక రైల్వే స్టేషన్‌లో బాలికలు సురక్షితంగా దొరికారు. పోలీసులు బాలికలను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించడంతో వారు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కేసును వేగంగా ఛేదించిన పోలీసులను పట్టణ ప్రజలు అభినందించారు.

## దొమ్మేటి ఆశయ సాధనకు కృషి చేయాలి

**- చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి వాసంశెట్టి సుభాష్**




**తాళ్లరేవు (మనసులో మాట) మార్చి 25:** శెట్టిబలిజ జాతిపిత, సంఘ సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కోరారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు దొమ్మేటి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మంత్రి సుభాష్ మాట్లాడుతూ వెంకటరెడ్డి చేసిన సామాజిక సేవలకు గుర్తుగా ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. దొమ్మేటి వెంకటరెడ్డి దేశ స్వాతంత్ర్యానికి పూర్వమే సామాజిక సేవతో పాటు, శెట్టిబలిజల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. చదువుతోనే సాధికారత అనే సత్యాన్ని, విద్య యొక్క ప్రాముఖ్యతను ఆరోజుల్లోనే చాటి చెప్పారన్నారు. సామాన్యులపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి, తన వారందరికీ ధైర్యాన్ని ఇచ్చిన ధైర్యశాలి దొమ్మేటి వెంకటరెడ్డి అని కీర్తించారు. జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. దొమ్మేటి జయంతిని రాష్ట్ర కార్యక్రమంగా ప్రకటించిన చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు..

### మధ్యాహ్న భోజన పథకం భోజనాలు

## విద్యార్థులు సంతృప్తికరంగా భుజించాలి

**- నాణ్యత విషయంలో ఒక చిన్న లోటు ఉన్నను చర్యలు తీసుకుంటాము.**

**- విద్యార్థిని,విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి కొలుసు పార్థసారథి ...**



**ఏలూరు/ఆగిరిపల్లి, మార్చి 25 (మనసులో మాట)..** ఆగిరిపల్లి మండలం ఈదర గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల+1 మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విద్యార్థిని, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం తింటూ విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు పాఠాలు ఏలా చెప్తున్నారు, భోజనం ఏలా ఉంటుందని, తదితర వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పాఠశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని అకస్మికంగా తనిఖీలు చేశామని, విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించామని, విద్యార్థులు సంతృప్తి చెందారని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ పేరుతో పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పోషకాహారం అందించేందుకు సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతిరోజూ మధ్యాహ్న భోజన నాణ్యతను ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరిగగ్గా పరిశీలించాలని ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. భోజన నాణ్యతలో ఎక్కడైనా లోపాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. గత ఐదేళ్లలో చేయలేని ఉపాధ్యాయులు భర్తీని కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే పూర్తి చేసిందన్నారు.

### కాకినాడ ప్రభుత్వ సామాన్య ప్రధాన ఆసుపత్రిలో...

## వైద్య ఆరోగ్య సిబ్బంది నిర్లక్ష్యం తో మహిళ మృతి




**కాకినాడ (మనసులో మాట) మార్చి 25..** కాకినాడ ప్రభుత్వ సామాన్య ప్రధాన ఆసుపత్రిలో నాలుగు రోజుల క్రితం శుక్రవారం రాత్రి క్యాజువల్టీ వార్డ్ ఎదుట ముందు రాత్రంతా బయట ఉంచబడి ఉన్న మహిళ పేషెంట్ మరణించడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుంది. ఈ సమాచారం గత మార్చి 20 వ తేదిన శుక్రవారం క్యాజువల్టీ వార్డ్ ఎదుట వద్ద ఒక రాత్రంతా చలిలో, దోమలతో బాధ భరిస్తూ ఉన్న మహిళను ఎవరు పట్టించుకొక పోవడం చేత ఆమె తీవ్ర అనారోగ్యం గురి అయింది . ఈ ఘటన మనసులో మాట పత్రిక లో వార్త ప్రచురము అయ్యింది. శనివారం ఆసుపత్రి వర్గాలు ఆమెను ఆసుపత్రిలో డివియల్ వార్డులో అడ్మిట్ చేశారు. అయితే ఆమె మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో ఆమె చికిత్స పొందుతూ కన్నుమూశారు.

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి కి చెందిన వైద్య ఆరోగ్య సిబ్బంది, వైద్యుల నిర్లక్ష్యాన్ని బట్టే ఆమె మరణించిదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో మానవతా సేవలు అత్యంత లోపం భూయిష్టంగా ఉన్నాయని రోగుల ఆరోపిస్తున్నారు.ఈ ఆసుపత్రి సూపరింటెండెంట్ గాని ప్రత్యేక అధికారులు గాని క్యాజువాలిటీకి వస్తున్న పేషెంట్లను సక్రమమైన పద్ధతిలో వెనువెంటనే చర్యలు తీసుకోకపోవడం వల్ల అనేకమంది మృత్యువాత పడుతున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. వివరాలు తెలియని ఆమె మృతికి ఆసుపత్రి వర్గాలు మాత్రమే బాధ్యత వహిస్తూ సమాధానాన్ని చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఆసుపత్రి అధికారులు మొదట ప్రెస్ నోట్ ద్వారా చికిత్సలో ఎటువంటి లోపం లేదని, ఆమె చికిత్యకు సహకరించలేదని, చుట్టూ ప్రక్కల వారు సిబ్బంది కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా ఆ తర్వాత ఆమె సహకరించిందని అయితే ఆమెకు సహాయం చేయడంలో ఎటువంటి లోపం లేదని, ఆసుపత్రి సిబ్బంది ఆమెకి అన్ని విధాల సహాయ సహకారాలు అందించినట్లు ఆప్రెస్ నోట్ లో ఆసుపత్రి వర్గాలు వెల్లడించగా ఆ మహిళ మరణం వెలుగులోకి వచ్చింది. ఆసుపత్రి వర్గాలు మానవతా విలువలకు తిలోదకాలు ఇవ్వడము వలనే ఆమె మానసికంగా ఎమర్జెన్సీ వార్డుకు ఎదురుగా అందరికీ కనబడేలా పడి ఉన్న ఎవ్వరు పట్టించుకోకపోవడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఆ పేషెంట్ మరణానికి కారణాలపై పూర్తి వివరాలు పోస్ట్మార్టమ్ తర్వాత తుది నివేదిక వెలువడనుందని ఆ తరువాత ఆమె మృతిపై ఉద్యమం చేయవలసి వస్తుందని ప్రజా సంఘాలు ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజా సంఘాలు ఈ ఘటనపైస్పందిస్తూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి వైద్యులు నిర్లక్ష్యం వలనే ఆమె మరణించిందని ఇలాంటి ఘటనలు ఎన్నో ఈ ఆసుపత్రిలో జరుగుతున్న వాటిని ఎవరికీ తెలియకుండా ఆసుపత్రి వర్గాలు జాగ్రత్త చర్యలు చేపడుతున్నట్లుగా పలువురు పరిశీలకులు ఈ సందర్భంగా ఆరోపిస్తున్నారు. ఆ మహిళ మృతికి వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆసుపత్రి అధికార వర్గాలు సరైన సమాధానాన్ని ఇవ్వాలని కోరుతూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## ఫేక్ ఆడియోలు... వీడియోలపై చర్యలు తీసుకోవాలి

**- ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు**

**- ఫేక్ ప్రచారంతో దళితులను మభ్యపెట్టే ప్రయత్నాలు ఆపాలి**

**- టీడీపీ నాయకులు**

**రాజమహేంద్రవరం,(మనసులో మాట) మార్చ్ 25;** ఫేక్ ఆడియోలు... వీడియోలపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రస్తుతం మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు వాయిస్ తో అన్నిటా వైరల్ అవుతున్న వాయిస్ ఫేక్ అని, వైకాపా వారు కావాలని ఎడిట్ చేసి సోషల్ మీడియా, ఇతర ప్రచార మాధ్యమాల్లో దుష్ప్రచారం చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు మజ్జి రాంబాబు, కుడుపూడి సత్తిబాబు, వర్రే శ్రీనివాసరావు, కాశీ నవీన్ కుమార్, మొకమాటి సత్యనారాయణ, బుడ్డిగ రవి, కోరుమిల్లి విజయ శేఖర్, తురకల నిర్మల, కప్పల వెలుగు కుమారి, చాపల చిన్న రాజు, బొర్రా చిన్ని, ఈతలపాటి రవి, బేసరి చిన్ని, సలాది ఆనంద్, రాజ్ కుమార్ తదితరులు జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం మజ్జి రాంబాబు మాట్లాడుతూ రాజమండ్రిలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు ప్రజలందరికీ తెలిసిన విషయమేనని పేర్కొన్నారు. యువజన రైతు శ్రామిక పార్టీ పేరుతో ఫేక్ వీడియోలు, ఫేక్ ఆడియోలు విడుదల చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల మధ్య విభేదాలు రేకెత్తించే విధంగా కార్యక్రమాలు వైకాపా వారు నిర్వహిస్తున్నారని విమర్శించారు. రాజమండ్రి ఎంపీగా చేసి, చీఫ్ విప్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తులు చిల్లర రాజకీయాలు చేయడం అసభ్యకరమని అన్నారు. ప్రజల్లో సానుభూతి పొందేందుకు ఇటువంటి చర్యలు తీసుకుంటున్నారని విమర్శించారు. ఎస్సీ ప్రాంతాలు గత రెండు ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచాయని, ఆ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.

గతంలో భారీ మెజారిటీతో గెలిచిన పార్టీ ఇప్పుడు 11 సీట్లకు ఎలా పడిపోయిందో ప్రజలు గమనిస్తున్నారని, ప్రజల తీర్పు ఎందుకు వచ్చిందో ఆ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం 164 సీట్లతో కూటమి ప్రభుత్వం బలంగా కొనసాగుతోందని, రాబోయే కాలంలో కూడా ఇదే విధంగా ప్రజా మద్దతుతో ప్రభుత్వం కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

రాజమండ్రి నగరంలో అన్ని వర్గాలను ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, ఓసీలు సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. గత 1820 నెలల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అనేక అభివృద్ధి పనులు చేస్తున్నారని, వాటిని చూసి ఓర్వలేక కొందరు ఇలాంటి రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

ప్రతిపక్ష పార్టీలు ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే విధంగా పనిచేయాలని, ప్రజలకు అండగా ఉండడం నేర్చుకోవాలని సూచించారు. అలా చేస్తేనే వారి పార్టీ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

కప్పల వెలుగు కుమారి, తురకల నిర్మల, మొకమాటి సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల విడుదలవుతున్న ఫేక్ ఆడియోలు, వీడియోలపై చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను కోరినట్టు తెలిపారు. ఇప్పటి వరకు విడుదలైన ఆడిమోలన్నీ కూడా ఫేక్ అని ఇప్పటికే నిరూపితమయ్యాయని వారు పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం వైకాపా కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఫేక్ ఆడియోలు, వీడియోలు తయారు చేసి ప్రచారం చేస్తున్న వైకాపా వారిపై కేసులు నమోదు చేసి వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరినట్టు తెలిపారు. రాజకీయాల్లో విమర్శలు సహజమని, కానీ తప్పుడు ప్రచారాలు చేసి వ్యక్తిగతంగా దూషించడం సరైంది కాదని, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలను నిలిపివేయాలని వారు కోరారు.

ఎస్సీల అభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కూటమి ప్రభుత్వమేనని అన్నారు. ఎస్సీలు ఎక్కడా వెనుకబడిపోకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల ప్రజలను సమానంగా అభివృద్ధి చేయాలని కృషి చేశారని తెలిపారు. ఎస్సీల ఆర్థికాభివృద్ధి కోసం కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, వారికి ఆర్థికంగా ఎదగడానికి అవకాశాలు కల్పించిందీ తమ ప్రభుత్వమేనని పేర్కొన్నారు.

దళితులు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలకు నిజంగా అండగా నిలిచింది కూటమి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కుటుంబం నుంచి ఎవరైనా పోటీ చేసినా ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని, పేదవాళ్లకు, ఎస్సీలకు ఏ కష్టం వచ్చినా ముందుగా ఆదిరెడ్డి కుటుంబమే అండగా నిలుస్తుందని తెలిపారు.

అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీల అభివృద్ధికి పెద్దపీట వేసారని, విద్యుత్, దీపం పథకం, మహిళల కోసం డ్వాక్రా సంఘాలు వంటి అనేక కార్యక్రమాలు తీసుకువచ్చి పేదల జీవనోపాధిని మెరుగుపరిచారని అన్నారు. ఆయన వేసిన అభివృద్ధి విత్తనం ఈరోజు పెద్ద వృక్షంగా మారిందని వ్యాఖ్యానించారు.

రాజమండ్రి అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ నాయకత్వమే ప్రధాన కారణమని, మాజ్ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మాజీ ఎమ్మెల్యే భవాని, మాజీ మేయర్ వీర రఘువమ్మ, యువ నాయకుడు ఆదిరెడ్డి శ్రీనివాస్ కలిసి నగర అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.

ఇటీవల కొందరు ఫేక్ న్యూస్‌లు, ఫేక్ ఆడియోలు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు నిలిపివేయాలని, దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు.



## జార్జి పేటలో వైభవంగా సీతారామ చంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట

- ఆకట్టుకున్న అయోధ్య బాలరాముడు



**తాళ్లరేవు (మనసులో మాట) మార్చి 25:** జార్జీపేట గ్రామంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. గ్రామ పంచాయతీ పరిధిలోని రెడ్డిపేటలో పునర్నిర్మించిన శ్రీ భద్రాద్రి సీతారామ స్వామి వారి విగ్రహ పునః ప్రతిష్ఠా మహోత్సవశీ బుధవారం ఘనంగా జరిగింది. వేదపండితులు వాడపల్లి గోపాలాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం 10. 03 నిమిషాలకు భద్రాద్రి సీతారామచంద్రస్వామి, లక్ష్మణస్వామి, ఆంజనేయస్వామి, జయవిజయులు. శ్రీ అయోధ్య బాలరాముడు, శ్రీవారి శిలాపాదుకలు, శిఖర ప్రతిష్ఠ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నసమారాధన కార్యక్రమం, సాయంత్రం స్వామివారి శాంతికర కళ్యాణం ఘనంగా జరిపించారు. శ్రీరామ నామ స్మరణలతో గ్రామం పులకించింది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్, వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు కాదా గోవింద కుమార్, కూటమి నాయకులు టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనారాయణ, నడింపల్లి వినోద్, స్థానిక నాయకులు అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెంకే ఏడుకొండలు, గుత్తుల శ్రీనివాస్, కుడిపూడి శివన్నారాయణ, విత్తనాల వెంకటేశ్వరరావు, వాసంశెట్టి సూరిబాబు, రెడ్డి సూరిబాబు, అబ్బిరెడ్డి మదన సుందరం, గుత్తుల సూర్యనారాయణ, రాయుడు సత్యనారాయణ దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లాలో అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో కోర్టు ఫీజు స్టాంపులు అందుబాటులోకి

- కోర్టు ఫీజు స్టాంపులు అమ్మకానికి తొలగిన సాఫ్ట్వేర్ ఇబ్బందులు...
- జిల్లా రిజిస్ట్రార్ కె. ప్రసాదరావు.



**కాకినాడ (మనసులో మాట) మార్చి 25..** కాకినాడ జిల్లాలో ఉన్న అన్నీ సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో కోర్టు ఫీజు స్టాంపులు అందుబాటులోకి వచ్చాయని కక్షిదారులు, న్యాయవాదులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ జిల్లా రిజిస్ట్రార్ కే. ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సబ్ రిజిస్టర్ కార్యాలయం లో కోర్టు ఫీజు స్టాంపులు అమ్మకాలకు సంబంధించి నెలకొన్న సాఫ్ట్వేర్ సమస్యలు పరిష్కారం అయ్యిందన్నారు. కొద్ది రోజులుగా కోర్టు ఫీజు స్టాంపులు అమ్మకం ఆన్ లైన్ నమోదులో సమస్యలు తలెత్తిందని, ఈ విషయాన్ని వెంటనే రాష్ట్ర స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా స్టాంపులు ఆన్ లైన్ లో నమోదు సమస్య పరిష్కారమైందని, నేటి నుంచి యధావిధిగా కోర్టు ఫీజు స్టాంపులు అమ్మకం ఆన్ లైన్ లో నమోదు చేసుకోవచ్చని ఈ అవకాశాన్ని కక్షిదారులు, న్యాయవాదులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రిజిస్ట్రార్ కోరారు. అదే విధంగా కొన్ని సబ్ రిజిస్టర్ ఆఫీసుల్లో స్టాంప్స్ లేవని ప్రచారం జరుగుతుందని అట్టి వార్తలను ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు. రిజిస్ట్రేషన్స్ కి సంబంధించిన వెబ్సైట్ పూర్తిస్థాయిలో పనిచేస్తుందని జిల్లాలో ఉన్న అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్టాంప్స్ అందుబాటులో ఉన్నాయని అవసరమైన వారు సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో స్టాంప్స్ ను కొనుగోలు చేసుకోవచ్చని జిల్లా రిజిస్ట్రార్ కె. ప్రసాదరావు తెలిపారు.

## యువతి గ్యాంగ్ రేప్ కేసులో

# కోర్టు సంచలన తీర్పు

## - ముద్దాయిలకు జీవిత ఖైదు విధించిన రాజమహేంద్రవరం జిల్లా సెషన్ కోర్టు



**అమలాపురం(మనసులో మాట) మార్చి 25:** వరుసకు మేనమామ అయిన వ్యక్తితో ఒక యువతి ఓడలరేవు సముద్రం బీచ్ ప్రాంతం వద్ద ఏకాంతంగా ఉన్న సమయంలో సముద్రపు వేటకు వెళ్లి వచ్చిన ముగ్గురు వ్యక్తులు ఆ యువతి మేనమామను తీవ్రంగా కొట్టి కాళ్లు,చేతులు కట్టేసి ఆ వ్యక్తిని తీవ్రంగా కొట్టి అక్కడ ఉన్న యువతపై ఆ ముగ్గురు వ్యక్తులు గ్యాంగ్ రేప్ చేసిన ఘటనలో సాక్షదారాలు బలంగా ఉండటం తో ఆ యువకులకు 5 లక్షల 80వేలు జరిమానా తో పాటు జీవిత ఖైదు విధించారు. ఐదేళ్ల తర్వాత వచ్చిన ఈ సంచలన తీర్పు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు .దీనికి సంబంధించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పలగుప్తం మండలానికి చెందిన 21 ఏళ్ల యువతి ఓడలరేవు సముద్ర బీచ్ లో వరుసకు మేనమామ అయిన వ్యక్తితో బీచ్ లో ఏకాంతంగా ఉన్న సమయంలో అల్లవరం మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన బొమ్మి వీరబాబు (27) కోపనాతి వెంకటేశ్వర్లు (26) మల్లాడి తాతారావు( 28) అనివార్లు ఆ యువతను బెదిరించి తన మామయ్యను తీవ్రంగా గాయపరిచి కాళ్లు చేతులు కట్టేసి ఆ యువతపై ముగ్గురు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అంతేకాకుండా అత్యాచారం చేసే సమయంలో ఆ చిత్రాలను సెల్ఫోన్లో ఆ దృశ్యాలను చిత్రీకరించారన్నారు. ఒక యువకుడు ఆయువతి సెల్ ఫోన్ కి మిస్ కాల్ ఇచ్చుకుని అక్కడి నుండి వెళ్లిపోయారు. అయితే బాధితురాలు ఈ విషయం ఎవరికీ చెప్పకుండా గోప్యం గా ఉంచగా ఘటన జరిగిన పది రోజులు తర్వాత సెల్ ఫోన్ నుండి మిస్ కాల్ చేసిన యువకుడు ఆ యువతకు ఫోన్ చేసి మరల తన కోరికను తీర్చాలని లేకపోతే విషయాన్ని బయట పెడతానని బెదిరింపులకు పాల్పడ్డాడన్నారు. అయితే ఆ యువతి చేసేదిలేక అప్పట్లో అల్లవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా దీనితో అప్పటి ఎస్ఐ ఐపిసి సెక్షన్ 376 డి ఎస్ సి, ఎస్ టి అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేశారన్నారు. ఈ కేసు పై రాజమహేంద్రవరం 10వ అదనపు జిల్లా సెషన్ కోర్టు జడ్జి ఎస్ ఉమా సునందా ప్రాసిక్యూషన్ సమర్పించిన పక్కా ఆధారాల ను పరిగణలోకి తీసుకొని సంచలన తీర్పు చెప్పారన్నారు. నిందితులకు 5 లక్షల 80వేలు జరిమానా తో పాటు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష అనగా జీవిత ఖైదు వారి జీవితాంతం జైల్లో ఉండే విధంగా తీర్పునిచ్చారు. ఈ తీర్పు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కేసుకి సంబంధించి దర్యాప్తు చేసిన అప్పటి ఎస్పై జి ప్రభాకరరావు, డిఎస్పి వై మాధవరెడ్డి తోపాటు ప్రస్తుత సిఐ ఎస్ఐ లను జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ప్రత్యేకంగా అభినందించారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారు ఎంతటి వారైనా సరే కఠిన శిక్షలు తప్పవని ఎస్పి హెచ్చరించారు.

## పటిష్ట భద్రత నడుమ ఈవీఎం, వీవీప్యాట్లు

### ఈవీఎం, వీవీప్యాట్ గోదాము వద్ద నిరంతర పర్యవేక్షణ : జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి



**అమలాపురం (మనసులోమాట) మార్చి 25..** ఈవీఎం, వీవీప్యాట్ల గోదాముకు పకడ్బందీ భద్రత కల్పించడం జరిగినప్పటికి నిరంతర పర్యవేక్షణతో అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధి కారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి అదేశించారు. బుధవారం స్థానిక ఎయిమ్స్ కళాశాల మూడో అంతస్తు నందు భద్రపరిచిన ఈవీఎం వివి ప్యాట్ గోదాములను ఆమె భారత ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా రెవెన్యూ పోలీస్ అగ్నిమాపక భద్రతా సిబ్బంది రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి బుధవారం తనిఖీ నిర్వహించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాలు, మార్గదర్శకాల కు అనుగుణంగా సీసీ కెమెరాల పనితీరుతో పాటు అగ్నిమాపక విద్యుత్ పరికరాలను పరిశీలించి అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో సంతకం చేశారు. జెసి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రప రుస్తున్న గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. అదేవిధం గా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నూ మూడు నెలలకు ఒక సారి (త్రైమాసిక) తనిఖీలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. గోదాము వద్ద విధులు నిర్వ హిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాలు ప్రకారం మూడు నెలల తనిఖీల్లో భాగంగా ఈవీఎం భద్రపరిచిన గోడౌన్ భద్రతకు తీసుకుంటున్న చర్యలను ఆమె పరిశీలించారు అదేవిధంగా సీసీ కెమెరాలు వ్యవస్థను ఫైర్ సేఫ్టీ 24 గంటలు భద్రత ఏర్పాట్లను జెసి స్వ యంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈవీఎం భద్రత లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని భద్రత నిబంధనలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆమె స్పష్టం చేశారు ఈవీఎం, వీవీప్యాట్ల గోదాము తనిఖీలో జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున వడ్డీ నాగే శ్వరరావు తెలుగుదే శం పార్టీ తరపున డి రమణ కుమార్ ఉప తాహ సిల్దార్ శివరాజ్ సిబ్బంది బాబ్జి పాల్గొన్నారు.

### కే.జీ.ఆర్.ఎల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో

## మాదకద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు



**భీమవరం, (మనసులో మాట) మార్చి 25 :** కే.జీ.ఆర్.ఎల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో విద్యార్థులలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పించేందుకు "ఈగల్ ఎలైట్ యాంటీ నార్కోటిక్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్" ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమవరం డీఎస్పీ రఘువీర్ విష్ణు హాజరై, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, యువతపై దాని ప్రభావం గురించి వివరించారు. ఈ సందర్భంగా కళాశాల జాయింట్ సెక్రటరీ ఆరేటి రామకృష్ణ ప్రకాశ్ మాట్లాడుతూ, "యువత భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉంటుంది. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం ద్వారా మాత్రమే మంచి లక్ష్యాలను సాధించగలం. ప్రతి విద్యార్థి బాధ్యతగా ఆలోచించి సరైన మార్గంలో నడవాలి" అని తెలిపారు. కళాశాల ట్రెజరర్ గన్నబత్తుల వెంకట శ్రీనివాస్ మాట్లాడుతూ, "మాదకద్రవ్యాలు వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాదు, కుటుంబాన్ని మరియు సమాజాన్ని కూడా నాశనం చేస్తాయి. కాబట్టి విద్యార్థులు అవగాహనతో ఉండి, ఇతరులను కూడా చైతన్యపరచాలి" అని అన్నారు. సంఘ సంస్కర్త చేరూకువాడ రంగసాయి , సిఐ నాగరాజు, ఓ. గోపీ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మాదకద్రవ్యాలపై స్పష్టమైన అవగాహన పెంపొందించడంతో పాటు, సమాజంలో బాధ్యతగల పౌరులుగా ఎదగాలని ప్రోత్సహించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ (ప్లెడ్జ్) చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా. కవల నాగేశ్వరరావు , ప్రిన్సిపల్ డా.డి.రాఘవ, అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు

### - టీ డీ పి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్...



**కాకినాడ (మనసులో మాట) మార్చి 25..** సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళులాంటివని కాకినాడ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్రంలో వేలాది కిలో మీటర్లు సీ సీ, బీ టీ రోడ్లను కూటమి ప్రభుత్వం లో వేస్తుందని చెప్పారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో డిప్యూటీ సీ.ఎం పవన్ కల్యాణ్ సహకారం తో మంత్రి లోకేష్ నేతృత్వం లో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. ఒకే ఒక జూమ్ కాల్ తో 5464 ఎకరాలు లో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు మంత్రి లోకేష్ విశేష కృషి చేశారనిఈ సందర్భంగా ఆయన గుర్తు చేసారు. రెండు దశల్లో పూర్తయ్యే ఈ ప్రాజెక్ట్ వల్ల లక్షకు పైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు పొందే అవకాశం కలుగుతుందని చెప్పారు. భావి తరాల భవిష్యత్తుకు ఈ ప్రాజెక్ట్ ఎంతో మేలు కలుగ జేస్తుందని అన్నారు. మంత్రి నారా లోకేష్ ఎన్నికలు సమయంలో 20 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, దీనిలో భాగంగా ఇప్పటికే 6 లక్షలు ఉద్యోగాలు ఇచ్చారని స్పష్టం చేసారు. గతంలో ఏ ప్రభుత్వం లో లేని విధంగా తెలుగు దేశం ప్రభుత్వం హయంలో 9 డీ.ఎస్.సీ ల ద్వారా లక్ష మందికి పైగా ఉద్యోగాలు ఇచ్చారని అన్నారు. భావి తరాల భవిష్యత్ కోసం స్కిల్ డెవలపెంట్ జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశం లో తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా కూడా పాల్గొన్నారు.





## ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అన్నదాన పథకానికి రూ.50వేలు విరాళం

**కొత్తపేట మనసులో మాట మార్చి 25..** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ నిత్య అన్నదాన పథకానికి ఏలూరు కు చెందిన చల్లగళ్ల తిరుపతిరావు, అన్నదాన పథకం నికి రూ.50,116 విరాళం ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి,చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు కు అందజేశారు. దాతలకు వేదఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రం తోసత్కరించి, ఆలయ విశిష్టత తెలిపి స్వామి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండిట్ ఫణి శర్మ, శేషు, ఆలయ సిబ్బంది శ్రీనివాస్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మావుళ్లమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు



**భీమవరం, (మనసులో మాట) మార్చి 25 :** పశ్చిమ గోదావరి జిల్లా ,భీమవరం పట్టణం లోని ప్రముఖ ఇలవేల్పు ఆరాధ్యదైవం శ్రీ మావుళ్లమ్మ అమ్మవారి దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ బుద్ద మహాలక్ష్మి నగేష్ ఆధ్వర్యంలో హుండీలు తెరచి లెక్కించారు 26 రోజుల కాలానికి హుండీల ద్వారా రూ 25,63,619/- ఇరవై ఐదు లక్షల అరువది మూడు వేలు ఆరు వందల పందొమ్మిది రూపాయలు లభించగా బంగారం 30 గ్రాములు 200 మిల్లీగ్రాములు, వెండి 55 గ్రాములు శ్రీ అమ్మవారికి హుండీల ద్వారా భక్తులు సమర్పించుకున్నారు. కాకినాడ పట్టణం యమ్ యస్ యన్ చారిటీస్ అసిస్టెంట్ కమిషనర్ చాగంటి సురేష్ నాయుడు పర్యవేక్షణలో జరిపిన ఈ లెక్కింపులో ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ,, ఆలయ చైర్మన్ బొండాడ నాగ భూషణం, ధర్మకర్తలు,రామాయణం శ్రీనివాస్,ఉదీశి మీనాక్షి, , జి రమణ, మిర్తిపాటి గుణేశ్వరరావు, అతికెల ఆంజనేయ ప్రసాద్, మల్లువలస లక్ష్మి నిర్మల మత్యపురి గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి రఘునాథ్, కలిగొట్ల గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి మంతెన రామరాజు మరియు కరూర్ వైశ్య బ్యాంకు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారని దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణదికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలియచేసారు.

## ఇళ్ల స్థలాలను రద్దు చేస్తే సహించేది లేదు; హరిబాబు



**సామర్లకోట (మనసులో మాట) మార్చి 25;** వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు సామర్లకోటలో ఇచ్చిన ఇళ్ల పట్టాలను స్థలాలను రద్దు చేస్తే సహించేది లేదని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నేతల హరిబాబు హెచ్చరించారు. బుధవారం లబ్ధిదారులతో కలిసి రెవిన్యూ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు అందించిన ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పన పూర్తి కాకపోవటం, గృహ నిర్మాణశాఖ సకాలంలో ఇళ్లను మంజూరు చేయకపోవడంతో పేదలు ఇంకా ఇల్లు నిర్మించుకోలేదన్నారు. ప్రస్తుతం ఇళ్ల పట్టాల రద్దుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసినందున లబ్ధిదారులతో కలిసి ఆందోళన చేపట్టినట్లు హరిబాబు తెలిపారు. అధికారులు పేద ప్రజల పరిస్థితిలను గుర్తించి ఇళ్ల స్థలాలను, ఇళు పట్టాలను యధావిధిగా కొనసాగించాలని హరిబాబు కోరారు. ఆందోళన అనంతరం తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందించారు. జిల్లా అధికారులకు వివరిస్తామని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సామర్లకోటకు చెందిన పలువురు లబ్ధిదారులు ఆందోళనలో పాల్గొన్నారు

### నేడు ఏలేశ్వరం విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి

## విద్యుత్ నిలిపివేత...

### - ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. వీరభద్రరావు

**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 25..** ఏలేశ్వరం ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరాను గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ జగ్గంపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి వీరభద్రరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏలేశ్వరం విద్యుత్ సబ్ స్టేషన్ లో లింబ్, సి. టీ వర్కు నిమిత్తం విద్యుత్ సరఫరాను ఏలేశ్వరం,లింగంపర్తి, తూర్పు లక్ష్మీపురం, కిమ్మూరు గొంటువానిపాలెం, జె .అన్నవరం గ్రామము ల్లో గురువారం విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని ఆ ప్రకటనలో వివరించారు . ఆయా గ్రామములో ఉన్నా ఇంటి సర్వీసులకు, వ్యవసాయ బోర్ల సర్వీసులకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గ్రహించి డిపార్ట్మెంట్ వారికి సహకరించ వలసిందిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి వీరభద్రరావు వారికి విజ్ఞప్తి చేశారు.



# 2025-26 రబీ సీజనులో ధాన్యం సేకరణకు అధికారులు సన్నద్ధం కావాలి...

- ఏప్రిల్ 1 వ తేది నుంచి జిల్లాలో రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రారంభం ...
- ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి...
- జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్



**కాకినాడ (మనసులో మాట) మార్చి 25..** కాకినాడ జిల్లా లో రబీ 2025-26 సీజనులో రైతులు పండించిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా సేకరించడం జరుగుతుందని, ఈ ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరిగేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు.

బుధవారం కాకినాడ కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ధాన్యం కనుగోలు కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆధ్వర్యంలో కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ ఎస్ మల్లిబాబు, ఎన్.శ్రీధర్ పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.దేవులా నాయక్, వ్యవసాయ శాఖ జేడీ ఎన్.విజయ్ కుమార్ లతో కలిసి నిర్వహించారు. సహకార, లీగల్ మెట్రాలజీ, ట్రాన్స్ పోర్ట్, కార్మిక, మార్కెటింగ్, ఎఫ్సీఐ శాఖల అధికారులు హాజరైన

ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో 2025-26 రబీ సీజన్ లో కాకినాడ, పెద్దాపురం డివిజన్ పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను ప్రణాళిక ప్రకారం నిర్వహించేందుకు తీసుకోవలసిన చర్యలపై ఈ సందర్భంగా చర్చించారు.

ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ జిల్లాలో ఏప్రిల్ 1వ తేదీ నుంచి జిల్లాలో రబీ ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని ఈ ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అధికారులు సమయత్తం కావాలన్నారు. రబీలో ధాన్యం సేకరణకు 227 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.

జిల్లాలో ఈ రబీ సీజన్లో మొత్తం 75197 హెక్టర్ల విస్తీర్ణంలో వరి సాగు కాగా, సుమారు 6,76,774 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి కానుందని అంచనా వేయడం జరిగిందన్నారు. ఇందిలో 67,677 మెట్రిక్ టన్నులు ధాన్యం స్థానిక వినియోగానికి పోను 6లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్లోకి రానుందని జేసీ తెలిపారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సాంకేతిక నిపుణులు, డేటా ఎంట్రీ అపరేటర్లును నియమించడం జరిగిందన్నారు. సిబ్బంది అందరికీ ధాన్యం సేకరణ ప్రక్రియపై అవగాహన కల్పించాలన్నారు.

రబీ సీజనులో రాష్ట్ర ప్రభుత్వం సాధారణ రకం క్వింటాకు రూ.2,369 రూపాయలు ఏ గ్రేడ్ కు రూ.2,389 రూపాయలు మద్దతు ధరగా ప్రకటించిందన్నారు. కనీస మద్దతు ధర కంటే తక్కువగా రైతులు ఎవరు ధాన్యం అమ్ముకోకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ అంతా ఆన్ లైన్ లో జరుగుతుందని, మధ్యవర్తులు దళారుల బారినబడి రైతులు నష్టపోకుండా చూడాలన్నారు. ప్రధానంగా ధాన్యం రైతులను దగ్గర నుంచి రైస్ మిల్లులకు తరలించే ప్రక్రియలో అవసరమైన రవాణా, హమాలీలు, గోనె సంచులను రైతు సేవ కేంద్రాల్లో తగినన్ని అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం సేకరణ కేంద్రాల్లో తగిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, తేమశాతం ఇతర యంత్ర పరికరాలు పనితీరును మరోసారి పునఃపరిశీలన చేయాలని జేసీ అధికారులు ఆదేశించారు. జిల్లాలోని రైస్ మిల్లులు బ్యాంకు గ్యారంటీలు సమర్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. తనికుల కొలతలు అధికారులు విధిగా జిల్లాలోని వే బ్రిడ్జిలు అన్నిటిని క్షుణంగా తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. రైతులకు తార్పలిన్లు పంపిణీ చేసేందుకు సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. రబీ సీజను ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జేసీ తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా పౌరసరఫరాల అధికారి ఆర్ఎస్ఎస్ సత్యనారాయణ రాజు, డీటీసీ ఎన్.శ్రీధర్, లీగల్ మెట్రాలజీ డీసీ జనార్ధన్, ఎఫ్సీఐ మేనేజర్ సిహెచ్ గంగాధర్, సహకార, మార్కేటింగ్ శాఖల అధికారులు, వ్యవసాయ శాఖ ఏడీఏలు, రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో నూతన ఛాంబర్

- ప్రారంభించిన ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప





పెద్దాపురం (మనసులో మాట) మార్చి 25: పెద్దాపురం మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛాంబర్ ను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప బుధవారం ప్రారంభించారు. ఇప్పటివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పాలకవర్గం మున్సిపల్ కౌన్సిల్గా వ్యవహరించింది. ప్రస్తుతం మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం పూర్తయింది. దీంతో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే కోసం ప్రత్యేక ఛాంబర్ ను కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పాటుచేసిన చాంబర్ ను ఎమ్మెల్యే చినరాజప్ప ప్రారంభించి, మున్సిపల్ కార్యాలయానికి చెందిన అన్ని శాఖల అధికారులను పరిచయం చేసుకున్నారు. ఎమ్మెల్యే చినరాజప్పను మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి ఘనంగా సత్కరించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు ఆధ్వర్యంలో పెద్దాపురం అభివృద్ధి కొనసాగుతోందని, మున్సిపల్ వ్యవహారాలను ఇకపై సూరిబాబు రాజు నిర్వహిస్తారని ఎమ్మెల్యే చినరాజప్ప వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు రండి సత్యనారాయణ, బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య నిర్వహణ పనులను మెరుగుపర్చే దిశగా...

కాకినాడ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించిన అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్



కాకినాడ (మనసులో మాట) మార్చి 25.. కాకినాడ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను మెరుగుపర్చే దిశగా కాకినాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ విస్తృతంగా పర్యటించి పనులను పరిశీలించారు.నగరం లోని మెయిన్ రోడ్, జగన్నాధపురం ప్రాంతాల్లో ఆయన స్వయంగా పారిశుద్ధ్య పనులను పరిశీలించి, కార్మికులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఏటిమొగ ప్రాంతంలోని వెహికల్ యార్డును సందర్శించిన సుధాకర్, అక్కడ నూతనంగా ఏర్పాటు చేయనున్న సి,డి (కన్స్ట్రక్షన్, డెమొలిషన్ ) ప్లాంట్‌కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. పనులు వేగవంతం చేసి, సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అక్కడి నుండి ఎఫ్ఎస్టీపీ ప్లాంట్‌ను కూడా సందర్శించి, నిర్వహణ విధానాన్ని సమీక్షించారు. అలాగే పర్లోవపేటలో గల ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించిన ఆయన, వ్యర్థాల వర్గీకరణ, శాస్త్రీయ నిర్వహణపై సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. రెవెన్యూ కాలనీలో ఉన్న సేంద్రీయ ఎరువుల తయారీ కేంద్రాన్ని కూడా సందర్శించి, అక్కడ జరుగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ మాట్లాడుతూ, త్వరలో స్వచ్ఛ సర్వేక్షణ్‌కు చెందిన కేంద్ర బృందం కాకినాడకు రానున్న నేపథ్యంలో నగరంలోని పారిశుద్ధ్య మరియు అభివృద్ధి పనులను సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపరింటెండెంట్ రాంబాబు, సచివాలయ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి...

- ప్రత్తిపాడు బీసీవై పార్టీ ఇంచార్జ్ గొంప శివకుమార్ యాదవ్




**కాకినాడ (మనసులో మాట) మార్చి 25..** భారత చైతన్య యువజన పార్టీ (బి సి వై) వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ పిలుపు మేరకు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుధవారం కాకినాడ కలెక్టరేట్‌కు భారీగా తరలి వెళ్లి కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.సింహ గర్జన వేదికగా పార్టీ ప్రతిపాదించిన ఐదు కీలక డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ప్రత్తిపాడు బీసీవై పార్టీ ఇంచార్జ్ గొంప శివకుమార్ మాట్లాడుతూ, బీసీ హక్కుల విషయంలో ప్రభుత్వం ఆలస్యం చేయకూడదని, వెంటనే చర్యలు తీసుకోవాలని, అంతే కాకుండా బీ సి రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని, చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన హెచ్చరించారు. ఈ ఐదు డిమాండ్లను అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. అలాగే పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ నాయకత్వంలో ఏప్రిల్ 11వ తేదీన విజయవాడలో ఆమరణ దీక్షకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. వారి డిమాండ్లు వరుసగా
బీసీ రక్షణ చట్టం తక్షణ అమల, రాజధాని ప్రాంతంలో బీసీలకు 1000 ఎకరాల భూమి కేటాయింపు బీసీ కులాల కార్పొరేషన్లకు తగిన నిధుల విడుదల రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కుల గణన నిర్వహణ విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ భారత చైతన్య యువజన పార్టీ ఇంచార్జ్ కొంప శివకుమార్ యాదవ్, కాకినాడ జిల్లా కన్వీనర్ రాయుడు నాగేశ్వర్ , పిఠాపురం కన్వీనర్ సీరం శ్రీను, ఏపీ పి ఏ సి రాయుడు సుధాకర్, కాకినాడ టౌన్ యువ నాయకుడు పాలెపు గణేష్,శాంతి, దేవి, జి. రాజా, పురందాస్ రమేష్, గోర్ల శివాజీ, పొలిపోయిన గణేష్ , కోన గంగాధర్, కుండల శ్రీను , సానబోయిన ఆది బాబు, గొంప లోవరాజు, మన్నేల శివ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డ్స్ కి జీతాలు పెంచాలి

- క్యాజువల్ సెలవులు అమలు చేయాలి
- అక్రమంగా విధులకు దూరం చేసిన సెక్యూరిటీ గార్డ్స్ ని విధుల్లోకి తీసుకోవాలి
- జి.జి.హెచ్ సెక్యూరిటీ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరాహారదీక్ష
- ఆసుపత్రి సూపరింటెండెంట్ జోక్యం చేసుకోవాలి
- దీక్షలను ప్రారంభించిన సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి. బేబిరాణి డిమాండ్




**కాకినాడ (మనసులో మాట) మార్చి 25..** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి మరియు రంగరాయ వైద్య కళాశాలలో సెక్యూరిటీ సేవలందిస్తున్న కార్మికులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీతాలు పెంచాలని, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, అక్రమంగా విధులకు దూరం చేసిన గార్డ్స్ ని డ్యూటీలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం జిజిహెచ్ లో సెక్యూరిటీ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.సిఐటియు అఖిలభారత ఉపాధ్యక్షురాలు జి. బేబి రాణి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిజిహెచ్ లో సెక్యూరిటీ గార్డ్స్ కి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీతాలు చెల్లించడం లేదన్నారు. ఫిబ్రవరి నెల జీతం నేటికీ సెక్యూరిటీ గార్డ్స్ కి గాని, శానిటేషన్ వర్కర్స్ కి గాని అందలేదన్నారు. సెక్యూరిటీ సంస్థ యాజమాన్యాన్ని పిలిపించి కార్మికులతో చర్చలు జరిపించి పరిష్కారం చేయాల్సిన సూపరింటెండెంట్ వారు తమకు సంబంధం లేదని లెటర్ పంపించారని తెలిపారు. ప్రిన్సిపల్ ఎంప్లాయ్ గా సూపరిండెంట్ వారి వైఖరిని వారి విజ్ఞతకే వదిలి వేస్తున్నామన్నారు. జీతాలు పెంచాలని, క్యాజువల్ లీవులు అమలు చేయాలని కోరుతున్న సిఐటియు సభ్యులను అక్రమంగా విధులకు దూరం చేశారని తెలిపారు.

తక్షణమే కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం తక్షణమే కార్మికులతో చర్చలు జరపాలని, కార్మికుల డిమాండ్ లపై రాతపూర్వక ఒప్పందం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సి.ఐ.టి.యు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ 2025 జూన్ 1 నుండి జి.జి.హెచ్ ఆర్.ఎం.సి లలో సెక్యూరిటీ నిర్వహణ నిమిత్తం కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం కాంట్రాక్టు పొందిందని తెలిపారు. సెక్యూరిటీ గార్డ్స్ కి పిఎఫ్, ఈఎస్ఐ కాకుండా నెలకు 13,960 రూపాయలు చెల్లించాల్సి ఉండగా కేవలం 12,099 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. గత చాలా కాలంగా అమలవుతున్న క్యాజువల్ లీవులు రద్దుచేసి కార్మికుల జీతాల్లో కోత విధిస్తున్నారన్నారు.

ఈ నేపథ్యంలో సిఐటియు ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన చేపట్టామన్నారు. కాంట్రాక్టు సంస్థకు, జిజిహెచ్ అధికారులకు వినతి పత్రాలు సమర్పించామన్నారు. భోజన విరామ సమయంలో ధర్నాలు చేసామన్నారు. అయినా స్పందన లేకపోవడంతో బుధవారం నుండి సెక్యూరిటీ కార్యాలయం వద్ద రిలే నిరాహారదీక్షలు చేపట్టామన్నారు. యాజమాన్యం దిగి రాకపోతే ఆందోళన మరింత తీవ్రతరం చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో పలివెల వీరబాబు తో పాటు సెక్యూరిటీ గార్డ్స్ లంకే ధర్మ, కె. భాగ్యలక్ష్మి, శేరి దుర్గ, పోతుల దుర్గ, శేరి శివగంగ లు దీక్షలో కూర్చున్నారు.

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జి. అప్పారెడ్డి, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్. విజయ్ కుమార్, ఎం. రవిశంకర్, మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు టి. వీరబాబు, ఎస్.శ్రీను, పోర్ట్ యూనియన్ ఎన్. సూర్యనారాయణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ లు సంఘీభావం తెలిపారు.



# కూటమి ప్రభుత్వం తోనే సమగ్ర అభివృద్ధి; ఎమ్మెల్యే

**పెద్దాపురం, (మనసులో మాట) మార్చ్ 25;** ఓటమి ప్రభుత్వం ద్వారానే రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి సాధ్యపడుతుందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. బుధవారం పెద్దాపురం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కనీస అభివృద్ధికి కూడా దిక్కులేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పెద్దాపురం నియోజకవర్గంలో సుమారు 20 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఏలేరు ప్రాజెక్టు ద్వారా జంట పట్టణాలకు రక్షిత మంచినీటిని అందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పట్టణంలో డ్రైనేజీ నిర్మాణం కోసం 20 కోట్లతో పనులు నిర్వహించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పెద్దాపురం నియోజకవర్గ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సూరిబాబురాజు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగు, బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# మొండి బకాయిలు చెల్లించకపోతే కుళాయిలు, ఇతర సర్వీసులు నిలుపుదల చేస్తాం

- భీమవరం కమిషనర్ రామచంద్ర రెడ్డి



**భీమవరం, (మనసులో మాట) మార్చి 25 :** భీమవరం మున్సిపల్ కమిషనర్ కె. రామచంద్రా రెడ్డి పట్టణ పరిధిలోని అస్థి పన్ను బకాయిలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిఉన్నారు. ఈ సందర్భంగా వారు కలెక్షన్ సిబ్బందికి మొండి బకాయిల వసూళ్ల విషయములో తీసుకోవలసిన చర్యలు అనగా కుళాయి ల నిలుపుదల, ట్రేడ్ లైసెన్స్ ల రద్దు ఇతర సర్వీసుల నిలుపుదల కొరకు చట్టప్రకారం చర్యలు తీసుకొనుటకు తగు ఆదేశాలు జారీ చేసియున్నారు. ఈ సందర్భంగా వారు పన్ను చెల్లింపు దారులకు ప్రభుత్వం వారు కల్పించిన వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకొని సకాలములో పన్నులు చెల్లించ వలసినదిగా విజ్ఞప్తి చేసియున్నారు.

# ఇలాంటి సమయంలో ధైర్యంగా ఉండాలి

పారేపల్లి వీరభద్రరావు కుటుంబాన్ని పరామర్శించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు



**ఏలేశ్వరం (మనసులో మాట )మార్చి 25..** ఏలేశ్వరం కి చెందిన పారేపల్లి వీరభద్రం ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు ఆయన కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు వీరభద్రరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఇలాంటి సమయంలో ధైర్యంగా ఉండాలని వారికి ఆత్మస్థైర్యంతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో సామంతుల సూర్యకుమార్,వాగు బలరాం,పైల విజయ్,ముద్రగడ వీరేంద్ర,కోరాడ ప్రసాద్,సుంకర రాంబాబు,గోళ్ళ నాగేశ్వరరావు స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెవిన్యూ శాఖ నాల్గోవ తరగతి ఉద్యోగులకు యూనిఫామ్ అందజేసిన కాకినాడ డీ.ఆర్.ఓ డా.టి.తిప్పేనాయక్



**కాకినాడ (మనసులో మాట) మార్చి 25..** కాకినాడ కలెక్టరేట్ యూనిట్ రెవెన్యూ శాఖలో నాల్గోవ తరగతి ఉద్యోగులకు బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి డా.టి.తిప్పేనాయక్ చేతుల మీదుగా యూనిఫారం అందజేశారు. ఈ సందర్భంగా డీఆర్ఓ తిప్పేనాయక్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏటా రెవెన్యూ శాఖలో కాకినాడ కలెక్టరేట్ యూనిట్ కింద పని చేస్తున్న నాల్గోవ తరగతి ఉద్యోగులకు యూనిఫామ్ అందజేయడం జరిగిందన్నారు. పౌరసరఫరాల, కలెక్టరేట్, వివిధ అధికారుల బంగ్లాలలో పనిచేస్తున్న మొత్తం 81 మంది నాలుగో తరగతి ఉద్యోగులకు రెండు జతల చొప్పున యూనిఫారం అందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా డీఆర్ఓ తిప్పేనాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎస్.రామ్మోహన్ రావు, నాల్గవ తరగతి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# రంపచోడవరం కేంద్రంగా వెంటనే ఆర్టిసి బస్ డిపోను ఏర్పాటు చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ ప్రభుత్వానికి డిమాండ్

**రంపచోడవర (మనసులో మాట) మార్చి 25..** ఏజెన్సీ ప్రాంత ప్రజల దశాబ్దాల కల అయిన రంపచోడవరం కేంద్రంగా ఆర్టిసి బస్ డిపో ఏర్పాటుపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని సిపిఎం జిల్లా జిల్లా కార్యదర్శి బొప్పెన. కిరణ్ డిమాండ్ చేశారు. రంపచోడవరంలో ఆర్టీసీ డిపో లేకపోవడం వల్ల వేలాది మంది ప్రయాణికులు, ఆదివాసీలు, విద్యార్థులు, రోగులు నరకయాతన అనుభవిస్తున్నారని బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గం లోని మారుమూల గిరిజన గ్రామాలకు నేటికీ సరైన బస్సు సౌకర్యం లేవు. అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రులకు వెళ్లాలన్నా, విద్యార్థులు కళాశాలలకు చేరుకోవాలన్నా గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా రాష్ట్రాలకు సరిహద్దుగా ఉన్న ఈ ప్రాంతంలో ప్రజల రాకపోకలు విపరీతంగా పెరిగాయి. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కూలీలు, వ్యాపారులు, సామాన్యులకు రంపచోడవరం కేంద్రంగా డిపో లేకపోవడం పెద్ద శాపంగా మారింది. రంపచోడవరం చుట్టుపక్కల అనేక అంతర్జాతీయ స్థాయి పర్యాటక ప్రాంతాలు ఉన్నప్పటికీ, సరైన బస్సు సౌకర్యాలు లేక టూరిస్టులు ఇబ్బంది పడుతున్నారు.

డిపో ఏర్పాటు చేస్తే పర్యాటక రంగం ద్వారా ప్రభుత్వానికి కూడా ఆదాయం పెరుగుతుంది. ఇన్ని రాష్ట్రాల సరిహద్దులు, ఇంతటి ప్రాముఖ్యత ఉన్న ప్రాంతంలో డిపో ఏర్పాటు చేయకపోవడం గిరిజనుల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనం. రంపచోడవరం కేంద్రంగా తక్షణమే ఆర్టిసి బస్ డిపోను మంజూరు చేయాలనీ, మారుమూల గ్రామాలకు పల్లె వెలుగు బస్సులను పునరుద్ధరించాలి. ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల కోసం సమయానికి అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడపాలి. ఈ సమస్యపై ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, రవాణా శాఖాధికారులు తక్షణమే స్పందించాలి.

# పెట్రోల్ డీజిల్ కొరత ఎక్కడా లేదు వదంతులు సృష్టించే వారిపై కఠిన చర్యలు తప్పవు



**అమలాపురం(మనసులో మాట) మార్చి 25 :** రాష్ట్రవ్యాప్తంగా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఎక్కడా పెట్రోలు డీజిల్ కి ఏ విధమైన కొరత లేదని గతంలో మన జిల్లా వినియోగం ఎంతయితే ఉందో అంత పెట్రోలు డీజీలు స్టాకులు మన బంకులకి వస్తున్నాయి వదంతులు సృష్టించే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై ఆధారపడి ఎవరూ కూడా కంగారు పడవద్దని కంగారుపడి ఎక్కువ ఆయిల్ తీసుకొని కృత్రిమ కొరత సృష్టించవద్దని కోరుతున్నారు. ఈ వదంతులను నమ్మి చాలా మంది పెద్ద పెద్ద క్యాన్లలో బాటిల్స్ లో పెట్రోల్ పోయమని బంకులకి వస్తున్నారు కానీ పిసోనిబంధనల ప్రకారం ఆ విధమైన పద్ధతిలో పోయడం చట్టవిరుద్ధమన్నారు. నేరుగా వాహనాల్లోకి మాత్రమే పెట్రోల్ , డీజిల్ పోయాలన్నారు. వినియోగదారులు ఎవరు దయచేసి కంగారుపడి వ్యవస్థను అస్తవ్యస్తము చేయవద్దు. బంకు యజమానులు కూడా ప్రజల్లో ఉన్న భయాందోళనలు తొలగించి బల్క్ పాత్రల్లో పెట్రోల్ పోయడం నిలిపివేయాలని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా పెట్రోల్ బంకుల్లో అధికంగా పెట్రోలు అమ్మితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎం పిలుపునిస్తోంది..

# దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు తీర్పును పునర్ విచారణ చేపట్టాలి...

## - దూలి జయరాజు ...



**మండపేట (మనసులో మాట ) మార్చి 25..** సుప్రీంకోర్టు తీర్పు వలన దళిత క్రైస్తవులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని న్యాయవాది ధూళి జయరాజు అన్నారు. దళిత క్రైస్తవులకు ఉండే రక్షణ కవచం లాంటి చట్టాన్ని తొలగించడం రాజ్యాంగ విరుద్ధమని ప్రముఖ దళిత న్యాయవాది దూలి జయరాజు మాదిగ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పును పునర్ విచారించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ఆర్టికల్ 25 లను నేరుగా ఉల్లంగి స్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ తీర్పు సామాజిక న్యాయం పునాదులు దెబ్బతీసేలా ఉందని పేర్కొన్నారు. ఆర్టికల్ 25 ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్ఛను హామీ ఇస్తుందన్నారు. ఈ మౌలిక హక్కులను పరిగణలోకి తీసుకుంటే ఒక వ్యక్తి మతం మార్చుకున్న కారణంగా అతనికి లభించే రక్షణలను తొలగించడం రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధమని దళిత న్యాయవాది దూలి జయరాజ్ మాదిగ స్పష్టం చేశారు. మతమార్పిడి జరిగిన వెంటనే కుల ఆధారిత వివక్ష పూర్తిగా అంతరించిపోదన్నారు. మతం మారిన వ్యక్తి ఎదుర్కొనే సామాజిక అవమానాలు వివక్షలు తగ్గిపోవడం లేదన్నారు. ఈ నేపథ్యంలో మతం మారిన కారణంగా ఎస్సీ కులాన్ని పూర్తిగా తొలగించడం అనేది బాధిత వర్గాలకు మరింత అణగదొక్కే చర్య గా మారే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద లభించే రక్షణ లేకపోవడం వల్ల ఈ వర్గాలు మరింత ఆ సురక్షితంగా మారే అవకాశం ఉందన్నారు. ఇది కేవలం న్యాయమైన సమస్య మాత్రమే కాకుండా మానవ హక్కుల సమస్యగా కూడా చూడవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ తీర్పుపై కేంద్రం వెంటనే స్పందించి సుప్రీంకోర్టులో పునర్విచారణ పిటిషన్ దాఖలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ తీర్పు ప్రభావం దేశవ్యాప్తంగా లక్షలాదిమంది అణ గారిన వర్గాలపై పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మతం మారినప్పటికీ వారు ఎదుర్కొనే సామాజిక పరిస్థితులు మారకపోతే వారికి రిజర్వేషన్ లేదా చట్ట పరమైన రక్షణలో నిరాకరించడం అన్యాయమని పేర్కొన్నారు. ఇది సమానత్వం అనే రాజ్యాంగ విలువకు విరుద్ధమని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఉండ్రాజువరపు అర్జున్ ,గాలింకి నాగేశ్వరరావు , పాస్టర్లు టి. జాన్ మార్క్, పి. దైవా పాల్గొన్నారు.

# అంగనవాడి టీచర్స్ బలోపేతానికి కృషి

## - టి ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల



**ముమ్మిడివరం( మనసులో మాట) మార్చి 25..** అంగన్వాడీ టీచర్స్ బొలోపేతానికి కృషి చేస్తామని టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రాఘవ రాజు పేర్కొన్నారు. బుధవారం ముమ్మిడివరం కాపు కళ్యాణ మండపంలో టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, జోన్ టు టి ఎన్ టి యు సి ఇంచార్జ్ సబ్బతి పనేశ్వరరావు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కు అనుసంధానంగా పని చేయుచున్న అంగన్వాడీ టీచర్స్ హెల్పర్సన్ సమావేశం నిర్వహించారు. టిఎన్టియుసి అనుబంధ సంఘముగా ఏర్పటుకై ముమ్మిడివరం ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న టీచర్స్ అందరిని టిఎన్టిటీయూసీ ఆహ్వానం పరుకుతూ సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర టిఎన్టిటియుసి అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు పాల్గొని మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే విధముగా రాష్ట్ర ముఖ్యమంత్రి తో సంప్రదింపులు చేసి సాధిస్తామని అన్నారు. అదేవిధంగా ప్రిన్సిపల్ ఎంప్లాయ్ లైబిలిటీ ప్రకారం టిన్ కోటర్ అలాట్మెంట్ తో ఇ ఎస్ ఐ, పి. ఎఫ్, అమలు చేయాలని చేసే విధముగా కృషి చేస్తుంది టిఎన్టిటి యుసి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల కోటి దొరబాబు, తాడి నరసింహారావు, సాగి రాజు సూరిబాబు రాజు, గొల్లపల్లి ధర్మారావు, మెండి కమల, కల్పన కడప, అనంతలక్ష్మి, సామ్రాజ్యం, అనంత వెంకటలక్ష్మి,అర్ధాని శ్రీనివాసరావు , చిక్కాల అంజిబాబు,ఏళ్ల ఉదయ్, నక్క రామకృష్ణ, గొల్లపల్లి గోపి,మొదలగు వారు పాల్గున్నారు.

# జ్యోతుల కుటుంబం ఎల్లప్పుడూ పేదల పక్షమే...

## - మాజీ ఎంపీ తోట నరసింహం ఆరోపణలు మానుకోవాలి - తోట నరసింహం లెటర్ హెడ్ పై రాసిస్తే ఇళ్ల స్థలం ఇస్తా

## - టీ డీ పి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్...



**కాకినాడ (మనసులో మాట) మార్చి 25..** జ్యోతుల కుటుంబం ఎల్లప్పుడూ పేదల పక్షమేనని కాకినాడ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ బుధవారం అన్నారు. కాకినాడ లోని జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వై.సి.పి నేత తోట నరసింహం జగ్గంపేట లో ఇళ్ళ స్థలాలు విషయంపై అనవసర ఆరోపణలు చేయడం మాను కోవాలని ఆయన హితావు పలికారు .గతం లో లారీ డ్రైవర్లు కోసం 6 ఎకరాలు భూమి ని సేకరించి 4 ఎకరాలల్లోనే 170 మందికి ఇళ్ల స్థలాలు మాత్రమే ఇచ్చారని ఎద్దేవా చేశారు . కానీ 20 సంవత్సరాలు అయినప్పటికీ నేటికి అక్కడ ఇళ్లు ఏ ఒక్కరూ కట్టుకోలేదని విమర్శించారు. పేద ప్రజలకు తానే తిరిగి 40 మందికి పట్టాలు ఇచ్చానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అక్కడ అర్హులు ఎంత మంది ఉన్న, వారందరికీ స్థలాలు ఇచ్చేందుకు సిద్ధమేనని ఆయన స్పష్టం చేసారు. పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు పట్టాలు ఇవ్వడం లో తప్పేమిటని ప్రశ్నించారు. అర్హులు అయినా వారు ఉంటే తోట నరసింహం లెటర్ హెడ్ పై వారి పేర్లు వ్రాసి ఇస్తే వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు . వై సి పి నాయకులే ఆయా స్థలాలు లొ రియల్ ఎస్టేట్ చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా ఆరోపించారు.

# అనపర్తి ఏరియా ఆసుపత్రిపై డీసీఎచ్ఎస్ ఆకస్మిక తనిఖీ

## - సిబ్బందికి కీలక సూచనలు



**అనపర్తి(మనసులో మాట) మార్చి 25:** స్థానిక ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డీ సి హెచ్ ఎస్ డాక్టర్ పద్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించిన ఆమె, రోగులకు అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

ఆసుపత్రిలో నిర్వహణ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించిన డాక్టర్ పద్మ, వైద్యుల మరియు సిబ్బంది హాజరు పట్టికలు, మందుల నిల్వ రిజిస్టర్లు, ఇన్-పేషెంట్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని ఆమె సూచించారు. తదనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి. రామగుర్ రెడ్డి, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మశ్రీలతో కలిసి ఆసుపత్రి పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వైద్య సేవలను మరింత మెరుగుపర్చేందుకు అవసరమైన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సిబ్బందికి ఆమె పలు సూచనలు చేశారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించకుండా బాధ్యతతో పనిచేయాలని, ముఖ్యంగా పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, వైద్య విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తోలుబొమ్మలాట వృత్తి కళాకారులను ఆదుకోండి...

## - కాకినాడ కలెక్టర్ కి వినతి పత్రం అందించిన బొందిలి కులస్తులు...



**కాకినాడ (మనసులో మాట( మార్చి 25..** ఆంధ్రప్రదేశ్ బొందిలీ కుల తోలుబొమ్మ లాట వృత్తి కళాకారుల సమాఖ్య రాష్ట్ర కమిటీ బుధవారం కాకినాడ లో సమావేశమైంది. ఈ సందర్భంగా కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేసారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి కళాకారుడికి జిల్లాస్థాయిలో కానీ ,రాష్ట్రస్థాయిలో కానీ గుర్తింపు కార్డును జారీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలలో అవగాహన కల్పించుటకు కళాకారులకు నెలకు 15 రోజులు పని దినాలు కల్పించాలని, ఇల్లు లేని పేద కళాకారులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు కల్పించాలని, 50 సంవత్సరాల నిండిన ప్రతి కళాకారులకు గౌరవ వేతనం కింద నెలకు రూ.10 వేలరూపాయలు అందించాలని, ఆంధ్రప్రదేశ్ బొందిలీ కుల తోలుబొమ్మలాట వృత్తి కళాకారుల సమాఖ్య సంఘానికి కాకినాడ రూరల్ పరిసర ప్రాంతాల్లో 500 గజాల స్థలం కేటాయించాలని, రాష్ట్రంలో ఉన్న తోలుబొమ్మలాట వృత్తి కళాకారులకు పనిముట్లు కొరకు ప్రభుత్వం ద్వారా రుణ సౌకర్యం కల్పించేలా పెండింగ్ లో ఉన్న కళాకారుల పాత బకాయిలు వెంటనే విడుదల చేసేందుకు తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బొందిలీ కుల తోలుబొమ్మలాట వృత్తి కళాకారుల సమాఖ్య ప్రతినిధులు జిల్లా కలెక్టర్ వారికి వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తోట పవన్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనపర్తి కోటేశ్వరరావు,రాష్ట్ర,జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అడ్డతీగల లో విగ్రహ ప్రతిష్టాపన

**రంపచోడవరం (మనసులో మాట ) మార్చ్ 25..** అడ్డతీగల మదలంలోని ఎల్లవరం గ్రామంలో శ్రీ సీతారాముల వారి నూతన పాలరాతి విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించబడింది. గ్రామంలోని శ్రీ రామాలయంలో ఉదయం 9 గంటల 50 నిమిషాలకు శుభ ముహూర్తంలో ముందుగా వినాయకుడి విగ్రహం, కుమారస్వామి విగ్రహం శ్రీ సీతా రామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి వారి విగ్రహాలను ప్రతిష్ఠించారు. వేద మంత్రోచ్చారణల మధ్య ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహించగా, వేద పండితులు శాస్త్రోక్త విధానాల ప్రకారం పూజలు నిర్వహించారు. నూతనంగా ప్రతిష్ఠించిన పాలరాతి విగ్రహాలను ప్రత్యేకంగా శుద్ధి చేసి, సంప్రదాయ పద్ధతుల్లో ప్రతిష్ఠించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రతిష్ఠా మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించారు. ఎల్లవరం గ్రామ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా అనేకమంది భక్తులు కార్యక్రమానికి తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడింది. గ్రామంలోని మహిళలు, యువత, వృద్ధులు సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించి వందలాది మంది భక్తులకు భోజన వసతి కల్పించారు. గ్రామ యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం విశేషం. ఈ నెల 27వ తేదీన జరగనున్న శ్రీరామ నవమి వేడుకలను మరింత ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆ రోజు ప్రత్యేక పూజలు, కల్యాణోత్సవం, భజనలు నిర్వహించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.

# బోటు క్లబ్ ఉద్యానవన సమస్యలను పరిష్కరిస్తా...


## - ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ (మనసులో మాట) మార్చి 25..** కాకినాడ బోటు క్లబ్ ఉద్యానవనం లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని కాకినాడ గ్రామీణ శాసనసభ్యుడు పంతం నానాజీ బుధవారం హామీని ఇచ్చారు. స్థానిక గుడారిగుంట ఎమ్మెల్యే కార్యాలయంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అడబాల మాట్లాడుతూ పార్క్ ఎదురుగా గల ప్రధాన గేటు నుంచి ఉదయం, సాయంత్రం వేళ పెద్ద ఎత్తున వాకర్స్, పార్కు సందర్శకులు ఉద్యానవనంలోకి వస్తుంటారని అన్నారు. ఉద్యానవనంలోకి రాకపోకలు జరిగే సమయంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. అదేవిధంగా అన్న క్యాంటీన్ వద్ద గతంలో మహిళల కోసం ఏర్పాటుచేసిన జిమ్ము పరికరాలను సరిహద్దుదారుని తో ఉన్న తగాదా వలన వాటిని తొలగించి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఒక మూలన పడేశారని అవి ఎండకు ఎండి వానకు తడుస్తున్నాయని అన్నారు. వాటిని ఉద్యానవనం లోనే వేరొక ప్రదేశం లో ఏర్పాటు చేయాలని ఆ వినతిపత్రంలో ఎమ్మెల్యే పంతం నానాజీ కోరారు.

# వంట గ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టండి

## - ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల సమాఖ్య రాష్ట్ర ప్రతినిధులు గొట్టిముక్కల, ధర్నాలకోట



పశ్చిమాసియా దేశాల్లో నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతలు నేపథ్యంలో రాష్ట్రంలో వంట గ్యాస్ కొరత లేకుండా చూడాలని ఆంధ్రప్రదేశ్ వినియోదారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గొట్టిముక్కల అనంతరావు, ధర్నాలకోట వెంకటేశ్వరరావులు కోరారు. బుధవారం కన్స్యూమర్ వాయిస్, కన్స్యూమర్ రైట్స్ అవేర్నెస్ సెల్ తదితర వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ఆర్డీవో శివ రాముడు ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వినియోగదారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గొట్టుముక్కల అనంతరావు, ధర్నాలకోట వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా దేశాలలో యుద్ధం నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా నిత్య అవసరాల కొరత కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. శ్రీలంకలో లీటర్ పెట్రోల్, డీజిల్ సుమారు 380 రూపాయలకు పైగా పలుకుతుందని, వంట గ్యాస్ అయితే ఒక సిలిండర్ సుమారు 3,800 వరకు చేరుకుందని అన్నారు. ముఖ్యంగా మన ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న సంస్కరణలు, ముందస్తు చర్యలు కారణంగా మనదేశంలో ప్రస్తుతానికి నిత్యవసర వస్తువులు అందుబాటులో ఉన్నాయని, అయితే యుద్ధం మరింత కొనసాగితే మనదేశంలో కూడా వంట గ్యాస్ తో పాటు పెట్రోల్, డీజిల్ మరియు వంట నూనెలు తదితర నిత్యావసర వస్తువులు కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున, ఇప్పటి నుంచే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్ట చర్యలు చేపట్టి భవిష్యత్తులో నిత్యవసరాల కొరత లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



## భీమవరం మీడియా క్లబ్ మహాజన సర్వసభ్య సమావేశం

- నూతన కార్యవర్గ ఎన్నికల షెడ్యూల్ పై చర్చ
- వచ్చిన జర్నలిస్ట్ లకు మీడియాక్లబ్ లోగోతో ఒన్ వే బ్యాగ్ లు పంపిణీ
- అభ్యర్ధులకు, సభ్యులకు ఎన్నికల అధికారితో ఎన్నికలు నిబంధనలు వెల్లడి



**భీమవరం, (మనసులో మాట) మార్చి 25 :** భీమవరంలోని జర్నలిస్టు ఐక్యతకు ఏర్పాటుచేసిన మీడియా క్లబ్ ఎన్నికలకు తేదీని ప్రకటించడం ఎన్నికల అధికారి తో ఎన్నికల నియమ నిబంధనలు వెల్లడించడానికి 32 డెంటల్ మినీ ఫంక్షన్ హాల్ లో మహాజన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మీడియా క్లబ్ అధ్యక్షులు నూకెళ్ళ తాతారావు అధ్యక్షత వహించారు. ఇ సమావేశంలో భీమవరంలోని ప్రముఖ పత్రికల్లోను ఎలక్ట్రానిక్ మీడియా లో, స్థానిక పత్రికలో పనిచేస్తున్న జర్నలిస్ట్ లు ఎడిటర్ లు పాల్గొన్నారు. ఎలక్షన్లో అధ్యక్షుగా కార్యదర్శులుగా కమిటీ సభ్యులు గా నిలబడదామనుకున్నా సభ్యులు ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టుల ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు.జర్నలిస్టులకు ఉపయోగపడే విద్యా ,వైద్యం తో పాటు విలేకరులు కూర్చుని చర్చించుకోవడానికి గాని వార్తలు రాసుకోవడానికి గాని ఇంతవరకు నిలువ నీడ లేకుండా వేరే ఆఫీసుల్లోనూ పార్టీ కార్యాలయాల్లోనూ, ఆ చెట్ల కింద ఇ చెట్ల కింద కూర్చుని చాలా ఇబ్బందులు పడుతున్న తరుణంలో మీడియా క్లబ్ సొంత భవనం నిర్మించుకోవాలని అందరూ తమ అమూల్యమైన అభిప్రాయాన్ని వెల్లబుచ్చారు. వీరే కాకుండా వారితోపాటు సభ్యులు కూడా తమ తమ అభిప్రాయాన్ని తెలియజేశారు ముఖ్యంగా అందరూ ఐక్యతగా వెళ్లాలని, ఏకగ్రీవంగా ఎన్నిక చేయడానికి కృషి చేయమని కోరారు. దానికి భీమవరం మీడియా క్లబ్ తరుపున ప్రధాన కార్యదర్శి అయినటువంటి కేతా సత్యనారాయణ మాట్లాడుతూ ఎలక్షన్ నామినేషన్ విధానం మాత్రం విధిగా జరుగుతుందని మీడియా క్లబ్ సభ్యత్వం తీసుకున్న ఎవరైనా వేయవచ్చు అని అక్కడకు వచ్చిన తర్వాత ఎలక్షన్ టైం లో మీరు కోరిన విధంగా ఏకగ్రీవానికి అన్ని విధాల ప్రయత్నం చేద్దాం ఆది కానీ పక్షంలో ఎన్నికల ప్రక్రియ కు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. సభ్యులు వెల్లబుచ్చిన మీడియా క్లబ్ ఐక్యత కోసం ఆ దిశగా కొంత మంది మిత్రులు ప్రయత్నాలు కూడా చేస్తున్నారు. రేపు అనగా గురువారం సాయంత్రం వరకు సభ్యత్వాలు నమోదు ఉంటుంది శుక్రవారం నుండి 11 గంటలకు ఎన్నికల అధికారి సమక్షంలో ఓటర్ లిస్టు తయారు చేయబడుతుంది. ఇ సభ్యత్వ నమోదు కార్యక్రమం వచ్చే సంవత్సరం వరకు ఎటువంటి సభ్యత్వ నమోదు జరగదని మన జర్నలిస్టు మిత్రులు గమనించగలరు. సభ్యుల కోరిక మేరకు కార్యవర్గ ఎన్నికల ను ఏప్రియల్ 11వ తేదీ శనివారం నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

## విద్యుత్ వ్యవస్థతో గ్రామస్థుల అవస్థలు

**పిఠాపురం, (మనసులో మాట )మార్చి 25:** గొల్లప్రోలు మండలంలోని ఏపీ మల్లవరం గ్రామంలో గత ఐదు నెలలుగా విద్యుత్ లైన్‌మెన్ లేకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం ఇంచార్జ్ లైన్‌మెన్‌ను కూడా నియమించకపోవడంతో విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక గ్రామస్థులు అయోమయానికి గురవుతున్నారు.

గ్రామంలో తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతున్నా, వైర్లు తెగిపడినా పట్టించుకునే వారు కరువయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి మరమ్మతులకు కూడా రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తోందని, దీనివల్ల రాత్రి సమయాల్లో అంధకారంలో మగ్గుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. గత ఐదు నెలలుగా ఇదే పరిస్థితి ఉన్నా విద్యుత్ శాఖ అధికారులు స్పందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నిత్యం విద్యుత్ సమస్యలతో అవస్థలు పడుతున్నామని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఏపీ మల్లవరం గ్రామానికి శాశ్వత లైన్‌మెన్‌ను పూర్తిస్థాయి ఇంచార్జ్‌ను నియమించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### శ్రీ కోదండ రామాలయంలో

## వంట షెడ్డు, విశ్రాంతి భవనం ప్రారంభోత్సవం

### - డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు



**కోటనందూరు (మనసులో మాట) మార్చి 25..** కోటనందూరు గ్రామంలో గత వంద సంవత్సరాలుగా పూజలు అందుకుంటున్న గొల్ల వీధిలో గల చిన్న రామాలయం అనే శ్రీ శ్రీ కోదండరామ ఆలయం శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవాలకు పందిరి రాట వేయుట, వంట షెడ్ ప్రారంభోత్సవం, విశ్రాంతి షెడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావు ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల ప్రచారంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ యనమల దివ్య ను ఆలయ కమిటీ, భక్తులు కోరిన కోరిక మేరకు ఎమ్మెల్యే యనమల దివ్య ఆదేశాల మేరకు యువ నాయకుడు కుటుంబం శ్రీవెలగా వెంకట గంగాధర రంగనాయకులు, కుమారుడు డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావు తన సొంత ఖర్చులతో సుమారు రెండు లక్షల రూపాయలతో వంట షెడ్ మరియు విశ్రాంతి షెడ్డు నిర్మిస్తానని ఇచ్చిన మాట ప్రకారం శ్రీ సీతారామ కళ్యాణ పందిరి రాట వేయు ముహూర్తానికి వంట షెడ్డు మరియు విశ్రాంతి షెడ్డు స్థానిక నాయకులతో ప్రారంభించామని తెలిపారు. అనంతరం అక్కడికి వచ్చిన వారందరికీ వస్త్రాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో పల్లా రామకృష్ణ, పల్లా రాము డాక్టర్, గొంపా గంగు నాయుడు ( శివాలయం చైర్మన్ ) చింతకాయల రవికుమార్, ఎల్ ఎస్ ఎన్ మూర్తి, అంకారెడ్డి వెంకట సత్యనారాయణ ( పార్టీ ప్రెసిడెంట్ ) కొరుప్రోలు రఘునాథ, అంకారెడ్డి వెంకటేశు, జాన్ విక్టర్ మాస్టారు, పంపన పోయిన రామకృష్ణ, ఐల శ్రీను , కర్రి శ్రీను,దార్ల గోపి, పంపన బోయిన ఎర్రయ్య , పల్లా కిషోర్, పాలిక ప్రసాదు, కొరిప్రోలు అప్పన్న బాబు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మమ అనిపించిన సామాజిక తనిఖీ

### రికవరీ అంతంత మాత్రమే - సిబ్బందిపై చర్యలులేవు




**కోటనందూరు (మనసులో మాట) మార్చి 25..** కోటనందూరు మండలంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులకు 17వ విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. దీనిపై బుధవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక ను ఎంపీడీవో పి వెంకటనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాడ్వామా పిడి అడపా వెంకటలక్ష్మి, ఏపీ డి భాను ప్రకాష్ హాజరయ్యారు. 17 గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన సామాజిక తనిఖీని డి ఆర్ పి లు వేదికలో వెల్లడించారు. ఏ గ్రామ పంచాయతీలో చూసిన మస్తరు సీట్లలో వేతన దారుల సంతకాలు, వేలి ముద్ర లు లేకుండానే చెల్లింపులు జరిగినట్లు గుర్తించామని డిఆర్పీలు పేర్కొన్నారు. చాలా చోట్ల మొక్కలు కూడా లేవని తెలిపారు. అంతేకాకుండా పనులు చేసిన ప్రాంతాల్లో వర్క్ చేసిన వివరాలు తెలిపే ప్రకటన బోర్డులు లేవన్నారు. జగన్నాథపురం లో ఎస్టిమేట్ లేకుండానే పేరు మార్పు చేసి రోడ్డువేశారని డిఆర్పి పేర్కొన్నారు. దీనిపై గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను పిడి మందలించారు. చివరకు సామాజిక తనిఖీని సిబ్బందిపై ఎటువంటి చర్యలు లేకుండానే మమ అనిపించి ముగించారు. ముందుగా మండలంలో ఈజీఎస్ 688 పనులు, పి ఆర్ 81 పనులు, ఆర్డబ్ల్యూఎస్ 1, పి ఆర్ ఏడు పనులకు వేతన చెల్లింపులు, మెటీరియల్ చెల్లింపులతో కలిపి రూ 13 కోట్ల29 లక్షల83 వేల 165లు చెల్లింపు జరిగిందని ఎస్ఆర్పిపి.రాజు తెలియజేశారు. దీనిపై నెల రోజులపాటు గ్రామాల్లో సామాజిక తనిఖీ నిర్వహించామన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ లగుడు శ్రీనివాస్, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పోతల సూరిబాబు, పి ఆర్ డి ఇ ఎం. శివాజీ రావు, సోషల్ ఆడిట్ అధికారి రాజేష్, ఏపీవో రాజగోపాల్, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### సాక్షి పండు పండు కుటుంబాన్ని పరామర్శించిన

## జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల, రాజనగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి





**గోకవరం (మనసులో మాట), మార్చి 25 :** గోకవరం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతు పండు కుటుంబ సభ్యులను బుధవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాజనగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పరామర్శించారు. దివంగత రౌతు పండు తన మరణం అనంతరం తన శరీరాన్ని వైద్య విద్యార్థుల విద్యాభ్యాసానికి ఉపయోగపడాలని భావించి, మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడాలనే మహోన్నత ఆలోచన నిర్ణయం తో ఆయన భౌతికంగా లేనప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. పండు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పండు జ్ఞాపకార్థంగా మొక్కలను నెహ్రూ, రాజా లకు కుటుంబ సభ్యులు అందజేశారు

### ఆర్ ఎం సి, జి జి హెచ్ లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు...

## 138 జీవో ప్రకారంగా జీతాలు మంజూరు చేయాలి

### - ఈ. ఎస్. ఐ వైద్య సౌకర్యం సకాలంలో వర్తింప చేయాలి...



**కాకినాడ (మనసులో మాట) మార్చి, 25..** రంగరాయ మెడికల్ కాలేజ్ ఆర్ ఎం సి , ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలోజి జి హెచ్ లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు,పేస్ట్ కంట్రోల్ కార్మికులకు 138 జీవో ప్రకారంగా జీతాలు మంజూరు చేయాలని, సమస్యలు పరిష్కరించాలని రంగరాయ మెడికల్ కాలేజ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, వనమాడి కాటవేణి, భూపతి శివ వరప్రసాద్, యూనియన్ గౌర అధ్యక్షులు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ఆధ్వర్యంలో క్రిస్టల్ కాంట్రాక్టర్ వారికి వినతి పత్రాన్ని అందచేయడం జరిగింది. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రంగరాయ మెడికల్ కాలేజ్, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటేషన్ కార్మికులకు 138 జీవో ప్రకారంగా కనీస వేతనాలు 18 వేల రూపాయలు మంజూరు చేయాలి కానీ కేవలం 13700 మాత్రమే మంజూరు చేస్తున్నారని, జీవో ప్రకారంగా తక్షణమే జీతాలు మంజూరు చేయాలని ప్రసాద్ అన్నారు. ఈఎస్ఐ వైద్య సౌకర్యం నిర్లక్ష్యంగా ఉందని కార్మికులకు అనారోగ్యం బారిన పడిన, పని ప్రదేశాల్లో గాయాలు జరిగిన వెంటనే ఈఎస్ఐ వైద్య సౌకర్యం జరిగేలా కాంట్రాక్టర్ చొరవ చూపాలని ఆయన అన్నారు. పి.ఎఫ్ పూర్తిస్థాయిలో చెల్లించాలని, మస్టర్ డ్యూటీ కార్డులు ఇవ్వాలని, కార్మికులకు ఆదివారం పూర్తిస్థాయిలో సెలవు మంజూరు చేయాలని మా సమస్యలపై కాంట్రాక్టర్ తక్షణమే స్పందించాలని లేకుంటే నిరసన దీక్షలు చేపడతామని ప్రసాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆంటోనీ, కౌలు రాజు, జానకి, రామలక్ష్మి, ఓ దుర్గ, నూకాలమ్మ, చిన్నదుర్గ, సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## కేఆర్ పురం ఐటిడిఏలో ప్రకృతి వ్యవసాయంపై సమీక్ష సమావేశం



**ఏలూరు/ బుట్టాయిగూడెం(మనసులో మాట)..** ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలంలోని కేఆర్ పురం ఐటిడిఏ భవనంలో ఈరోజు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బాబురావు నాయుడు గారి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బి. వెంకటేష్ మరియు సిబ్బంది హాజరయ్యారు. సమావేశంలో ముందుగా సిబ్బందితో పరిచయ కార్యక్రమం నిర్వహించి, ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతపై బాబురావు నాయుడు విశ్లేషణాత్మకంగా మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న కార్యకలాపాలను సమీక్షించి, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా ట్రైబల్ ప్రాంతాలలో ప్రకృతి వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసే మార్గాలపై క్షుణ్ణంగా చర్చించారు. ఈ సందర్భంగా కొయ్యలగూడెం మండలం సీతంపేట గ్రామంలో ఫీల్డ్ విజిట్ నిర్వహించి, అక్కడ అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలించారు. అనంతరం బైనగూడెం గ్రామంలో సుంకర సత్తిరాజు గారి ఎన్పీఎం షాప్ను సందర్శించి, అందుబాటులో ఉన్నస ఇన్పుట్స్ వివరాలు తెలుసుకున్నారు. అలాగే చీమలవారి గూడెంలో ఏటీఎం (ూాఅఎ ుఅఎవ వీశీఅవఎ) మోడల్ను పరిశీలించారు. అనంతరం కేడర్ సభ్యులతో సమావేశమై, వివిధస మోడళ్లను అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని వివరించారు. బీడీ భూములు మరియు పోడు వ్యవసాయంలో ప్రకృతి పద్ధతులు అనుసరించాలి,స అలాగే భూమిని 365 రోజులు పంటలతో లేదా మల్చింగ్తో కప్పి ఉంచాలని సూచించారు. అంతేకాకుండా, రైతులకు ప్రాక్టికల్ అవగాహన కల్పించేందుకు సీడ్ బాల్స్, బ్రహ్మాస్త్రం, ఘన జీవామృతం వంటి ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై డెమోలను నిర్వహించారు. ఏలూరు జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ముందుకు తీసుకువెళతామని బూవీ వెంకటేష్ తెలియచేశారు.



## పెద్దింటి కృష్ణ వంశీని అభినందించిన ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట మనసులో మాట మార్చి 25..** డా.బి.ఆర్ అంబెడ్కర్ మైక్రో ఆర్టిస్టుగా పేరు తెచ్చుకుని 20ప్రపంచ రికార్డులు సాధించి సినీరంగంలో అడుగుపెట్టిన కొత్తపేటకి చెందిన సినినటుడు పెద్దింటి కృష్ణవంశీ విశ్వగురు ఉగాది పురస్కారం విశాఖపట్నంలో దస్పల్లా పంక్షన్ హాలులో అందుకున్న సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృష్ణవంశీని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పాలూరిసత్యానందరావుకంఠం శెట్టిశ్రీను ,పెద్దింటి రామం తదితరులు పాల్గొన్నారు.

### యుగాలు తరాలు మారినా ప్రపంచానికి

## హిందూ ధర్మమే దిక్సూచి

### తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి సభ్యులు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**గోకవరం (మనసులో మాట), మార్చి 25 :** యుగాలు తరాలు మారినా ప్రపంచానికి హిందూ ధర్మమే దిక్సూచిగా నిలుస్తుందని జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. ఆధునిక కాలంలో టెక్నాలజీ ఎంత ప్రభావితం చేసినా సృష్టికి అసలు మూలం హిందూ ధర్మమేనని పేర్కొన్నారు ఉగాదిని పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రం గోకవరం గ్రామ దేవతగా ప్రసిద్ధి చెందిన శ్రీ మాతృశ్రీ గుబ్బాలమ్మ అమ్మవారిని జ్యోతుల నెహ్రూ దర్శించుకున్నారు. అనంతరం ఆలయ సన్నిధిలో టీవీ5 హిందూ ధర్మ పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ టీవీ5 హిందూ ధర్మం ఛానల్లు హిందూమత ప్రచారంలో ప్రముఖ పాత్ర పోషిస్తూ, ధర్మం పరిరక్షణ కోసం మరి ఎంతో కట్టుబడి పనిచేయడాన్ని తాను ఎంతగానో అభినందిస్తున్నానన్నారు. హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా ప్రత్యేకించి పరాభవ నామ సంవత్సర 2026-28 ఉగాది పంచాంగాన్ని ముద్రించడం శుభదాయకమిని బ్రాహ్మణులు చెబితే తప్ప ముహూర్తాలు తెలియని వారికి పంచాంగం అర్ధమయ్యే విధంగా మాసాల వారీగా ప్రచురించడం జరిగిందన్నారు

## అభివృద్ధికి కృషి చేస్తేనే ప్రాధాన్యత ;ఎమ్మెల్యే




**పెదపూడి (మనసులో మాట) మార్చి 25;** ప్రజా ప్రతినిధులు అంతా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తేనే ప్రజల్లో గుర్తింపు, ప్రాధాన్యత లభిస్తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పెదపూడి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కేత తులసి శ్రీనివాస్ అధ్యక్షతన ఎంపీడీవో నరేంద్రరెడ్డి బుధవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో ఆర్థిక సమస్యలు నెలకొని ఉన్నప్పటికీ అభివృద్ధికి, సంక్షేమాలకే కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు. అధికారులు, నేతలు, ప్రజా ప్రతినిధులు కూడా అభివృద్ధి కోసం పోటీ పడాలని కోరారు. గ్రామ సర్పంచ్ల పదవీకాలం ఏప్రిల్ 2న పూర్తి కానున్న నేపథ్యంలో పెదపూడి మండలంలోని 18 గ్రామాలకు చెందిన సర్పంచులను, ఇతర ముఖ్య ప్రజా ప్రతినిధులను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కేత తులసిరి శ్రీనివాస్ అధ్యక్షతన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఘనంగా సత్కరించారు. స్థానిక సంస్థల పాలకులను సత్కరించటం ఆనందదాయకమని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తెలిపారు. అనపర్తి ఏఎంసీ చైర్మన్ జుత్తుక సూర్య కుమారి, సాగినీటి సంఘాల డీసీ చైర్మన్ సానా శ్రీనివాసరావు, పెదపూడి పైన సొసైటీల చైర్మన్లు పుట్టా గంగాధర్ చౌదరి, తిబిరి శెట్టి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలం శ్రీరామనవమి ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు

**కాకినాడ (మనసులో మాట) మార్చి 25..** భద్రాచలంలో మార్చి 27వ తేదిన జరిగే శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) కాకినాడ జిల్లా నుండి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం శ్రీనివాసరావు ఒక ప్రకటన లో బుధవారం తెలిపారు. మార్చి 26 వ తేదీ ఉదయం నుండి కాకినాడ, తుని, ఏలేశ్వరం ప్రాంతాల నుంచి ఈ ప్రత్యేక సర్వీసులు ప్రారంభమవుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ బస్సులకు వెళ్లే సమయంలోనూ, తిరిగి వచ్చే సమయంలోనూ అడ్వాన్స్ రిజర్వేషన్ సదుపాయం కల్పించినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రతిరోజూ కాకినాడ నుండి నడుస్తున్న ఏడు సర్వీసులకు అదనంగా ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. స్పెషల్ బస్సుల వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ డిపో 10 బస్సులు, తుని డిపో 2 బస్సులు, ఏలేశ్వరం డిపో 2 బస్సులను ప్రయాణికుల రద్దీని బట్టి మరిన్ని అదనపు సర్వీసులు కూడా నడపడానికి ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. కావున భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఏపీఎస్ఆర్టీసీ అధికారులు విజ్ఞప్తి చేశారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



## పిఠాపురం 'పాడా' పీడీ

# ఆకస్మిక బదిలీ

## ఎనిమిది రోజులకే ఉద్వాసన!

**పిఠాపురం మనసులో మాట మార్చి 25:** పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా )ప్రాజెక్ట్ డైరెక్టర్ మార్పు స్థానికంగా చర్చనీయాంశమైంది. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బి.హెచ్. భవాని శంకర్ పీడీగా బాధ్యతలు చేపట్టిన అతి తక్కువ కాలంలో పది రోజులలోపే ఆకస్మికంగా బదిలీ అయ్యారు. ప్రభుత్వం ఆయనను ఏపీ ఫైబర్ నెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో నూతన పీడీగా డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ ఎన్. శివరాం ప్రసాదును ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో జాయింట్ కమిషనర్ గా పనిచేస్తున్న ఆయనను, ఏడాది కాలం పాటు డిప్యుటేషన్‌పై 'పాడా' పీడీగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ జీవో విడుదల చేశారు. నూతన పీడీ తక్షణమే విధుల్లో చేరాలని ప్రభుత్వం ఆదేశించింది. బాధ్యతలు స్వీకరించిన వారం రోజుల్లోనే భవాని శంకర్ బదిలీ కావడం వెనుక కారణాలపై అధికార వర్గాల్లో చర్చ మొదలైంది.

# యుద్ధం సాకుతో నిత్యవసర సరుకులు ధరలకు రెక్కలు...

- విజిలెన్స్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలి
- పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రజలకు అవసరమైన సరుకులను తక్కువ ధరకే అందించేలా చర్యలు తీసుకోవాలి
- బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలి



**పిఠాపురం (మనసులో మాట) మార్చి 25:** అమెరికా-ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం సాకుతో స్థానిక మార్కెట్‌లో నిత్యావసర సరుకులు, బియ్యం ధరలను వ్యాపారులు అడ్డగోలుగా పెంచి సామాన్యులను దోచుకుంటున్నారని సీపీఐ నాయకులు సాకా రామకృష్ణ మండిపడ్డారు. బుధవారం పిఠాపురంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, యుద్ధం కారణంగా పెట్రోల్, గ్యాస్ వంటి దిగుమతి వస్తువుల కొరత ఉండొచ్చని, కానీ దేశంలోనే లభించే బియ్యం, ఇతర ఆహార పదార్థాల ధరలను కూడా పెంచడం దారుణమన్నారు.

వెంటనే విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగి మార్కెట్‌లో తనిఖీలు చేపట్టాలని, అక్రమంగా ధరలు పెంచే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యుద్ధాల వల్ల కేవలం ఆ దేశాలే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక ఇబ్బందులు, ఆహార కొరత ఏర్పడతాయని, శాంతియుత వాతావరణం కోసం ప్రపంచ దేశాలు కృషి చేయాలని ఆయన కోరారు.

భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆలోచనా విధానాలు నిరంకుశంగా ఉన్నాయని ఆయన ధ్వజమెత్తారు. గతంలో నోట్ల రద్దు, కరోనా సమయంలో ప్రజలు క్యూ లైన్లలో ఇబ్బందులు పడ్డట్టే, నేడు గ్యాస్, పెట్రోల్, నిత్యావసరాల కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పాలన దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని ఆయన వ్యాఖ్యానించారు.

# దేవాలయ భూములను వర్మకు కట్టబెట్టడం దుర్మార్గం

## - సిపిఎం జిల్లా నాయకులు దువ్వ శేషు బాబ్జీ ఆగ్రహం




**పిఠాపురం, (మనసులో మాట) మార్చి 25:** స్థానిక నండూరి ప్రసాద్ రావు భవనం లో బుధవారం సిపిఎం పార్టీ ముఖ్యుల సమావేశం కోనేటి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు దువ్వ శేషు బాబ్జీ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం పిఠాపురం టీడీపీ నాయకులు ఎస్.వి.ఎస్.ఎన్. వర్మకు టూరిజం డిపార్ట్‌మెంట్ ద్వారా జీవో నెంబర్ 17ను విడుదల చేసి, హోటల్ నిర్మించుకోవడానికి దేవాలయ భూములను కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రకటించారు. పవిత్రమైన దేవాలయ భూములను ఇలా ఎవరికి పడితే వారికి ధారాదత్తం చేయడం చట్టవిరుద్ధమని ఆయన మండిపడ్డారు.

ప్రభుత్వానికి వర్మ మీద నిజంగా అంత అభిమానం ఉంటే, గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగా ఆయనకు వెంటనే ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించాలని బాబ్జీ సూచించారు. పదవి ఇవ్వకుండా ఇలా ప్రభుత్వ ఆస్తులను, భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న దేవాలయ భూములను ఉచితంగా ఇవ్వడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ఈ నిర్ణయం ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమని, వెంటనే ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేవాలయ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కానీ అందుకు విరుద్ధంగా రాజకీయ నాయకులకు దోచిపెట్టడం సరికాదని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పలువురు సిపిఎం ముఖ్య నాయకులు పాల్గొని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ప్రలోభాలకు లొంగని సేవలు..

- చైర్ పర్సన్లకు, సభ్యులకు వంగా గీత అభినందనలు
- వందల కోట్ల రూపాయలు అభివృద్ధి చేశాం ప్రతిపక్షంలో కూడా ప్రజలకు తోడుగా ఉంటున్నాం..



**పిఠాపురం (మనసులో మాట) మార్చి 25:** పిఠాపురం,గొల్లప్రోలు పురపాలక సంఘాల అభివృద్ధిలో వైఎస్ఆర్సిపి కౌన్సిల్ సభ్యులు కీలక పాత్ర పోషించారని పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, పీఏసీ సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్ కొనియాడారు. బుధవారం స్థానిక రెడ్డిరాజా కళ్యాణ మండపంలో పదవీ కాలం పూర్తి చేసుకున్న మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు కో-ఆప్షన్ సభ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారందరినీ ఆమె ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. సమావేశంలో వంగా గీత మాట్లాడుతూ, గత ఐదేళ్లలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో రెండు పట్టణాలను కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పథంలో నడిపించామని గుర్తుచేశారు. ఎన్నో ప్రలోభాలు ఎదురైనప్పటికీ లొంగకుండా, నిబద్ధతతో విధి నిర్వహణ చేసిన తీరు అభినందనీయమన్నారు. పార్టీ కుటుంబ సభ్యులందరూ కలిసికట్టుగా ఉండి భవిష్యత్తులోనూ ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం, గొల్లప్రోలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్లు, మాజీ కౌన్సిల్ సభ్యులు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# ఘనంగా ప్రత్తిపాడు తూలగిరి శ్రీ సీతారాముల విగ్రహా ఆవిష్కరణ



**కాకినాడ (మనసులో మాట) మార్చి 25..** ప్రత్తిపాడు తూలగిరి శ్రీ సీతారాముల విగ్రహావిష్కరణ ఘనంగా బుధవారం నిర్వహించారు. పరమహంస పరివ్రాజకులు త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి వారి స్వీయ పర్యవేక్షణలో తూలగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవంలో వేలాది రాములోరి భక్తులందరూ ఈ పుణ్య కార్యక్రమంలో పాల్గొని భక్తి పారవశ్యంలో పరవశించారు. శ్రీ పరాశర రఘునాధ భట్టర్ స్వామి వారు ఆగమ శాస్త్ర విధానంలో ఈ విగ్రహ ప్రతిష్టాపన జరిగింది శ్రీ శ్రీ చిన జీయర్ స్వామి ప్రవచనాలతో ఆశీర్వచనంతో ఈ కార్యక్రమం జరిగింది ఈ ఆలయం ఆంధ్రకు మరో భద్రాద్రిగా వెలసిల్లుతుందని ఆయన చెప్పారు ఆలయ కమిటీ ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ విగ్రహ ఆవిష్కరణ జరిపారు. పుర ప్రముఖులు టీటీడీ మెంబర్ జ్యోతుల నెహ్రూ ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ డీసీబీసీ మెంబర్ న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు కాకినాడ మెయిన్ రోడ్డు సీతారామ స్వామి ఆలయం పాలక మండలి డైరెక్టర్ తురగా సూర్యారావు జీయర్ స్వామి ఆశీస్సులు పొందారు న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఆలయ విగ్రహావిష్కరణలో పాల్గొనడం శ్రీ జియర్ స్వామి ఆశీర్వచనాలు పొందడం పూర్వజన్మ సుకృతంగా శ్రీరామచంద్రుని అనుగ్రహంగా భావిస్తున్నానని తెలిపారు.అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

# జనసేన లెజిస్లేటివ్ పార్టీ సమావేశంలో పవన్ కళ్యాణ్





**అమలాపురం(మనసులో మాట) మార్చి 25:** జనసేన పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అమరావతి తాడేపల్లిలో పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ లెజిస్లేటివ్ సమావేశం లో పార్టీ మంత్రులకు ఎమ్మెల్యేలకు దిశ నిర్దేశం చేశారు. పార్టీ బలోపేతానికి ఏ విధమైన చర్యలు గైకొంటున్నారని మంత్రులు ఎమ్మెల్యేలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు మంత్రులు నియోజవర్గాల అభివృద్ధి పట్ల ప్రజలతో ఏ విధమైన సంబంధాలు ఉన్నాయో వారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే కొన్ని నియోజకవర్గాల్లో పార్టీ ఎమ్మెల్యేలు అవినీతి ఆరోపణలు ఇంకా పెరుగుతున్నాయని పదేపదే అవినీతి పట్ల ఎమ్మెల్యే దూరంగా ఉండాలని హెచ్చరిస్తున్నా వారి పద్ధతి మార్చుకోవడం లేదని వారి ప్రవర్తన లొఇ మార్పు రాకపోతే చర్యలు తప్పవని ఘాటుగా హెచ్చరించారు. ఈ సందర్భంగా పి గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను నేరుగా కలిసి నియోజవర్గ అభివృద్ధి ఇంకా పెండింగ్ పనులు నియోజకవర్గంలో చేయవలసిన అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని సూచించారు. దీనికి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా సహకరిస్తామని భరోసా ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.





## ఎమ్మెల్యే నెహ్రూ చేతుల మీదుగా బస్సు ప్రమాద బాధితురాలికి

# రూ.10 లక్షల చెక్కు అందజేత

**గోకవరం (మనసులో మాట), మార్చి 25 :** జగ్గంపేట ఆర్టీసీ బస్టాండ్ లో జరిగిన బస్సు ప్రమాదంలో కాలు పోగొట్టుకున్న గోకవరం గ్రామానికి చెందిన రేవాడ రాజేశ్వరికి 10 లక్షల రూపాయలు చెక్కు జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ బుధవారం రాజేశ్వరి స్వగృహంలో సోలా ఇన్సూరెన్స్ కంపెనీ, ఇండియన్ బ్యాంక్ మేనేజర్, డ్వాక్రా సంఘాల సమక్షంలో చెక్కును అందించారు. గతంలో రాజేశ్వర్ కి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందించడం జరిగిందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. అదేవిధంగా అవిటితనానికి గురైన రాజేశ్వర్ కి కృత్రిమ కాలు ఏర్పాటుకు పూర్తి సహాయ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, మండల కన్వీనర్ పిల్లా చంటిబాబు, మాజీ జెడ్పిటిసి సభ్యులు పాలూరి బోసు బాబు, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ సూర్య అనుదీప్ కుమార్, ఇన్సూరెన్స్ ఆఫీసర్ లోకేశ్వర్ రెడ్డి, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు అల్లాడ అరుణకుమారి, ఏపీఎం జయంత్ రాజు, సిసి కనకదుర్గ, వివో ఏలు కనక రత్నకుమారి, భాగ్యలక్ష్మి, మాధురి, సరోజినీ, చంద్రావతి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జాబ్ క్యాలెండర్ విడుదలపై హర్షం

## - కూటమి ప్రభుత్వానికి విద్యార్థుల కృతజ్ఞతలు



**పిఠాపురం, (మనసులో మాట) మార్చి 25:** స్థానిక శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయ కార్యవర్గం పోటీ పరీక్షల విద్యార్థులు సమావేశమై, నిరుద్యోగుల కోసం 10,060 ఉద్యోగాలతో కూడిన జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. గత ఏడాది మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీతో పాటు, తాజాగా ఉగాది కానుకగా కొత్త నోటిఫికేషన్లు ప్రకటించడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ కార్యదర్శి కొండేపూడి శంకరరావు మాట్లాడుతూ.. తమ గ్రంథాలయం నుండి శిక్షణ పొందిన 12 మంది ఉపాధ్యాయులుగా, 8 మంది పోలీస్ శాఖలో ఉద్యోగాలు సాధించారని తెలిపారు. నిరుద్యోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు గ్రంథాలయ కార్యవర్గం స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమంలో అల్లవరపు నగేష్, పెమ్మరాజు సత్య రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



**కాకినాడ (మనసులో మాట) మార్చి 25..** కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు కాకినాడలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజా ప్రయోజనాల దృష్ట్యా బుధవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు మరియు ఓనర్లకు మోటార్ వెహికిల్స్ యాక్ట్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లడం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయని అధికారులు వివరించారు. ఆటోలలో (3+1) మందికి మించి ప్రయాణికులను అనుమతించరాదని, అలాగే డ్రైవర్ పక్కన మరియు వెనుక భాగంలో అధిక సంఖ్యలో కూర్చోవద్దని సూచించారు. వాహనాలు ఎల్లప్పుడూ సక్రమ స్థితిలో ఉంచుకోవాలని, అవసరమైన అన్ని డాక్యుమెంట్లు చెల్లుబాటు అయ్యేలా చూసుకోవాలని తెలిపారు. ప్రత్యేకంగా స్కూల్ పిల్లలను తరలించే ఆటోలలో (6+1) మందికి మించి ఎక్కించకూడదని హెచ్చరించారు. అదేవిధంగా అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ట్రాఫిక్ 1 ఇన్‌స్పెక్టర్ ఎన్ రమేష్, ఎస్సై బోసుబాబు మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# దళితులకు క్షమాపణ చెప్పాలి

## ఆదిరెడ్డి దళిత వ్యతిరేక వైఖరిపై అంబేద్కర్ విగ్రహం వద్ద వైఎస్ఆర్సిపి శ్రేణులు నిరసన

## ప్ల కార్డులు, నినాదాలతో హోరెత్తించిన దళిత వర్గాలు









**రాజమహేంద్రవరం,(మనసులో మాట) మార్చ్ 25;** ఒక కుటుంబ వివాదం సందర్భంగా దళితులను అవమానపరిచిన మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని, తెలుగుదేశం పార్టీ నుండి చంద్రబాబు బహిష్కరించాలని, దళితులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని వైఎస్ఆర్సిపి జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ వారి తో పాటు దళిత నాయకులు, డిమాండ్ చేశారు. దళితులను కించపరిచారన్న ఆడియో ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సందర్భంగా దళితుల మనోభావాలను దెబ్బతీసిన ఆదిరెడ్డి అహంకార పూరిత వైఖరి ని ఖండిస్తూ వైఎస్ఆర్సిపి శ్రేణులు, దళిత వర్గాలు సంయుక్తంగా బుధవారం స్థానిక గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులు అర్పించారు. కూటమి ప్రభుత్వం డౌన్ డౌన్, ఆదిరెడ్డి అరాచకాలు నశించాలని, దళితులకు క్షమాపణ చెప్పాలి, ఆదిరెడ్డి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి, చేయాలని తెలుగుదేశం పార్టీ నుంచి బహిష్కరించాలని ఆందోళనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు టిజిఆర్ సుధాకర్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు మితిమీరి పోతున్నాయని, నిత్యం రాష్ట్రంలో ఏదో ఒక చోట దళితులపై అని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక ఎమ్మెల్యే తండ్రి గా, ప్రజా ప్రతినిధిగా పనిచేసిన మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు దళితులను కించపరిచిన చేసిన వ్యాఖ్యలు అహంకారపూరితమని, వివక్షతతో కూడుకున్నవని ఆయనపై ఎస్సీ ఎస్టీ ఎట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళితులను బేషరతగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో దగా పడిన దళితులకు వైఎస్ఆర్సిపి, న్యాయం జరిగేంత వరకు అండగా నిలుస్తుందన్నారు. జడ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో చాలామంది ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు దళిత వర్గాలను వేధిస్తున్నాయని, అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. పార్టీలు మారినా, ప్రభుత్వాలు మారినా దళితులపై దాడులు మాత్రం ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు సామాజికంగా రాజకీయంగా విద్యాపరంగా చైతన్యవంతమైన తూర్పుగోదావరి జిల్లాలో ఎమ్మెల్సీ చేసిన అప్పారావు దళితులను అంబేద్కర్ అవమానకరంగా మాట్లాడటం రాజ్యాంగాన్ని ధిక్కరించినట్లేనని ఆయనపై తప్పనిసరిగా ఎస్సీ ఎస్టీ కేసు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేయని యెడల న్యాయపరంగా ఏ స్థాయికి వరకు అయినా వెళ్లి కేసు పెట్టేలా అంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. దళితులను కించపరిచిన అప్పారావు పై సొంత తెలుగుదేశం పార్టీలోని దళిత నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. దళితుని మృతదేహాన్ని ఒక వీధిలోకి రాకుండా అడ్డుకున్న సంఘటన సిగ్గుచేటు అన్నారు. ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడిన విధంగా వైసిపి పార్టీ వారు మాట్లాడితే ఈపాటికి కేసులు పెట్టి జైలుకు పంపించేవారని అన్నారు కూటమి ప్రభుత్వంలో దళితుల ఆత్మగౌరవం, రక్షణ కోసం పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే తలారి వెంకటరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాలు నుంచి దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని ప్రధానంగా ప్రజాప్రతినిధుల పాత్ర ఎక్కువగా ఉందన్నారు, ఒక వివాదంలో పెద్దమనిషిగా ఉన్న మాజి ప్రజా ప్రతినిధి దళితులను కులం పేరుతో దూషించడం, చంపేస్తానని బెదిరించడం దాడులు చేయడం గర్హనీయం అన్నారు. మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సంచలనం కలిగించిన దళితులపై దూషణ, దాడుల సంఘటనలో మాజీ ఎమ్మెల్సీ అప్పారావును తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనలో ఆదిరెడ్డి అప్పారావుకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం షోకాజు నోటీసు ఇవ్వలేదని దళితుల రక్షణ పట్ల ఆ పార్టీ అధిష్టానానికి ఆలోచన లేదా అని ప్రశ్నించారు, దళితుడిని కొట్టి హత్యాయత్నం చేసిన ఆయనపై కేసు కట్టని పోలీస్ అధికారులు బాధితునీ పైన కేసు పెట్టడం దారుణం అన్నారు. టిడిపి దళితులు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. కేసు కట్టేంతవరకు ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. దళిత వర్గాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైసిపి శ్రేణులు నాయకులు, మహిళలు, దళిత వర్గాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
గురువారం 26 మార్చి 2026




## కేంద్ర రక్షణ శాఖామంత్రి రాజ్ నాథ్ సింగ్ తో వేమిరెడ్డి దంపతుల భేటీ


**నెల్లూరు ప్రతినిధి (మనసులో మాట )మార్చి 25:** కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ గారిని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఢిల్లీలోని కేంద్రమంత్రి కార్యాలయం లో ఆయన్ను కలిసిన వేమిరెడ్డి దంపతులు రాజ్ నాథ్ సింగ్ గారిని శాలువాతో ఘనంగా సత్కరించి శ్రీ వారి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రితో భేటీ అయ్యి వివిధ అంశాలపై చర్చించారు.


# ధాన్యానికి మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం

**- ప్రభుత్వం, రైతుల బాధలు పట్టించుకోకుండా మాటలతో కాలయాపన చేస్తుంది**

**- కూటమి పాలనలో రైతులకు మేలు జరగకపోయినా, తీవ్ర నష్టం వాటిల్లుతుందని స్పష్టం చేసిన కాకాణి**







**సర్వేపల్లి (మనసులో మాట) మార్చి 25..** ధాన్యానికి మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు "డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు.
లిశ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం, ముత్తుకూరు మండలం, బ్రహ్మదేవం గ్రామంలో బుధవారం పర్యటించిన ఆయన మాట్లాడుతూధాన్యం ధరలు రోజు రోజుకీ తగ్గుదల కనిపించడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం, రైతుల బాధలు పట్టించుకోకుండా మాటలతో కాలయాపన చేస్తుందని మండి పడ్డారు.కూటమి పాలనలో రైతులకు మేలు జరగకపోయినా, తీవ్ర నష్టం వాటిల్లుతుందని స్పష్టం చేశారు.రైతులకు యూరియా దొరక్క , సాఫీగా సాగునీరు అందక అష్ట, కష్టాలు పడి, ధాన్యం చేతికి వచ్చే సమయానికి మద్దతు ధర లేకపోవడం దారుణమన్నారు.
ప్రభుత్వం మొక్కుబడిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరచి, రైతుల నుండి ధాన్యం సేకరించకుండా చేతులెత్తేసిందన్నారు. రైతులతో కలిసి సంబంధిత కార్యాలయాలు దగ్గరకు వెళ్లి, ఒత్తిడి పెంచి ప్రభుత్వమే ధాన్యం సేకరించే విధంగా, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం లో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర లేకపోవడం, రోజు రోజుకు మరింత రేట్లు దిగజారడం రైతులకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి కూటమి ప్రభుత్వంలో అధికార పార్టీ శాసనసభ్యులే, రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇచ్చే విషయాన్ని, విస్మరించి ప్రతిపక్షంతోపాటు, అధికార పార్టీ వారు కూడా, నిరసనలు, వినతి పత్రాలు, అందించడం విడ్డూరం కూటమి ప్రభుత్వంలో అధికార పార్టీ నాయకులు, బాధ్యత తీసుకొని, రైతులకు అండగా నిలవాల్సిన పరిస్థితులలో తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తూ, ప్రభుత్వం ముందు డిమాండ్ లు పెడుతూ, నాటకాలు ఆడుతున్నారు . కూటమి ప్రభుత్వంలో శాసనసభ్యులకు రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ఒప్పించి, ధాన్యానికి మద్దతు ధర అందించాల్సిన బాధ్యత లేదా అధికార పార్టీకి చెందిన నాయకులు కూడా, ప్రతిపక్ష పార్టీల లాగా వ్యవహరిస్తూ, రైతుల పట్ల మొసలి కన్నీళ్లు కార్చడం చూసి, రైతులు అసహ్యించుకుంటున్నారు. రైతులకు యూరియా అంధక నానా కష్టాలు పడ్డారు .రైతులకు సాగునీరు సాఫీగా అందక, అనేక ఇబ్బందులకు గురయ్యారు.కూటమి పాలనలో నాయకులు అందరూ రైతులకు సాగునీరు అందించే విషయాన్ని విస్మరించి, ఇరిగేషన్ పేరిట దొంగ బిల్లులు చేసుకుంటూ కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారు. రైతులకు సాగునీరు అందకుండా మోసం చేసి , దొంగ బిల్లులు దోచుకున్న వారెవ్వరిని వదిలిపెట్టం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, దొంగ బిల్లులు పేరిట దోచుకున్న వారిని, సహకరించిన ఇరిగేషన్ అధికారులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు కనీసం మద్దతు ధర కల్పించకపోతే, రైతుల పక్షాన నిలబడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుంది. జిల్లా అధికార యంత్రాంగం వెంటనే చర్యలు చేపట్టి, రైతులకు నష్టం కలగకుండా, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ చేపట్టి, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగ, పెన్షనర్లను తీవ్రంగా నష్టపరిచిన కూటమి ప్రభుత్వం

**- వై.యస్.ఆర్.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్.ఎస్. రెడ్డి**



**పలమనేరు మార్చి 25 ( మనసులో మాట) :**కూటమి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను ఆర్థికంగా తీవ్రంగా నష్టపరిచిందని వై.ఎస్.ఆర్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్. సోమ చంద్రారెడ్డి విమర్శించారు. పి.ఆర్.సి గడువు పూర్తయి మూడు సంవత్సరాలు, ప్రభుత్వము అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు మధ్యంతర భృతి (ఐ . ఆర్) ప్రకటించలేదని పి.ఆర్.సి కమిటీని ఇంతవరకు నియమించలేదన్నారు. గతంలో పి.ఆర్.సి 1-7-2018 నుండి అమలు చేయాల్సి ఉండగా తెలుగుదేశం ప్రభుత్వమే జనవరి 2019లో ఐ.ఆర్ 20 శాతం ప్రకటించి ఏప్రిల్ 2019 నుండి అమలు అయ్యేటట్లు ఉత్తర్వులు ఇచ్చారన్నారు. తదుపరి అధికారంలోకి వచ్చిన వై.యస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆ జీవోను రద్దు చేసి 27 శాతం ఐ. ఆర్ ప్రకటించి జూలై 2019 నుండి అమలు చేశారన్నారు. అంటే పి.ఆర్.సి గడువు ముగిసిన సంవత్సరానికి ఆర్థిక ప్రయోజనం కల్పించారన్నారు. ప్రస్తుతం పి.ఆర్.సి గడువు దాటి మూడు సంవత్సరాలు అయిన ఐ. ఆర్ ప్రకటించలేదన్నారు. దీని ప్రభావం రాబోవు కాలంలో అమలు చేసే పి ఆర్ సి పై పడుతుందన్నారు. ప్రభుత్వశీ వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా ఈ సంవత్సరం జనవరి 14వ తేదీన 30 నెలల డి.ఆర్ బకాయిలు విడుదల చేశారని, అందులో 30- 40 శాతంమందికి ఇంతవరకు జమ కాలేదన్నారు. ఇంతవరకు దీనిపై సమాధానం లేదన్నారు. అదేవిధంగా పదవీ విరమణ పొందిన వారికి గ్రాట్యుటీ నిలిపివేసిన సందర్భం చరిత్రలో లేదన్నారు. అయితే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 జులై నుండి గ్రాట్యుటీ చెల్లించలేదన్నారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో ఉద్యోగ సంఘాలు సాధించింది ఒక విడత కరువు బత్యం పొందడం మాత్రమేనన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఐ ఆర్ వెంటనే ప్రకటించి పి.ఆర్.సి కమిటీని నియమించాలన్నారు. డి ఏ బకాయిలు రాని వారికి వెంటనే చెల్లించాలన్నారు. మరి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడం మానుకోవాలన్నారు. పదవ తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకనంలో మార్పులు తెచ్చి ఉపాధ్యాయులను భయాందోళనలకు గురి చేయడం తగదన్నారు. మూల్యాంకనంలో పాత విధానాన్ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## సచివాలయ ఉద్యోగిపై దాడి అమానుషం

**- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**



**పలమనేరు మార్చి 25 ( మనసులో మాట) :** తిరుపతి మున్సిపల్ పరిధిలోని ప్రకాశం రోడ్డు సచివాలయం (25/1) వార్డు అడ్మిన్ నాగార్జునపై, సీన్ ప్రింటర్స్ ఓనర్ వసంత కుమార్, అతని అనుచరులు చేసిన భౌతిక దాడిని పలమనేరు తాలూకా ఏపీఎన్జీజీవోస్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సమాఖ్య తీవ్రంగా ఖండించాయి. ఈ ఘటనపై చర్చించేందుకు స్థానిక ఎన్జీఓ హోమ్ నందు నిర్వహించిన సమావేశంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి, జిల్లా అధ్యక్షులు రమణ మాట్లాడుతూ..... రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ ఉద్యోగులు విధి నిర్వహణలో భాగంగా అనేక సర్వేలు నిర్వహిస్తూ ఇంటింటికీ తిరిగి ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. పన్ను వసూలు కోసం వెళ్లిన అధికారిపై ఇలాంటి హేయమైన దాడికి పాల్పడటం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు నిర్భయంగా తమ బాధ్యతలు నిర్వహించుకునేలా దాడికి పాల్పడిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపాలని వారు కోరారు.పలమనేరు తాలూకా ఏపీఎన్జీజీవో సంఘం అధ్యక్షులు ఆనందబాబు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగి పై దాడికి తెగబడిన సదరు యజమాని యొక్క ట్రేడ్ లైసెన్స్‌ను తక్షణమే రద్దు చేయాలని నేరస్థులను వెంటనే అరెస్ట్ చేసి చట్టం ముందు దోషిగా నిలబెట్టి తగువిధంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి చర్యలను సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీజీవోస్ నాయకులు జలంధర్ నాయుడు, దామోదర్ నాయుడు, రాజు, సభ్యులు జ్యోతిశ్వరన్, ప్రభాకర్ రెడ్డి, పుల్లరావు, కేశవ రెడ్డి, షరీఫ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో తీవ్రంగా నష్టపోయిన కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- రైస్ మిల్లర్లు డల్లార్ల మాఫియా నుండి రైతాంగాన్ని కాపాడాలి**

**- ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ షాన్వాజ్ డిమాండ్**



**నెల్లూరు ప్రతినిధి, మనసులో మాట (మార్చి 25):** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంతపేటలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ షానవాజ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యామాల మధు లు మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కురిసిన వడగళ్ల వానకు సగం జిల్లాకుపైగా కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని అంతే కాకుండా ప్రభుత్వ నిర్ణయించిన గిట్టుబాటు ధర కు మిల్లర్లు కొనక పోవడం వలన రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని ప్రధానంగా కౌలుకు తీసుకొని ఎండనక వాననక కష్టపడి పండించిన ధాన్యం చేతికి వచ్చేసరికి వ డగళ్ల వాన పడటంతో పంట తడిసిపోయి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం తక్షణం జిల్లాలో ఎంత మంది కౌలు రైతులు సాగు చేస్తున్నారు ఎంక్వయిరీ చేసి నష్టపోయిన కౌలు రైతులకు ఎకరాకు 10,000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా రైస్ మిల్లర్లు డల్లార్ల మాఫియా నుండి రైతులను ప్రభుత్వం కాపాడాలని 23 వేలకు గిట్టుబాటు ధర ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ 17000 18 వేలకు మించి కొనడం లేదని పక్క రాష్ట్రం నుంచి వచ్చి కొనడానికి ప్రయత్నం చేస్తున్న వారిని రైస్ మిల్లర్లు డల్లార్ల మాఫియా వాళ్ళను అడ్డుకొని తరిమేస్తున్నారని వీరి భారీ నుంచి జిల్లా అధికార యంత్రాంగం రైతులను కాపాడి ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరకు రైస్ మిల్లర్లు కొనే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు అదేవిధంగా కాటాలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఒక లారీ లోడు లోనే రాజుపాలెం నుంచి సంగం పోయే తలకే రెండున్నర టన్ను తేడా వచ్చిందని ఇంత మోసం జరుగుతున్న జిల్లా అధికార యంత్రాంగం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు దేశానికి అన్నం పెట్టే రైతే కన్నీరు పెడితే దేశానికి సమాజానికి మంచిది కాదని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు చొరవ చూపి అధికారులను స్థానిక కొనుగోలు కేంద్రాలకు పంపించి గిట్టుబాటు ధరకు అమ్మించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా రైతాంగాన్ని ప్రధానంగా కౌలు రైతులని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు పై కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి లీలామోహన్ నాయకులు సుబ్బరాయుడు పముజుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## కొండబిట్రగుంట లో గాలిగోపురానికి శంకుస్థాపన

**నెల్లూరు ప్రతినిధి, మనసులో మాట (మార్చి 25):** బోగోలు మండలం కొండ బిట్రగుంట శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో పడమర గాలిగోపురం నిర్మించనున్నారు. ఇందులో భాగంగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు.ముందుగా శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మరో తిరుమలగా కొండ బిట్రగుంట బిలకూట క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

## డాక్టర్ మురుగన్ కు ఆహ్వానం



**పలమనేరు మార్చి 25( మనసులోమాట) :** రూరల్ మండలంలోని కాపల్లి గ్రామంలో ముత్యాలమ్మ, గంగమ్మ తల్లి కుంభాభిషేకానికి పలమనేరు పట్టణంగంటవూర్ బీసీ కాలనీ చెందిన శ్రీ తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్, స్వర్ణ నంది అవార్డు గ్రహీత డాక్టర్ మురుగన్ కు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రూరల్ మండలంలోని కాపల్లి గ్రామంలో అతి పురాతనమైన దేవాలయం పునర్నిర్మాణంలో భాగంగా ఏప్రిల్ 1, 2,3 తేదీలలో మూడవ రోజు ముత్యాలమ్మ, గంగమ్మ తల్లి కి కుంబాభిషేకం నిర్వహించడం జరుగుతుందని ఆ కుంభాభిషేకానికి డాక్టర్ మురుగన్ ను వారు ఆహ్వానించడం జరిగిందన్నారు. వారి పిలుపుమేరకు తాను తప్పకుండా కుంభాభిషేకానికి వస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీంద్రారెడ్డి, ఈశ్వర్ రెడ్డి లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీజన వ్యాధులు సోకకుండా హోమియో మందులు పంపిణీ



**చిల్లకూరు, మనసులో మాట,మార్చ్ 25..** చిల్లకూరు మండలం పల్లమాల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం వద్ద మరియు స్థానిక రైతుల పొలాల వద్ద కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి. రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ సౌజన్యంతో సీజనల్ వ్యాధులు చూపకుండా హోమియో మందులను పంపిణీ చేశారు. పల్లమాల అంగన్వాడీ కేంద్రం వద్ద గ్రామస్తులకు విద్యార్థిని విద్యార్థిని,విద్యార్థులకు పరిశుభ్రత పాటించని కారణంగా చికెన్ ఫాక్స్ వ్యాపిస్తుందని ఈ వ్యాధి ఉధృతంగా నివారణ చర్యల్లో భాగంగా గ్రామ గ్రామాన హోమియో మందులను పంపిణీ చేస్తున్నామని ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీల మోహన్ తెలిపారు. గ్రామస్తులందరికీ మందులను స్వయంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు. లీలామోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి అంగన్వాడి కేంద్రం సిబ్బంది సుశీలమ్మ విద్యార్థులు రైతులు పాల్గొన్నారు.

## విషాదకర ఘటన వెలుగులోకి..

**అనంతపురం, (మనసులో మాట) మార్చ్ 25 :**శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణం శివరాం నగర్ లో విషాదకర ఘటన వెలుగులోకి వచ్చింది. ధర్మవరంలో మహిళ ఆత్మహత్య ఘటన స్థానికంగా కలకలం రేపింది.రైల్వే సీఐ అశోక్ కుమార్ భార్య చాముండేశ్వరి ఆత్మహత్యకు పాల్పడ్డారు. రాత్రి సమయంలో తన బెడ్రూంలో ఉరి వేసుకుని ఆమె ప్రాణాలు తీసుకున్నట్లు సమాచారం. కుటుంబ కలహాలే ఈ ఘటనకు కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది. ఈ ఘటనపై ధర్మవరం టూ టౌన్ సీఐ రెడ్డప్ప కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



## సీతారాముల విగ్రహ ప్రతిష్టతకు మాజీ ఎమ్మెల్యే కు ఆహ్వానం

**పలమనేరు మార్చి 25( మనసులో మాట):** పట్టణ సమీపంలోని బోడి రెడ్డి పల్లి గ్రామంలో శ్రీ సీతారాముల దేవాలయ విగ్రహ ప్రతిష్ట త మహా కుంబాభిషేకం సందర్భంగా పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ గ్రామస్తులు ఆహ్వానించగా ఆయనకు నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ కు పూలమాలలు వేసి సేలవ కప్పి ఘనంగా సన్మానించారు. దేవాలయ ఆచార ప్రకారం కలిసామును ఎత్తుకొని గుడిలోకి వెళ్లి అర్చకులు విగ్రహ ప్రతిష్ట చేసి అభిషేకాలు నిర్వహించినారు. అనంతరం ఆయన సీతారాముల దేవాలయ విగ్రహముల కు మొక్కులుచెల్లించుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతోమాట్లాడుతూ... బోడి రెడ్డిపల్లి గ్రామస్తులు, ప్రజల గ్రామస్తుల సహకారంతో నిర్మించిన ఆలయం ఆధ్యాత్మిక కేంద్రంగా వర్ధిల్లాలని ఆయన కోరారు. ఈ మహా పూర్ణాహుతి కుంభాభిషేకం లో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, హేమంత్, మురళీకృష్ణ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## క్షణికమైన ఆవేశంలో రైల్వే జిఆర్పి సీఐ భార్య ఆత్మహత్య

### - టూ టౌన్ సిఐ రెడ్డప్ప వెల్లడి



**ధర్మవరం మార్చి 25 (మనసులో మాట)..** పట్టణంలోని పోతుకుంట రోడ్డు శివరాం నగర్లో గల ఓ అద్దె ఇంట్లో రైల్వే జిఆర్పి సీఐ అశోక్ కుమార్ భార్య చాముండేశ్వరి(40) క్షణిక మైన ఆవేశంలో ఓ గదిలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. టూ టౌన్ సిఐ రెడ్డప్ప మాట్లాడుతూ భర్త అశోక్ కుమార్ ధర్మవరంలోని జి ఆర్ పి పోలీస్ విభాగంలో సిఐగా విధులు కొనసాగిస్తున్నారన్నారు. రోజువారి ప్రకారమే భార్యాభర్తలు చిన్న సమస్యలతో గొడవపడ్డారు. క్షణిక మైన ఆవేశంలో ఉరి వేసుకుని మృతి చెందిందని తెలిపారు. బుధవారం ఉదయమే భర్త అశోక్ కుమార్ భార్య కనపడకపోవడంతో రెండవ గదిలో తలుపు తెరిచి చూడగా ఉరివేసుకున్న దృశ్యం కనబడుతుంది. దీంతో వెనివెంటనే భార్య తల్లిదండ్రులకు బంధువులకు భర్త అశోక్ కుమార్ సమాచారాన్ని అందించారు. తదుపరి టూ టౌన్ పోలీసులు కూడా సమాచారం అందించడంతో, టూ టౌన్ సీఐ రెడ్డప్ప సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతురాలి అన్న శివకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ రెడ్డప్ప తెలిపారు. కేసులో కూడా తమ చెల్లెలు క్షణికమైన ఆవేశంలో మృతి చెందినట్లు ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మృతురాలికి ఒక కుమార్తె, ఒక కుమారుడు కలరు. వీరు ఇంటర్మీడియట్ చదువుతున్నట్టు తెలిపారు. పది సంవత్సరాల క్రితమే మృతురాలికి ఆరోగ్య విషయమై ఒక ఆపరేషన్ కూడా చేయడం జరిగిందని వారు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి కు సన్మానం

### రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి



**ధర్మవరం మార్చి 25 (మనసులో మాట)..** రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా నీల కాంటాపురం తిప్పేస్వామి ఎన్నికైన సందర్భంగా ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి కలిసి ఘనంగా సత్కరించారు. ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు నీలకంఠాపురం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం స్టేట్ ఎస్సీ సెల్ కార్యదర్శి ఎమ్.చౌడప్ప, స్టేట్ ఎస్టీ సెల్ జాయింట్ సెక్రెటరీ దేవరకొండ రమేష్,ధర్మవరం పట్టణ ఎస్.ఎస్సి సెల్ అధ్యక్షులు నరసింహులు, సాకే రాంగోపాల్ రామాంజనేయులు,మడకశిర తాలూకా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు నరసింహ,ధర్మవరం ఎక్స్ కౌన్సిలర్ గజ్జల శివ, 19వ వార్డు ఇన్చార్జ్ కృష్ణమూర్తి, మడకశిర పట్టణ ఎస్సీ సెల్ నాయకులు నరసింహులు, గ్రామపంచాయతీ ఉపాధ్యక్షులు ఓబులేష్, గౌడన్నహల్లి జి.ఆర్ నారాయణ రైతు విభాగ అధ్యక్షులు, వైయస్ వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముందస్తు అడ్మిషన్ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న

# విద్యాసంస్థల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి




**కడప, (మనసులో మాట) మార్చ్ 25 :** ముందస్తు అడ్మిషన్ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న విద్యాసంస్థల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలనీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జాల సుమంత్, వీరపోగు రవి అన్నారు. కడప జిల్లాలోని ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బుధవారం కడప నగరంలోని వారి కార్యాలయం లో విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జాల సుమంత్,వీరపోగు రవి అన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు ముగిసకముందే కడప జిల్లాలో అక్రమ ముందస్తు అడ్మిషన్లు చేయడం దుర్మార్గమని వారన్నారు. విద్యా సంవత్సరం పూర్తికాకముందే విచ్చలవిడిగా అడ్మిషన్లు చేస్తుంటే జిల్లా విద్యాశాఖ అధికారులు చూస్తూ వారిపై చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ముఖ్యంగా కార్పొరేట్ విద్యా సంస్థలు శ్రీ చైతన్య, నారాయణ, బాష్యం, NRI, విద్యాసంస్థలు అడ్మిషన్లు టార్గెట్ పేరుతో విచ్చలవిడిగా చేస్తున్న యాజమాన్యం పై అధికారులు చర్యలు తీసుకోవట్లేదు అర్థం కావట్లేదని వారు అన్నారు. చదువు పేరుతో ఇలా అక్రమంగా ఫీజులు వసూలు చేసే విద్యాసంస్థలపై జిల్లా కలెక్టర్ గారు మరియు జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ ఈ సమావేశం లో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దు రాహుల్, నగర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి..

### - సిపిఎం పార్టీ నాయకులు



**ధర్మవరం మార్చి 25 (మనసులో మాట)..** ఇటీవల వడగండ్ల వాన నువ్వు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం రైతు సంగం ఆధ్వర్యంలో అరటి తోటను సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా జంగాలపల్లి పెద్దన్న ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మల్కాపురం గ్రామంలో నాగిరెడ్డి రైతు మూడు ఎకరాల అరటి తోటను సాగు చేయడం జరిగినదని ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాల కారణంగా అరటి తోట పూర్తిగా ధ్వంసం అయినదని తెలిపారు

ముఖ్యంగా పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ప్రధానంగా ఇరాన్ ఇజ్రాయిల్ అమెరికా మధ్యలో జరుగుతున్న యుద్ధం కారణంగా రైతు పండించిన పంటకు ధర పూర్తిగా పడిపోయినదని తెలిపారు. ప్రస్తుతం అరటి కేజీ కేవలం రెండు రూపాయలు మూడు రూపాయలు తో వ్యాపారస్తులు అడుగుతున్నారని కనీసం ఆ పంటను కొనడానికి ఏ ఒక్కరు కూడా ముందుకు రాలేదని తెలిపారు. రైతు మూడు ఎకరాల పండించిన పంటకు దాదాపుగా 5 లక్షల వరకు ఖర్చు వచ్చినదని, యుద్ధం కారణంగా రైతు పూర్తిగా నష్టాలు ఊబిలో కూరుకుపోయినదని తెలిపారు. రైతు పండించిన పంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకునే పరిస్థితిలో లేదని రైతుల కర్మకు ప్రభుత్వ వదిలేసినదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని రాష్ట్రవ్యాప్తంగా రైతులు పండించిన అరటి పంటను ప్రభుత్వ పాఠశాలలకు అంగన్వాడి పాఠశాలలకు ప్రభుత్వం కొనుగోలు చేసి సప్లై చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అనేక ప్రాంతాలలో అరటి పంటలను గిట్టుబాటు ధరలు లేక తోటలోనే వదిలివేయడం జరిగినదని కావున ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు వెంటనే కల్పించాలని తెలిపారు. అంతేకాకుండా ముఖ్యంగా మార్కెట్ సౌకర్యాన్ని కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోకపోతే ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ హెచ్ భాష ఏపీ రైతు సంఘం సంఘ జిల్లా ఉపాధ్యక్షులు ఏ మారుతి రమణ జె.వి వెంకటస్వామి పాల్గొన్నారు.

### వీఎస్‌యూ వసతి గృహంలో

# వీసీ ఆకస్మిక తనిఖీ

### - విద్యార్థులతో కలిసి అల్పాహారం



**సర్వేపల్లి (మనసులో మాట) మార్చి 25:** విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు బుధవారం యూనివర్సిటీలోని పురుషుల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని వంటశాల, స్టోర్ రూమ్ మరియు పరిసరాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.

**ఆహార నాణ్యత పరిశీలన:** వంట గదిలో ఆహార పదార్థాల తయారీ విధానాన్ని, మెనూ అమలును వీసీ స్వయంగా పర్యవేక్షించారు.

**విద్యార్థులతో ముఖాముఖి:** స్వయంగా విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన ఆయన, భోజన నాణ్యత మరియు వసతులపై విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.

**శుభ్రతపై ఆదేశాలు:** వసతి గృహాలలో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని, విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యత అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ, "విద్యార్థుల ఆరోగ్యం బాగుంటేనే వారు చదువుపై దృష్టి సారించగలరు. వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు. భోజనం లేదా వసతులకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే నిస్సంకోచంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ పర్యటనలో విశ్వవిద్యాలయ అధికారులు, వసతి గృహ నిర్వాహకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



### పలమనేరు మున్సిపాలిటీలో

# బహిరంగ వేళం

**పలమనేరు మార్చి 25( మనసులో మాట) :** పలమనేరు పురపాలక సంఘమునకు సంబంధించిన లీజులు ఆర్థిక నెంబర్2026-27 నాకు 1-4-2026 నుండి31-3-2027 వరకు కేటాయించుటకు మార్చ్ 25వ తేదీ ఉదయం 11 గంటలకు పలమనేరు పురపాలక కార్యాలయం నందు బహిరంగ వేళము నిర్వహించడం జరిగింది. ఈ బహిరంగ వేలంలో హెచ్ పాట పాడిన వివరాలు: వారపు సంత 13,92400 సి శ్రీనివాసులు 1416000, దినసరి కూరగాయల మార్కెట్ 21,51,140,సి. జానకిరామ్21,59,000,చింత చెట్ల పలసాయము, బొమ్మి దొడ్డి చెరువు 1,78,180, ఏఎస్ తులసి కుమార్ 1,89,980, నీళ్ల కుంట చెరువు ఎం. మార్ కొండయ్య,25,370, సుబ్బరాయ కుంట చెరువు ఏఎస్ తులసి కుమార్ 30,680, వడ్డీ వాని కుంట( ఏలిన స్కూల్ వెనుక వైపు ) ఏఎస్ తులసి కుమార్ 35,400, బసిరెడ్డి చెరువు గబ్బిళ్ళకోటూరు ఎం నరసింహులు 28,910, కొత్తచెరువు కంపోస్ట్ యార్డ్ ఎస్ లలిత25,370, గెజిట్ నెంబర్ 73/2026 ప్రకారం పై తెలిపిన వారు వేలం పాటలో పాడి దక్కించుకోవడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు.

## విక్రమ సింహపురి వర్సిటీ పరిధిలో 24 నుంచి ప్రారంభమైన బి.ఈడి, బి.పి.ఈడి పరీక్షలు

**సర్వేపల్లి (మనసులో మాట) మార్చి 25:** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల పరిధిలో బి.పి.ఈడి మరియు బి.ఈడి కోర్సుల సెమిస్టర్ పరీక్షలు మంగళవారం నుంచి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. కొనసాగుతున్న సెమిస్టర్ పరీక్షలు ప్రస్తుతం జరుగుతున్న ఈ పరీక్షల్లో భాగంగా: ఉదయం జరిగిన 4వ సెమిస్టర్ బి.ఈడి మరియు 4వ సెమిస్టర్ బి.పి.ఈడి పరీక్షలకు మొత్తం 1242 విద్యార్థులు కాగా 1198 మంది హాజరు కాగా 44 మంది గైహాజరు అయినారు.మధ్యాహ్నం జరిగిన బి.ఈడి 1వ సెమిస్టరు పరీక్షలకు మొత్తం 1349 విద్యార్థులకు గాను 1279 మంది హాజరు కాగా 70 మంది గైహాజరు అయినారు. V. R. I. P. S నందు ఒక విద్యార్థి డీబార్ అయినారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు.

### గ్రామ పంచాయితీల

# పరిశుభ్రత మా లక్ష్యం..

### - ఎన్డీఏ నాయకులు




**ధర్మవరం మార్చి 25 (మనసులో మాట)..** మండల పరిధిలోని 20 గ్రామపంచాయతీలలో పరిశుభ్రతగా ఉండుటే మా లక్ష్యము అని ఎన్డీఏ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు, శాంతిరెడ్డి శ్రీనివాసులు, మహేష్ చేతుల మీదుగా 20 గ్రామ పంచాయతీలకు తోపుడుబండ్లను, తడి చెత్త, పొడి చెత్త వేరుగా వేసేందుకు ప్లాస్టిక్ డ్రమ్ములను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ పరిశుభ్రత ఉండేవిధంగా అధికారులు, సచివాలయ ఉద్యోగులు కృషి చేయాలని తెలిపారు. పరిశుభ్రత విషయంలో కూడా గ్రామ ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. పరిశుభ్రత ఉంటే అనారోగ్యం దరి చేరదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశు, ఏవో అబ్దుల్ నబీ, డిప్యూటీ ఎంపీడీవో సేక్షావలి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పలమనేరు మాజీ ఎమ్మెల్యే టిసి రాజన్ చిత్రపటానికి నివాళులు



పలమనేరు మార్చి 25 ( మనసులో మాట): ఇటీవల స్వర్గస్తులైన పలమనేరు మాజీ ఎమ్మెల్యే టిసి రాజన్( 104) సంవత్సరాలు గారి చిత్రపటానికి పూలమాలలు వేసిన పలమనేరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎన్. వెంకటే గౌడ నివాళులు అర్పించాలి. అనంతరం వారి కుటుంబీకులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలోచెంగారెడ్డి, గిరి రాజారెడ్డి, చంద్రన్న, ప్రహల్లాద, శ్రీరాములు రెడ్డి, హేమంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## రహదారుల దుస్థితిపై పరిటాల శ్రీరామ్ స్పందన

**ధర్మవరం మండల వ్యాప్తంగా దెబ్బతిన్న రోడ్లను వెంటనే పునరుద్ధించండి.**

**ధర్మవరం, మార్చి 25 (మనసులో మాట)..** ధర్మవరం మండలం ఏలుకుంట్ల--మారాల మరియు ఏలుకుంట్ల--సిద్ధరాంపురం మామిడి తోటల ప్రాంతంలో రహదారి దుస్థితిపై ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ స్పందించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ ఫోన్ లో పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డి ఈ పాండు రంగారెడ్డితో మాట్లాడీ రహదారి గురించి చర్చించారు. అనేక సార్లు టిడిపి నేతలు మీ దగ్గరికి వచ్చారని ఆలస్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా పంచాయత్ రాజ్ డీ.ఈ మాట్లాడుతూ ఇప్పటికే మారాల--సిద్ధరాంపురం రోడ్ల వర్క్ ఎస్టిమేట్లు వేయించామని వెంటనే రోడ్లు నిర్మించేందుకు ప్రతిపాదన సిద్ధం చేస్తామని తెలిపారు. వీటితోపాటు మండలంలో పలు రోడ్ల ఎస్టిమేషన్లను సిద్ధం చేశామని వెంటనే పనులు ప్రారంభిస్తామని పరిటాల శ్రీరామ్ కు తెలియజేశారు.

## ఇండస్ట్రియల్ హబ్ గా ఆంధ్రప్రదేశ్

- 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం
- అర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు రాష్ట్రానికి వరం....
- టిడిపి జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి
- అర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రంలో ఏర్పాటు కావడం హర్ష దాయకం




**కడప, మార్చి 25 (మనసులో మాట)..** కూటమి పారిశ్రామిక విధానాలు ఎపి అభివృద్ధికి కొత్త బాటలు వేస్తున్నాయి. భారీ పరిశ్రమలు ఏర్పాటు ద్వారా లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ప్రపంచ స్థాయి కంపెనీలు రాష్ట్రానికి రావడం శుభపరిణామం. 20 లక్ష్యల ఉద్యోగాల కల్పనలో భాగంగా స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు మంత్రి నారా లోకేష్ చేసిన కృషి అభినందనీయం. ప్లాంట్ ఏర్పాటు వల్ల ప్రత్యక్ష, పరోక్ష్యంగా లక్ష ఉద్యోగాలు లభిస్తాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు, పెట్టుబడుల ఆకర్షణకు విశేష ప్రాధాన్యం ఇస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి వల్ల స్టీల్ ప్లాంట్ శంఖస్థాపన జరిగితే... మాజీ ముక్యమంత్రి జగన్, మాజీ మంత్రి అమర్నాథ్ లు తమ క్రెడిట్ గా చెప్పుకోవడం సిగ్గుచేటు. పెట్టుబడి దారుల్లో నమ్మకాన్ని కల్పించి రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. వైకాపా హయాంలో రాష్ట్రం నుండి పరిశ్రమలు తరలిపోయిన సంగతి ప్రజలకు తెలుసు. వైకాపా నేతలు తమ క్రెడిట్ గా ప్రచారం చేసుకోవడాన్ని ప్రజలు అసహ్యంచుకుంటున్నారు. కూటమి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. జగన్, వైకాపా నేతల కల్లిబొల్లి మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు.

**బత్తలపల్లిలో ఏసీ జన సంఘం ఆధ్వర్యంలో**

## ఎఫ్‌సీఆర్ఏ రిన్యూవల్ విజయోత్సవ ర్యాలీ




**బత్తలపల్లి, మార్చి 25 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి మండల కేంద్రంలో ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షుడు దాసగానపల్లి కుళ్లాయప్ప ఆధ్వర్యంలో ఎఫ్‌సీఆర్ఏ (ఖీజ=ూ) రిన్యూవల్ సందర్భంగా విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ముందుగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సమాధి వద్ద ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఫాదర్ ఫెర్రర్ ఘాట్ నుంచి ప్రారంభమైన ర్యాలీ, ఆర్డిటి ఆసుపత్రి మీదుగా బత్తలపల్లి సర్కిల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా దాసగానపల్లి కుళ్లాయప్ప మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ రిన్యూవల్ మంజూరు చేయడం ఆనందకర విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ర్యాలీ అనంతరం ఆర్డిటి ఆసుపత్రి వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ విజయోత్సవ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ జన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఐతీ.దాసగానిపల్లి కుళ్ళాయప్ప, ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఇంచార్జ్ మాల్యవంతం రాంప్రసాద్, ఆంధ్రా కర్ణాటక స్టేట్ ఇంచార్జ్ సాకే కుళ్ళాయప్ప, ఎస్సీ జన సంఘం రాష్ట కార్యదర్శి నిడిగల్లు ధను, బీఎస్పీ పార్టీ ధర్మవరం ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్, జై భీమ్ రావ్ భారత్ పార్టీ అనంతపూర్ జిల్లా అధ్యక్షులు గట్టు రామాంజినేయులు, టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ కేశగాళ్ళ శ్రీనివాసులు, టిడిపి బత్తలపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎ చంద్రశేఖర్, బీజేపీ బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, బీజేపీ ధర్మవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంక నాగార్జున, బీజేపీ సింగిల్ విండో డైరెక్టర్ అనుగుత్తి రమణ, జనసేన పార్టీ బత్తలపల్లి మండల కన్వీనర్ పురంశెట్టి రవి, రైతు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నాగభూషణ్, దళిత హక్కుల పోరాట సమితి సత్య సాయి జిల్లా అధ్యక్షులు సాకే, రామకృష్ణయ్యా, బీజేపీ నాయకుడు వెంకట చౌదరి ( పిల్ల చౌదరి ) కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్ర నాయుడు, బత్తలపల్లి మండల ఓబీసీ మండల అధ్యక్షులు గురు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి కప్పల సుదర్శన్, ఎస్సీ జన సంఘం ధర్మవరం ఇంచార్జ్ శీన, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షురాలు కాంతమ్మ, ఎస్సీ జన సంఘం బత్తలపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఓబులయ్య, ఎస్సీ జన సంఘం అనంతపూర్ జిల్లా ఇంచార్జ్ మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## తూకాల్లో తేడాలు ఉంటే కఠిన చర్యలు



**పలమనేరు మార్చ్ 25 ( మనసులో మాట):** నియోజకవర్గంలోని వీకోట మార్కెట్లో రైతుల ఉత్పత్తులను కొలిచే తూకాలలో తేడాలుంటే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని తిరుపతి లీగల్ మెటాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ స్వామి హెచ్చరించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వీకోటకు చేరుకున్న తూనికలు కొలతలు శాఖ అధికారులు వీకోట మార్కెట్లోని కి చేరుకుని అక్కడ ట్రేడర్లు వినియోగించే స్కేల్ లను బయటకు తీసుకువచ్చి వారు తీసుకెళ్లిన నిర్ణీత బరువులను రైతుల ఎదుట పరిశీలించారు. తూకాల్లో ఏమాత్రం తేడాలు ఉన్నట్లు తమ దృష్టికి రాలేదన్నారు. ప్రతియటా తూనికలు కొలతలు శాఖ అధికారులచే తమ కేర్లను పరిశీలించుకుని సీల్ వేయించుకుంటామని వ్యాపారుల అధికారులకు తెలిపారు. అధికారులు వస్తున్నారు అన్న ముందస్తు సమాచారంతో అందరూ వారి స్కేలను సరి చేసుకున్నారని అయితే రైతుల ఉత్పత్తులను కొలిచేందుకు వారి వద్ద వేరే యంత్రాలు ఉంటాయని కొందరు అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై ఆకస్మికంగా తనిఖీలు చేసి అలా తేడాలు ఉంటే కచ్చితంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా చిత్తూరు వ్యవసాయ శాఖ ఏడి పరమేశ్వరం నేతృత్వంలో అధికారులు ఫిర్యాదు పై వచ్చిన అన్ని అంశాలను పరిశీలించారు. మార్కెట్లో కచ్చితంగా అనాలుగు శాతం మేరకు కమిషన్ను వసూలు చేయాలని, ప్రభుత్వం నిర్ణయించిన 15 కిలోల బాక్స్ కొలతలకు వినియోగించాలని, ట్రూ కాల్లో ఏదైనా తేడాలు ఉంటే కట్టని చర్యలు తప్పవని ఆయన ట్రేడర్లకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు వీకోటలో చోటు చేసుకున్న అంశాలను నివేదికగా తయారుచేసి జిల్లా ఉన్నతాధికారులకు పంపి బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పలమనేరు ఏఎంసీ కార్యదర్శి సంజీవ్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విక్రమసింహపురి యూనివర్సిటీలో బస్ స్టాప్ నిర్మాణానికి శంకుస్థాపన





**సర్వేపల్లి (మనసులో మాట) మార్చి 25:** విద్యార్థుల సౌకర్యార్థం స్థానిక విక్రమసింహపురి యూనివర్సిటీ ప్రాంగణం ముందు నూతనంగా నిర్మించనున్న బస్ స్టాప్‌కు బుధవారం ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం చొరవతో నిర్వహించారు. యూనివర్సిటీ యాజమాన్యం చేసిన విజ్ఞప్తి మేరకు, చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ (పెళ్లకూరు) ఈ బస్ స్టాప్ నిర్మాణ బాధ్యతను స్వీకరించింది. ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ చాగణం గౌరీశంకర్ ఆధ్వర్యంలో వర్సిటీ క్యాంపస్ వద్ద భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, ట్రస్ట్ సీఈఓ పెనుబల్లి సీతారామ నాయుడు హాజరయ్యారు. వీరితో పాటు రిజిస్ట్రార్ డాక్టర్ సునీత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయశంకర్,డా పి. చెంచు రెడ్డి, ఎన్ఎస్ఎస్ సిబ్బంది మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ, విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సామాజిక బాధ్యతతో ముందుకొచ్చిన ట్రస్ట్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ బస్ స్టాప్ నిర్మాణం పూర్తయ్యిన తరువాత దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు.



**రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణంపై సమగ్ర చర్చ జరిపి అభివృద్ధితో పాటు**

## అందరికి మంచి చేసేలా నిర్ణయం

**- అధికారులు బాధితులతో కీలక చర్చలు చేసిన రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**రాజంపేట, మార్చి 25 (మనసులో మాట)..** రాజంపేట రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు ఉంటాయని రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం నాడు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు రెవిన్యూ,ఆర్ అండ్ బీ రైల్వే,మున్సిపల్ అధికారులతో పాటు అండర్ బ్రిడ్జి వలన నష్టపోయే గృహ మరియు దుకాణదారులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రాజంపేటకు రైల్వే అండర్ బ్రిడ్జి ఎంతో ముఖ్యమని,అలాగే నష్టపోయే బాధితులను ఆదుకోవడం కూడా తమకు చాలా ముఖ్యమని,కాబట్టి నష్టపోయే ఇలా యజమానులకు నష్టపరిహారం అందిస్తూనే దుకాణదారులకు మున్సిపల్ పరిధిలోని స్థలాలలో ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు, అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు అందరికీ న్యాయం చేస్తామని చమర్తి జగన్ మోహన్ రాజు గారు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ భావన ఐఏఎస్ గారు మాట్లాడుతూ వెంటనే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కావలసిన ఎస్టిమేట్లు,అలాగే నష్టపోయే వారి జాబితాను తయారుచేసి వారికి అందించే నష్టపరిహారం వివరాలను,విధి విధానాలను తయారుచేసి నివేదికను అందజేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, ఆర్ యు బి బాధితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పొదలకూరులో మహిళా దుకాణదారులు అప్రమత్తంగా ఉండాలి...

**- పొదలకూరు సిఐ గుత్తి వెంకట్రావు..**




సర్వేపల్లి మనసులో మాట ( మార్చి25)పొదలకూరు సర్కిల్ పరిధిలో ఒంటరిగా దుకాణాలు నిర్వహించే మహిళలు అనుమానాస్పద, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పొదలకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గుత్తి వెంకట్రావు సూచించారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇటీవల బంగారం ధర పెరిగిన నేపథ్యంలో జరుగుతున్న చోరీలు, మోసాల నేపథ్యంలో జాగ్రత్తలు తప్పనిసరన్నారు.మహిళలు ముఖ్యంగా బంగారు ఆభరణాలు ధరించి, వ్యాపారం నిర్వహించే సమయంలో అనుమానాస్పద వ్యక్తులను గమనించాలన్నారు. దుకాణాల్లో గల్లా పెట్టెలకు ఎల్లప్పుడూ తాళాలు వేసి ఉంచాలని, రాత్రి వేళల్లో నగదు నిల్వ చేయకూడదని హెచ్చరించారు.అలాగే చిన్నపిల్లల భద్రతపై కూడా దృష్టి సారించాలన్నారు.సెలవుల సమయంలో పిల్లల కదలికలపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని, చెరువులు, బావుల వద్ద ఈతలకు పంపకూడదని సూచించారు. విద్యార్థులు సోషల్ మీడియాకు బానిసలుగా మారకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టగలమని, ఎటువంటి అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే సెల్ నెం..9440700006 కు,పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గుర్తు తెలియని వ్యక్తి రైలు నుండి జారిపడి మృతి



గుర్తు తెలియని వ్యక్తి రైలు బండి నుండి జారిపడి మృతి చెందాడు ఈ ఘటన గన్నవరం నూజివీడు రైల్వేస్టేషన్లో మధ్య బుధవారం చోటు చేసుకుంది మృతిని వయసు 65 ఉంటుందని, ఒంటిపై బొల్లి మచ్చలు ఉన్నాయని రైల్వే పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు. జిఆర్పిఎస్ఐ దానం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
బుధవారం 25 మార్చి 2026


# కవిత పార్టీకి ముహూర్తం ఖరారు

### 27న శ్రీరామనవమి రోజు పార్టీ పేరు ప్రకటన



**హైదరాబాద్,మార్చి 25:** తెలంగాణ జాగ్రుతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈనెల 27న శ్రీరామనవమి రోజు పార్టీకి సంబంధించిన అధికారిక ప్రకటన చేసే అవకాశముందని సమాచారం. శ్రీరామనవమి రోజు ఉదయం 8 గంటలకు కొత్త పార్టీ ఏర్పాటు తేదీని ప్రకటించే అవకాశం ఉందని తెలంగాణ జాగృతి వర్గాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన ముఖ్య అంశాలు వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తన మెట్టినిల్లు నుంచి పార్టీ సింబల్, విధివిధానాలు ప్రకటించే అవకాశం ఉందని జాగృతి వర్గాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా, కవిత తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని కూడా ఇదే సందర్భంలో వెల్లడించవచ్చని చర్చ జరుగుతోంది.



# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

### అసంపూర్తిగా ఉన్నవాటిని పూర్తి చేస్తాం


### స్వాధీనం చేసుకోని ఇళ్లకు కొత్తవారికి కేటాయిస్తాం

### ఇందిరమ్మ ఇళ్లపై అసెంబ్లీలో చర్చలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, మార్చి 25:** రాష్ట్రంలో పేదలకు గృహ సదుపాయం కల్పించడమే లక్ష్యంగా 'ఇందిరమ్మ ఇళ్లు' పథకాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వాలు ప్రారంభించి అసంపూర్తిగా వదిలిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడంపై ప్రస్తుత ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. శాసనసభలో గృహ నిర్మాణంపై జరిగిన చర్చలో మంత్రి మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకం ద్వారా భారీ స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టిందని, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సుమారు 21 లక్షల ఇళ్లు నిర్మించారని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో గత ప్రభుత్వం అనుమతించిన లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అనేక పనులు ఇంకా పూర్తి కాలేదని మంత్రి వెల్లడించారు. సుమారు 70 వేల ఇళ్లలో చిన్నపాటి పనులు పెండింగ్‌లో ఉండగా, మరో 26 వేల ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. ఈ ఇళ్లను పూర్తిచేయడానికి చర్యలు చేపట్టామని చెప్పారు. ఇప్పటికే కేటాయించిన ఇళ్లలో 12 వేల ఇళ్లు లబ్ధిదారులు స్వాధీనం చేసుకోలేదని, వారికి మూడు నెలల గడువు ఇచ్చి నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. అందులో 6 వేల మంది ఇళ్లను స్వీకరించగా, మిగిలిన ఇళ్లను అర్హులైన కొత్త లబ్ధిదారులకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. పూర్తి కాకుండా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఖర్చు ఎంతైనా పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే ఇప్పటివరకు కేటాయించని ఇళ్లను త్వరలో పేదలకు అందజేస్తామని తెలిపారు. 99 రోజుల ప్రణాళికలో పూర్తయిన ఇళ్లను కూడా త్వరలో పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, పూర్తయిన ఇళ్లను త్వరగా లబ్ధిదారులకు అందజేయాలని, నాసిరకంగా ఉన్న ఇళ్లను మరమ్మతులు చేసి ఉపయోగంలోకి తేవాలని సూచించారు. ప్రభుత్వం పారదర్శకంగా అర్హులకు ఇళ్లు కేటాయించాలని కోరారు.

# పార్టీ మారలేదన్న ఎమ్మెల్యేల కేసు

### స్పీకర్‌తో సహా ఏడుగురికి హైకోర్టు నోటీసులు



**హైదరాబాద్, మార్చి 25:** పార్టీ మారలేదన్న ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు బుధవారం నోటీసులు జారీ చేసింది. అలాగే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు సైతం కోర్టు నోటీసులు ఇచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని ఇటీవల అసెంబ్లీ స్పీకర్ తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో స్పీకర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై ఈ రోజు విచారణ జరిగింది. దాంతో కౌంటర్ దాఖలు చేయాలంటూ ఎమ్మెల్యేలతోపాటు స్పీకర్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. నోటీసులు జారీ చేసిన జాబితాలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ, కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, పోచారం శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్ రావు ఉన్నారు. ఏప్రిల్ 16వ తేదీ ఈ కేసు విచారణను వాయిదా వేసింది.



# పెట్రోల్, గ్యాస్ కొరత లేదు

## అపోహలు, వదంతులు నమ్మవద్దని విజ్ఞప్తి

- అమ్రాబాద్ గిరిజనులకు పూర్తి అండ
- వారికి ప్రత్యామ్నాయ కాలనీ నిర్మాణం
- ఒక్కో కుటుంబానికి 15లక్షల పరిహారం
- పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.



**హైదరాబాద్, మార్చి 25:** హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శాసనమండలి సమావేశపు హాలులో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు తో కలిసి గ్యాస్, పెట్రోల్ సరఫరాలను సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెట్రోల్, గ్యాస్ నిల్వలు, పంపిణీలో ఎటువంటి ఇబ్బంది లేదని భట్టి విక్ర మార్క పేర్కొన్నారు. అపోహలు కలిగించే మాధ్యమాల కథనాలతో ఆందోళన చెందవద్దని వినియోగదా రులకు సూచించారు. రెగ్యులర్‌గా కొనుగోలు చే సే దాని కంటే, ఎక్కువగా కొని నిల్వ చేయవద్దని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. బంకుల వద్దకు వచ్చే చివరి వాహనదాదారునికి కూడా పెట్రోల్, గ్యాస్ దొరుకుతుందనే మొదటి పేజీ తరువాయి

భరోసా కల్పించాలని అధికారులు, ఏజెన్సీ లను ఆదేశించారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచుటకు రెగ్యులర్ గా ప్రెస్ బ్రీఫింగ్స్ ఇవ్వాలని సూచించారు. బ్లాక్ మార్కెట్ చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించారు. పెట్రోల్, గ్యాస్ ఏజెన్సీ లకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందనే వార్తల నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంధన కొరత లేదని, అవసరానికి సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు. రెండు నెలలకు సరిపడా పెట్రోల్, డీజిల్ స్టాక్ రాష్ట్రంలో ఉందని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తోందని, అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. సివిల్ సప్లై శాఖ మొత్తం పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని తెలిపారు. ప్రజలు రూమర్స్, ఫేక్ న్యూస్‌ను నమ్మవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. ముఖ్యంగా డ్రమ్స్, కంటైనర్లలో పెద్ద ఎత్తున ఇంధనం నిల్వ చేయడం చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంధన డిమాండ్ సుమారు 25 శాతం పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 1200 ట్యాంకర్ల ద్వారా సరఫరా జరుగుతోందని చెప్పారు. పెట్రోల్ బంక్‌లు అనవసరంగా మూసివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అహ్మదాబాద్, సూరత్, నాగపూర్, చెన్నై వంటి నగరాల్లో కూడా ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే బంక్‌లకు ఎలాంటి క్రెడిట్ సమస్యలు లేవని, సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, కమిషనర్ కర్ణన్, పోలీసు కమిషనర్లు సజ్జనార్, సుధీర్ బాబు, ఆయిల్ కంపెనీల ఏజెన్సీల ప్రతినిధులు, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి

గ్రీన్ ఎనర్జీని రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలన్న ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకొని సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయాలన్న ఆలోచనను ప్రభుత్వం పరిశీలన చేస్తుందని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో గృహ ఉపయోగ, వ్యవసాయ రంగానికి సంబంధించి 81 గ్రామాల్లో ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తి పక్రియను చేపడుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో భాగంగా 38,216 గ్రామాలు, 16,078 వ్యవసాయ పంప్ సెట్ లకు సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. గృహ ఉపయోగ రూఫ్ టాప్ సోలార్ కింద పీఎం సూర్యగర్ ప్రభుత్వ బిజిలీ కింద 40, 349 గృహాల్లో టు కే సామర్థ్యం రూట్ ఆఫ్ సోలార్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు వ్యవసాయ సేవలు కింద పీఎం కుసుమ్ కాంపోనెంట్ సి కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా 16,708 వ్యవసాయ సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

### 4 పేజీల రాజీనామా లేఖ విడుదల

- పదేళ్లుగా అవమానాలు భరించాక కూడా.. పట్టించుకోరా
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్న భావనే లేదు
- ఇక రేవంత్ రెడ్డిపైనే తన పోరాటం అన్న జీవన్ రెడ్డి



**జగిత్యాల, మార్చి 25:** కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడానికే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి సిద్దంగా లేరు. ఈ క్రమంలో రాజీనామాపై మరోసారి స్పందించారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణ కాంగ్రెస్ నడుస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న సంతోషం లేకుండా చేశారని మండిపడ్డారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాలుగు పేజీల రాజీనామా లేఖను కార్యకర్తల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తానంటూ శపథం చేశారు. తనను నమ్ముకున్న అనుచరులకి పదవులు రాకపోతే పార్టీలో కొనసాగడం అవసరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ న్యాయవాదుల నియామకంలోనూ తాను న్యాయవాదిని అయినా పట్టించు కోలేదన్నారు. గత పదేళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలని హింసించి కొట్టించినవారిని గద్దెనెక్కిస్తే ఎలా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం మాది అన్న ఫీలింగ్ మావారికి లేదని.. గాంధీభవన్‌లో ఫిరాయింపుల ఎమ్మెల్యే ఉంటే సమావేశంలో ఎలా పాల్గొంటారన్నారు. రాహుల్ గాంధీ ఫాంచ్ న్యాయ్ అని రాజ్యాంగం పట్టుకొని తిరుగుతే ఇక్కడ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నారన్నారు. ఈ వయస్సులో నేను పార్టీ మారి ఎం చేస్తాను. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో తలదూర్చితే నేను ఎలా భరిస్తాను. నేను ఇరవై మాసాలు ఓపిక పట్టాను. కాంగ్రెస్ పార్టీలో నన్ను అడుక్కునే స్థాయికి పట్టుకొచ్చారు. మీనాక్షి నటరాజన్ ఎనభై శాతం సీట్లు నాకే ఇస్తామని మాట ఇచ్చారు.. ఆ మాట పట్టించుకోలేదు. నాకు టికెట్లు ఇవ్వాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎలా చెబుతాడు. పదవులు కావాలనుకుంటే నేను బీఆర్ఎస్‌లోకి వెళ్లేవాడిని. పీసీసీ అధ్యక్షుడు కావాల్సి నోడిని నా హక్కుల కొసం పోరాటం చేసే పరిస్థితి వచ్చింది. జీవన్ రెడ్డి అణగదొక్కాలన్నదే మీ ఆలోచన. చంద్రబాబు, కేసీఆర్‌ల మీద పోరాటం చేశాను.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తాను. అడుగులకి మడగులు ఒత్తేటోళ్ళే మీకు కావాలా? రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా నడిచే వాణ్ని అణగదొక్కారు. బతకవచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం సపహాదారుడా? పోచారం ఇప్పటివరకు ఏం సలహాలు ఇచ్చాడని సీనియర్ నేత జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంలో రాహుల్ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్ర నాయకత్వం ప్రవర్తిస్తోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. హైకమాండ్ తీరు, పార్టీలోకి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను తీసుకున్న కారణంగానే మనస్తాపంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ కష్టార్జితమని.. పదేళ్లు తమను ఇబ్బంది పెట్టిన వారిని తీసుకువచ్చి పార్టీలో చేర్చుకుంటారా? అంటూ ధ్వజమెత్తారు. తెలంగాణ కాంగ్రెస్ నిర్ణయాలు జాతీయస్థాయిలో ప్రభావితం చూపబోతున్నాయని.. 'జై భీమ్-జై సంవిధాన్-జై బాపు' నినాదాలకు తూట్లు పొడిచారంటూ విమర్శించారు. కాంగ్రెస్‌ను వీడటం బాధగా ఉన్నా తప్పడం లేదంటూ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వివరించారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# దమ్ముంటే సిద్దిపేటలో తనపై పోటీ చేయాలి

## రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం కావడం కల్ల

## అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలి: హరీష్ రావు

**హైదరాబాద్, మార్చి 25:** రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం అవుతానని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. దమ్ముంటే సిద్దిపేటలో తనపై పోటీ చేయాలంటూ రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. అసెంబ్లీ లాబీలో హరీష్ రావు చిట్‌చాట్‌లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తల్లకిందులుగా తపస్సు చేసినా రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కాలేరని అన్నారు. అసెంబ్లీ నిర్వహణపై కూడా ఆయన విమర్శలు చేశారు. సభను సమయానికి ప్రారంభించడం లేదని, టీ బ్రేక్ పేరుతో గంటల తరబడి వాయిదాలు వేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీ నుంచి రావడం, మంత్రుల సంసిద్ధత వంటి కారణాలతో సభను తరచుగా వాయిదా వేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష గొంతును నొక్కుతున్నారని ఆరోపించిన హరీష్, అసెంబ్లీని మరో వారంరోజుల పాటు పొడిగించాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, రైతులు సహా అన్ని వర్గాలను రేవంత్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. డీలిమిటేషన్ వల్ల బీఆర్ఎస్‌కు మేలు జరుగుతుందని, మహిళా రిజర్వేషన్లను తమ పార్టీ స్వాగతిస్తుందని తెలిపారు. కుటుంబ నియంత్రణను పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు ఆర్థిక, రాజకీయ నష్టం జరుగుతుందని కూడా ఆయన పేర్కొన్నారు. ఇక ఉద్యోగాల అంశంపై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయిందని వ్యాఖ్యానించారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేవలం 16,978 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, మొత్తం 16 నోటిఫికేషన్లు మాత్రమే విడుదల చేశారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను కూడా కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకుంటోందని ఆరోపించారు. సంక్షేమ బోర్డుల పరిస్థితిపై కూడా హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 33 సంక్షేమ బోర్డులు ఉన్నప్పటికీ, వాటిలో 16కి మాత్రమే కార్యాలయాలు ఉన్నాయని, మిగిలిన 17 బోర్డులకు కార్యాలయాలు కూడా లేవని తెలిపారు. కార్పొరేషన్లకు కేటాయించిన నిధుల్లో 99 శాతం లాప్స్ అవుతున్నాయని, కేవలం 2 శాతం మాత్రమే ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు.

# జీవన్ రెడ్డి పార్టీని వీడడం బాధాకరం

## పార్టీలో ఉంటూనే పోరాడాల్సింది: మల్లు



**హైదరాబాద్, మార్చి 25 :** మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి క్రమశిక్షణతో పని చేశారని, ఆయన పార్టీలోనే ఉండి ఉంటే బాగుండేదని ఎంపీ మల్లు రవి అన్నారు. జీవన్ రెడ్డి పార్టీ విడిపోవడం చాలా బాధాకరమని, పార్టీలోనే ఉండి తనకు కావాల్సిన దాని గురించి అడిగి ఉండాల్సిందని అన్నారు. గొప్ప సిద్ధాంతాలున్న కాంగ్రెస్ పార్టీలో పని చేయడం గొప్ప విషయమని, కొన్ని రాజకీయ సమీకరణాల కారణంగానే అందరికీ పదవులు రావడం లేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, తెలంగాణ ప్రజల అవసరాలకు అనుగుణంగానే సీఎం రేవంత్ రెడ్డి పాలన చేస్తున్నారని మల్లు రవి అన్నారు. రేవంత్ రెడ్డి మంచి ప్రజాదరణ ఉన్న నాయకుడని, గొప్ప వ్యూహకర్త అని ప్రశంసించారు. జీవన్ రెడ్డి లాంటి క్రమశిక్షణ గల నాయకులు పార్టీ వీడడం బాధాకరమని, ప్రభుత్వం చక్కని పాలన అందించాలంటే కొంత సర్దుకు పోవాలని సూచించారు. తాను కూడా గతంలో చాలా అవకాశాలు కోల్పోయానని, అయినా పార్టీలోనే ఉండి పోరాటం చేశానని చెప్పారు. జీవన్ రెడ్డి మనసు మార్చుకొని పార్టీలో కొనసాగాలని, పరిస్థితులను బట్టి నాయకులకు అవకాశాలు వస్తాయని అన్నారు. మంచి నాయకులకు మంచి అవకాశాలు తప్పకుండా వస్తాయన్నారు.

# నగరంలో ఒక్క ఇంటినైనా నిర్మించారా

## అసెంబ్లీలో తలసాని ప్రశ్న



**హైదరాబాద్, మార్చి 25:** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 28 నెలలు గడుస్తున్నా హైదరాబాద్ నగరంలో ఒక ఇంటినైనా నిర్మించలేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని నిలదీశారు. బుధవారం అసెంబ్లీలె ఇందిరమ్మ ఇళ్లపై చర్చలో ఆయన మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కార్యక్రమంతో పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. 2.31 లక్షల ఇండ్లను మంజూరు చేసి 1.62 లక్షల ఇండ్లను నిర్మించామని, జంటనగరాల పరిధిలో 65 వేల ఇండ్లను లాటరీ విధానంలో పారదర్శకంగా లబ్దిదారులకు కేటాయించామని వెల్లడించారు. సనత్ నగర్ లోని ఐడీహెచ్ కాలనీలోనే మొట్టమొదట డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. నాటి గవర్నర్ నరసింహన్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను చూసి గొప్పగా అభినందించారని గుర్తు చేశారు. జంట నగరాలలోని బస్తీలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానికంగా 70 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న అర్హులైన పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై విమర్శలు చేస్తున్న వారు తనతో వస్తే బీఆర్ఎస్ హయాంలో ఎంత గొప్పగా నిర్మించామో చూపిస్తామని సవాల్ విసిరారు.

# రాష్ట్రంలో పెట్రోల్ కొరత లేదు

- డీలర్లు స్వయంగా ప్రకటన చేశారు
- కొందరు కావాలనే పుకార్ల వ్యాప్తి
- కేంద్రమంతరి బండి సంజయ్ వెల్లడి



**హైదరాబాద్, మార్చి 25:** తెలంగాణ రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మొద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయిల్ సంస్థల వద్ద సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయంటూ.. తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. పెట్రోలు, డీజిల్ కొరత రాకుండా ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలని కొన్ని శక్తులు కుట్ర చేస్తున్నాయని, ఆ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వాహనదారులు రోజువారీ అవసరాల మేరకు.. పెట్రోలు, డీజిల్‌ను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వస్తున్న పుకార్లపై ఆయన స్పందిస్తూ.. 'అమెరికా, ఇజ్రాయిల్ ? ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా పెట్రోలు, డీజిల్ కొరత ఏర్పడిందంటూ సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదు. ఇండియన్ ఆయిల్, హెచ్ పీసీఎల్, బీపీసీఎల్ వంటి అన్ని పబ్లిక్ సెక్టార్ ఆయిల్ కంపెనీల వద్ద అవసరమైనంత స్టాక్ అందుబాటులో ఉంది. పెట్రోలు, డీజిల్ సరఫరాలోనూ లోపం లేదు. రాష్ట్ర అవసరాలకు సరిపడా పెట్రోలు, డీజిల్ సరఫరా నిరాటంకంగా కొనసాగుతోంది. ఇదే విషయాన్ని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోషియేషన్ కూడా స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మి చాలా మంది పెట్రోలు బంకుల వద్దకు పరుగులు తీస్తూ అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో కొన్ని పెట్రోలు బంకుల్లో తాత్కాలికంగా కొరత ఏర్పడుతోంది. ఇదే అదనుగా కొంతమంది కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ దందాకు పాల్పడే ప్రమాదం ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వదంతులను నమ్మొద్దని ప్రజలకు విజ&ఝప్తి చేస్తున్నా' అని అన్నారు.

# సిరిసిల్ల నేతన్నలను కాపాడండి

- విద్యుత్ బకాయిలు మాఫీ చేయండి
- డిప్యూటీ సీఎం భట్టికి కేటీఆర్ విన్నపం



హైదరాబాద్, మార్చి 25: సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను చుట్టుముట్టిన విద్యుత్ సంక్షోభం నుంచి నేతన్నలను కాపాడాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులను కలిసి ఈ మేరకు సమగ్రమైన వినతిపత్రాన్ని అందజేశారు. కేటీఆర్‌తో పాటు ఎమ్మెల్సీ ఎల్. రమణ కూడా ఈ బృందంలో ఉన్నారు. సిరిసిల్ల నేతన్నల సమస్య కేవలం ఒక ప్రాంతానిది కాదని, వేలాది కుటుంబాల మనుగడకు సంబంధించినదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సిరిసిల్ల పట్టణం రాష్ట్ర వస్త్ర పరిశ్రమకు గుండెకాయ వంటిదని, గతంలో ఇక్కడ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడిన చేదు జ్ఞాపకాలను కేటీఆర్ డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. 2016 నుండి 2024 వరకు 127 ఎస్.ఎస్.ఐ యూనిట్లపై అధికారులు రూ. 19 కోట్ల 'బ్యాక్ బిల్లింగ్' భారం మోపారని, అది సర్‌చార్జీలతో కలిపి ఇప్పుడు రూ. 38 కోట్లకు చేరిందని వివరించారు. ఈ భారీ బకాయిలు చెల్లించలేక యూనిట్లు మూతపడటంతో పాటు, ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల 13 మంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బిల్లులను మానవీయ కోణంలో రద్దు చేయాలని, పాత బకాయిలతో సంబంధం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సబ్సిడీ అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారు.

### ఫార్ములా-ఈ రేస్ కేస్ ఓ 'పొలిటికల్ సర్టిఫికేట్'

ఇదే సమయంలో ఫార్ములా-ఈ రేస్ కేసులో ఏసీబీ దాఖలు చేసిన చార్జ్‌షీట్‌పై కేటీఆర్ ఘాటుగా స్పందించారు. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న 'డైవర్షన్ పాలిటిక్స్' అని మండిపడ్డారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్ల నాలుగు నెలలైంది. యంత్రాంగం అంతా వారి చేతుల్లోనే ఉన్నా.. కేవలం అధికారికంగా బ్యాంకుల ద్వారా జరిగిన రూ. 49 కోట్ల నిధుల బదిలీపై మాత్రమే కేసు పెట్టగలిగారు. ఇది మా హయాంలో జరిగిన మచ్చలేని పాలనకు రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన సర్టిఫికేట్ లాంటిది" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. నగరాన్ని ప్రపంచ పటంలో నిలిపేందుకు చేసిన ప్రయత్నాన్ని స్కామ్ అనడం హాస్యాస్పదమని, దమ్ముంటే చర్చకు రావాలని సవాలు విసిరారు. ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇలాంటి కేసులు బనాయిస్తోందని ఆయన విమర్శించారు.

# తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ కొరత

- నగరంలో పలుచోట్ల పెట్రో బంకుల మూత
- బంకుల ముందు క్యూ కడుతున్న వాహనదారులు



**హైదరాబాద్, మార్చి 25:** అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధంతో భారతదేశ వ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్‌కు కొరత ఏర్పడింది. కొన్ని రోజులుగా ప్రజలు వంట గ్యాస్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా పెట్రోల్ నిల్వలు కూడా దేశంలో తగ్గిపోయాయన్న ప్రచారంతో బంకుల ముందు వాహనదారులు క్యూ కడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి కనిపిస్తోంది. క్యూ కట్టి మరీ బంకుల నుంచి పెద్దఎత్తున ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోనూ అవసరం లేకున్నా లీటర్ల కొద్దీ పెట్రోల్ కొనుగోలు చేస్తున్నారు వాహనదారులు. దీంతో పలు బంకులు తాత్కాలికంగా మూతపడ్డాయి. నగర వ్యాప్తంగా చాలా బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు కనిపించడంతో ప్రజలు మరింతగా ఆందోళన చెందుతున్నారు. పెట్రోల్ కొరతతో ఇబ్బందులు తప్పవన్న వదంతులే ఇందుకు కారణం. అయితే, దీనిపై తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ కీలక ప్రకటన చేసింది¸÷లంగాణలో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని తెలిపింది. రాష్ట్ర ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని సూచించింది. పీఆర్ఎస్‌వో(ఖఖాక్ష)లకి విరుద్ధంగా ప్రజలు, బంకుల యాజమాన్యాలు ప్రవర్తించవద్దని చెప్పింది. అవసరాన్ని బట్టి మాత్రమే పెట్రోల్, డీజిల్ కొనాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. సప్లయ్ చైన్స్ సరిగ్గా పని చేస్తున్నాయని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని తెలిపింది. మరోవైపు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(ఃఖఅఒ) అడ్వైజరీ జారీ చేసింది. పెట్రోల్, డీజిల్ కొరత వదంతులు పూర్తిగా నిరాధారమైనవని తెలిపింది. భారతదేశంలో పుష్కలంగా ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా సరఫరా నడుస్తోందని.. బీపీసీఎల్ పూర్తిస్థాయిలో పనిచేస్తోందని అడ్వైజరీలో తెలిపింది. పెట్రోల్, డీజిల్ కొరతతో రాష్ట్రవ్యాప్తంగా వాహనదారుల ఆందోళన నేపథ్యంలో తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ స్పందించింది. పెట్రోల్, డీజిల్ కొరత ఉందన్న వదంతులు పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేసింది. సోషల్‌మీడియాలో వస్తున్న ప్రచారాలతో తప్పుడు ప్రచారాల కారణంగా ప్రజలు అనవసరంగా పెట్రోల్ బంకులను పరుగులు తీస్తూ, ట్యాంకులు నింపుకుంటున్నారని తెలిపింది. ఈ భయాందోళనల కారణంగా సాధారణ స్థాయి కంటే 2.5 నుంచి 3 రెట్లు అధికంగా అమ్మకాలు జరుగుతున్నాయని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ తెలిపింది. దీంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలి కంగా ఇంధన నిల్వలు తగ్గినట్లు కనిపిస్తున్నాయని పేర్కొంది. రాష్ట్రంలో ఎలాంటి ఇంధన కొరత లేదని స్పష్టంచేసింది. ఊఖఅఒ, ఎక్షఅఒ, ఃఖఅఒ సంస్థల వద్ద తగినంత నిల్వలు ఉన్నాయని.. సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగుతుందని తెలిపింది. పెట్రోల్ లేదా డీజిల్‌ను క్యాన్లలో నిల్వ చేయడం ప్రమాదకరమని.. ఇది ఖఇ÷ూక్ష నిబంధనలకు విరుద్ధమని పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. ఇంధనాన్ని తప్పుగా నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం తెలిపింది. భయాందోళనలతో అధికంగా ఇంధనాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని సూచించింది.



# జాతీయ రాజకీయాల్లో సురవరం ముద్ర!

- హయత్‌నగర్‌లో ఘనంగా సురవరం 84వ జయంతి
- తెలంగాణపై సీ పీ ఐ వైఖరి మార్పులో ఆయనదే కీలక పాత్ర
- సీ పీ ఐ మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి
- చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి



**ఎల్బీనగర్, మార్చి 25 (మనసులో మాట):** జాతీయ రాజకీయాల్లో సీ పీ ఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి చెరగని ముద్ర వేశారని ఆ పార్టీ మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి కొనియాడారు. హయత్‌నగర్ మండల పార్టీ కార్యాలయంలో సహాయ కార్యదర్శి మర్రి శోభన్ అధ్యక్షతన సురవరం 84వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీదేవి.. సురవరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

తెలంగాణ ఉద్యమంలో సుధాకర్ రెడ్డి చురుకైన పాత్ర పోషించారని శ్రీదేవి గుర్తుచేశారు. మొదట్లో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు మద్దతు తెలిపిన సీ పీ ఐ.. ప్రత్యేక ప్యాకేజీతో తెలంగాణ వెనుకబాటుతనాన్ని రూపుమాపవచ్చని భావించిందని చెప్పారు. ఆ తర్వాత ప్రత్యేక రాష్ట్రం తప్ప వేరే మార్గం లేదని సీ పీ ఐ తన వైఖరిని మార్చుకోవడంలో సురవరం ప్రధాన పాత్ర పోషించారని ఆమె వివరించారు.

సురవరం 25 ఏండ్ల పాటు సీ పీ ఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని, 1998లో నల్లగొండ నుంచి 12వ లోక్‌సభకు తొలిసారిగా ఎన్నికయ్యారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ మండల కార్యదర్శి సరిత, నాయకులు రజిత, సౌజన్య, సుజాత, చంటి తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడి.. విద్యార్థి నేతల అరెస్ట్!

- విద్యాశాఖకు వెంటనే ప్రత్యేక మంత్రిని నియమించాలి
- బడ్జెట్‌లో విద్యకు 30 శాతం నిధులు కేటాయించాలి
- చలో అసెంబ్లీలో ఉద్రిక్తత.. పోలీసుల తోపులాట
- వంశీ వర్ధన్ రెడ్డి సహా పలువురు నాయకులు అదుపులోకి
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్



**హైదరాబాద్, మార్చి 25 (మనసులో మాట):** విద్యారంగానికి తగిన ప్రాధాన్యం కల్పించాలనే డిమాండ్‌తో ఏ ఐ ఎస్ ఎఫ్ విద్యార్థి నాయకులు చేపట్టిన అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తతకు దారితీసింది. బడ్జెట్‌లో విద్యకు తక్కువ నిధులు కేటాయించడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ నిర్వహించిన చలో అసెంబ్లీ కార్యక్రమంలో నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఈనపల్లి ఉపేందర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులకు, విద్యార్థి నాయకులకు మధ్య జరిగిన తోపులాటతో అసెంబ్లీ పరిసరాల్లో కాసేపు గందరగోళం నెలకొంది.

### బడ్జెట్‌లో 30 శాతం నిధులు ఇవ్వాలి

ఈ సందర్భంగా సామిడి వంశీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో పేర్కొన్న విధంగా విద్యారంగానికి సరైన నిధులు కేటాయించలేదని ఆరోపించారు. ప్రస్తుతం కేటాయించిన నిధులు ఏ మూలకూ సరిపోవని, కనీసం 30 శాతం బడ్జెట్‌ను విద్యకే కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.

### ప్రత్యేక మంత్రిని నియమించాలి

విద్యాశాఖకు ప్రత్యేకంగా ఒక మంత్రిని నియమించాలని ప్రభుత్వాన్ని వంశీ వర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్యను బలోపేతం చేయాల్సిన సమయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. సమస్యలను ప్రస్తావిస్తే అరెస్టులు చేయడం అన్యాయమని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యారంగ అభివృద్ధికి చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# క్రీడలతో శారీరక ధృడత్వం, మానసికోల్లాసం

- హయత్‌నగర్ డిగ్రీ కాలేజీలో ఘనంగా క్రీడా దినోత్సవం
- విజేతలకు బహుమతులు.. క్రీడాకారులకు ప్రోత్సాహకాలు
- ఆరోగ్యవంతమైన జీవితానికి ఆటలే ఆధారం
- ముఖ్య అతిథిగా డాక్టర్ మాధవి బండారి

**ఎల్బీనగర్, మార్చి 25 (మనసులో మాట):** క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి, వికాసానికి ఎంతో దోహదపడతాయని హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ సురేష్ బాబు తెలిపారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కే అనిత ఆధ్వర్యంలో బుధవారం వార్షిక క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రో కబడ్డీ లీగ్ వ్యాఖ్యాత, రచయిత్రి డాక్టర్ మాధవి బండారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.




### ఆటలతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఈ సందర్భంగా డాక్టర్ మాధవి బండారి మాట్లాడుతూ.. మానసిక ప్రశాంతతకు, చురుకుదనానికి క్రీడలు ఎంతో అవసరమని చెప్పారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని కోరారు. ఆరోగ్యవంతమైన జీవనశైలికి క్రీడలే పునాది అని వివరించారు. జూనియర్, డిగ్రీ కళాశాల స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆమె బహుమతులు అందజేశారు. శారీరక శ్రమతోనే ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుందని సూచించారు.

### క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ

యూనివర్సిటీ స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఈ సందర్భంగా ప్రత్యేక ప్రోత్సాహకాలు (ఇన్సెంటివ్‌లు) అందజేశారు. పైస్థాయి పోటీలకు వెళ్లే విద్యార్థులకు కళాశాల తరపున పూర్తిస్థాయి శిక్షణ అందిస్తామని ప్రిన్సిపల్ పీ సురేష్ బాబు వెల్లడించారు. విద్యార్థులు క్రీడలను కెరీర్‌గా కూడా ఎంచుకోవచ్చని, జాతీయ స్థాయి పోటీల్లో రాణించి కళాశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# పెట్రోల్ కష్టాలు వద్దు.. ఆర్టీసీ బస్సెక్కండి!

## మెట్రో ఏసీ, డీలక్స్ బస్సుల్లో 30 శాతం రాయితీ
## ఇంధన కొరత నేపథ్యంలో టీజీఎస్ఆర్టీసీ బంపర్ ఆఫర్
## క్యూ లైన్లకు స్వస్తి.. సమయం, సొమ్ము ఆదా
## పర్యావరణ హిత ప్రయాణానికి ఎం డీ నాగిరెడ్డి పిలుపు



**ముషీరాబాద్, మార్చి 25 (మనసులో మాట):** ప్రస్తుత యుద్ధ వాతావరణం నేపథ్యంలో తలెత్తిన ఇంధన కొరత దృష్ట్యా నగర వాహనదారులకు ఊరటనిచ్చేలా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీ జీ ఎస్ ఆర్ టీ సీ) కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్ బంకుల వద్ద గంటల తరబడి వేచి చూస్తున్న సామాన్యుడి కష్టాలను గమనించి, సుఖవంతమైన ప్రయాణాన్ని తక్కువ ధరకే అందించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు హైదరాబాద్ పరిధిలోని మెట్రో ఏసీ, మెట్రో డీలక్స్ బస్సుల్లో టికెట్ ధరలపై 30 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు సంస్థ ఎం డీ వై. నాగిరెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా "పెట్రోల్ ఇబ్బందులు పడటం ఎందుకు దండగ.. ఆర్టీసీ బస్సులు ఉండగా!" అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు.

### సమయం, ఇంధనం ఆదా.. క్యూ లైన్లకు స్వస్తి

పెట్రోల్ కోసం కిలోమీటర్ల మేర క్యూలైన్లలో నిలబడి విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని ఎం డీ నాగిరెడ్డి సూచించారు. సొంత వాహనాల కోసం గంటల తరబడి వేచి చూసే బదులు క్షేమంగా, వేగంగా గమ్యస్థానాలకు చేరడానికి ఆర్ టీ సీ బస్సులే మేలని పేర్కొన్నారు. దీనివల్ల వ్యక్తిగత ఒత్తిడి కూడా తగ్గుతుందని వివరించారు.

### ఇంధన పొదుపు - దేశాభివృద్ధికి మలుపు

ఇంధన సంక్షోభం నెలకొన్న తరుణంలో ప్రతి చుక్క పెట్రోల్ విలువైనదేనని నాగిరెడ్డి తెలిపారు. వ్యక్తిగత వాహనాలను పక్కన పెట్టి ప్రజా రవాణాను ఆశ్రయించడం ద్వారా ఇంధనాన్ని ఆదా చేయవచ్చని, ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా తోడ్పడుతుందని ఆయన వివరించారు. సమిష్టిగా ఇంధనాన్ని పొదుపు చేయడం వల్ల దేశాభివృద్ధికి మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు.

### పర్యావరణానికి మేలు - కాలుష్య రహిత ప్రయాణం

రోడ్లపై వాహనాల రద్దీ తగ్గడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తీరడమే కాకుండా కాలుష్యం కూడా గణనీయంగా తగ్గుతుంది. ముఖ్యంగా ఆర్ టీ సీ ఎలక్ట్రిక్ బస్సుల్లో ప్రయాణించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ఆయన కోరారు. స్వచ్ఛమైన గాలిని అందించడంలో ప్రజా రవాణా వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని గుర్తుచేశారు. సాధారణంగా ఏ సీ బస్సులు ఖరీదు అనుకునే వారికి 30 శాతం రాయితీ ఒక గొప్ప అవకాశం. పెట్రోల్ ధరల సెగ నుంచి తప్పించుకుని అతి తక్కువ ధరకే లగ్జరీ ప్రయాణాన్ని ఆస్వాదించవచ్చు. ఇది సామాన్యుడి జేబుకు, ప్రయాణానికి ఎంతో హాయినిస్తుంది. "బంకుల వద్ద బారులు తీరొద్దు.. సేఫ్‌గా బస్సెక్కండి.. సుఖవంతమైన ప్రయాణం చేయండి" అని నగరవాసులకు విజ్ఞప్తి చేశారు. నగర ప్రజలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ట్రాఫిక్, పెట్రోల్ ఇబ్బందుల నుండి బయటపడాలని టీ జీ ఎస్ ఆర్ టీ సీ ఆకాంక్షిస్తోంది.

# పశువులకు రక్ష.. గాలికుంటు టీకా!

## టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి
## మొబైల్ వాహనానికి జెండా ఊపిన వైనం
## ప్రతి పశువుకు వ్యాధి నిరోధక టీకా వేయాలి
## పాల దిగుబడి తగ్గకుండా పాడి రైతుల జాగ్రత్తలు

**నిజామాబాద్, మార్చి 25 (మనసులో మాట):**

పశువుల ఆరోగ్య సంరక్షణ కోసం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. వేసవి కాలంలో ఆవులు, గేదెలకు ఈ వ్యాధి సోకకుండా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన టీకా కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను బుధవారం ఆమె తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. పాడి రైతుల ముంగిటకే వెళ్లి టీకాలు వేసేందుకు వీలుగా ఏర్పాటు చేసిన మొబైల్ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఏ ఒక్క పశువు మిగిలిపోకుండా వంద శాతం టీకాలు వేయాలని అధికారులను ఆదేశించారు. గాలికుంటు వ్యాధి సోకడం వల్ల పశువుల్లో పాల దిగుబడి తగ్గడంతో పాటు వంధ్యత్వం, బరువు తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. సకాలంలో టీకాలు వేయించడం ద్వారా రైతులు ఆర్థిక నష్టాల నుంచి బయటపడవచ్చని, పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. పశువైద్య బృందాలు గ్రామాలకు వచ్చినప్పుడు రైతులు, పశువుల యజమానులు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# టెక్నాలజీతో నేరగాళ్లకు చెక్ పెట్టండి

**వికారాబాద్, మార్చి 26 (మనసులో మాట):**

వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పీ ఎస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితి, పెండింగ్ కేసులు, నేరాల నియంత్రణపై సుదీర్ఘంగా చర్చించారు. నమోదైన కేసులు, దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా దొంగతనాల నియంత్రణకు, కేసుల ఛేదనకు సాంకేతికతను వాడుకోవాలని ఎస్పీ సూచించారు. 'డిటెక్టివ్' నైపుణ్యాన్ని పెంచుకుని రికవరీ శాతాన్ని మెరుగుపరచాలన్నారు. బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో సిబ్బంది అత్యంత మర్యాదగా ప్రవర్తించాలని స్పష్టం చేశారు. బాధితులకు తక్షణ న్యాయం చేస్తూ ప్రజల్లో నమ్మకం కలిగించేలా 'విజిబుల్ పోలీసింగ్' నిర్వహించాలని సూచించారు. మహిళలు, బాలల భద్రతకు సంబంధించి పోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని ఎస్పీ ఆదేశించారు. నిందితుల అరెస్టు విషయంలో అలసత్వం వహించకూడదన్నారు. పెండింగ్‌లో ఉన్న మిస్సింగ్ కేసులను సవాలుగా తీసుకుని త్వరగా ఛేదించాలని తెలిపారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.రహదారి భద్రత కోసం బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రమాదాలను తగ్గించాలని ఎస్పీ పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ (డీ డీ) తనిఖీలు, ట్రాఫిక్ ఉల్లంఘనలపై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని సూచించారు. నేరాల నియంత్రణలో భాగంగా పాత సీ సీ టీ వీ కెమెరాలకు రిపేర్లు చేయించి, కొత్త వాటితో కలిపి అన్నింటికీ జియో ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# గౌడన్నల సమస్యలపై గళం విప్పండి!

**మాజీ మంత్రి హరీశ్ రావుకు గౌడ సంక్షేమ సంఘం వినతి**

**అసెంబ్లీలో తమ సమస్యలపై చర్చించాలని విన్నపం**

**బీ ఆర్ ఎస్ ఎల్ పీ కార్యాలయంలో ప్రతినిధుల భేటీ**

**గౌడన్నల అభివృద్ధికి సహకరించాలని కోరిక**



**ఎల్బీనగర్, మార్చి 25 (మనసులో మాట):** తెలంగాణ శాసనసభలోని బీ ఆర్ ఎస్ ఎల్ పీ కార్యాలయంలో ఆ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావును తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు కలిశారు. గౌడ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని కోరుతూ ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలోని గౌడన్నల సంక్షేమం, వృత్తిపరంగా వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన గౌడ కులస్తుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకునేలా సభలో గళం విప్పాలని విజ్ఞప్తి చేశారు. హరీశ్ రావును కలిసిన వారిలో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సదానందంగౌడ్, ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్ గౌడ్, గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొలకపురి శ్రీకాంత్ గౌడ్ ఉన్నారు.

# కొత్త ఆర్‌డీఓగా ఎన్ వై గిరి!

**బాధ్యతలు స్వీకరించిన రెవెన్యూ డివిజనల్ అధికారి**

**కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వైనం**

**ఎండోమెంట్ శాఖకు బదిలీ అయిన వీణ**



**కామారెడ్డి, మార్చి 25 (మనసులో మాట):** కామారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్ డీ ఓ)గా ఎన్ వై గిరి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎన్ వై గిరికి కలెక్టర్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఇక్కడ ఆర్ డీ ఓ గా విధులు నిర్వహించిన వీణ బదిలీ అయ్యారు. ఆమెను ఎండోమెంట్ శాఖ ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా డిప్యుటేషన్‌పై నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ఐటీఐలకు 'పీఎం సేతు' కళ!

**ఆధునిక వసతులతో ఐటీఐల బలోపేతం**

**క్లస్టర్ విధానంలో నైపుణ్య శిక్షణ**

**హబ్, స్పోక్ మోడల్‌తో మెరుగైన సౌకర్యాలు**

**పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా కోర్సులు**

**యువతకు ఉపాధి పెంపే లక్ష్యం**

**సమీక్షా సమావేశంలో కలెక్టర్ పీ ప్రావీణ్య**

**సంగారెడ్డి, మార్చి 25 (మనసులో మాట):**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలవుతున్న పీ ఎం సేతు కార్యక్రమం ద్వారా ఐ టీ ఐ కేంద్రాలను బలోపేతం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య తెలిపారు. ఐ టీ ఐ లలో ఆధునిక మౌలిక వసతుల కల్పనకు పక్కాగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఎంప్లాయిమెంట్, ట్రైనింగ్ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీ ఎం సేతు పథకం విధివిధానాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.


### నైపుణ్య శిక్షణపై ప్రత్యేక దృష్టి

తెలంగాణ ప్రభుత్వం పీ ఎం సేతు అమలులో కీలక పాత్ర పోషిస్తోందని కలెక్టర్ వివరించారు. ఐ టీ ఐ ల అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపు, మౌలిక సదుపాయాల మెరుగుదల, పరిశ్రమలతో అనుసంధానం, శిక్షణ నాణ్యత పర్యవేక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెరగడంతో పాటు పరిశ్రమలకు కావాల్సిన మానవ వనరులు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మరింత విస్తరిస్తాయని వెల్లడించారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థులకు శిక్షణ అందించాలని అధికారులను ఆదేశించారు.

### హబ్, స్పోక్ విధానంతో మెరుగైన ఫలితాలు

పీ ఎం సేతు పథకం కింద ఐ టీ ఐ లను క్లస్టర్ విధానంలో అభివృద్ధి చేస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఒక్కో క్లస్టర్‌లో సాధారణంగా మూడు నుంచి ఐదు ఐ టీ ఐ లు ఉంటాయని.. అందులో ఒకటి హబ్ ఐ టీ ఐ (ప్రధాన కేంద్రం)గా, మిగిలినవి స్పోక్ ఐ టీ ఐ (అనుబంధ కేంద్రాలు)గా పనిచేస్తాయని చెప్పారు. హబ్ ఐ టీ ఐ లో అత్యాధునిక యంత్రాలు, ల్యాబ్‌లు, ఇతర సదుపాయాలు ఏర్పాటు చేస్తారు. ఇవి అనుబంధ ఐ టీ ఐ ల విద్యార్థులకు కూడా అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ విధానం వల్ల అన్ని కేంద్రాల్లో సమాన నాణ్యతతో కూడిన శిక్షణ అందుతుందని, పరిశ్రమలతో మెరుగైన అనుసంధానం ఏర్పడుతుందని వివరించారు.


## ప్రభుత్వ జీతం, ప్రైవేట్ సామ్రాజ్యం - డాక్టర్ విజయలక్ష్మి ద్వంద్వ విహారం!




# సర్కారు జీతం.. ప్రైవేటు దందా!

- షాద్‌నగర్ డిప్యూటీ డీ ఎం హెచ్ ఓ తీరుపై తీవ్ర విమర్శలు
- నెలల తరబడి ప్రభుత్వ విధులకు దుమ్మా
- ఒకేరోజు రిజిస్టర్‌లో సంతకాల మాయాజాలం
- సొంత ఆసుపత్రుల ప్రమోషన్లలో బిజీ
- ప్రశ్నించిన సిబ్బందిపై వేధింపులు.. మామూళ్ల మత్తులో దందాలకు అండ
- వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్






**షాద్‌నగర్, మార్చి 25 (మనసులో మాట):** ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ఉన్నత స్థాయి అధికారిణి సొంత వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకునే పనిలో పడ్డారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో ఈ వ్యవహారం సంచలనంగా మారింది. జిల్లా డిప్యూటీ వైద్యాధికారి (డిప్యూటీ డీ ఎం హెచ్ ఓ) డాక్టర్ విజయలక్ష్మి వ్యవహారశైలిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి, విధులకు వెళ్లకుండానే లక్షల రూపాయల జీతాన్ని పొందుతున్నారు. సొంత ప్రైవేట్ ఆసుపత్రుల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### సంతకాల ఫోర్జరీ.. విధులకు డుమ్మా

నెలల తరబడి విధులకు హాజరుకాకుండా, డ్యూటీ రిజిస్టర్‌లో సంతకాలు చేయకుండా ఖాళీగా వదిలేసినట్లు ఆధారాలు బయటపడ్డాయి. ఉన్నతాధికారుల తనిఖీ భయంతోనో లేక అక్రమంగా జీతం డ్రా చేయడానికో గానీ, ఇటీవలే ఆమె ఆ ఖాళీ రిజిస్టర్‌లో ఒకే రోజు నెలల తరబడి సంతకాలు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. దీనిని బట్టి ఆమె విధులకు రావడం లేదని, కేవలం పేపర్ల మీద మాత్రమే డ్యూటీ చేస్తున్నారని స్పష్టమవుతోంది. కొన్ని సందర్భాల్లో కింది స్థాయి ఉద్యోగులతో కూడా సంతకాలు చేయిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### ప్రైవేట్ ఆసుపత్రి ప్రమోషన్లే పరమావధి

ఫిబ్రవరి 26న షాద్‌నగర్‌లో 'శారద ఫెర్టిలిటీ సెంటర్' ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆమె, ప్రభుత్వ అధికారి అనే విషయాన్ని మరిచిపోయి మీడియా ముందు ప్రైవేట్ ఆసుపత్రికి ప్రచారం కల్పించడం విస్మయానికి గురిచేసింది. "మా ఆసుపత్రి గురించి మంచిగా రాయండి, పేషెంట్లు వచ్చేలా చూడండి" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అటు ప్రభుత్వ విధుల్లో ఉన్నట్లు సంతకాలు పెట్టి, ఇటు ప్రైవేట్ ఆసుపత్రి వేడుకల్లో పాల్గొనడం ఆమె ద్వంద్వ వైఖరికి నిదర్శనం.



### సర్వీస్ రూల్స్ ఉల్లంఘన

సివిల్ సర్వీసెస్ ప్రవర్తనా నియమావళి ప్రకారం ఏ ప్రభుత్వ అధికారి కూడా ప్రైవేట్ సంస్థలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండకూడదు. డాక్టర్ విజయలక్ష్మి తన సొంత 'విజయ హాస్పిటల్' తరపున నిర్వహించే మెడికల్ క్యాంపుల పోస్టర్లపై తన ఫోటోను ముద్రించుకుని బాహాటంగా ప్రచారం చేసుకుంటున్నారు. జిల్లా స్థాయి అధికారిగా ప్రైవేట్ ఆసుపత్రులపై నిఘా ఉంచాల్సిన ఆమే, ఇలా నిబంధనలను ఉల్లంఘించడంపై స్థానికులు మండిపడుతున్నారు.

### సిబ్బందిపై వేధింపులు.. అక్రమాలకు అండ

నియోజకవర్గంలో నడుస్తున్న నకిలీ ల్యాబ్‌లు, అర్హత లేని ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాల్సిన ఆమె, మామూళ్ల మత్తులో చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తన మాట వినని కింది స్థాయి సిబ్బందిని డిప్యుటేషన్ల పేరుతో వేధిస్తూ, దూర ప్రాంతాలకు బదిలీ చేస్తానని భయపెడుతున్నట్లు సమాచారం. తన డ్యూటీ స్థానంలో వేరే డాక్టర్‌ను ఉంచి, ఆమె మాత్రం ప్రైవేట్ ప్రాక్టీస్‌లో నిమగ్నమవ్వడం అధికార దుర్వినియోగానికి పరాకాష్ట. ఉన్నతాధికారులు, కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ జరపాలి. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టిస్తున్న అధికారిణిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# 30న అసెంబ్లీ ముట్టడి!

- కాంగ్రెస్ మేనిఫెస్టో హామీలు అమలు చేయాలి
- మూడేండ్లయినా కమిటీ ఊసే లేదు
- పార్టీలకు అతీతంగా తరలిరావాలని పిలుపు
- టీయూఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్




**ఎల్బీనగర్, మార్చి 25 (మనసులో మాట):** తెలంగాణ ఉద్యమకారుల సమస్యల సాధన కోసం ఈ నెల 30న తలపెట్టిన అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి జెనిగె విష్ణువర్ధన్ పిలుపునిచ్చారు. టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ ఆదేశాల మేరకు ఎల్బీనగర్‌లోని ఫోరం రాష్ట్ర కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.

### ఎనిమిదేండ్లుగా పోరాటం

గత ఎనిమిదేండ్లుగా తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసం తాము పోరాటం చేస్తున్నామని విష్ణువర్ధన్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారుల కోసం కమిటీ వేస్తామని చెప్పి మూడేండ్లు గడుస్తున్నా.. కనీసం ఆ ప్రస్తావనే లేదని మండిపడ్డారు. రాష్ట్రంలోని ఉద్యమకారులంతా పార్టీలు, సంఘాలకు అతీతంగా స్వచ్ఛందంగా తరలివచ్చి అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంత యాదిరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి కారింగుల నరేందర్ గౌడ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జానకి రెడ్డి, రంగారెడ్డి జిల్లా నాయకులు ఆడాల యాదయ్య, తండ ఉపేంద్ర యాదవ్, నౌసు ఇంద్ర, సంగీపేటి నరేష్ కుమార్, ఎల్బీనగర్ నియోజకవర్గ నాయకులు రెడ్డి మాల కృష్ణ, రామ్ సాగర్, కిషోర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధం ముగింపు కోసం యత్నాలు

- ఇరాన్‌కు 15 డిమాండ్ ముందు పెట్టిన ట్రంప్
- 450 కిలోల యురేనియం అప్పగింత ముఖ్యం



**వాషింగ్టన్, మార్చి 25:** పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించేందుకు ఇరాన్‌తో అమెరికా ముమ్మరంగా చర్చలు జరుపుతోంది. ఇందులోభాగంగానే కాల్పుల విరమణ కోసం 15 పాయింట్లతో కూడిన ప్రణాళికను అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు పంపినట్లు తెలుస్తోంది. అదే సమయంలో పశ్చిమాసియాకు అదనపు బలగాలను పంపించేందుకు అమెరికా సిద్ధమవుతుండటం గమనార్హం. ఈ శాంతి ప్రణాళికను పాకిస్థాన్ ప్రతినిధుల ద్వారా అమెరికా ఇరాన్ (ఎసజీని)కు పంపించినట్లు సమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ న్యూయార్క్ టైమ్స్ కథనం రాసింది. ఈ సీజ్ ÷ర్ ఎ÷-లాన్ గురించి ఇజ్రాయెల్‌కు అగ్రరాజ్యం ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. అయితే, ఈ కథనాలపై వైట్‌హౌస్ నుంచి స్పందన రాలేదు. యుద్ధం ముగింపు కోసం ఈ ప్రణాళికలో టెహ్రాన్‌కు కొన్ని షరతులు విధించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను నిలిపివేసే ప్రయత్నంలో భాగంగా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇరాన్‌కు 15 సూత్రాలతో కూడిన వివరణాత్మక కాల్పుల విరమణ ప్రతిపాదనను పంపినట్లు తెలుస్తోంది. పలు అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఈ ప్రణాళికను పాకిస్థాన్‌కు చెందిన మధ్యవర్తుల ద్వారా అందించారని తెలుస్తోంది. వాషింగ్టన్, టెహ్రాన్‌ల మధ్య కొత్త చర్చలకు ఆతిథ్యమిచ్చేందుకు కూడా పాకిస్థాన్ ముందుకొచ్చింది. పశ్చిమాసియా ప్రాంతాల్లో ఇప్పటికే మోహరించిన సుమారు 50వేల మంది సిబ్బందికి తోడు మరో వెయ్యి మంది సైనికులను పంపేందుకు యూఎస్ సైన్యం సన్నద్ధమవుతున్న తరుణంలో ఈ దౌత్యపరమైన చర్య చోటుచేసుకుంది. కాల్పుల విరమణ ప్రతిపాదనలతో పాటు 2 మెరైన్ ఎక్స్‌పెడిషనరీ యూనిట్లను కూడా పశ్చిమాసియాకు పంపుతోంది అమెరికా. ఇవి సుమారు 5వేల మంది మెరైన్‌లు సహా వేల మంది సైనికులను తీసుకువస్తాయి. మరోవైపు.. ఇరాన్‌పై తమ సైనిక ఒత్తిడిని కొనసాగించాలని అమెరికాను పట్టుబడుతున్న ఇజ్రాయెల్‌కు అమెరికా చర్యలు తీవ్ర విస్మయానికి గురిచేస్తున్నాయి. ఈ రీతిలో వాషింగ్టన్ కాల్పుల విరమణ ప్రణాళికను ముందుకు తెస్తుందని ఇజ్రాయెల్ ఊహించలేదని మీడియా కథనాలు నివేదిస్తున్నాయి. యుద్ధాన్ని ముగించేందుకు కఠినమైన షరతులను విధిస్తూ ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. అందులో యురేనియం శుద్ధిని నిలిపివేయడం, హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తిరిగి తెరవడం సహా అమెరికా, ఇజ్రాయెల్ ప్రకటించిన యుద్ధ లక్ష్యాలకు అనుగుణంగా ఉండేలా కీలక చర్యలున్నాయి. ఇరాన్ తన ప్రస్తుత అణు సామర్థ్యాలను విచ్ఛిన్నం చేయయడం. ఇరాన్ ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయబోమని హామీ ఇవ్వడం. ఇరాన్ భూభాగంలో యురేనియం సుసంపన్నం చేయడానికి అనుమతించక పోవడం. సుమారు 450 కిలోల యురేనియం నిల్వలో 60 శాతాన్ని అంతర్జాతీయ అణుశక్తి సంస్థకు అప్పగించడం. నతాంజ్, ఇస్ఫహాన్, ఫోర్డోలోని అణు కేంద్రాలను కూల్చివేయడం. ఇరాన్ వ్యాప్తంగా ఐఏఈఏకు పూర్తి పారదర్శకత కల్పించడం. ఇరాన్ తన ప్రాంతీయ మధ్యవర్తిత్వ కార్యకలాపాలను నిలిపివేయడం. మిత్రపక్ష మిలీషియాలకు మద్దతును నిలిపివేయడం. హోర్ముజ్ జలసంధిని ప్రపంచవ్యాప్త రవాణాకు తెరిచి ఉంచడం. ఇరాన్ క్షిపణి పరిధిని, పరిమాణాలను పరిమితం చేయడం. భవిష్యత్తులో క్షిపణి వినియోగం కచ్చితంగా ఆత్మరక్షణకు మాత్రమే వినియోగించడం. పైన పేర్కొన్న పలు కీలక ప్రతిపాదనలతో కూడిన కాల్పుల విరమణ ప్రణాళికను ఇరాన్‌కు అమెరికా పంపినట్టు సమాచారం.

# అమ్రాబాద్ గిరిజనులకు పూర్తి అండ

**వారికి ప్రత్యామ్నాయ కాలనీ నిర్మాణం**

**ఒక్కో కుటుంబానికి 15లక్షల పరిహారం**

**నగదు అందచేసిన డిప్యూటి సిఎం భట్టి**



**హైదరాబాద్,మార్చి 25:** అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో నివసిస్తున్న గిరిజనుల పునరావాసానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గిరిజనుల అభీష్టం మేరకే పునరావాసం చేపడుతున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది. మొదటి దశలో నాలుగు గ్రామాలకు చెందిన 417 కుటుంబాలకు పునరావాసం కల్పించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా అసెంబ్లీ కౌన్సిల్ హాల్‌లో 14 గిరిజన కుటుంబాలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి రూ.15 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నారు. ఈ పథకంలో భాగంగా 160 కుటుంబాలకు నగదు పరిహారం ఇవ్వగా, 257 కుటుంబాలకు ఇల్లు, 5 ఎకరాల భూమిని కేటాయిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా బచారం వద్ద ఆధునిక సదుపాయాలతో పునరావాస కాలనీని నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం మొత్తం రూ.62.55 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించింది. పునరావాసం తర్వాత గిరిజన కుటుంబాలకు పక్కా ఇళ్లు, తాగునీరు, విద్యుత్, ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. గిరిజన పిల్లలకు ఆధునిక పాఠశాలలు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు కూడా కల్పించనున్నారు. దేశంలోనే అత్యధిక పరిహారాల్లో ఒకటిగా భావిస్తున్న రూ.15 లక్షల ప్యాకేజ్ ద్వారా గిరిజనులకు ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా, ఈ పునరావాసం ద్వారా సుమారు 1501 హెక్టార్ల అటవీ భూమి పునరుద్ధరణకు అవకాశం లభించనుంది. పులులు, ఇతర వన్యప్రాణుల సంరక్షణకు ఇది కీలకంగా మారనుంది. బచారం పునరావాస కాలనీని మోడల్ గ్రామంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# ఫ్లోరైడ్ బాధితుల గొంతుక సురవరం!

- సీ పీ ఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి 84వ జయంతి వేడుకలు
- హైదరాబాద్‌లో సురవరం కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలి
- భూస్వామ్య ఆధిపత్యంపై రాజీలేని పోరాటం
- అబ్దుల్లాపూర్ మెట్‌లో ఘనంగా నివాళులు అర్పించిన సీ పీ ఐ నేతలు



**అబ్దుల్లాపూర్ మెట్, మార్చి 25 (మనసులో మాట):** సీ పీ ఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, నల్లగొండ మాజీ ఎం పీ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి 84వ జయంతి వేడుకలు అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో ఘనంగా జరిగాయి. మండల సమితి ఆధ్వర్యంలో అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన రావి నారాయణ రెడ్డి కాలనీ భూ పోరాట కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా సీ పీ ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి హాజరై సురవరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**ఫ్లోరైడ్ సమస్యపై రాజీలేని పోరాటం**

ఈ సందర్భంగా ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ.. సురవరం సుధాకర్ రెడ్డి నల్లగొండ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో జిల్లాను పీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్య పరిష్కారానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ ఆధిపత్య పోకడలకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. భూమి లేని రైతులకు భూమి, ఇల్లు లేని పేదలకు నిలువనీడ కల్పించడమే లక్ష్యంగా ఆయన శ్రమించారని చెప్పారు. ఈ ప్రాంతంలో రావి నారాయణ రెడ్డి పేరుతో కాలనీలు ఏర్పడటంలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. ఆయన మొదటి వర్ధంతి లోపు హైదరాబాద్‌లో కాంస్య విగ్రహం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం సముచిత గౌరవం కల్పించాలని డిమాండ్ చేశారు.

**పేదల గుండెల్లో సురవరం**

రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు జిల్లాలో జన్మించిన సురవరాన్ని నల్లగొండ ప్రజలు గుండెల్లో పెట్టుకుని లోక్ సభకు పంపారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోని అనేక సమస్యల పరిష్కారానికి ఆయన నిరంతరం కృషి చేశారన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితోనే రాష్ట్రంలోని ఇల్లు లేని పేదలకు, గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు వచ్చే వరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీ పీ ఐ రంగారెడ్డి జిల్లా నేతలు సామిడి శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, మండల సహాయ కార్యదర్శి కేతారాజు నర్సింహా, బీ ఓ సీ జిల్లా కార్యదర్శి ప్రసాద్, సైదులు ముదిరాజ్, యేశాలి నర్సింహా, నవనీత, గణేష్, దేవమ్మ, గోపి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటపై కక్షెందుకు?

**ఆసుపత్రి పనుల నిలిపివేతపై హరీశ్ రావు ఫైర్**

**బీ ఆర్ ఎస్ హయాంలోనే 90 శాతం పనులు పూర్తి**

**ఏడాదిన్నరగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలే**

**కిరాయి భవనంలోనే నర్సింగ్ కాలేజీ.. విద్యార్థుల అవస్థలు**

**వెంటనే నిధులు ఇచ్చి పనులు పూర్తి చేయాలని డిమాండ్**

**సిద్దిపేట, మార్చి 25 (మనసులో మాట):** సిద్దిపేటలో నిర్మాణంలో ఉన్న వెయ్యి పడకల ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల పనులపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టీ హరీశ్ రావు మండిపడ్డారు. బుధవారం అసెంబ్లీ సమావేశంలో ఈ అంశంపై ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా పనులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత 27 నెలల్లో ఈ ప్రాజెక్టుపై ప్రభుత్వం మట్టి ఎత్తిన పాపాన పోలేదని ధ్వజమెత్తారు.

**90 శాతం పనులు గతంలోనే పూర్తి**

బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలోనే సిద్దిపేట మెడికల్ కాలేజీ టీచింగ్ హాస్పిటల్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తయ్యాయని హరీశ్ రావు తెలిపారు. కేవలం 10 శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని.. కానీ కొత్త ప్రభుత్వం వచ్చాక ఒక్క అంగుళం కూడా ముందుకు కదల్లేదని విమర్శించారు. ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి ప్రతి అసెంబ్లీ సమావేశంలో ఈ విషయాన్ని తీసుకెళ్తున్నా స్పందన లేదని పేర్కొన్నారు. వెంటనే మిగిలిన పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

**నర్సింగ్ విద్యార్థుల అవస్థలు**

మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఉన్న నర్సింగ్ కళాశాల పనులు కూడా 80-90 శాతం గతంలోనే పూర్తయ్యాయని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం ఈ కళాశాల కిరాయి భవనంలో కొనసాగుతోందని.. దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నర్సింగ్ కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని కోరారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని హరీశ్ రావు హితవు పలికారు.

# భద్రాద్రికి మహర్దశ!

**రామాలయ పునరుద్ధరణకు రూ.351 కోట్లు మంజూరు**

**మూడు దశల్లో రూ.586 కోట్లతో మాస్టర్ ప్లాన్**

**జీ ఓ ఆర్ టీ 167 ద్వారా ఉత్తర్వుల జారీ**

**శ్రీరామ నవమి నాడే సీ ఎం శంకుస్థాపన**

**దక్షిణ అయోధ్యగా తీర్చిదిద్దేలా సర్కార్ ప్లాన్**

**ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి తుమ్మల**

**భద్రాచలం, మార్చి 25 (మనసులో మాట):** దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం రామాలయ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం భారీ నిధులు కేటాయించింది. రామాలయ పునరాభివృద్ధి, పునరుజ్జీవన పనుల కోసం మొదటి విడతగా రూ.351 కోట్లు మంజూరు చేస్తూ దేవాదాయ శాఖ పరిపాలన ఉత్తర్వులు జారీ చేసింది. జీ ఓ నంబర్ ఆర్ టీ 167 ద్వారా ఈ నిధులను విడుదల చేశారు. మొత్తం మూడు దశల్లో రూ.586 కోట్లతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశారు.

**సీ ఎం పర్యటనతో కదిలిన ఫైల్**

2024 మార్చి 11న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలంలో పర్యటించారు. ఆ సమయంలో రామాలయంతో పాటు పట్టణ అభివృద్ధికి సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సీ ఎం ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ సిద్ధం చేసిన ప్రణాళికలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలపడంతో.. తొలి దశ పనులకు దేవాదాయ శాఖ డైరెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు.

**శ్రీరామ నవమి నాడే శంకుస్థాపన**

శుక్రవారం శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణ వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. అదే రోజు ఈ భారీ అభివృద్ధి పనులకు సీ ఎం శంకుస్థాపన చేయనున్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన భద్రాద్రి ఆలయాన్ని కోట్లాది మంది భక్తులు మెచ్చేలా తీర్చిదిద్దేందుకు నిధులు ఇచ్చినందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# వాసవి మాత వేడుకలు!

**పరిగిలో ఘనంగా 9వ వార్షికోత్సవం**

**అమ్మవారి చెంత మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి**

**భక్తిశ్రద్ధలతో ఆర్యవైశ్య సంఘం పూజలు**

**ఆలయానికి పోటెత్తిన భక్తులు**



**పరిగి, మార్చి 26 (మనసులో మాట):**

పరిగి పట్టణంలోని వాసవి మాత మందిర 9వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ విశేష పూజా కార్యక్రమాల్లో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు**

వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో మహేష్ రెడ్డితో పాటు పరిగి మండల అధ్యక్షుడు ఆర్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాస్, ఆంజనేయులు, నరేష్ యాదవ్, ఆకారపు రాజు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పోలిశెట్టి మధుసూదన్, పోలిశెట్టి సువర్ణ, వేముల కిరణ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. పట్టణంలోని ప్రముఖులు, భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# రోజూ ఒక నారింజ పండును తప్పనిసరిగా తినాల్సిందే..



నారింజ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. చలికాలం సీజన్ లో ఇవి మనకు మార్కెట్‌లో ఎక్కువగా దర్శనమిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో అత్యధిక మొత్తంలో లభించే పండ్లలో నారింజ పండు కూడా ఒకటి. నారింజ పండ్లను అనేక రకాలుగా తీసుకోవచ్చు. వీటిని నేరుగా అలాగే తినవచ్చు. లేదా జ్యూస్ చేసి తాగవచ్చు. ఇతర పండ్లతో కలిపి సలాడ్ రూపంలోనూ తినవచ్చు. అనారోగ్య సమస్యలు ఉన్నవారికి నారింజ పండ్లను తినాలని వైద్యులు చెబుతుంటారు. ఈ పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. రోజూ కచ్చితంగా ఒక నారింజ పండును తినాలని, దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు సైతం సూచిస్తున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరు ఈ పండ్లను కచ్చితంగా రోజూ తినాలని వారు చెబుతున్నారు.

**విటమిన్ సి..**

నారింజ పండ్లలో అధిక మొత్తంలో విటమిన్ సి ఉంటుంది. విటమిన్ సి అధికంగా లభించే పండ్లలో నారింజ పండు ముందు వరుసలో నిలుస్తుంది. ఒక మీడియం సైజు నారింజ పండును తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ సిలో 100 శాతం లభిస్తుంది. విటమిన్ సి వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు తగ్గుతాయి. విటమిన్ సి వల్ల చర్మానికి సైతం ఎంతో మేలు జరుగుతుంది. ఇది శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. ఇది ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. దీని వల్ల పెద్ద పేగు క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు.



**గుండె ఆరోగ్యానికి..**

నారింజ పండ్లను తినడం వల్ల విటమిన్ బి6 అధికంగా లభిస్తుంది. ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో ఎర్ర రక్త కణాలు వృద్ధి చెందుతాయి. రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. అలాగే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి నారింజ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. రోజూ ఒక నారింజ పండును తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఈ పండ్లను తింటుంటే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. నారింజ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణశక్తి పెరిగేలా చేస్తుంది. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

**డయాబెటిస్ ఉన్నవారు కూడా..**

డయాబెటిస్ ఉన్నవారు సైతం నారింజ పండ్లను తినవచ్చు. ఇందులో భయం చెందాల్సిన పనిలేదు. నారింజ పండ్లను తింటే షుగర్ పెరుగుతుందని అనుకుంటారు. కానీ ఇది అపోహే. ఇందులో నిజం లేదు. ఎందుకంటే నారింజ పండు గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ 40గా ఉంటుంది. అందువల్ల ఈ పండును తింటే షుగర్ లెవల్స్ అమాంతం పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా నిరభ్యంతరంగా ఈ పండ్లను రోజూ తినవచ్చు. ఇందులో సందేహించాల్సిన పనిలేదు. ఇక ఈ పండ్లలో సిట్రేట్స్ అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి కిడ్నీల్లో స్టోన్లు ఏర్పడకుండా చూస్తాయి. అందువల్ల కిడ్నీ స్టోన్లు ఉన్నవారికి మేలు జరుగుతుంది. అలాగే మూత్రం పీహెచ్ స్థాయిలు సరైన రీతిలో ఉంటాయి. దీని వల్ల మూత్రాశయం, కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా నారింజ పండును రోజుకు ఒకటి చొప్పున తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.



## రోజూ 30 నిమిషాల పాటు స్కిప్పింగ్ చేస్తే..

### ఎన్ని అద్భుతమైన లాభాలు కలుగుతాయో తెలుసా..?

ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. ఒకప్పుడు ప్రజలు శారీరక శ్రమ ఎక్కువగా చేసేవారు. రోజూ ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉండేవారు. దీంతో వారికి చక్కని వ్యాయామం జరిగేది. దీని వల్ల వారు ఆరోగ్యంగా ఉండేవారు. వృద్ధాప్యం వచ్చినా శారీరక దారుఢ్యం ఉండేది. కానీ ప్రస్తుతం యుక్త వయస్సులోనే అన్ని రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం వ్యాయామం లేదా శారీరక శ్రమ లేకపోవడమే అని చెప్పవచ్చు. కనుక ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా రోజూ వ్యాయామం చేయాల్సి ఉంటుంది. అయితే మనకు అనేక రకాల వ్యాయామాలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో చాలా మంది తమకు సౌకర్యవంతంగా ఉండే వ్యాయామాలను చేస్తుంటారు. ఇక అలాంటి వ్యాయామాల్లో స్కిప్పింగ్ కూడా ఒకటి. దీన్నే రోప్ జంపింగ్ లేదా స్కిప్పింగ్ రోప్స్ అని కూడా పిలుస్తారు. ఈ వ్యాయామాన్ని చాలా మంది చేస్తుంటారు. అయితే దీన్ని రోజూ చేయడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి.

**గుండెకు చక్కని వ్యాయామం..**

స్కిప్పింగ్ ను రోజూ కనీసం 30 నిమిషాల పాటు చేస్తే ఎన్నో లాభాలు ఉంటాయని ఫిట్ నెస్ నిపుణులు చెబుతున్నారు. అయితే స్కిప్పింగ్ అసలు అలవాటు లేని వారు రోజుకు 30 నిమిషాలు చేయడం కష్టం అవుతుంది. కనుక ముందుగా 5 నిమిషాలతో ప్రారంభించాలి. క్రమంగా ఆ సమయాన్ని పెంచుతూ పోవాలి. దీని వల్ల రోజూ 30 నిమిషాల పాటు స్కిప్పింగ్ చేసే సామర్థ్యం వస్తుంది. ఇలా ఈ వ్యాయామం చేస్తే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. స్కిప్పింగ్ వల్ల గుండెకు చక్కని వ్యాయామం అవుతుంది. దీన్ని అత్యుత్తమ, ఖర్చు లేని కార్డియో వ్యాయామంగా చెప్పవచ్చు. దీని వల్ల శరీరంలోని అన్ని అవయవాలకు రక్తం, ఆక్సిజన్ సరఫరా సక్రమంగా అవుతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

**కొవ్వు కరుగుతుంది..**

స్కిప్పింగ్ వల్ల శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది. కార్బన్ డయాక్సైడ్ సులభంగా బయటకు వెళ్లిపోతుంది. స్కిప్పింగ్ చేయడం వల్ల శరీరంలోని అన్ని అవయవాలకు చక్కని వ్యాయామం అవుతుంది. ముఖ్యంగా పొట్ట, తొడలు, పిరుదులకు చక్కని వ్యాయామం అవుతుంది. దీంతో ఆయా భాగాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. శరీరం సన్నగా నాజూగ్గా మారుతుంది. కండరాలు దృఢంగా మారి చక్కని దేహ దారుఢ్యం సొంతమవుతుంది. శరీరంలో శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట ఉండవు. బద్ద కంపోతుంది. ఈ వ్యాయామం చేయడం వల్ల శరీరం లోని కొవ్వు సులభంగా కరిగిపోతుంది. రోజూ 30 నిమి షాల పాటు స్కిప్పింగ్ చేస్తే శరీరం సుమారుగా 300 క్యాలరీల వరకు శక్తిని ఖర్చు చేస్తుంది. దీంతో ఎంతో మేలు జరుగుతుంది. అధిక బరువు సులభంగా తగ్గుతారు.

**ఎముకల ఆరోగ్యానికి..**

స్కిప్పింగ్ చేయడం వల్ల చర్మం సైతం సురక్షితంగా ఉంటుంది. చర్మానికి రక్త సరఫరా పెరుగుతుంది. పోషకాలు లభిస్తాయి. వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. చర్మం శుభ్రంగా మారుతుంది. ఆరోగ్యంగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరు- స్తుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. సాధారణంగా వయస్సు మీద పడే కొద్దీ ఎముకలు బలహీనంగా మారుతాయి. దీనికి క్యాల్షియం లోపం తోడైతే ఎముకలు పెళుసుగా మారి త్వరగా విరిగిపోయేందుకు అవకాశాలు ఉంటాయి. అయితే రోజూ స్కిప్పింగ్ చేస్తే వృద్ధాప్యంలో ఎముకల సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు తమ పరిశోధనల్లో తేల్చారు. స్కిప్పింగ్ చేయడం వల్ల వృద్ధాప్యంలో ఎముకలు చాలా బలంగా మారుతాయి. ఇలా ఈ వ్యాయామం మనకు ఎంతో మేలు చేస్తుంది. కనుక రోజూ స్కిప్పింగ్ చేయడం మరిచిపోకండి.

# అధిక బరువుతో అవస్థలు పడుతున్నారా..?

## అయితే ఈ పండ్లను రోజూ తినండి, ఎంతో మేలు జరుగుతుంది..!

ప్రస్తుతం చాలా మంది అధిక బరువు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. శరీరంలో అధికంగా చేరిన కొవ్వును కరిగించుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. అధికంగా బరువు పెరిగేందుకు అనేక కారణాలు ఉంటాయి. శారీరక శ్రమ లేకపోవడం, గంటల తరబడి ఒకే చోట కూర్చుని పనిచేయడం, వేళకు భోజనం చేయకపోవడం, అతిగా తినడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉండడం వంటివి అధికంగా బరువు పెరిగేలా చేస్తాయి. బరువు అధికంగా ఉన్నవారు కచ్చితంగా తగిన జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. రోజూ వ్యాయామం చేయాలి. వేళకు భోజనం చేయాలి. తగినన్ని గంటలపాటు నిద్రించాలి. జంక్ ఫుడ్ తినడం తగ్గించాలి. అలాగే ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల పండ్లను తింటుండాలి. దీని వల్ల శరీరంలోని కొవ్వు కరిగి బరువు తగ్గుతారు.



**బెర్రీలు, యాపిల్..**

అధిక బరువు తగ్గేందుకు గాను బెర్రీ పండ్లు ఎంతో దోహదం చేస్తాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీల వంటి బెర్రీ పండ్లను రోజూ తింటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతో సహాయం చేస్తుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు సైతం బరువు తగ్గేందుకు దోహదం చేస్తాయి. రోజూ ఒక యాపిల్ పండును తింటుంటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే రాదు అని అంటుంటారు. ఆ ప్రకారమే రోజూ ఒక యాపిల్ పండును తింటుంటే శరీరంలోని కొవ్వును కరిగించుకుని అధిక బరువును తగ్గించుకోవచ్చు. బరువు తగ్గేలా చేయడంలో యాపిల్స్ ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఉండే ఫైబర్ బరువును నియంత్రణలో ఉంచుతుంది.

**గ్రేప్ ఫ్రూట్, పుచ్చకాయలు..**

అధిక బరువు సమస్యతో బాధపడుతున్నవారికి గ్రేప్ ఫ్రూట్ కూడా ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే బరువు తగ్గేందుకు అవకాశాలు ఉంటాయి. ఈ పండ్లను తినడం వల్ల మెటబాలిజం సైతం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఈ పండ్లలో అధికంగా ఉండే విటమిన్లు సి, ఎ బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. పుచ్చకాయలు మనకు కేవలం వేసవిలోనే కాదు, ప్రస్తుతం అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటున్నాయి. అందువల్ల పుచ్చకాయలను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ముఖ్యంగా ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలిగి ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తినేలా చేస్తాయి. దీని వల్ల బరువు తగ్గడం తేలికవుతుంది.

**పియర్స్, కివి, అవకాడో..**

పియర్స్ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకున్నా కూడా మేలు జరుగుతుంది. ఈ పండ్లు కూడా బరువును తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఈ పండ్లలోనూ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. బరువు తగ్గేలా చేస్తుంది. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది. రోజూ ఒక కివి పండును తింటున్నా కూడా ఎంతో ఉపయోగం ఉంటుంది. కివి పండ్లను తింటే ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చూసుకోవచ్చు. దీని వల్ల అధిక బరువు తగ్గుతారు. రోజూ ఒక అవకాడోను తింటున్నా కూడా అధిక బరువును తగ్గించుకోవచ్చు. ఈ పండ్లలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెను ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా బరువు తగ్గేందుకు కూడా దోహదం చేస్తాయి. ఇలా ఆయా రకాల పండ్లను తరచూ తింటుంటే అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు. ప్రస్తుతం చాలా మంది అధిక బరువు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. శరీరంలో అధికంగా చేరిన కొవ్వును కరిగించుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. అధికంగా బరువు పెరిగేందుకు అనేక కారణాలు ఉంటాయి. శారీరక శ్రమ లేకపోవడం,

గంటల తరబడి ఒకే చోట కూర్చుని పనిచేయడం, వేళకు భోజనం చేయకపోవడం, అతిగా తినడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉండడం వంటివి అధికంగా బరువు పెరిగేలా చేస్తాయి. బరువు అధికంగా ఉన్నవారు కచ్చితంగా తగిన జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. రోజూ వ్యాయామం చేయాలి. వేళకు భోజనం చేయాలి. తగినన్ని గంటలపాటు నిద్రించాలి. జంక్ ఫుడ్ తినడం తగ్గించాలి. అలాగే ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల పండ్లను తింటుండాలి. దీని వల్ల శరీరంలోని కొవ్వు కరిగి బరువు తగ్గుతారు.



# నల్లగా ఉన్నందుకు నన్ను కాలియా అని అవమానించారు

## మాజీ క్రికెటర్ ఆవేదన

ఢిల్లీ: భారత క్రికెట్ లో ఒకప్పుడు అత్యంత ప్రతిభావంతులైన ఆటగాళ్లలో ఒకరిగా పేరుగాంచిన లెగ్ స్పిన్నర్ లక్ష్మణ్ శివరామకృష్ణన్ .. తన కెరీర్‌ను ప్రభావితం చేసిన కొన్ని చేదు అనుభవాలను పంచుకున్నారు. తనపై జరిగిన వర్ణ వివక్ష, జాత్యహంకార వ్యాఖ్యలు తనను మానసికంగా ఎంతగా కుంగదీశాయో తాజాగా తెలియజేశారు. ఓ జాతీయ దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ సంచలన విషయాలను వెల్లడించారు. తనకు పద్నాలుగేళ్ల వయసులో ఎదురైన ఓ సంఘటనను శివరామకృష్ణన్ గుర్తుచేసుకున్నాడు. చెపాక్ స్టేడియంలో టీమిండియాకు నెట్ బౌలర్‌గా వెళ్లినప్పుడు.. స్కూల్ యూనిఫాంలో ఉన్న తనను ఓ సీనియర్ భారత బ్యాటర్ గదిలోకి పిలిచారని శివరామకృష్ణన్ తెలిపారు. గ్రౌండ్ సిబ్బందిలో ఒకడిగా భావించి, తన బూట్లు శుభ్రం చేయమని ఆ ఆటగాడు ఆదేశించాడని చెప్పారు. ఆ మాటకు నిశ్చేష్టుడైన తాను.. 'అది నా పని కాదు, మీ పని మీరు చూసుకోండి' అని బదులిచ్చినట్లు తెలిపాడు. అప్పుడు జాతి వివక్ష అంటే ఏమిటో తెలియకపోయినా ఆ ఆటగాడి ప్రవర్తన తనను తీవ్రంగా బాధించిందని ఎల్ శివరామకృష్ణన్ అన్నారు. ఇలాంటి అవమానాలు తన కెరీర్‌లో చాలాసార్లు ఎదురయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తమిళనాడు జట్టులో ఆడుతున్నప్పుడు కొందరు ప్రముఖ ఆటగాళ్లు తనను 'కరుపా (నల్లటి వాడు)' అని పిలిచేవారని చెప్పాడు. ముంబై, చండీగఢ్, జలంధర్ వంటి నగరాల్లో బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు, ప్రేక్షకులు 'కాలియా, తేరా క్యా హోగా (నల్లోడా, నీ గతేంటి)' అంటూ ఎగతాళి చేసేవారని గుర్తుచేసుకున్నాడు. తన 17వ పుట్టినరోజున జరిగిన మరో ఘటన తనకు కన్నీళ్లు తెప్పించిందని శివరామకృష్ణన్ తెలిపారు. ఆ రోజు తన కోసం తెచ్చిన చాక్లెట్ కేక్‌ను చూపిస్తూ ఓ సీనియర్ ఆటగాడు.. 'హే సన్నీ.. నువ్వు సరైన రంగు కేకే ఆర్డర్ చేశావ్. ఇంత నల్లటి అబ్బాయికి ఇలాంటి డార్క్ చాక్లెట్ కేకే కరెక్ట్' అని ఎగతాళిగా అన్నాడని గుర్తుచేశారు. ఆ మాటలతో తాను ఏడుస్తూ కేక్ కట్ చేయడానికి నిరాకరించానని, అప్పుడు దిగ్గజ ఆటగాడు సునీల్ గవాస్కర్ తనను ఓదార్చడంతో కన్నీళ్లతోనే కేక్ కట్ చేశానని ఆనాటి బాధను పంచుకున్నాడు. ఈ ఘటనలన్నీ తన మనసుపై చెరగని ముద్ర వేశాయని శివరామకృష్ణన్ అన్నారు. తన కెరీర్ ఆశించిన స్థాయిలో సాగకపోవడానికి ఇవి కూడా కారణమయ్యాయని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# షేన్ వార్న్ మాస్టర్ మైండ్..

## రాజస్థాన్ రాయల్స్ నుంచి రూ.460 కోట్లు!



ఢిల్లీ: ఆస్ట్రేలియా లెజెండరీ స్పిన్నర్, దివంగత షేన్ వార్న్ నిజంగా మాస్టర్ మైండ్ అనే చెప్పాలి. మైదానంలోనే కాదు.. ఆర్థిక నిర్ణయాల్లో కూడా ఎంత తెలివిగా వ్యవహరించారనే ఓ ఆసక్తికర విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన సమయంలో వార్న్ తీసుకున్న ఓ నిర్ణయం ఇప్పుడు ఆయన కుటుంబానికి భారీ లాభాలను తెచ్చిపెట్టింది. రాజస్థాన్ నుంచి ఏకంగా రూ.460 కోట్లు వార్న్ కుటుంబానికి దక్కనున్నాయి. రాజస్థాన్ రాయల్స్ తరఫున షేన్ వార్న్ నాలుగు సీజన్లు ఆడారు. ఆ కాలంలో (2008) మొత్తంగా రూ.9.35 కోట్లే జీతంగా తీసుకున్నారు. అయితే ఇందులోనే అసలు ట్విస్ట్ ఉంది. కేవలం జీతంతో సరిపెట్టుకోకుండా.. ప్రతి సీజన్‌కు 0.75 శాతం ఈక్విటీ (షేర్లు) ఇవ్వాలని డిమాండ్ పెట్టారు. రాజస్థాన్ యాజమాన్యం కూడా అందుకు అంగీకరించింది. దాంతో వార్న్‌కు నాలుగు సీజన్లలో మొత్తం 3 శాతం వాటా దక్కింది. ఇప్పుడు రాజస్థాన్ ఫ్రాంచైజీ మరో చేతికి మారగా.. ఫ్రాంచైజీ విలువ ఆకాశాన్ని తాకింది. తాజాగా జట్టును ప్రముఖ వ్యాపారవేత్త కల్ సోమాని నేతృత్వంలోని కన్సార్టియం 1.63 బిలియన్ డాలర్ల (రూ.15,301 కోట్లు) భారీ మొత్తానికి సొంతం చేసుకుంది. దీంతో షేన్ వార్న్ సంపాదించిన 3 శాతం వాటా విలువ ఇప్పుడు సుమారు రూ.460 కోట్లకు చేరింది. ఈ భారీ మొత్తం ఇప్పుడు అతని కుటుంబానికి, పిల్లలకు అందనుంది. అయితే ఈ ఒప్పందానికి బీసీసీఐ ఆమోదం తెలపాల్సి ఉంది. వార్న్ 2022లో మృతి చెందిన విషయం తెలిసిందే. మైదానంలో తన మాంత్రిక బౌలింగ్‌తో అభిమానులను అలరించిన వార్న్.. మైదానం బయట కూడా ఎంత దూరదృష్టితో నిర్ణయాలు తీసుకున్నాడో ఈ ఉదాహరణ స్పష్టంగా చూపిస్తోంది. చిన్న జీతంతో మొదలైన ప్రయాణం.. ఇప్పుడు వందల కోట్ల సంపదగా మారడం నిజంగా అద్భుతమే.

# రాజస్థాన్ రాయల్స్‌కు కొత్త యాజమాన్యం

- కెప్టెన్‌గా యశస్వి జైస్వాల్?
- జట్టులో కీలక మార్పులు ఉంటాయన్న ఊహాగానాలు





ముంబై: ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) జట్టులో యాజమాన్య మార్పు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ప్రముఖ వ్యాపారవేత్త కల్ సోమాని నేతృత్వంలోని కన్సార్టియం ఈ ఫ్రాంచైజీని సుమారు 1.63 బిలియన్ డాలర్ల భారీ మొత్తానికి సొంతం చేసుకుంది. ఈ భారీ డీల్‌తో రాజస్థాన్ ఫ్రాంచైజీ మరోసారి వార్తల్లో నిలిచింది. అయితే యాజమాన్యం మారిన వెంటనే జట్టులో కీలక మార్పులు ఉంటాయన్న ఊహాగానాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

ముఖ్యంగా రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్సీ విషయంలో పెద్ద ఎత్తున చర్చ నడిచింది. ప్రస్తుత కెప్టెన్ రియాన్ పరాగ్ స్థానంలో యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను కెప్టెన్‌గా నియమించాలని కొత్త యాజమాన్యం బావిస్తోందన్న వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ రూమర్స్ క్రికెట్ అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తించాయి. అయితే ఈ వార్తలన్నీ పూర్తిగా నిరాధారమని తాజాగా స్పష్టమైంది. యాజమాన్యం లేదా కల్ సోమాని ఈ విషయంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే ఐపీఎల్ 2026 సీజన్ కోసం రియాన్ పరాగ్‌ను అధికారిక కెప్టెన్‌గా రాజస్థాన్ రాయల్స్ ప్రకటించింది. జట్టు యాజమాన్యం కూడా తన నిర్ణయంపై నిలబడుతూ.. పరాగ్ నాయకత్వంపై పూర్తి నమ్మకం వ్యక్తం చేస్తోంది. కొత్త యాజమాన్యం వచ్చినప్పటికీ జట్టు, కెప్టెన్సీ విషయంలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టమవుతోంది. రియాన్ పరాగ్ నేతృత్వంలోనే రాజస్థాన్ ఈ సీజన్‌లో బరిలోకి దిగనుంది. అభిమానులు కూడా ఐపీఎల్ 2026 ప్రారంభం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# కావ్య పాపకు గట్టి పోటీ..

## ఆర్సీబీ గూటికి అనన్య బిర్లా!

ఢిల్లీ: ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు రాయల్‌చాంలేజర్స్‌బెంగళూరు జట్టులో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఆదిత్యా బిర్లా గ్రూపు నేతృత్వంలోని కన్సార్షియం జట్టును సుమారు రూ.16,700 కోట్లకు కొనుగోలు చేయడంతో కొత్త యాజమాన్యం బాధ్యతలు చేపట్టింది. ఈ క్రమంలో ఆర్యమన్‌బిర్లా జట్టు ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఇదిలా ఉంటే, అనన్య బిర్లా పేరు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సన్‌రైజర్స్‌హైదరాబాద్ జట్టుకు చెందిన కావ్య మరన్‌ఎలా ఐకాన్‌గా మారిందో, అదే తరహాలో ఆర్సీబీకి కూడా అనన్య బిర్లా కొత్త గుర్తింపుగా నిలుస్తారని అభిమానులు భావిస్తున్నారు. స్టేడియంలో మ్యాచ్‌ల సందర్భంగా అనన్య బిర్లా హాజరవుతూ జట్టును ఉత్సాహపరచనున్నారని సమాచారం. దీంతో "మాకు కూడా బ్యూటీ ఐకాన్ వచ్చేసింది" అంటూ ఆర్సీబీ అభిమానులు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. ఇక ఐపీఎల్ మ్యాచ్‌లు మరింత కలర్‌ఫుల్‌గా మారనున్నాయని క్రీడా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.





# ఆర్ఆర్, ఆర్సీబీల భారీ డీల్‌లు

## ఐపీఎల్ 2026 అనంతరం కొత్త యాజమాన్యం చేతుల్లోకి

## బీసీసీఐకి ఎన్ని కోట్ల లాభమో తెలుసా?

బెంగళూరు: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) ఫ్రాంచైజీల విక్రయాలతో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మరోసారి తన ఆర్థిక శక్తిని ప్రపంచానికి చూపింది. ఆర్ఆర్‌ను రూ.15,300 కోట్లకు ప్రముఖ టెక్ వ్యాపారవేత్త కల్ సోమని నేతృత్వంలోని కన్సార్షియం కొనుగోలు చేసింది. రూ.16,706 కోట్లకు ఆదిత్య బిర్లా గ్రూప్, టైమ్స్ ఆఫ్ ఇండియా, బోల్ట్ వెంచర్స్, బ్లాక్‌స్టోన్ సంస్థలు ఆర్సీబీని కైవసం చేసుకున్నాయి. ఈ ఒప్పందాలకు బీసీసీఐ, కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆమోద ముద్ర వేయాల్సి ఉంది. ఐపీఎల్ 2026 అనంతరం ఆర్ఆర్, ఆర్సీబీలు కొత్త యాజమాన్యం చేతుల్లోకి వెళ్లే అవకాశాలు ఉన్నాయి. ఆర్ఆర్, ఆర్సీబీ ఫ్రాంచైజీల భారీ డీల్‌ల కారణంగా భారత క్రికెట్ మండలి (బీసీసీఐ)కి భారీ ఆదాయం రానున్నట్లు తెలుస్తోంది. రెండు జట్ల అమ్మకాల ద్వారా బీసీసీఐ దాదాపు 170 మిలియన్ డాలర్లు (సుమారు రూ.1,570 కోట్లు) ట్రాన్స్‌ఫర్ ఫీజుల రూపంలో పొందనుందని సమాచారం. ఆర్ఆర్, ఆర్సీబీల మొత్తం డీల్ విలువ సుమారు 3.4 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.32,000 కోట్లు)గా ఉంది. ఇది ఐపీఎల్ చరిత్రలోనే అతిపెద్ద ఒప్పందాల్లో ఒకటిగా నిలిచింది. ఈ డీల్‌లలో ముఖ్యమైన అంశం ఏంటంటే.. 5 శాతం ట్రాన్స్‌ఫర్ క్లాజ్. ఫ్రాంచైజీలు యాజమాన్యం మారినప్పుడు ఆ మొత్తం విలువలో 5 శాతం బీసీసీఐకి వెళ్లే విధంగా నిబంధన అమల్లో ఉంది. ఈ క్లాజ్ కారణంగా బోర్డుకు అదనంగా భారీ ఆదాయం లభిస్తోంది. ఇటీవలి కాలంలో ఐపీఎల్ గ్లోబల్ స్పోర్ట్స్ మార్కెట్‌లో అత్యంత విలువైన లీగ్‌లలో ఒకటిగా ఎదిగిన నేపథ్యంలో.. ఇలాంటి భారీ డీల్‌లు సాధారణంగా మారుతున్నాయి. ఫ్రాంచైజీల బ్రాండ్ విలువ, అభిమానుల ఆదరణ, మీడియా హక్కుల ద్వారా వచ్చే ఆదాయం.. అన్ని కలిపి ఐపీఎల్‌ను బంగారు గనిగా మార్చేశాయి. మొత్తంగా ఈ తాజా ఒప్పందాలు బీసీసీఐకి మాత్రమే కాదు.. భారత క్రికెట్ ఆర్థిక వ్యవస్థకు కూడా భారీ ఊతం ఇస్తున్నాయి. భవిష్యత్తులో మరిన్ని ఫ్రాంచైజీ డీల్‌లు, పెట్టుబడులు వచ్చే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.



KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక




# ధురంధర్ -2 కలెక్షన్ల సునామీ

బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేస్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే ఈ సినిమా కలెక్షన్ల సునామీ సృష్టిస్తూ, రికార్డులను తిరగరాస్తోంది. ట్రేడ్ వర్గాల లెక్కల ప్రకారం, కేవలం ఆరు రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 919 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించడం విశేషం. ఇందులో ఇండియాలోనే రూ. 695 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు నమోదు చేయడం సినిమా దూకుడుకు నిదర్శనం. వీక్‌డేస్‌లో కూడా కలెక్షన్లు ఏ మాత్రం తగ్గడం లేదు. ఐదో రోజు రూ. 65 కోట్లు, ఆరవ రోజు రూ. 56 కోట్లకు పైగా నెట్ కలెక్షన్లు రాబట్టింది. ఇక ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా 'ధురంధర్ 2' దూసుకుపోతోంది. ఇప్పటికే రూ. 200 కోట్ల మార్క్‌ను దాటేసి, గ్లోబల్ స్థాయిలో భారీ వసూళ్లను అందుకుంటోంది. ఈ వేగాన్ని చూస్తుంటే, కేవలం వారం రోజుల్లోనే రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయం అని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే అత్యధిక వేగంగా వారం రోజుల్లోనే వెయ్యి కోట్లు రాబట్టిన చిత్రంగా సరికొత్త రికార్డ్ క్రియేట్ చేయనుంది ధురంధర్ 2. సుమారు నాలుగు గంటల భారీ రన్‌టైమ్ ఉన్నప్పటికీ, ప్రేక్షకులు ఈ సినిమాను ఆదరించడం విశేషం. మొదటి భాగం సుమారు రూ. 1400 కోట్ల వసూళ్లు సాధించిన నేపథ్యంలో, 'ధురంధర్ 2' రూ. 2000 కోట్ల మార్క్‌ను అందుకునే అవకాశముందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. బాలీవుడ్‌లో హిట్ సినిమాలకు లాంగ్ రన్ ఉండటం ఈ అంచనాలకు బలం ఇస్తోంది. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ తన పవర్‌ఫుల్ యాక్షన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోగా, అర్జున్ రాంపాల్, సంజయ్ దత్, ఆర్. మాధవన్ వంటి స్టార్ నటులు కీలక పాత్రల్లో మెప్పించారు. మొత్తానికి 'ధురంధర్ 2' భారతీయ సినీ చరిత్రలో కొత్త రికార్డులను సృష్టించే దిశగా దూసుకెళ్తోంది.



# పెద్ది షూటింగ్‌లో రామ్‌చరణ్‌కు స్వల్ప గాయం

## భయమేమీ లేదని వెల్లడించిన చిత్రబృదందం

## త్వరగా కోరుకోవాలని పవన్ ఆకాంక్ష

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఏప్రిల్ 30న ఈ చిత్రం విడుదల కానుండగా.. వీలైనంత త్వరగా షూటింగ్ ఫినిష్ చేసేలా దూసుకుపోతోంది చిత్ర యూనిట్. ప్రజెంట్ హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుగుతోంది. అయితే, ఈ చిత్రానికి సంబంధించిన ఒక కీలకమైన యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్న సమయంలో రామ్ చరణ్‌కు గాయం అయినట్టుగా తెలుస్తోంది. ఆయన కంటి సమీపంలో స్వల్ప గాయం అయిందని సమాచారం. ఈ వార్త తెలియగానే అభిమానులు కాస్త ఆందోళన చెందినప్పటికీ, ఇది చాలా చిన్న గాయమని, అభిమానులు భయపడాల్సిన అవసరం లేదని చిత్ర యూనిట్ వర్గాలు తెలిపాయి. అయితే, కంటికి సంబంధించిన గాయం కావడంతో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచించారు. అలాగే.. రెండు రోజుల పాటు పూర్తి విశ్రాంతి అవసరమని డాక్టర్లు సలహా ఇచ్చారు. దీంతో.. రెండు రోజుల రెస్ట్ తర్వాత తిరిగి రామ్ చరణ్ పెద్ది సెట్స్‌లో జాయిన్ అవనున్నారు. ఈ షెడ్యూల్ అయిపోయిన తర్వాత.. తదుపరి షెడ్యూల్‌లో ఒక స్పెషల్ సాంగ్ చిత్రీకరణలో పాల్గొననున్నారు. ఇక్కడితో షూటింగ్ దాదాపుగా కంప్లీట్ అయినట్టే. మరోవైపు, ఈ శుక్రవారం మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజు కావడంతో మెగా సెలబ్రేషన్స్‌కు సిద్ధమవుతున్నారు అభిమానులు. ఆరోజు పెద్ది టీజర్ లేదా గ్లింప్స్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఇలాంటి సమయంలో చరణ్‌కు గాయం అనే వార్త మెగాభిమానులను కాస్త టెన్షన్‌కు గురి చేసినట్లైంది. తమ అభిమాన హీరో త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియా వేదికగా కోరుకుంటున్నారు అభిమానులు. ఈ క్రమంలోనే తాజాగా రామ్ చరణ్ గాయం మీద పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, స్పందించారు. ఈ మేరకు మీడియాకు సమాచారం అందించారు. త్వరగా రామ్ చరణ్ కోలుకోవాలని పవన్ కళ్యాణ్ ఆకాంక్షిస్తున్నట్లుగా పవన్ కళ్యాణ్ టీం ఒక మెసేజ్ షేర్ చేసింది. అయితే ఇప్పటివరకు రామ్ చరణ్ కి గాయాలు అయినట్లుగా 'పెద్ది' టీం కానీ, రామ్ చరణ్ టీం కానీ ప్రకటించలేదు. కానీ పవన్ కళ్యాణ్ స్పందించడంతో, ఈ వార్త కన్ఫామ్ అయినట్లయింది.

# హైదరాబాద్‌లో వారణాసి నిర్మాణం

## రాజమౌళి మూవీ కోసం భారీ సెట్టింగ్



రాజమౌళి అంటేనే ప్రతి విషయంలోనూ ఎంత అదనపు శ్రద్ధ తీసుకుంటారో తెలిసిందే. ఇక సెట్స్‌పై ఆయన విజన్ మరింత ప్రత్యేకం. తాజాగా వైరలవుతోన్న వారణాసి సెట్ ఇమేజ్‌లు మరోసారి జక్కన్న పనితీరును చాటిచెబుతున్నాయి. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న చిత్రం 'వారణాసి'. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీంతో దీనికి సంబంధించిన చిన్న అప్‌డేట్ కూడా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా ఈ సినిమా కోసం వేస్తోన్న సెట్ ఇమేజ్‌లు వైరల్‌గా మారాయి. ఈ సినిమా కాశీ నేపథ్యంలో సాగే విషయమని తెలిసిందే. దీంతో కాశీ నగరాన్ని తలపించేలా సెట్‌ను నిర్మిస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని పురాతన నగరం వారణాసిని అచ్చుగుద్దినట్లు చూపించేలా దాదాపు 700 మీ 400 అడుగుల విస్తీర్ణంలో ఈ భారీ సెట్‌ను నిర్మించారు. వారణాసిలోని ప్రతి వీధి, ప్రతి కట్టడాన్ని తలపించేలా దీన్ని రూపొందిస్తున్నారు. వేల సంఖ్యలో రిఫరెన్స్ చిత్రాలను, కచ్చితమైన కొలతలను వాడినట్లు చిత్ర బృందం పేర్కొంది. ఇక ఈ సెట్‌లో రత్నేశ్వర్ మహాదేవ్ ఆలయం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందట. దీని గోపురం వంపు తిరిగి ఉంటుందని ఈ సెట్‌లో ఆ ఆలయాన్ని కూడా అదే కోణంలో, అదే ఎత్తులో రూపొందిస్తున్నట్లు సమాచారం. నిర్మాణ సమయంలో ఏ చిన్న అలంకరణను, శిల్పకళలను మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కథ త్రేతాయుగం నుంచి 2027 వరకూ సాగనున్నట్లు తెలుస్తోంది. దీనికి అనుగుణంగా వారణాసి నగరం కాలక్రమేణా ఎలా మారిందో చూపించడానికి సెట్‌లో ప్రత్యేక మార్పులు చేస్తున్నారు. అప్పటి కట్టడాల నంచి నేటి ఆధునిక కాలం వరకు ప్రతీది ప్రత్యేక శ్రద్ధతో నిర్మిస్తున్నట్లు తాజాగా టీమ్ పంచుకున్న ఫొటోలు చూస్తే అర్థమవుతుంది. వారణాసిలోని గంగా నది తీరం, అక్కడి పురాతన కట్టడాలను తలపించేలా హైదరాబాద్‌లో ఒక భారీ సెట్‌ను రాజమౌళి నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. రాజమౌళి తన సినిమాల్లో లొకేషన్లకు ఇచ్చే ప్రాధాన్యత గురించి అందరికీ తెలిసిందే. ఈ సినిమాలో ఒక కీలకమైన సన్నివేశం వారణాసి నేపథ్యంలో సాగుతుందని, అందుకే ఈ భారీ సెట్ పనులు జరుగుతున్నాయని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. మహేష్ బాబు ఈ సినిమాలో ఒక సాహసికుడిగా కనిపించబోతున్నారు. గ్లోబ్ ట్రాటింగ్ నేపథ్యంలో సాగే ఈ కథలో భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా వారణాసి వంటి పుణ్యక్షేత్రాలను కూడా జోడించడం రాజమౌళి మార్క్ అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రాలలోని గ్రాండియర్ చూస్తుంటే, రాజమౌళి మరోసారి ఇండియన్ సినిమా స్థాయిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పేలా ప్లాన్ చేస్తున్నట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం మహేష్ బాబు తన మేకోవర్ కోసం కఠినమైన శిక్షణ తీసుకుంటున్నారు. పొడవాటి జుట్టు, గడ్డంతో ఆయన కనిపిస్తున్న లుక్స్ ఇప్పటికే వైరల్ అయ్యాయి. ఐమ్యాక్స్ వెర్షన్‌లోనూ రూపొందుతున్న ఈ సినిమా 2027 వేసవిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో రిలీజ్ చేయాలని రాజమౌళి ఎ÷-లాన్ చేస్తున్నారు. మహేశ్ బాబుకి జోడీగా ప్రియాంక చోప్రా నటిస్తోన్న ఈ చిత్రంలో విలన్‌గా మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్న విషయం తెలిసిందే.



# ఇన్‌స్టాలోకి అన్నా కొణిదెల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ భార్య అన్నా లెజినోవా ఇప్పుడు సోషల్ మీడియాలోకి అడుగుపెట్టి 'అన్నా కొణిదెల'గా మారింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ఖాతా ప్రారంభించగానే అభిమానుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. ముఖ్యంగా ఆమె తొలి పోస్టు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. మొదటి పోస్ట్ సాధారణ పరిచయంకి సంబంధించింది కాగా , రెండో పోస్టులో భర్త పవన్ కళ్యాణ్‌తో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేయడం ప్రత్యేకతను సంతరించుకుంది. తన బయోలో ' రష్యన్ హార్ట్ , ఇండియన్ సోల్ అని పేర్కొనడం ద్వారా తన వ్యక్తిత్వాన్ని అందంగా వ్యక్తపరిచారు అన్నా లెజినోవా. రష్యాలో జన్మించిన ఆమె, భారతీయ కుటుంబంలోకి కోడలిగా చేరిన తర్వాత రెండు సంస్కృతుల సమ్మేళనంగా జీవిస్తున్నానని తెలియజేసింది. అలాగే ప్రేమ, కృతజ్ఞతలతో జీవిస్తూ నిరంతరం నేర్చుకుంటూనే ఉంటానని కూడా తన ప్రొఫైల్‌లో తెలియజేశారు. ఇన్‌స్టాగ్రామ్ ఎంట్రీ సందర్భంగా షేర్ చేసిన పోస్టులో, చాలా కాలంగా సోషల్ మీడియాలోకి రావాలని అనుకున్నానని, ఇప్పుడు సరైన సమయం అనిపించిందని తెలిపారు. చిరంజీవి ఆశీస్సులు, పవన్ కళ్యాణ్ మద్దతుతో ఈ కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నానని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఆమె ఖాతా ప్రారంభించిన కొద్ది గంటల్లోనే ఫాలోవర్స్ సంఖ్య లక్ష దాటడం విశేషం. అన్నా కొణిదెల ఇన్‌స్టాలోకి ఎంట్రీ ఇవ్వడంతో పవన్ కళ్యాణ్ తన భార్యకు స్వాగతం పలుకుతూ ఒక పోస్ట్ చేశాడు. 'డియర్ అన్నా కొణిదెల, ఇన్‌స్టాగ్రామ్‌లోకి నీకు సాదర స్వాగతం.. ఈ వేదిక ద్వారా నువ్వు అర్థవంతమైన మరియు స్ఫూర్తిదాయకమైన విషయాలను పంచుకుంటావని ఆశిస్తున్నాను' అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సర్కే చునార్ తేరీ సర్కేలో

# అశ్లీలం తెలియదు

## దర్శకుడు ప్రేమ్ స్పందన

ప్రేమ్ దర్శకత్వంలో రాబోతున్న 'కేడీ: ది డెవిల్' సినిమాలోని 'సర్కే చునార్ తేరీ సర్కే' పాట వివాదాస్పదమైన విషయం తెలిసిందే.అన్ని వేదికల్లోనూ ఈ పాటను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) అధికారులను ఆదేశించింది. తాజాగా ఈ పాట వివాదంపై దర్శకుడు ప్రేమ్ స్పందించారు. తనకు కూడా ఆ హిందీ పాట లిరిక్స్ అర్థం తెలియదని అన్నారు. 'ఈ పాట ఐదు భాషల్లో విడుదలైంది. కన్నడలో లిరిక్స్ నేను రాశా. హిందీపై నాకు పట్టులేదు. అందుకే వాటి అర్థం తెలియదు. ప్రస్తుతం దేశంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. ఒకవైపు యుద్ధం, మరోవైపు గ్యాస్ కొరత.. ఇలాంటి వాటి గురించి చర్చించుకుందాం. అంతేగానీ, ఈ పాట లిరిక్స్‌ను వివాదం చేయాల్సిన అవసరం లేదు' అని అన్నారు. ఇక ఉద్దేశపూర్వకంగానే దీన్ని వివాదం చేస్తున్నారంటూ వస్తోన్న వార్తలను ప్రేమ్ ఖండించారు. తాను వివాదాలకు దూరంగా ఉంటానన్నారు. ఇది ఎమోషనల్ మూవీ అని.. ఇందులో ఆ పాట కేవలం పార్టీలో భాగంగా సరదాగా ఉంటుందని చెప్పారు. ఇటీవల ఈ అంశంపై ప్రేమ్ భార్య రక్షిత కూడా స్పందించిన విషయం తెలిసిందే. గతంలో 'పీలింగ్స్', 'డ్రీమమ్ వేకపమ్', 'చోళీ కే పీచే' వంటి వందలాది పాటలు వచ్చినప్పుడు అందరికీ అవి సాధారణంగానే అనిపించాయని.. ఇప్పుడెందుకు ఈ పాట విషయంలో ఇలా చేస్తున్నారని అసహనం వ్యక్తంచేశారు. ధ్రువ్ సర్జా కథానాయకుడిగా నటించిన ఈ మూవీలో నోరా ఫతేహి, సంజయ్‌దత్ కీలక పాత్రలు పోషించారు. ఏప్రిల్ 30న ఈ సినిమా విడుదల కానుంది.



CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861